ఈనాడు విజయనగరం


గురువారం 4 జనవరి 2018 | 16 పేజీలు

సంక్రాంతి పండుగ

పల్లెలకు సిరిసంపదలు తెస్తుంది!

బహిరంగ మలవిసర్జన మాని,
మరుగుదొడ్డి నిర్మాణంతో
పల్లె ప్రజలకు ఆరోగ్యం సిద్ధిస్తుంది!!





గౌ॥ శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

స్వచ్ఛాంధ్ర దిశగా వడివడిగా అడుగులు వేస్తున్న మన విజయనగరం జిల్లాని బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా రూపుదిద్దడంలో సహకరిస్తున్న ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, జిల్లా యంత్రాంగానికి

కృతజ్ఞతలు మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

జిల్లా కలెక్టర్, విజయనగరం

జన్మభూమి - మా ఊరు

స్వచ్ఛాంధ్ర దిశగా వడివడిగా
విజయనగరం
అడుగులు

విజయనగరాన్ని
బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా
తీర్చిదిద్దడానికి నిర్దేశిత గడువు
జనవరి 14

ఇప్పటికీ మీ ఇంట్లో మరుగుదొడ్డి లేదా?

జనవరి 14వ తేదీలోపు ప్రభుత్వం వారి ప్రోత్సాహకాన్ని పొంది మరుగుదొడ్డిని నిర్మించుకోండి.

Access +91 90320 28850


పేపర్ వెయిట్.. తయార్!



రంగు రంగుల పేపర్ వెయిట్‌లు... వాటి లోపల్లోపల చిత్రమైన ఆకారాలు... మధ్య మధ్యలో గాలి బుడగలు... అక్కడక్కడా అలంకారాలు... అన్నీ కలిసి గుండ్రటి ఆ గాజులో... ఎలా దూరాయి చెప్మా?

మనం స్కూళ్లలో, కార్యాలయాల్లో గాజు పేపర్ వెయిట్‌లను చూస్తూనే ఉంటాం కదూ. పరీక్షించి వాటిని ఎప్పుడైనా చూశారా? లోపల బోలెడు రంగులుంటాయ్. ఆకులు, పువ్వుల్లాంటి డిజైన్‌లుంటాయ్. మధ్య మధ్య నీటి బిందువుల్లా కనిపించే గాలి బుడగలుంటాయ్. అవన్నీ లోపలికి ఎలా వెళ్లి ఉంటాయ్? ఎప్పుడైనా ఆలోచించారా? లోపలికి వెళ్లినట్టు ఎక్కడా దారి కనిపించదు. ఎక్కడా అతికినట్టూ అనిపించదు. మరి అంత అందంగా, గుండ్రంగా అవి ఎలా తయారవుతాయబ్బా?

తయారీ ఎలా?



◆ గాజు పేపర్ వెయిట్‌లను తయారు చేయడానికి మూల పదార్థంగా కరిగి ఉన్న గాజు ద్రవాన్ని వాడతారు. గాజు ముక్కల్ని 2000డిగ్రీల ఫారన్‌హీట్ దగ్గర మండించి ద్రవరూపంలోకి మారుస్తారు. అది ఒక కొలిమి దగ్గర ద్రవరూపంలో పై నుంచి కారుతుంటుంది. అక్కడ దూరం నుంచి గాలి ఊదడానికి వీలుగా ఉండేలా స్ట్రాలాంటి ఇనుప గొట్టాన్ని వాడతారు. దాని చివరను గాజు ద్రవం పడే దగ్గర పెట్టి గుండ్రంగా తిప్పుతూ ఉష్ణోగ్రతని తగ్గిస్తారు.



◆ అది కొంచెం కొంచెం గట్టి బడే సమయంలో చమ్కీల్లాంటివాటిని, రంగుల్నీ అద్దుతారు. పొడవు గొట్టాన్ని అటూ ఇటూ తిప్పుతూ మెత్తగా ఉన్న గాజును మెలికలు తిప్పి రకరకాల ఆకారాలు సృష్టిస్తారు.



◆ లోపలి డిజైన్ పూర్తయిన తర్వాత పైన మరోసారి గాజు ద్రవం పోసి గొట్టాన్ని గుండ్రంగా తిప్పుతారు. దాన్ని ఓ గుంట గరిటలాంటి దాంట్లో పెట్టి గుండ్రంగా తిప్పుతూ బంతి ఆకారం తెస్తారు.



◆ గొట్టానికి చివరిగా ఉన్న గాజు బంతిని చాకుతో కత్తిరించి అడుగుభాగాన్ని చదును చేస్తారు. అంతే. వేడి పూర్తిగా చల్లారే వరకూ పక్కన పెట్టి తర్వాత దాన్ని ప్యాక్ చేసేస్తారు. వాటినే మనం బజార్‌లో కొనుక్కుంటాం.

◆ ఇది సాధారణంగా గాజు పేపర్ వెయిట్ తయారీలో పాటించే విధానం. ప్రాంతాల్ని బట్టి ఈ విధానంలో కొన్ని మార్పులు ఉంటుంటాయి. కొన్నింటిని ఒక్కొక్కటిగా మనుషులే తయారు చేస్తే మరి కొన్ని ఫ్యాక్టరీల్లో పెద్ద ఎత్తున తయారవుతున్నాయి. గాజు పేపర్ వెయిట్‌లతోపాటు ఇప్పుడు ప్లాస్టిక్, రెజీన్‌లతో చేసిన పేపర్ వెయిట్‌లనూ ఎక్కువగా వాడుతున్నారు.

పుట్టింది ఎప్పుడంట?


● 1845 నుంచి 1860ల మధ్యలో తొలిసారిగా యాంటిక్ పేపర్ వెయిట్‌లను తయారుచేశారు.
● జస్టిన్ స్కూబర్ట్ అనే ఆయన మొదటగా వీటిని తయారు చేశారని చెబుతారు. ఎక్కడంటే ఫ్రాన్స్‌లో.
● ఇప్పుడు మనం చూస్తున్న గాజు వెయిట్‌లు మాత్రం 1940ల తర్వాత పుట్టినవే.

లోపల పువ్వులెలా?

● ద్రవపు గాజు మెత్తబడే సమయంలో ప్రత్యేకమైన పరికరాల్ని ఉపయోగించి చిన్న పువ్వులు, ఆకుల్లాంటి డిజైన్‌లను ముందే చేసి పెట్టుకుంటారు. వాటిని వెయిట్ తయారు చేసేప్పుడు లోపలే ముందు అందంగా పేరుస్తారు. రంగులు అద్దడం అయినా అంతే. నీటి బిందువుల్లా కనిపించాలనుకున్న చోట స్ట్రాలాంటి గొట్టంలో నుంచి గాలిని ఊదుతారు. దీంతో లోపల సన్నని గాజు బుడగలొస్తాయి.



దారి కనుక్కోండి!



సబ్జెక్ట్ ల్యాబ్ - సైన్స్


ఇక్కడున్న బొమ్మలు, వాక్యాల ఆధారంగా ఖాళీల్లో వచ్చే పదాలేంటో కనుక్కోగలరా?

1. We [ ] with our
2. We [ ] with our
3. We [ ] with our
4. We [ ] with our
5. We [ ] with our



జవాబులు: స్కూల్ సవాల్: 1.1857 2.పోర్చుగల్ 3.నయా రాయ్‌పూర్
కవలలేవి: 2,4 సబ్జెక్ట్‌ల్యాబ్ - సైన్స్: 1.Smell 2.See 3.Listen 4.Taste 5.Touch

బింబా & బబ్లూ - అండమాన్‌లో సాహసాలు 1



ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?

స్కూల్ సవాల్

1. మన దేశంలో సిపాయిల తిరుగుబాటు ఎప్పుడు జరిగింది?
2. వాస్కోడీగామా ఏ దేశస్థుడు?
3. ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?



- షణ్ముఖరావు, తొమ్మిదో తరగతి
బి. నేతాజీ, ఏడో తరగతి,
జడ్పీహెచ్ స్కూల్, చల్లవానిపేట, శ్రీకాకుళం జిల్లా

ఆణిముత్యం

మంచిపనిని మించిన పూజలేదు, మానవత్వాన్ని మించిన సంపద లేదు

- మదర్ థెరిసా

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Thumb - థమ్
Subtle - సటల్

కవలలేవి?

ఒకేలా ఉన్న జతను పట్టుకోండి



ఈనాడు
విజయనగరం
గురువారం 4 జనవరి 2018 16 పేజీలు



సన్నద్ధం

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన షెడ్యూలు ఖరారైంది. ఈనెల 5న మధ్యాహ్నం బొబ్బిలిలో జరగనున్న జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఈ మేరకు బహిరంగ సభ ప్రదేశం వద్ద ఏర్పాట్లను బుధవారం మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు.. కలెక్టర్ వివేక్‌యాదవ్, ఎస్పీ పాలరాజులతో కలిసి పరిశీలించారు.

14 లో

కోత మాత్రమే కాదు ... ఇది సంద్రం ఘోష



ముక్కాం తీరంలో సముద్రపు కోత తీవ్రత

- బ్లూమూన్ కారణంగానే అలజడి
- ఇది అనేక సందర్భాల్లో ఏర్పడే పరిణామమే
- కోతకు.. తీరంలో ఇసుక తరిగిపోవడమే కారణం
- ఇలాగే వదిలేస్తే సముద్రం చొచ్చుకురావడానికి అవకాశం

ఈనాడు–విజయనగరం

బ్లూమూన్ కారణంగా సముద్రం 50 మీటర్లకు పైగా ముందు కొచ్చింది.. తీరాన్ని ఊచకోత కోసేసింది.. దగ్గరలో ఉన్న విద్యుత్తు స్తంభాలు కూలిపోవడంతో పాటు సిమెంటు రహదారి సైతం దెబ్బ తీసింది. ఇది మన కళ్లకు కనిపించేది. సంద్రం అలజడికి కారణ మదే అయినా కోతకు మాత్రం కారణాలు వేరేగా ఉన్నాయని సముద్ర అధ్యయన నిపుణులంటున్నారు. తీరంలో తరిగిపోతున్న ఇసుక నిల్వల కారణంగానే కోత తీవ్ర రూపం దాల్చుతున్నట్లుగా స్పష్టం చేస్తున్నారు.

జిల్లాలో తీర ప్రాంతం పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లోని 32 కి.మీ. పరిధిలోనే విస్తరించి ఉంది. పౌర్ణమి, అమావాస్య సమయాల్లో సముద్రపు ఆటుపోట్లు సాధారణ విషయమే.. అయితే ఈ నెలలో 2వ తేదీ, 31న పౌర్ణమి సందర్భంగా చంద్రుడు భూమికి అత్యంత (మిగతా 11పేజీలో)

తరిగిపోతున్న ఇసుక నిల్వలు: జిల్లా తీర ప్రాంతంలో క్రమేణా పెద్దమొత్తంలో ఇసుక కొట్టుకుపోవడం వల్ల ఒడ్డుకి దగ్గరలోనే లోతుగా గోతుల్లా ఏర్పడుతున్నాయి. సాధారణంగా సముద్రంలో మధ్యలో అలలు ఏర్పడే పరిస్థితి ఉండదు. తీరానికి దగ్గరగా వచ్చినపుడే అలలు పుట్టి భూమికి తగిలాక విరిగిపోతాయి. మన తీర ప్రాంతంలో ఇసుక కొట్టుకుపోవడం, కొత్తగా ఇసుక నిల్వలు ఏర్పడకపోవడం లాంటి కారణాలతో అలలు గతంలోలా కాకుండా తీరానికి మరింత దగ్గరలోకి చొచ్చుకొస్తున్నాయి. అందుకే తీరంలో కోత స్థాయి తీవ్రంగా ఉంటుంది. మరోవైపు అంతటా ఆవరిస్తున్న సముద్ర మట్టం పెరుగుదల సైతం దానికి దోహదం చేస్తుంది. మన తీర ప్రాంతంలో చేపలకంచేరు, కొండ్రాజుపాలెం, దిబ్బలపాలెం, తూడెం తదితర గ్రామాలకు సమీపంలో గతంతో పోల్చి చూస్తే భూమి కొద్దికొద్దిగా సముద్రంలో కలుస్తున్నట్లుగా స్థానికులు చెబుతున్నారు. కారణాలేవైనా క్రమేణా సంద్రం చొచ్చుకొస్తుందని అర్థమవుతుంది. ఇంకోవైపు నదుల గర్భాల్ని సైతం ఛిద్రం చేస్తున్న ఇసుక మాఫియా కారణంగా సంద్రంలోకి చేరే ఇసుక నిల్వలు భారీగా తగ్గిపోతున్నాయి. అందుకే ఇష్టారీతిన సాగుతున్న ఇసుక తవ్వకాల్ని నిలువరించకపోతే తీరానికి మరింత ప్రమాదమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



తీరంలో తరిగిపోతున్న ఇసుక నిల్వలు

పంచాయితీ రాజ్‌కుంది

- ముదిరి పాకాన పడుతున్న జడ్పీ వ్యవహారం
- వేర్వేరుగా జడ్పీటీసీ సభ్యులు, గుత్తేదారుల రహస్య సమావేశాలు
- పీఆర్ ఇంజినీరింగ్‌కు వ్యతిరేకంగా మంతనాలు
- మంత్రి గంటా చెంతకు పంచాయితీ

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే

జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో రచ్చకెక్కిన పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారుల వ్యవహారం ముదిరిపాకాన పడింది. ప్రజాప్రతినిధులు అధికారులు పోటాపోటీగా సమాలోచనలు చేస్తున్నారు. అధికారులు దీనికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసిన విషయం విదితమే. వారి చర్యలకు ప్రతిగా ప్రజాప్రతినిధులు ఒక్కటయ్యారు. వీరికి గుత్తేదారులు జత కలిశారు. బుధవారం వీరు వేర్వేరుగా రహస్య సమావేశాలు నిర్వహించారు. జడ్పీ అతిథి గృహం వేదికగా ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. మరోమారు సమావేశమై ఇంజినీరింగ్ (మిగతా 11పేజీలో)

శంబరలో ఉయ్యాలా కంబాల 4 లో...
నిరసనలు...నిలదీతలు రెండో రోజు జన్మభూమి సాగిందిలా 11 లో

శృంగవరపుకోట

కంచాలు వితరణ

బొద్దాం(వేపాడ), న్యూస్‌టుడే: బొద్దాంలో నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలకు 40 కంచాలు, 40 గ్లాసులు, 40 కూర కప్పులను అదే గ్రామానికి చెందిన జనపురెడ్డి బుచ్చి అప్పారావు బుధవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలోని నాలుగు కేంద్రాలలో చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవడానికి అనుకూలంగా ఉండేందుకు 4 జగ్గులను కూడా అందించినట్లు చెప్పారు.

సమైక్యతా భావానికి క్రీడలు అవసరం

ధర్మవరం, వీఆర్‌పేట(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: క్రీడలు సమైక్యతా భావం పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయని సర్పంచి గొర్లె దేముడు అన్నారు. ధర్మవరం జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం నాటి కబడ్డీ ఫైనల్ పోటీలను ఆయన మండల విద్యాశాఖాధికారితో కలిసి వీక్షించారు. చదరంగం, తొక్కుడుబిళ్ల వంటి ఆటలు విద్యార్థులతో ఆడించారు

ప్రజా సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి'



జాకేరు గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లలిత కుమారి

జాకేరు(వేపాడ), న్యూస్‌టుడే: రాష్ట్రం లోటు బడ్జెటులో ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట తప్పడం లేదని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి బుధవారం పేర్కొన్నారు. జాకేరు గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలో ఆమె పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రం రూ.16,500 కోట్ల లోటులో ఉందన్నారు. అయినప్పటికీ చంద్రన్న బీమా, ముఖ్యమంత్రి సహాయ నిధి, పింఛన్లు, రుణమాఫీ, వ్యవసాయ రాయితీ పరికరాలు, చంద్రన్నబాట, ఎన్టీఆర్ గృహాలు వంటి అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. తాజాగా కిడ్నీ బాధితులకు నెలరు రూ.2500 పింఛను ఇచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు.

గ్రామసభలకు ప్రజాస్పందన

లొట్లపలి, రామయ్యపాలెం(జామి), న్యూస్‌టుడే: లొట్లపల్లి, రామయ్యపాలెం గ్రామాల్లో బుధవారం నిర్వహించే జన్మభూమి-మా ఊరు గ్రామసభలకు ప్రజా స్పందన లభించింది. ఎంపీడీఓ గొర్రిపాటి శ్రీనువాసరావు ఆధ్వర్యంలో ఈ గ్రామసభలు జరిగాయి. తొలిత ఉప తహసీల్దార్ లక్ష్మణ ప్రసాదుతో జన్మభూమి పతిజ్ఞ చేయించారు.

సంక్షేమ కార్యక్రమాలకే 'మిత్ర'లు ఏర్పాటు

ముసిరాం(కొత్తవలస), న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందేలా చేయడం కోసం వెలుగు సంఘాలకు చెందిన సభ్యులను సాధికార మిత్రలుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నియమించారని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. ముసిరాంలో సర్పంచి చింతల రావయమ్మ అధ్యక్షతన ఎంపీడీవో పి.నారాయణరావు బుధవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రతి 35 కుటుంబాలకు నియమితులైన సాధికార మిత్రలు ద్వారా సంక్షేమ ఫలాలు అందుకోలేని వారిని గుర్తించి వారికి వీటిని అందించడమే వీరి నియామక ఉద్దేశంగా చెప్పారు

పింఛన్లు...చంద్రన్నకానుకలు....

అలమండ(జామి), న్యూస్‌టుడే: మండలంలోని అలమండ గ్రామంలో జన్మభూమి-మా ఊరు గ్రామసభ బుధవారం నిర్వహించారు. ఈ గ్రామసభకు ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి అమరావతి నిర్మిస్తున్నారని, ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు పింఛన్లు, రేషను కార్డులు, చంద్రన్న బీమా, చంద్రన్న కానుకలు వంటివి ఇస్తున్నారని, వీటన్నింటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

గొల్జాంలో కబడ్డీ పోటీలు

గొల్జాం(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: ప్రభుత్వ సూచనల మేరకు జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా క్రీడా పోటీలు పలు చోట్ల నిర్వహిస్తున్నారు. బుధవారం గొల్జాం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు కె.లక్ష్మి ఆధ్వర్యంలో రీజనల్ స్పోర్ట్సు అధికారి జి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో వ్యాయామ ఉపాధ్యాయుడు ఆర్.రాజేశ్వరరావు బాలికలతో కబడ్డీ ఆడించారు

ముసిరాం/వియ్యంపేట(కొత్తవలస), న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా కొత్తవలస మండలంలోని ముసిరాం, వియ్యంపేట పంచాయతీల్లో గ్రామసభలు సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



వామన అవతారం పద్య నాటిక ప్రదర్శిస్తున్న విద్యార్థులు

సీతారాంపురం, ముసిడిపల్లి, వీకేపల్లి(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: విభజన సమయంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉండటం వల్ల రాష్ట్రం పురోగమనంలో పయనించేందుకు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని మండలాధ్యక్షుడు రెడ్డి వెంకన్న అన్నారు.

గొల్జాం(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: గ్రామాల్లో శుభ్రత వల్ల సమాజ ప్రగతి వికసిస్తుందని జన్మభూమి మాఊరు ఎస్.కోట నియోజకవర్గ పరిశీలకులు (స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరు) వీఎస్ భార్గవ్ పేర్కొన్నారు. బుధవారం గొల్జాం గ్రామంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు



సోంపురంలో గ్రామసభకు గేదెను తీసుకువచ్చిన గ్రామస్థుడు

గ్రామసభల్లో సమస్యల మొర

సోంపురం(వేపాడ), న్యూస్‌టుడే: మండలంలోని సోంపురం, అరిగిపాలెం, కరకవలస, జాకేరు గ్రామాల్లో బుధవారం నిర్వహించిన గ్రామసభల్లో ప్రజలు సమస్యలను మొరపెట్టుకున్నారు. సోంపురం గ్రామంలో నిర్మించుకున్న మరుగుదొడ్లకు, పక్కా గృహాలకు బిల్లులు మంజూరు కాలేదంటూ పలువురు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ శివారులోని అరిగిపాలెం వద్ద మురుగునీటి సమస్య తలెత్తుతుందని వీధికి చెందిన ప్రజలు మొరపెట్టుకున్నారు. అగ్నిప్రమాదంలో కాలిపోయిన తన పాడిగేదెకు వైద్య ఖర్చులు భరించలేకపోతున్నానంటూ చింతల శ్రీను అనే రైతు నేరుగా గేదెను గ్రామసభకు తీసుకువచ్చారు.

కిచెన్‌గార్డెన్ అభివృద్ధి చేయాలి

-పాఠశాల విద్య ఉప సంచాలకులు భార్గవ్

ముసిరాం(కొత్తవలస), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలు అన్నింటిలోనూ కిచెన్‌గార్డెన్ అభివృద్ధిచేసి పండించిన వాటిని మధ్యాహ్న భోజనంలో వినియోగించాలని పాఠశాల విద్యాశాఖ ఉప సంచాలకులు(అమరావతి)వి.ఎస్.భార్గవ్ సూచించారు. 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమానికి ఎస్.కోట నియోజకవర్గ పరిశీలకులుగా నియమితులు అయిన ఆయన బుధవారం ముసిరాంలోని ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించారు. ఈ పాఠశాల ఆదర్శంగా ఉందని కితాబు ఇచ్చారు. మధ్యాహ్న భోజనం తయారీని పరిశీలించారు. పాఠశాల ఆవరణ పచ్చదనంతో నిండి ఉండటంపై సంతోషం వెలిబుచ్చారు. విధిగా గుడ్లు పెట్టాలని, గుడ్లు చిన్నవి వస్తే తమకు తెలియజేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.



ఉడికించిన గుడ్లు పరిశీలిస్తున్న ఉప సంచాలకులు భార్గవ్

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

శివరామరాజుపేట(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కారమే జన్మభూమి కార్యక్రమం నిర్వహణ ముఖ్య ఉద్దేశమని ఉప కలెక్టరు, మండల ప్రత్యేకాధికారి ఎం.గణపతిరావు అన్నారు. శివరామరాజుపేట కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్నారులు ప్రదర్శించిన హాస్య నాటిక అందర్నీ ఆకట్టుకుంది. బుర్రకథ ద్వారా సంక్షేమ, అభివృద్ధి పథకాలు వివరించారు.



సీతారాంపురం సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకన్న

కళ్లెంపూడి(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకుంటేనే సత్ఫలితాలు పొందగలుగుతారని, అందుకు వేదిక జన్మభూమి కార్యక్రమమని మండల ప్రత్యేక అధికారి (డీపీఓ) బి.సత్యనారాయణ తెలిపారు. బుధవారం కళ్లేపల్లిలో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జన్మభూమి కార్యక్రమ ప్రధాన ఉద్దేశాన్ని గ్రామస్థులకు వివరించారు.



కళ్లెంపూడి సభలో మాట్లాడుతున్న డీపీఓ సత్యన్నారాయణ

సమష్టిగా కృషి చేయాలి

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: శృంగవరపుకోట నియోజకవర్గం జన్మభూమి-మాఊరు కార్యక్రమ పరిశీలకులుగా పాఠశాల విద్యా సహాయ డైరక్టరు వీఎస్ భార్గవ్ నియమితులయ్యారు. బుధవారం సాయంత్రం ఆయన ఎస్.కోటలో ఒక ప్రవేట్ లాడ్జీలో ఉన్నారు. మండల విద్యాశాఖాధికారి బి.అప్పారావు, యూటీఎఫ్ మండల శాఖ గౌరవ అధ్యక్షులు జీవీ సూర్యనారాయణ, అధ్యక్షులు జీవీ రమణ, సీఆర్పీ స్వామినాథన్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు జరిగిన జన్మభూమి కార్యక్రమాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. విజయవంతం కావడానికి సమష్టిగా కృషి చేయాలన్నారు.



భార్గవ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎంఈవో

పదో తరగతి తొలిమెట్టు

రంగారాయపురం(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దుకునేందుకు పదోతరగతి తొలిమెట్టని, ఉత్తమ ఫలితాల సాధనకు ఇప్పటి నుంచి విద్యార్థులు కృషి చేయాలని అందుకు అనుగుణంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఎల్.కోట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ ఈశ్వరరావు, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. బుధవారం రాత్రి రంగారాయపురం గ్రామంలో ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థుల ఇళ్లకు వెళ్లి చదువుపై ఆరా తీశారు. పాఠశాలకు వస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశమై విద్యాప్రగతి, తల్లిదండ్రుల బాధ్యత, విద్యార్థుల భవిష్యత్తు గురించి వివరించారు. పదోతరగతిలో ఉత్తమ విద్యాప్రగతికి సహకరించాలన్నారు. విద్యార్థి ఇంటికి చేరుకున్న తరువాత తల్లిదండ్రులు బాధ్యతనెరగాలన్నారు. చదువుపై శ్రద్ధ కనబరిచే విధంగా ప్రోత్సహించాలని వివరించారు. టీవీ చూడవద్దని చెప్పారు. రాత్రి, తెల్లవారి జామున లేచి చదివించాలని చెప్పారు. పలువురు సాధించిన విద్యాప్రగతి, భవిష్యత్తు గురించి వివరించారు. 10/10 గ్రేడు సాధించాలని అందుకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. విద్యార్థుల అందరి ఇళ్లకు వెళ్లారు.



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు ఈశ్వరరావు, ఉపాధ్యాయ బృందం

ప్రజలకు అవగాహన

అర్ధానపాలెం(కొత్తవలస), న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్వహిస్తున్న 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా కొత్తవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల తరపున అర్ధానపాలెం గ్రామంలో బుధవారం 'కుటుంబ వికాసం-సమాజ వికాసం'పై ప్రజలకు అవగాహన కలిగించారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ నిర్వాహకులు కోరాడ రమణ ఆధ్వర్యంలో విద్యార్థులు కళాశాల నుంచి అర్ధారపాలెం వరకు ర్యాలీగా వెళ్లి గ్రామంలోనూ ర్యాలీ చేశారు. ఆరోగ్యం, వ్యక్తిగత శుభ్రత, ప్రభుత్వ పథకాల వినియోగంపై ప్రజలకు అవగాహన కలిగించారు. పాఠశాల ఆవరణలో సెమినార్ నిర్వహించి జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు.



కళాశాల నుంచి ర్యాలీగా బయలుదేరిన విద్యార్థులు

శృంగవరపుకోట

విద్యుత్తు బిల్లుల సమాచారం

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గృహ వినియోగానికి సంబంధించిన బిల్లులు ఎస్.కోట విద్యుత్తు కార్యాలయం వద్ద వసూలు చేస్తారు. అనంతరం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు వ్యాపార, పరిశ్రమలకు సంబంధించిన విద్యుత్తు బిల్లులు స్వీకరిస్తారని జూనియర్ సహాయకులు సీహెచ్.రామునాయుడు తెలిపారు.

ఆనందలహరి



గోడలపై ఉన్న అందమైన బొమ్మలు

- ముకుందపురం పాఠశాలను తీర్చిదిద్దారు
- ఒత్తిడిలేని ఆహ్లాదకర విద్యే లక్ష్యం
- సాంకేతిక పరిజ్ఞానం జోడింపు

సర్కారు బడి తన ఒరవడి మార్చింది. అస్తమానం పుస్తకాలతో కుస్తీలు పట్టే విధానానికి స్వస్తి పలికింది. ఒత్తిడిలేని ఆహ్లాదకరమైన విద్య అందించాలని సంకల్పించింది. దీనికి సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా జోడించాలని నిశ్చయించుకుంది. దీనికి విద్యార్థుల తల్లిదండ్రులు ఊతమిచ్చారు. ఇంకేముంది. రూ. లక్షలు పోసి చిన్నారులను చదివించుకొనే కార్పొరేటు పాఠశాలలను తలదన్నేలా తయారయ్యాయి ఆనందలహరి అభ్యసన కేంద్రాలు....

– ముకుందపురం(వేపాడ), న్యూస్‌టుడే

ప్రభుత్వం మంజూరు చేసిన సుమారు రూ. 1.60 లక్షల విలువ చేసే బోధనా సామగ్రిని అమర్చేందుకు ముకుందపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నిర్విరామంగా శ్రమించారు. ఒకటి, రెండు తరగతుల విద్యార్థుల కోసం ఒక ప్రత్యేక గదిని కేటాయించారు. దాతల సహకారంతో రూ. 15,000 ఖర్చు చేసి రంగులతో అందంగా తీర్చిదిద్దారు. గోడలపై బొమ్మలు, చార్టులతో ఆకర్షణీయంగా తయారు చేశారు.

ఒత్తిడి లేని ఆహ్లాదకర విద్య: ఒకటి, రెండు తరగతుల చిన్నారులకు పలక బలపాలతో పనిలేకుండా ఆహ్లాదకర వాతావరణంలో ఒత్తిడి లేని విద్యను అందిస్తున్నారు. ఒక్కో చిన్నారికి ఒక పెట్టెనే ఏర్పాటు చేసి దినచర్యను నమోదు చేస్తున్నారు. ప్రతి విద్యార్థిపైనా ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. సమూహానికి స్వస్తి పలికి విద్యార్థి వారీగా బోధనకు శ్రీకారం చుట్టారు. నిచ్చెన విధానంలో విద్యాబోధన ఆకర్షణీయంగా మారింది. పిల్లలకు సాంకేతిక పరిజ్ఞానం జోడించేందుకు నాలుగు ట్యాబులను, ఉపాధ్యాయులకు ఒక ట్యాబును ప్రభుత్వం మంజూరు చేసింది. నాలుగు టేబుళ్లు, ర్యాకులు, 60 ట్రేలు, వివిధ రకాల బొమ్మలతో కూడిన కార్డులు సరఫరా చేసింది. వీటిని వినియోగించడంలో ముకుందపురం పాఠశాల ఉపాధ్యాయులు సఫలీకృతులయ్యారు.



తరగతి గదిని అలంకరిస్తున్న ఉపాధ్యాయులు

మండలానికి రెండు మంజూరయ్యాయి

వేపాడ మండలానికి రెండు ఆనందలహరి అభ్యాసన కేంద్రాలు(అలా) మంజూరయ్యాయి. ముకుందపురం, ఆతవ ప్రాథమిక పాఠశాలలకు వాటిని కేటాయించాం. ముకుందపురం కేంద్రం ప్రారంభానికి సిద్ధంగా ఉంది.

-మంతా నాగేశ్వరరావు, మండల విద్యాధికారి, వేపాడ.

'రైతులకు నష్టం జరిగితే ఊరుకోం'

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: పైపు లైను ఏర్పాటు విషయంలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అందించే విషయంలో అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని వైకాపా నాయకులు, జడ్పీటీసీ మాజీ సభ్యులు అల్లు జోగినాయుడు అన్నారు. బుధవారం రాత్రి పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఒడిశా రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల వరకు 1,140 కిలో మీటర్ల పైపు లైన్లు వేస్తున్నట్లు చెప్పారు. పారాదీప్ నుంచి హైదరాబాద్ వరకు వేసే ఈ పైపులైనుకు సంబంధించి రైతుల నుంచి భూసేకరణ చేస్తున్నారు. ఇందులో విజయనగరం జిల్లాకు వచ్చే సరికి మన నియోజకవర్గంలోని జామి, ఎస్.కోట, ఎల్.కోట, కొత్తవలస మండలాలకు చెందిన రైతులు తమ భూములు కోల్పోతారు. వారికి 1968 చట్ట ప్రకారం మార్కెట్ విలువలో 10శాతం ఇచ్చే ఆలోచనలో ఉన్నారు. అలా కాకుండా 2013 చట్టం ప్రకారం భోగాపురం విమానాశ్రయం ఏర్పాటుకు సేకరించిన భూములకు సంబంధించి రైతులకు ఇచ్చిన పరిహారంలా ఆరు రెట్లు అదనంగా పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండు చేశారు. ఈ విషయంలో పార్టీపరంగా రైతులకు అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు. వీరనారాయణం, ఎస్.కోట ఎమ్పీటీసీ సభ్యులు సత్యనారాయణ, కుమార్, వైకాపా నాయకులు గౌరినాయుడు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జోగినాయుడు

సాంకేతిక రంగంలో రాణించడానికి శిక్షణ

నరపాం(కొత్తవలస), న్యూస్‌టుడే: నరపాంలోని కోస్టల్ ఇంజినీరింగ్ కళాశాలలో పాలిటెక్నికల్ మెకానికల్ విభాగంలో 2, 3 సంవత్సరాలు చదువుతున్న విద్యార్థులకు ఆటోకాడ్(ఏయూటీవోసీఏడీ), కేటీయ(సీఏటిఐఏ)అంశాల్లో నాలుగు రోజులు ప్రత్యేక శిక్షణ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఆర్.కె.నరసింహరాజు బుధవారం విలేకరులకు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నైపుణ్య శిక్షణ సంస్థ(ఏపీఎస్ఎస్‌డీసీ), కోస్టల్ కళాశాల సంయుక్తంగా ఈ శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. సాంకేతి రంగంలో ఉన్నతంగా రాణించడానికి ఈ శిక్షణ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఏపీఎస్ఎస్‌డీసీ తరఫున కృష్ణ, తపన్‌కుమార్, ప్రియదర్శు, సుధీర్, సత్యపవన్, కళాశాల మెకానికల్ విభాగం నుంచి ఎం.మౌళికుమార్, జి.నాయుడు శిక్షణ నిర్వహిస్తున్నారని వివరించారు.

104 వైద్య సమాచారం

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో గురువారం 104 వైద్య సేవలు లభిస్తాయి. లక్కవరపుకోట, అలమండ, బొద్దాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఖాశాపేట, ముత్యాలమ్మపాలెం, బలరాంపురం, ఎం.కె.వలస, ఎస్.కె.ఎస్.ఆర్.పురం, కేజీపూడి గ్రామాలలో వైద్య సిబ్బంది వైద్య సేవలందిస్తారు

కొత్తవలస: శ్రీజయా (ఏసీ డీటీఎస్): ఒక్క క్షణం, శ్రీలక్ష్మినరసింహ (ఏసీ డీటీఎస్): హలో, రాజా సినీ మాక్స్ (ఏసీ డీటీఎస్): ఎంసీఏ **ఎస్.కోట:** వెంకటేశ్వర: హలో, శ్రీనివాస:2 కంట్రీస్

విద్యుత్తు బిల్లులు వసూలు: కొత్తవలస విద్యుత్తు ఉప కేంద్రం, మంగళపాలెంలో బిల్లులు తీసుకుంటారని ఈపీడీసీఎల్ కొత్తవలస సహాయ ఇంజినీరు బి.రవి చెప్పారు.

సీపీఎం మహాసభల జయప్రదానికి పిలుపు



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

కొత్తవలస, న్యూస్‌టుడే: ఈనెల 8, 9 తేదీల్లో పార్వతీపురంలో నిర్వహిస్తున్న సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కమిటీ సభ్యులు డేగల అప్పలరాజు, కొత్తవలస మండల కన్వీనరు గాడి అప్పారావు పిలుపు ఇచ్చారు. మహాసభల గోడ పత్రికను కొత్తవలసలో బుధవారం వీరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధి, పట్టణ ప్రజల సమస్యలపరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న సీపీఎం మహాసభల్లో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఇందులో భాగంగా 9న ఉదయం 10 గంటలకు బెలగాం రైల్వేస్టేషన్ నుంచి ర్యాలీ, 11 గంటలకు పార్వతీపురం పాతబస్టాండ్ వద్ద బహిరంగ సభ ఉంటాయని తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ అధ్యక్షతన జరిగే సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్.నర్సింగరావు, ఎం.కృష్ణమూర్తి, ఎం.వి.ఎస్.శర్మ పాల్గొంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నమ్మి చిన బాబు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు ప్రశంసలు





విజేతలుగా నిలిచి బహుమతులందుకుంటున్న సంధ్య, శ్రావణి

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వ విద్యాలయం స్థాయి యువజనోత్సవాల్లో స్థానిక వివేకానంద కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా వారికి బుధవారం కరస్పాండెంట్ సీహెచ్ ఆర్‌కే ప్రసాదు, ప్రధానాచార్యులు ఎం. భాస్కరరావు అభినందనలు తెలిపారు. గత నెల 30న విజయనగరం లో జరిగిన జిల్లా స్థాయి ఎన్.ఎస్.ఎస్.యువజనోత్సవాల్లో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న పి.సంధ్య, ఆల్తి శ్రావణి విజేతలుగా నిలిచారు. ఈనెల 2న విశ్వవిద్యాలయం స్థాయిలో నిర్వహించిన పోటీల్లో రంగవల్లిలో సంధ్య ప్రథమ, శ్రావణి పాటల పోటీలో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గేదెల సత్తిబాబు తెలిపారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు



టీఎల్ఎం ప్రదర్శన



ఆహా.. ఏమి రుచి..

ముసిరాం(కొత్తవలస), న్యూస్‌టుడే: ముసిరాంలో బుధవారం నిర్వహించిన 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో టీఎల్ఎం, అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె.శివాజీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, ఐసీడీఎస్ పీవో ఆర్.ఉషారాణి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వీటిని ప్రదర్శించారు. పాఠశాలలో వినియోగిస్తున్న టీఎల్ఎం, వివిధ రకాల పౌష్టికాహార వంటకాలను ప్రజలు పరిశీలించి వాటి గురించి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాహకులను అధికారులు అభినందించారు.

మహిళా విద్యకు సావిత్రిబాయిపూలే కృషి మరువలేనిది



ఉపాధ్యాయినులతో బీసీ సంఘం నాయకులు

విజయనగరం కోట, న్యూస్‌టుడే: మహిళలు అక్షరాస్యులు కావాలని, ఇందు కోసం నిరంతరం కృషి చేసిన సావిత్రిబాయిపూలే సేవలు మరువలేనివని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ముద్దాడ మధు తెలిపారు. సావిత్రిబాయిపూలే జయంతి కలెక్టరేట్ కూడలిలో ఉన్న పూలే విగ్రహం వద్ద బుధవారం మహిళా ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా నిర్వహించారు. నాయకులు గొట్టాపు చిన్నంనాయుడు, ముదిలి నాగభూషణ్, పొట్నూరు భాస్కరరావు, బీవీఆర్‌కే ప్రసాద్, గొలగాన రమేష్, ఆచార్య రామకృష్ణారావు, చోడి ఆదినారాయణ, శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెదపోలమాంబ ఉయ్యాలా కంబాల



అమ్మవారి ఘటాలతో తరలివస్తున్న భక్తులు

శంబర,(మక్కువ), న్యూస్‌టుడే: శ్రీ శంబర పోలమాంబ మేనత్త అయిన శ్రీ పెదపోలమాంబ అమ్మవారి ఉయ్యాలా కంబాల ఘనంగా నిర్వహించారు.. అమ్మవారి అనుపోత్సవంలో భాగంగా మంగళవారం చదురుగుడి నుంచి బయలుదేరిన అమ్మవారి ఘటాలు గ్రామంలోని రాత్రంతా ఊరేగించి ఉదయం అమ్మవారి యాత్రా స్థలం గద్దె వద్దకు చేరుకున్నాయి. అక్కడ ఏర్పాటు చేసిన ఉయ్యాలా కంబాలా ఆడి భక్తులను ఆనందింపచేశారు. అనంతరం అక్కడ నుంచి నూతన వస్త్రాలపై నడుచుకుంటూ సీబిల్లి పెద్దవలస గ్రామ రహదారిలో ఉన్న పెద్దమ్మవారి గుడి వద్ద అంపకం చేశారు. అమ్మవారిని సాగనంపేందుకు వందలాది మంది భక్తులు తరలివచ్చారు.

CLASSIFIEDS

EDUCATION

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ఫైర్ & సేఫ్టి, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్, కోర్సు తర్వాత జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్ కలదు. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

4వ జన్మదిన శుభాకాంక్షలు



శ్రీ మహంతి గాయత్రిసాత్విక
బెలివలస, పూసపాటిరేగ మండలం

చి॥ గాయత్రిసాత్విక జన్మదిన శుభవేళ నిండునూరేళ్లు ఆయురారోగ్యములతో వర్ధిల్లాలని దీవిస్తూ...

తాతయ్య: మహంతి చిన్నంనాయుడు MPP జిల్లా TDP అధ్యక్షులు
నాన్నమ్మ: అప్పలరాజు
తాతయ్య: కంది సూర్యనారాయణ, Ex. ZPTC
అమ్మమ్మ: అప్పలరాజు
నాన్న: వెంకట సురేష్
అమ్మ: సంధ్యారాణి
చెల్లి: రాహిని శాన్వి

JOBS

Job Supported Meidcal Coding & CPC Training @ Joshi Medicode, Visakhapatnam, Ph: 9032795333, www.joshimedicode.com.

MARKETING / SALES

Required Sales Executives for HDPE Pipe & UPVC Pipe, CPVC Pipe Mfg.Co. Candidates with 1-2 Years Experience in Pipe/ Related Industry Can Apply. for Vizianagaram/ Srikakulam Mail: hyderabad@oriplast.com Contact No: 040-65983033/ 9908853628

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

ప్రముఖ నెట్‌మార్కెటింగ్ కొరకు డీలర్స్ డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. Franchise కొరకు సంప్రదించండి. 8142657223, 040 38163916.

BUSINESS OFFER

హోల్‌సేల్ వస్త్రవ్యాపారంలకు మావద్ద ఆల్ శారీస్, డ్రెస్‌మెటీరియల్స్, షూటింగ్ షర్టింగ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు లభించును. Hyd: 7095930991/ 9121017798/ E/G ద్వారపూడి: 7337530469

ప్లాస్టిక్ ఇంజక్షన్ మౌల్డింగ్ మేన్యువల్ మెషిన్స్. రా మెటీరియల్ సప్లై చేసి తయారైన ప్రొడక్ట్ కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్, నె॥ 20 వేలు పైగా ఆదాయం. (నో ఛార్జెస్). R.J. ఎంట॥ - 95818 61964.

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారీ మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు బై బ్యాక్ అగ్రిమెంట్, (నో చార్జెస్). స్త్రై ఇంజినీరింగ్, వైజాగ్ - 77940 62711.

ఇంటివద్ద ఉండి బోయిలింగ్ జీడిపప్పు యూనిట్ 20 Kg నుండి 200 Kg తయారుచేసుకొనే కెపాసిటీ యూనిట్ మీ ఆర్డర్‌పై తయారుచేసి అమ్మడును. సంప్ర॥ 7032502069.

BUILDING & CONSTRUCTION

SEPTIC TANK CLEANING

మధు సెప్టిక్ (1999): 18 సం॥ల అనుభవం గల నమ్మకమైన సంస్థ. సెప్టిక్ ట్యాంక్ క్లీనింగును వాక్యూమ్ లోడర్ మిషన్‌తో తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో క్లీన్ చేయబడును. 9885298108, 9885298103.

EDUCATION

Hotel Management కోర్సు Training తదుపరి Full/Part Time Placementకు అవకాశం. MJS College, NAD, Vizag. Ph: 9701834288

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 79953 92747, 96030 55647.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీగాయత్రిదేవి జ్యోతిష్యాలయం S.V.శాస్త్రి గారు బొటనవేలిముద్ర, హస్తరేఖలు, ఫొటో, జాతకం చూసి జ్యోతిష్యం చెప్పబడును. ఉద్యోగం, వివాహం, ఆరోగ్యం, సంతానం ఎటువంటి సమస్యలున్నా సంప్రదించండి. విజయనగరం. సెల్: 9701778711.

REAL ESTATE

FLAT FOR SALE

కలెక్టరేట్ Jn. దగ్గర 1400 Sft N/F & 700 S/F అమ్మకం. Note: కాంట్రాక్ట్ పద్ధతిపై ఇళ్ళు నిర్మించి ఇవ్వబడును. నాణ్యతకు నమ్మకమైన సివిల్ ఇంజినీరింగ్ సంస్థ వెంకటేశ్వర డెవలపర్స్ 9908177769.

రూ॥ 50 వేలు డౌన్‌పేమెంట్‌తో 2 లక్షల డిస్కౌంట్ 18.5 లక్షల Flat 16.5 లక్షలకే పొందండి. 2 B/R, 1000 Sft, Car Parking & Lift VZM, పెదతాడివాడ ఆంధ్రాబ్యాంక్ దగ్గర Con: 89777-77899.

PLOT FOR SALE

VZM R&B Jnకు 2 K.M దూరంలో అప్పలక్ష్మి గుడివద్ద 700 గ॥ N/W/S/F, 300 S/F, 240 N/F వెంకటేశ్వర డెవలపర్స్. 9908177769.

222 చ॥గ॥ల ఉడా Plot VZM నుండి 4 KM దూరంలో 6 లైన్ బైపాస్ రోడ్‌కు 3వ Plot అమ్మకమునకు కలదు. Con: 7396622711.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 185 /- మాత్రమే
సంప్రదించండి: 9000866020, 8008709765

విజయనగరం, కంటోన్మెంట్, ఉడాకాలనీ ఫేజ్-III ఆనుకొని ఉడా అప్రూడ్ లే-అవుట్ నందు ఇంటి స్థలములు అమ్మకానికి కలవు. C: 9553260124, 9866962023

JOBS

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail:irpin-fratech@yahoo.in.

Excellent Career Opportunities for Denties in Gadam Dental. Eligible candidates will get Good Remuneration, Accommodation preference for Couple. Dentists. ✆ 9490399902.

విజయనగరం కంటోన్మెంట్ వద్ద 24 గంటలు ఇంటిపని వంటపని చేయుటకు ఒక చురుకైన ఆడ మనిషి కావలెను. ఫోన్: 7799100527

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ.✆ 7032025222

కార్గో సర్వీసెస్‌లో పనిచేయుటకు లోడర్స్, డెల్వర్స్, ప్యాకింగ్ బాయిస్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ (స్త్రీ/పు) కావలెను. జీతం: రూ. 14000 - 19000/- Age: 18-35 లోపు. ✆ 95423 73962, 95423 27384.

రెడీమేడ్‌షాపులో స్టాఫ్ (M/F) కావలెను. జీతం+ కమీషన్+ 4+2 రోజులు= 9000/- నుండి 10 వేలు వరకు. హాస్టల్+ భోజనం సౌకర్యం పవన్ ఫ్యామిలీ ఆఫర్ మాల్, ద్వారకానగర్, వైజాగ్. Ct: ✆ 94408 02452, 94408 02456.

MARKETING / SALES

Diploma in Mechnical Engineering Or B.Sc Science Graduates Required for Selling Industrial Equipments like Pumps, Valves, Heat Exchangers, Location Vizag. 2-3 years of Experience Preferred. Send Resume to sales@nuwayengg.com Contact: 08912751392/ 2746150

TOURS & TRAVELS

14 రో॥ నేపాల్- ముక్తినాథ్ యాత్ర. ఖాట్మాండ్, ముక్తినాథ్, జనక్‌పూర్, లుంబిని, పోఖ్రా, మనోకామ్న, కాశీ తే. 27.03.18 Rs @ 15,999/- పసుపతినాథ్ ట్రావెల్స్ ✆ 96767 43487.

18 రో॥ అమర్‌నాథ్ & పంచకన్యలు యాత్ర అమృత్‌సర్, వైష్ణవిదేవి జమ్ము, నైనాదేవి, చింతపూర్ణి, కాంగ్ర వజ్రేశ్వరి, జ్వాలాముఖి, చాముండా, ధర్మశాల రైల్వే యాత్ర తేది: 27-07-18 అన్ని ఖర్చులతో మనిషి ఒక్కరికి 22,999/- Shree Rajesh Travels Vizag. 9347559136, 9963186928.

అధిక దిగుబడులకు శాస్త్ర వేత్తలు సూచనలు వినాలి

ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు

భీమసింగి షుగర్సు(జామి), న్యూస్‌టుడే: భీమసింగి సహకారం చక్కెర కర్మాగార రైతులు చెరకులో అధిక దిగుబడులకు శాస్త్రవేత్తలు సలహాలు సూచనలను పాటించాలని గజపతినగరం ఎమ్మెల్యే కె.నాయుడు కోరారు. బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే కర్మాగార కల్యాణ మండపం వద్ద ఆకాపల్లి శాస్త్రవేత్తలతో చెరకు పంటలో సాగుపై సలహాలు సూచనలకు రైతు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల కోసం ఎన్నో వ్యయప్రయాసలు ఓర్చి ఎంతో నైపుణ్యత గత శాస్త్రవేత్తలు మీ ముందుకు వచ్చారని తెలిపారు. సాగుపరంగా అధిక దిగుబడులకు సలహాలు సూచలు ఇస్తారని, ఆర్థికపరంగా ఎవరైనా ఇబ్బందులు పడుతుంటే... మాట్లాడితే చెరకు రైతులను ఆదుకుంటానని, చెరకు సాగు విస్తీర్ణం పెంచాలని కోరారు. కర్మాగార ఎం.డి. ఎం.సత్యనారాయణ మాట్లాడుతూ చెరకు రైతులు శాస్త్రవేత్తలు చెప్పిన సలహాలు సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలని కోరారు. ఎంతో పరిశోధనలు చేసి ప్రతినిత్యం బిజీగా ఉండే శాస్త్రవేత్తలు మన ముంగిటకు రావడం మన అదృష్టమని తెలిపారు. సభాధ్యక్షుడు అనకాపల్లి ఎన్.జి.రంగా పరిశోధనా కేంద్ర సీనియర్ డాక్టరు శాస్త్రవేత్త కె.కృష్ణప్రసాదుజీ మాట్లాడుతూ సాంప్రదాయ పద్ధతుల్లో సాగుకు రైతులు స్వస్తి పలకాలని తెలిపారు. మొక్కతోటలు ఒకటి రెండు సార్లు కంటే ఉంచవద్దని సూచించారు. చెరకులో అధిక దిగుబడికి సేంద్రీయ వ్యవసాయం చేయాలని సూచించారు. చెరకు సాగులో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో సవివరంగా వివరించారు. ముఖ్యంగా అధిక దిగుబడులు సాధించడానికి రైతు ప్రయత్నాలు చేయాలని, లేకపోతే గిట్టుబాటు ఉండదని తెలిపారు. దిగుబడులు పెండానికి మా వంతు సలహాలు సూచనలు ఇస్తాం మీరు ఆచరించాలని కోరారు. ఇంకా సమావేశంలో వివిధ విభాగాలకు చెందిన శాస్త్రవేత్తలు డాక్టరు ఎ.అప్పలస్వామి, బి.భవాని, సి.హెచ్. రామలక్ష్మి, భీమసింగి షుగర్సు ప్రధాన వ్యవసాయాధికారి విశ్వేశ్వరరావు, వివిధ మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

ఆర్ఎం తీరుకు నిరసనగా దీక్షలు

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: ఆర్టీసీ రీజనల్ మేనేజరు తీరుకు నిరసనగా రెండు రోజుల రిలే నిరాహార దీక్ష బుధవారం రీజనల్ పరిధిలోని 9 డిపోల వద్ద చేపట్టినట్లు ఎన్ఎంయు రీజనల్ కార్యదర్శి బీఎస్‌రాములు తెలిపారు. ఎన్ఈసీ రీజనల్‌లో పరిష్కారం కాని అనేక సమస్యలపై అధికారంలోకి వచ్చిన మూడేళ్ల నుంచి ఆర్ఎంతో అనేక పర్యాయాలు చర్చలు జరిపినట్లు తెలిపారు. వినతిపత్రం ఇచ్చినా ఫలితం కనిపించలేదన్నారు. దీంతో దీక్షలు చేపట్టవలసి వచ్చిందన్నారు. ముఖ్యంగా తన దిగువ స్థాయి సిబ్బంది దిని ఆయన అదుపులో ఉంచుకోలేక పోవడంతో ఎన్ఎంయు కార్మికులపై వారు కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు. ఇదే విషయం ఆర్ఎం దృష్టికి తీసుకువెళ్లిన లాభం లేకపోవడం బాధాకరమన్నారు. దీక్షల్లో రాములుతో పాటు జోనల్ కార్యదర్శి పీజీఆర్,కె.దేముడు, జీవీరమణ, ఆర్‌బీనాయుడు, డి. ఆనంద్, పీకేరావు,బి.త్రినాథ్ ప్రాంతీయ కమిటీ సభ్యులు ఎంవీరమేష్, కె.రవిచంద్ర పాల్గొన్నారు. డిపో కమిటీ ఆధ్వర్యంలో దీక్షలు ప్రారంభం అయ్యాయి.



ఎస్.కోట డిపో ఆవరణలో రిలే దీక్షల్లో ఎన్ఎంయూ కార్మికులు

12న రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలు

కొత్తవలస, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని కొత్తవలస మండలం నిమ్మలపాలెం పంచాయతీ శివారుగ్రామం రాయపురాజుపేటలో ఈనెల 12న మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్వామి వివేకానంద యూత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులంతా ఈ పోటీలో పాల్గొనవచ్చునని తెలిపారు. ఒక బృందంలో ఐదుగురు సభ్యులు మాత్రమే పాల్గొనడానికి అర్హులని పేర్కొన్నారు. పోటీలో పాల్గొవాలనుకునేవారు ఈనెల 10వ తేదీలోగా చరవాణి నెంబర్లు 9492572441, 9032885795ల్లో సంప్రదించి పేర్లు నమోదుచేసుకోవాలని సూచించారు.

ఉద్యోగాలు ఇప్పిస్తామన్న వారి మాటలు నమ్మొద్దు

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస మండలంలోని జిందాల్ స్టెయిన్ లెస్ లిమిటెడ్ పరిశ్రమలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పేవారి మాటలు నమ్మవద్దని పరిశ్రమ హెచ్ఆర్ ఏజీఎం జె. గోపాలకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరిశ్రమలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి కొంతమంది వ్యక్తులు నిరుద్యోగులకు ఎరవేసి వారి నుంచి ఆర్థిక ప్రయోజనాలు పొందడానికి ప్రయత్నిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఈ పరిశ్రమలో ఉద్యోగాలు ఎప్పుడైనా ఖాళీలు ఏర్పడినప్పుడు కేవలం విద్యార్హతలు, సమర్థత, నైపుణ్యత ఆధారంగా భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. అందువల్ల మోసగాళ్ల మాటలు నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఐదుగురు అరెస్టు

పార్వతీపురం/గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణం సమీపంలోని సురేష్ పాఠశాల సంఘటనలో బుధవారం రాత్రి ఐదుగురిని అదుపులోనికి తీసుకున్నామని రూరల్ ఎస్‌ఐ జ్ఞానప్రసాదు తెలిపారు. పోలీసులు అందించిన వివరాలు ప్రకారం పాఠశాల కరస్పాండెంట్ ప్రసాదరావు, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు సరోజ్ కుమార్, వసతిగృహ సంరక్షకుడు, లైట్‌బోయ్‌లను అదుపులోనికి తీసుకున్నామన్నారు.

గాయపడిన గిరిజనుడి మృతి

బత్తిలి(భామిని గ్రామీణం), న్యూస్‌టుడే : భామిని మండలం కాట్రగడ-బి వద్ద గత నెల 29వ తేదీన జరిగిన ప్రమాదంలో గాయపడి విశాఖపట్టణం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న విజయనగరం జిల్లా కురుపాం మండలం లిమ్మమానుగూడకు చెందిన బి.రాజు(34) అనే గిరిజనుడు సోమవారం రాత్రి మృతి చెందినట్లు తమకు ఆసుపత్రి నుంచి సమాచారం వచ్చిందని బత్తిలి ఎస్సై ముకుందరావు తెలిపారు. భామిని మండలం నల్లరాయిగూడలోని క్రిస్టియన్ పాఠశాలలో చదువుతున్న కుమారుడిని పాఠశాల నుంచి ఇంటికి ద్విచక్రవాహనంలో తీసుకువెళ్తున్న సమయంలో ప్రమాదం జరిగిందని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు అందిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

పెంచిన ఆవే ప్రాణాలు తీసింది

● పశువైద్య శిబిరానికి తీసుకువెళ్లిన ఆవు ప్రవర్తనతో రైతు మృతి ● జన్మభూమి సభలో అపశ్రుతి



సూర్యనారాయణ మృతదేహం

కొత్తపెంట(బొబ్బిలి గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని కొత్తపెంట పంచాయతీలో బుధవారం నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో అపశ్రుతి చోటు చేసుకుంది. పశువుల తనిఖీల కోసం ఏర్పాటు చేసిన శిబిరానికి ఆవును తీసుకువెళ్తున్న సమయంలో ఒక్కసారిగా రంకెలు వేసి పరుగులు తీయడంతో దానిని పట్టుకున్న రైతు బేతనపల్లి సూర్యనారాయణ(67) కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. గ్రామంలో విషాదం అలముకుంది. దీంతో అధికారులు జన్మభూమిని రద్దుచేశారు. ఈ గ్రామంలో ఉదయం 10 గంటల సమయంలో పశువైద్య శిబిరం ప్రారంభించారు. ఆవును తనిఖీ నిమిత్తం ఇంటి నుంచి తీసుకువెళ్లడానికి సూర్యనారాయణ తాడును తన చేతికి కట్టుకున్నాడు. ఊహించని విధంగా ఒక్కసారిగా అది రంకెలేసి పరుగెత్తింది. తాడు చేతికి కట్టుకోవడంతో దాంతోపాటు కొంతదూరం ఈడ్చుకెళ్లడంతో సిమెంటు రహదారిపై పడిపోవడంతో మృతిచెందాడు. ఇతనికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కళ్లముందే కుటుంబ పెద్ద చనిపోవడంతో వారంతా జీర్ణించుకోలేక పోతున్నారు. అక్కడే ఉన్న కొంతమంది సిబ్బంది అధికారులకు ఈ సమాచారం చేరవేశారు. గ్రామస్థుల నిర్ణయం మేరకు జన్మభూమిని రద్దుచేశారు.

ఎంతో మచ్చికగా ఉండేది

పేద కుటుంబానికి చెందిన రైతు సూర్యనారాయణ ఆవును పెంచుకుని పాలు విక్రయించుకుని ఇంటి ఖర్చులకు వెచ్చిస్తున్నాడు. ఎంతో మచ్చికగా ఉన్న ఆవు ఒక్కసారిగా ఇలాంటి ఆపాయం తెస్తుందని ఊహించలేదు. అందుకే తాడును చేతికి కట్టుకుని తీసుకువెళ్లాడు. ఎందుకు ఇలా జరిగిందో అంతుచిక్కలేదు. సంక్రాంతి ముందు కుటుంబ పెద్ద మృతి చెందడంతో సభ్యుల రోదనలు అందరి కంటా కన్నీరు తెప్పించాయి. ఏనాడూ ఇలాంటి ప్రమాదం జరగలేదని గ్రామస్థులు అంటున్నారు.

రహదారి ప్రమాదంలో వ్యక్తి మృతి



ప్రసాద్ మృతదేహం

విండ్యవాసి/ వంగర(దత్తిరాజేరు), న్యూస్‌టుడే: మండలంలోని విండ్యవాసి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వంగర ఎంపీటీసీ సభ్యురాలు నాగూరు రాణి భర్త నాగూరు ప్రసాద్(35) మృతి చెందారు. విండ్యవాసి రహదారి కూడలి సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఈయన అక్కడికక్కడే మృతిచెందగా వేరే ద్విచక్రవాహన చోదకుడు జి. ఈశ్వరరావుకు తీవ్ర గాయాలైనట్లు పెదమానాపురం ఎస్.ఐ. కె.నాయుడు తెలిపారు. ఈశ్వరరావు స్వస్థలం గజపతినగరం మండలం మరుపల్లి గ్రామంగా గుర్తించారు. ఈయనను మెరుగైన చికిత్స నిమిత్తం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు ప్రసాద్ రామభద్రపురం మండలంలో గృహనిర్మాణశాఖ వర్క్ ఇన్‌స్పెక్టరుగా తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్నారు. బుధవారం విధులు నిర్వహించుకుని ఇంటికి తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం జరిగింది. ఇతని ఆకస్మిక మరణం పట్ల వంగర గ్రామస్థులు విషాదంలో మునిగిపోయారు. ఇతనికి భార్య రాణితో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. పెదమానాపురం ఎస్.ఐ. నాయుడు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. శవపంచనామా నిమిత్తం మృతదేహాన్ని గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హత్యకేసులో నిందితుడి అరెస్టు

పకీరుకిత్తలి(గుర్ల), న్యూస్‌టుడే: గుర్ల మండలం పకీరుకిత్తలి గ్రామంలో వ్యక్తి హత్య సంఘటనలో నిందితుడైన సబుకు శ్రీనుని పోలీసులు అరెస్టు చేశారు. కుటుంబ కలహాల నేపథ్యంలో మంగళవారం మద్యం మత్తులో అదే గ్రామానికి సబుకు రామారావు అలియాస్ ఈశ్వరరావు(35) హత్యకు గురైన విషయం తెలిసిందే. ఇందుకు బాధ్యునిగా గుర్తించిన శ్రీనుని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

పాతరేగలో అతిసారం

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురం మండలం పాతరేగ గ్రామంలో పలువురు అతిసారంతో బాధపడుతున్నారు. ఈ గ్రామంలో చిప్పాడ అప్పలరాము, ఈశ్వరమ్మ, చిప్పాడ అన్నపూర్ణమ్మ, అప్పలకొండ తదితరులు వాంతులు, విరేచనాలతో బాధపడుతూ బాడంగి సీహెచ్‌సీలో చికిత్స పొందుతున్నారు. ఆరికతోట పీహెచ్‌సీ వైద్యులు పాతరేగలో వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

పురుగుల మందు తాగి వివాహిత మృతి

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: పురుగుల మందు తాగి గొల్జాం గ్రామానికి చెందిన వివాహిత పిన్నింటి పార్వతి (24) మృతి చెందింది. ఎస్‌ఐ ఎం.శ్రీనివాస్ అందించిన వివరాలు ప్రకారం... కొట్యాడకు చెందిన పార్వతికి గొల్జాం గ్రామానికి చెందిన చిన్నంనాయుడుకి 2014లో వివాహం అయ్యింది. వీరిద్దరికి 2017లో కుమారుడు పుట్టి మృతి చెందాడు. అప్పటి నుంచి పార్వతి ఆరోగ్యపరంగా దెబ్బతింది. వివిధ రకాల సమస్యలతో సతమతమవుతోంది. కడుపునొప్పి ఉంది. కొంతకాలంగా ఆరోగ్యం ఇలా ఉండటంతో బుధవారం ఉదయం పొలంలోకి పెసర చేనుకి మందు కొట్టడానికి వెళ్లింది. పెసర చేనుకు కొట్టాల్సిన మందు ఆమె తాగింది. దీంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు గమనించి ఎస్.కోట ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతు మృతి చెందింది. ఆమె అక్క గోకాడ లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.





చదువొక్కటే కాదు..

- చేయూత, స్వచ్ఛత.. చైతన్యం
- ప్రజాహితమే వారి అభిమతం
- గ్రామీణ విద్యార్థుల స్ఫూర్తిబాట



స్వచ్ఛభారత్‌పై బుర్రకథ ప్రదర్శన ఇస్తున్న పారాది విద్యార్థినులు

న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

ఇటు చదువు.. అటు సామాజిక బాధ్యత.. రెండింటిలోనూ సమర్థనను చాటుకుంటున్నారు. ప్రజాప్రయోజనకర అంశాలపై చైతన్యం పెంపొందించడానికి తమవంతు కృషి చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి భాగస్వామ్యులవుతున్నారు బొబ్బిలి ప్రాంత విద్యార్థులు. స్వచ్ఛభారత్, జలసంరక్షణ, మరుగుదొడ్ల ఆవశ్యకత.. ఇలా సామాజిక అంశాలపై ప్రచారం, అవగాహన కార్యక్రమాల్లో ముందుంటున్నారు. తోటి విద్యార్థులు ఆపద, అనారోగ్యానికి గురయితే ఆర్థికంగా సాయపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

సాటివారికి సాయపడాలని..

పారాది ఉన్నతపాఠశాల విద్యార్థులు సేవాభావాన్ని చాటుకుంటున్నారు. తోటి విద్యార్థులు కష్టాల్లో ఉంటే ఉదారంగా ఆదుకుంటున్నారు. ఇటీవల విద్యార్థిని కలిశెట్టి సుమతి అనారోగ్యానికి గురైతే... ఇంటింటికి వెళ్లి చందాలు సేకరించి, తాము దాచుకున్న నగదును కలిపి భారీ మొత్తం సాయం అందించారు. రెండేళ్ల క్రితం తీవ్రంగా గాయపడిన నాగప్రవీణ్‌కు వైద్యం కోసం ఆర్థిక సాయం చేశారు. నాలుగేళ్ల క్రితం పారాది బాంబు పేలుడు ఘటనలో గాయపడిన తోటి విద్యార్థుల చికిత్స నిమిత్తం విరాళాలు సేకరించి బాధిత కుటుంబాలకు సాయపడ్డారు. విద్యార్థులు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రధానోపాధ్యాయుడు గౌరీశంకరరావు ప్రోత్సాహం అందిస్తున్నారు.

స్వచ్ఛతపై కళాప్రదర్శనలు

స్వచ్ఛభారత్ సాధనకు మేము సైతం అంటూ పారాది పాఠశాల విద్యార్థినులు కళారూపాలతో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయుడు గంగాధరరావు ఆధ్వర్యంలో బుర్రకథ ప్రదర్శనలిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ఎనిమిదో తరగతి చదువుతున్న వాహిని, జయశ్రీ, పవిత్ర కలసి పట్టణం, పల్లెల్లో పర్యటించి స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తున్నారు. పరిసరాల అపరిశుభ్రత వల్ల కలిగే అనర్థాల గురించి గీతాలాలపిస్తూ ప్రజల్ని ఆలోచింపజేస్తున్నారు. వీరి ప్రదర్శనలను, ప్రయత్నాన్ని మెచ్చుకున్న విద్యాశాఖాధికారులు ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు.



విద్యార్థిని సుమతి వైద్యం కోసం సేకరించిన విరాళాలను ఉపాధ్యాయునికి అందిస్తున్న విద్యార్థులు



జలసంరక్షణ ఆవశ్యకతపై మెట్టవలస విద్యార్థులు వేసిన బొమ్మలు

సామాజిక అంశాలకు చిత్రరూపం..

మెట్టవలస జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సామాజిక కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రధానంగా నీటిపొదుపు, స్వచ్ఛత ఆవశ్యకతపై బొమ్మలు వేసి అందరిని ఆలోచింపజేస్తున్నారు. డ్రాయింగ్ ఉపాధ్యాయుడు అప్పారావు ప్రోత్సహిస్తుండడంతో.. విద్యార్థులకు తమ ఆలోచనలకు పదును పెడుతున్నారు. భావి తరాలకు ఏర్పడే ఇబ్బందుల గురించి చిత్రాలు గీసి ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నారు. సామాజిక అంశాలపై కుంచెతో రంగరించిన చిత్రాలకు జాతీయస్థాయి పోటీల్లోనూ బహుమతులు వచ్చాయి. గత రెండేళ్లలో జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీల్లో మెట్టవలస విద్యార్థులు బంగారు పతకాలు సాధించి ఔరా అనిపించుకున్నారు..

ఆలోచనలతో.. సృజన బాంధవ్యులం..

రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన నెల్లూరులో బుధవారం ప్రారంభమైంది. మూడురోజుల పాటు జరగనుంది. జిల్లా విద్యార్థులు ఈ ప్రదర్శనల్లో పాల్గొన్నారు. జిల్లాస్థాయి ప్రదర్శన ద్వారా ఎంపికైన 12 ప్రాజెక్టులతో విద్యార్థులు, గైడ్ ఉపాధ్యాయులు ప్రదర్శనకు హాజరయ్యారు. రాష్ట్రస్థాయిలో వారంతా విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ.. ప్రదర్శనలను ఒక్కసారి పరిచయం చేస్తూ...

–న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

రాష్ట్రస్థాయి ప్రదర్శనలకు తరలిన జిల్లా విద్యార్థులు



చెక్కలతో ఆరోగ్యమైన శీతలం

◆ గ్రామాల్లో రైతులకు శీతల కేంద్రంలో పంటలను దాచుకునేందుకు ఎక్కువ వ్యయం అవుతుంది. తక్కువ ఖర్చుతో పర్యావరణానికి హాని కలగకుండా సమర్థవంతంగా నిల్వచేయడం ప్రాజెక్ట్ ఉద్దేశం. ◆ చెక్కతో రెండు గదులను నిర్మించాలి. గదుల మధ్య ఖాళీలో ఉష్ణబంధక పదార్థాలు (రంపపు పొట్టు, గోనెసంచులు) ఉంచాలి. ట్యాంకు నుంచి వచ్చే నీరు గదుల మధ్యఖాళీలోకి చేరి భాష్పీభవనం జరిగి ఉష్ణోగ్రత తగ్గుతుంది. ◆ సాధారణ ఉష్ణోగ్రత కన్నా పది డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రత తగ్గుదల వల్ల కూరగాయల నిల్వకాలం పెరుగుతుంది. ప్రత్యామ్నాయంగా తక్కువ ఖర్చుతో 10-15 రోజుల వరకు అన్నింటిని భద్రపరిచేందుకు ఉపయోగకరం. ◆ వీటివల్ల వచ్చే వ్యర్థాలు, కంపోస్ట్‌ను వ్యవసాయానికి ఉపయోగించవచ్చు.

– ఎం.గణేష్, జడ్పీహెచ్ఎస్, నెలివాడ, గైడ్ ఉపాధ్యాయుడు, రాఘవకుమార్.



కొండల్ని...భవనాల్ని కొలచేయొచ్చు

◆ ఎత్తైన కొండలు, భవంతులను సులువైన విధానాల్లో కొలవడానికి ఉపయోగకరం ఈ ప్రాజెక్ట్.. ◆ ఒక భవనాన్ని ఎత్తు కొలిచేటపుడు దాని నుంచి కొంత దూరం తీసుకోవాలి. మన కాలి నుంచి కన్ను వరకు ఎత్తు టేపుతో కొలుచుకోవాలి. క్లినోమీటరు తీసుకుని ఆ వస్తువు చివరి పాయింటును చూసేటపుడు క్లినోమీటరు మీద ఉండే దారం ఎక్కడ పడిందో, ఆ కోణాన్ని తొంభై నుంచి తీసివేసి, దాని టేన్‌టీటా విలువను చూడాలి.

– గొట్టాపు రాజు, ఎం.రామకృష్ణ, పాంచాలి, జడ్పీహెచ్ఎస్, గైడ్ ఉపాధ్యాయుడు, జి.అయ్యప్ప.

వ్యర్థం..ఇకఅర్థవంతం...

◆ పర్యావరణ కాలుష్యానికి కారణం అవుతున్న వ్యర్థ కాగితాల ద్వారా పర్యావరణానికి తిరిగి పచ్చదనాన్ని అందించడం. ◆ వ్యర్థ కాగితాలు, నీరు, మట్టి, విత్తనాలను ఉపయోగించి విత్తన కాగితం తయారీ అవుతుంది. దీని ద్వారా పేపరు ప్లేట్లు, గ్రీటింగ్‌లు, వేడుకలకు ఉపయోగపడే పేపరు ఆకులు, ఆహ్వానపత్రికలు, కరపత్రాలు తయారు చేసుకోవచ్చు. ◆ వ్యర్థ కాగితాలను ఒక రాత్రి నీటిలో నానబెట్టి, మరుసటి రోజు గ్రైండ్ చేయాలి. తద్వారా వచ్చిన పల్ప్‌ను తగినంత నీటిలో (పేపరు మందం అనుసరించి) ఒక టబ్ లేదా లోతైన ట్రేలో కలపాలి. అనంతరం దానిలో మెస్‌ను ముంచి బయటకు తీసిన తరువాత కావాల్సిన విత్తనాలను పల్ప్‌పేపరుపై వేయాలి. కాటన్ వస్త్రంపై లేదా టవల్‌పై ఆ మెస్‌ను బోర్లించాలి. నెమ్మదిగా మెస్, పల్ప్‌పేపరునుపై నుంచి తీసి, అయిదారు గంటలు ఆరనివ్వాలి. విత్తన కాగితం తయారైన తరువాత ఒక ట్రేలో మట్టిని తీసుకొచ్చి విత్తన కాగితాన్ని మట్టిపై వేయాలి. దానిపైనా మట్టి వేసిన తరువాత కొన్ని రోజులకు విత్తనకాగితం పైనుంచి మొలకలను చూడగలం.

– ఐ.మురళీ, జడ్పీహెచ్ఎస్, కె.కృష్ణాపురం, దత్తిరాజేరు మండలం.



ఇళ్లంతా చల్లగా....

◆ రసాయనాలు, విద్యుత్తు అవసరం లేకుండా ఇంటిని చల్లగా ఉండేటట్లు చేయడం దీని ఉద్దేశం. ◆ ఏసీలు వాడకం పెరగడంతో పర్యావరణపరంగా నష్టం వాటిల్లుతోంది. ఈ నేపథ్యంలో సౌరశక్తిని ఉపయోగించి ఏసీల వినియోగంతో పర్యావరణానికి ప్రయోజనం చేకూరుతుంది. ◆ పీవీసీ పైపులు, లోహపు రేకు, మట్టి, చెక్కలను ఉపయోగించి చేయవచ్చును. చెక్కతో ఇల్లును రూపొందించుకోవాలి. ఇంటి ముందర కూలింగ్‌పూల్, ఇంటిపైన చిమ్నీ ఏర్పాటు చేయాలి. లోహపు చిమ్నీకి నల్లని రంగు పూయాలి. దీంతో గాలివేడెక్కి తేలికై పీడనం తగ్గుతుంది.

– పి.జానకి, జడ్పీహెచ్ఎస్, నెలివాడ, బొండపల్లి మండలం.



శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదం



◆ బాలలందరికీ సరైన పౌష్టికాహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక ఎదుగుదలను ప్రోత్సహించడం ప్రాజెక్ట్ ఉద్దేశం. ◆ స్థానికంగా అందుబాటులో ఉన్న పాలు, గుడ్లు, క్యారెట్, దుంపలు, పండ్లతో ఆహారాన్ని అందించవచ్చు. దాతలు, ప్రభుత్వ సహకారంతో అన్న క్యాంటీన్లు తరహాలో ఆహారాన్ని అందిచ్చవచ్చు. ◆ విద్యార్థులకు సంపూర్ణ పోషకాహారం, జంక్ ఫుడ్స్‌కూ దూరంగా ఉంచడం, స్థానిక వనరుల్ని వినియోగించవచ్చు. ◆ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు అల్పాహారం తీసుకోకుండా పాఠశాలకు వస్తున్నారు. దీంతో వారు చదువుపై దృష్టిని కేంద్రీకరించలేకపోతున్నారు. వారికి తల్లిదండ్రులు ఇచ్చే పాకెట్ మనీని అనవసర తిళ్లకు ఉపయోగిస్తున్నారు. ఇటువంటి వారికి పాఠశాలలో క్లబ్‌లు ఏర్పాటు ద్వారా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు మెరుగుపర్చవచ్చు.

– పి.భాస్కరరావు, ఎస్.కుర్మారావు, బొప్పడాం, జడ్పీహెచ్ఎస్, గైడ్ ఉపాధ్యాయుడు, ఇ.నరేష్



రసాయనం వద్దు... సేంద్రియమే ముద్దు...

◆ **ఉద్దేశం:** రసాయనిక వ్యవసాయానికి బదులుగా సేంద్రీయ వ్యవసాయ విధానం అమలు. ◆ **తయారీ విధానం:** ప్లాస్టిక్ టబ్ లేదా కరెంట్ కుండీ, టేప్, బకెట్, గుడ్డ పేడ, మొక్కల వ్యర్థాలు, వానపాములు తీసుకోవాలి. టబ్బు అడుగు భాగంలో ట్యాప్‌ను బిగించాలి. తరువాత పది సెంటీమీటర్లు వరకు ఇటుక ముక్కలు, 10,20 ఎం.ఎం. పిక్కరాయి నింపి దానిపై నారగోనెను పరవాలి. ఇది ఫిల్టరుగా పనిచేస్తుంది. తరువాత పొరలు పొరలుగా పేడ, మొక్కల వ్యర్థాలతో నింపాలి. ఈ టబ్‌పై రంధ్రాలు గుడ్డవత్తులతో నింపి బకెట్‌ను వేలాడదీయాలి. ఈ విధంగా 24 గంటలు నీటి సరఫరా కల్పించాలి. టేప్ ద్వారా సేకరించిన ద్రావణం వస్తుంది. ఇది జీవ ఎరువుగా, జీవ క్రిమిసంహారిణిగా పని చేస్తుంది.

– పి.స్వామి, ఎస్.అనిల్ విద్యార్థులు, లొట్టపల్లి, జడ్పీహెచ్ఎస్, గైడ్ ఉపాధ్యాయుడు – ఐ.అప్పారావు.

పర్యావరణం బాగవుతుంది

◆ రవాణా, సమాచారవ్యవస్థను బాగుపర్చడమే ప్రాజెక్ట్ ఉద్దేశం. ◆ వాహనం తిరుగుతున్నంత సేపు యాంత్రికశక్తి ఉత్పత్తి అవుతుంది. దీనిలో అమర్చిన ఎలక్ట్రిక్ పవర్‌జనరేటర్ ద్వారా విద్యుత్తుశక్తిగా మారి నిల్వ జరుగుతుంది. ఇదే మోటార్‌ను పనిచేయించి, వాహనం నడిపేందుకు సాయపడుతుంది. ◆ ఈ వాహనాలతో కాలుష్యం ఎక్కువ. ఇటువంటి పరిస్థితితో పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని తక్కువ శారీరక శ్రమతో నడిచే వాహనాన్ని విద్యార్థులు రూపొందించారు. ఇంధనం లేకుండా నడుస్తుంది. వికలాంగుల్లో ఆత్మనూన్యతా భావం పోగొట్టవచ్చును.

– సి.హెచ్.భార్గవి, ఎం.కిషోర్, జడ్పీహెచ్ఎస్, కొండవెలగాడ.





వాహన ప్రమాదాల నివారణతోనే సంక్షేమ రాజ్య స్థాపన

◆ సుస్థిరాభివృద్ధికి వినూత్న ఆలోచనల్లో రవాణా, సమాచార వ్యవస్థ కల్పన ఉద్దేశం. ◆ కొండప్రాంతాలు, ఘాట్ రోడ్లలో జరుగుతున్న వాహన ప్రమాదాలను నివారించేందుకు ఉపయోగకరం. ◆ సర్క్యూట్ వైర్లు ఆధారంగా మెటల్ తగలగానే అలారం మోగుతుంది. దీంతో ఎదురుగా వస్తున్న వాహనాలు, డ్రైవర్లు అప్రమత్తమై ప్రమాదాలను నివారించవచ్చు.

– ఎం.యోగేంద్ర, జి.సందీప్, కస్పా పాఠశాల, విజయనగరం.

లెక్కల సహకారంతో స్వచ్ఛభారత్

◆ గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలకు ఖాళీ స్థలాలు లేకపోవడం, ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహంతో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టలేని పరిస్థితికి ప్రత్యామ్నాయమే ఉద్దేశం. తక్కువ వ్యయం, తక్కువ ప్రదేశంలో నిర్మించే విధంగా ప్రాజెక్టును రూపొందించారు. ◆ దీర్ఘ ఘనాకారంలో కాకుండా ట్యాంకును స్థూపాకారంలో నిర్మించాలి. దీంతో తక్కువ స్థలంలో ఎక్కువ ఘనపరిమాణం గల ట్యాంకును నిర్మించుకోవచ్చు. వ్యయం తగ్గుతుంది.

– కె.అజయ్, ఎనిమిదోతరగతి, జడ్పీహెచ్ఎస్, బుడతనాపల్లి.





కాలుష్యం ఇకదూరమే

◆ కార్బన్‌డైయాక్సైడ్‌ను ప్రధానంగా రసాయనిక ఆధారిత నిర్మూలన సూత్రం ఆధారంగా వాతావరణం నుంచి తొలగించడం దీని ఉద్దేశం. ◆ చెట్లు పత్రాలపై ఉన్న సీఏఓహెచ్, ఎన్ఏఓహెచ్ పూత కార్బన్‌డైయాక్సైడ్‌తో చర్య జరిపి దీన్ని పారిశ్రామికంగా ఉపయోగపడే సీఏసీఓ3గా మార్చవచ్చు. ◆ నగరాలు, పట్టణాలు, పారిశ్రామిక వాడలు, ధర్మల్ విద్యుత్తు కేంద్రాల వద్ద ఈ తరహా చెట్లు ఏర్పాటు చేసి కాలుష్యాన్ని తగ్గించి, భూతాపాన్ని అరికట్టవచ్చు.

– పి.మహేష్, జడ్పీహెచ్ఎస్ శివరాం, గరివిడి.

దివ్యాంగులకు వరప్రసాదమే

◆ గుడ్డి, చెవిటి వారు రహదారులపై వెళ్లేటపుడు ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు ఉపయోగపడటమే లక్ష్యం ◆ 20 మీటర్లు దూరంలో ఉన్న వాహనాలను అంధులు, చెవిటి వారు తెలుసుకునేందుకు ఉపయోగకరం. ◆ రిమోట్‌కార్ నుంచి సిగ్నల్స్ సేకరించి, ఐపాడ్‌రిసీవర్‌ను మదర్‌బోర్డుకు అమర్చాలి. తొమ్మిది వోల్టుల బ్యాటరీతో కనెక్షన్ ఇవ్వాలి. కంట్రోల్‌కు అంతే సామర్థ్యం కల బ్యాటరీని కనెక్ట్ చేయాలి.

– ఎ.దిలీప్‌కుమార్, ఎ.కేశవరావు, జడ్పీహెచ్ఎస్, గంట్యాడ.





నీటిని రక్షించేస్తాం.....

◆ ప్రతి వ్యర్థ నీటి బొట్టును సంరక్షించి, శక్తివనరులను తయారుచేయడం లక్ష్యం ◆ ప్రకృతిలో కాలుష్యం తగ్గించవచ్చు. వనరులను పునరుద్ధరించేందుకు ఉపయోగకరం. ◆ చెక్కబోర్డు, గమ్, రంగులు, రంగుకాగితాలు, జంతువుల బొమ్మలు ఉపయోగించి వర్షపు నీరు సేకరణ, సంరక్షణ, బిందుసేద్యం, సోక్‌పిట్స్, బయో మరుగుదొడ్లు, కృత్రిమ చెట్ల ద్వారా వ్యర్థాల నిర్వహణను శాస్త్రీయ విధానంలో చేయడం జరుగుతుంది.

– అనిల్‌కుమార్, శివాజీ, సతివాడ, ఆదర్శపాఠశాల.



వయస్సులో చిన్న.. ప్రతిభలో మిన్న

నృత్యకళల్లో రాణిస్తున్న భవ్యశ్రీ

న్యూస్‌టుడే, గరివిడి

చిన్నారుల్లో ఆసక్తిని గుర్తించి తగిన ప్రోత్సాహం, శిక్షణ ఇస్తే బాగా రాణిస్తారు. ఇందుకు నృత్యకళలో ప్రతిభను చూపుతున్న పి.భవ్యశ్రీ కామేశ్వరి నిదర్శనం. ప్రస్తుతం మూడో తరగతి చదువుతున్న ఈ బాలిక చిన్నతనంలోనే నాట్యరీతుల్లో ఔపోసన పట్టింది. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూస్తూ కళానైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ప్రశంసలు అందుకుంటోంది.

చిరుప్రాయంలోనే భవ్యశ్రీ నృత్యకళలో మంచి ప్రతిభను చూపుతోంది. యోగాసనాల సాధనలో దిట్టగా గుర్తింపు పొందింది. ఈమె తండ్రి పీవీ రామయ్య గరివిడి మండలం కాపుశంభాం జడ్పీ ఉన్నత పాఠశాలలో హిందీ పండిట్‌గా పనిచేస్తున్నారు. కుమార్తె ఆసక్తిని గమనించి బాలభవన్‌లో చేర్పించారు. భరతనాట్యం, కూచిపూడి, జానపద నృత్యరీతుల్లో శిక్షణ ఇప్పించారు. అలా నాట్యంపై పట్టు పెంచుకున్న చిన్నారి ఇప్పటి వరకు రాష్ట్రస్థాయి వేదికలపై 54 నృత్య ప్రదర్శనలిచ్చింది. భరతనాట్యంలో రెండు సార్లు, జానపదంలో ఒకసారి ప్రథమ స్థానం సాధించింది. ఈమె ప్రతిభను గుర్తించిన సినీ దర్శకుడు బోయపాటి శ్రీను తన సినిమాలో అవకాశం కల్పిస్తానని వివరాలు తీసుకోవడం గమనార్హం. ఇటీవల జిల్లాస్థాయి యువమహోత్సవంలోనూ భవ్యశ్రీ నృత్య ప్రదర్శనతో ఆహూతులను మెప్పించింది. జిల్లా పరిషత్ అధ్యక్షురాలు శోభా స్వాతిరాణి, నెల్లిమర్ల ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడుల నుంచి అభినందనలు అందుకుంది. ఒకపక్క చదువుకుంటూనే బాలభవన్‌లో నృత్యశిక్షణ పొందుతోంది. నృత్యకళాకారిణిగా మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్న తపనతో చిన్నతనం నుంచే నిరంతర సాధన సాగిస్తోంది. నృత్యకళలో భవ్యశ్రీ మరింత రాణించేలా తమవంతు ప్రోత్సాహం అందిస్తామని, ఉన్నత కళాకారిణిగా గుర్తింపు పొందాలన్నదే తమ ఆశయమని ఆమె తండ్రి రామయ్య పేర్కొంటున్నారు.



జిల్లాస్థాయి యువజనోత్సవాల్లో జడ్పీ ఛైర్‌పర్సన్ స్వాతిరాణి, ఎమ్మెల్యే నారాయణస్వామినాయుడు అభినందనలు అందుకుంటున్న భవ్యశ్రీ

బంతితో దూసుకుపోతున్నాడు..

- రాష్ట్ర, జాతీయస్థాయిల్లో రాణింపు
- విజయనగరం కుర్రాడి క్రీడాప్రతిభ

...సూరీడు మెరుపులు



సాధన చేస్తున్న సూర్యప్రకాష్

న్యూస్‌టుడే, విజయనగరం క్రీడలు

హ్యాండ్‌బాల్... ప్రపంచంలో గుర్తింపు ఉన్న మేటి క్రీడల్లో ఒకటి. అత్యంత వేగంగా బంతిని గోల్ వైపు పంపించగల ఆటగా చెప్పుకోవచ్చు. జిల్లాలో ఇప్పుడిప్పుడే ఆదరణకు నోచుకుంటోంది. క్రీడాకారుల్లోనూ ఆసక్తి పెరుగుతోంది. అలా ఇందులో ప్రవేశించి సత్తా చాటుతున్నాడు విజయనగరం పట్టణంలోని లంకాపట్నానికి చెందిన వి.సూర్యప్రకాష్. తక్కువకాలంలోనే నిరంతర సాధనతో మంచి నైపుణ్యాన్ని సొంతం చేసుకొని బంతితో దూసుకుపోతున్నాడు. ప్రస్తుతం డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సూర్యప్రకాష్ పదో తరగతిలోనే హ్యాండ్‌బాల్ ఆటలోకి ప్రవేశించాడు. సాధన చేస్తూ.. మెలకువలు మెరుగుపర్చుకొని.. మంచి పట్టు సాధించాడు. అలా తెనాలి, శ్రీకాకుళం, శ్రీకాళహస్తి జిల్లాల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని సత్తాచాటాడు. గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో జరిగిన ఫెడరేషన్ కప్ పోటీల్లోనూ రాణించాడు. క్రీడాప్రతిభతో ఇటీవల జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.

ఆలోచించి అడుగు వేశా..

ఈ ఆటలంటే చాలా ఇష్టం. అదే వాలీబాల్, ఫుట్‌బాల్ వంటి క్రీడల్లో రాణించడమంటే సాధారణ విషయం కాదు. అప్పుడే హ్యాండ్‌బాల్ ఆలోచన వచ్చింది. ప్రపంచంలో మంచి గుర్తింపు ఉండడంతో ఆటపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాను. శిక్షకుడు గణేష్, జిల్లా సంఘం కార్యదర్శి మల్లిబాబు ప్రోత్సాహంతో ముందుకు సాగుతున్నాను. జాతీయస్థాయిలో ఆటగాడిగా గుర్తింపు తెచ్చుకోవాలన్నదే నా ప్రయత్నం.

-వి.సూర్యప్రకాష్, హ్యాండ్‌బాల్ క్రీడాకారుడు

653 సామూహిక మరుగుదొడ్లు మంజూరు



మాట్లాడుతున్న ఎస్ఈ రమణమూర్తి

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: లబ్ధిదారుల ఇళ్లవద్ద మరుగుదొడ్లు నిర్మించడానికి స్థలం లేకపోవడంతో ప్రభుత్వ స్థలాల్లో సామూహికంగా నిర్మించడానికి చర్యలు చేపట్టామని అందుకు జిల్లాలో 653 మంజూరయ్యాయని గ్రామీణనీటి సరఫరాల శాఖ పర్యవేక్షక ఇంజినీరు(ఎస్ఈ) రమణమూర్తి తెలిపారు. బొబ్బిలి డివిజన్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మరుగుదొడ్ల పనులు వేగవంతం చేయాలని మండలాల ఏఈలకు తెలియజేశామన్నారు. 1840 గ్రామాలకు ఇంటింటికీ కుళాయి నీరు అందించేందుకు రూ.1022 కోట్లతో ప్రతిపాదనలు పంపించామన్నారు. 2018-19 ఆర్థిక సంవత్సరంలో 1100 గ్రామాలకు నీరు అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. జిల్లాలో రూ.29 కోట్లతో 531 గ్రామాలకు తాగునీరు అందించేందుకు నీటి పథకాల పనులు జరుగుతున్నాయని, వాటిలో 490 పనులు పూర్తిచేశామని ఎస్ఈ వివరించారు.



మెరకముడిదాం ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లను పరిశీలించిన రాష్ట్ర బృందం సభ్యులు

పాఠశాలల్లో తనిఖీలు

మెరకముడిదాం, న్యూస్‌టుడే: మెరకముడిదాం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలను రాష్ట్ర పరిశీలక బృందం బుధవారం సందర్శించింది. పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల ప్రతిభ, మరుగుదొడ్ల వినియోగం, వాటికి నిరంతరణ నీటి సరఫరా వంటి విషయాలను బృంద సభ్యులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వీరి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శివున్నాయుడు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: సొంతింటి కల నెరవేరాలంటే చేయాల్సిన దానాలు?, వాస్తురీత్యా విద్యుత్ ఉపకరణాలు ఏ దిశలో ఉండాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడదే ఆధారం (సీత, విసు).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'వంకాయ ఉలవకారం', మీ చేతివంట 'పన్నీర్ చెనా కర్రీ', 'ఆలూ పాలక్‌రైస్', జస్ట్ ఎ మినిట్ 'కాజూ గోబీపకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జీన్స్-2 (రిపీట్), 06-00: ఒకరి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ - సూపర్‌హిట్ కామెడీ షో, 10-30: జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం

11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 డీజే రిపీట్

01:15 స్టే..పొలిష్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 నా షో నా ఇష్టం రిపీట్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 పోవే..పోరా

09:00 పటాస్

09:30 టాప్స్

10:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస - బ్రహ్మకుమారి (ఉ.6:00, రా.11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: డైరీ డిలైట్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (ఉ.9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా? (మ.2:00, రా.7:00)
- ★ సుఖజీవనం (ఉ.10:00, మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (ఉ.11:00)
- ★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (ఉ.11:15)
- ★ డా. ఈటీవీ: అజీర్తి సమస్యలు (మ.3:30, రా.7:30)
- ★ డా. ఈటీవీ: జనరల్ హెల్త్ (మ.3:45, రా.7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: ఇద్దరు కొడుకులు (శోభన్‌బాబు, రాధ) 10-00: మార్నింగ్ షో: నిత్యాకల్యాణం పచ్చతోరణం (చలం) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: దొంగమొగుడు (చిరంజీవి, రాధిక) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఒక సినిమాకథ (రాజేంద్రబాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: వాడె వీడు (ఎన్టీఆర్, మంజుల) 10-00: ప్రముఖ దర్శకుడు పి.సి.రెడ్డితో గుర్తుకొస్తున్నాయి... (రెండవ భాగం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కీన్వ కాబూలీనా టిక్కీ & జుకిని మిల్లెట్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగై, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - సగ్గుబియ్యం టిక్కీస్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - జొన్న రొట్టె & పండుమిరపకాయ పచ్చడి, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్‌డ్ వెజ్ సాగూ, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చెనా ఘూర్ గరం, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ (మొగలై స్టైల్) - బెండకాయ మటన్ కర్రీ, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - మేతి బార్లీ సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ బిర్యానీ & పాలక్ ఈడ, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) వంకాయ బజ్జీ, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - మటన్ ఖీమ బరానీ రైస్ & గోంగూర మటన్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - టమాటో అటుకులు, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి - చికెన్ ఫ్రైడ్ రైస్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, అలంపురం, పశ్చిమ గోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, గంగారం, వికారాబాద్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 04-01-2018

SVBC (TTD) — **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకువేళాయె - దత్తాత్రేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి.సేవ + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు నేను.. నా.. స్వామి, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - రామేశ్వరలక్ష్మణేశ్వర దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV — **ఉదయం:** 6-00 శ్రీసాయి హారతి, 6-30 సద్గురుస్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 సాయిగీతామృతం, 6-00 సద్గురుస్తోత్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగవద్గీత 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

ZEE తెలుగు — **ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్, 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: నాగవల్లి 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్ 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 కల్యాణ వైభోగం (రిపీట్), **సాయంత్రం:** 04-00 బిగ్ సెలబ్రిటి చాలెంజ్ ఇంటర్‌నేషనల్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 డట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 బిగ్ సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ (రిపీట్).

maa — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: చంద్రలేఖ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: యమదొంగ, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్రబంధం, 10-00 నీలికలువలు, 10-30 దసరా వచ్చిందయ్య (రిపీట్).

GEMINI — **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: దేవుళ్లు, 11-30 నాగిని -2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆ నలుగురు, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: ఆర్య.

HBO — **ఉదయం:** 06-00 స్టార్ ట్రెక్ 2: ది రాత్ ఆఫ్ ఖాన్, 07-56 ది కరాటే కిడ్ పార్ట్ 2, 09-59 బ్యాక్ టు ది ఫ్యూచర్ పార్ట్ 3, **మధ్యాహ్నం:** 12-03 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-27 పుష్ ఇన్ బూట్స్, **సాయంత్రం:** 04-03 వే ఆఫ్ ది డ్రాగన్, 5-53 ది డిక్టేటర్ **రాత్రి:** 07-08 ది లాస్ట్ ఎయిర్‌బెండర్, 09-00 కుంగ్ ఫూ పాండా 2, 10-40 పాల్.

రైతేరాజు

మిరపలో తెగుళ్ల నివారణ

వాణిజ్య పంటలలో ప్రధానమైనది మిరప. ఈ పంటను ఎక్కువగా కృష్ణా, గుంటూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాలో పండిస్తారు. నష్టమైనా, లాభమైనా ఏటా ఎంతో కొంత విస్తీర్ణంలో సాగు చేస్తారు. అలాంటి మిరపకు కొన్నేళ్లుగా చీడపీడలు అధికమయ్యాయి. పెట్టుబడి ఎక్కువగా పెట్టే ఈ పంట సాగులో సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే నష్టాలు తప్పవు. ప్రస్తుతం మిరప పూత, పిందె, కాయ దశలో ఉంది. ఈ ఏడాది బొబ్బర తెగులు (వైరస్) సోకి చాలా మంది రైతులు నష్టపోయారు. మిరపలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను పిడుగురాళ్ల ఉద్యానశాఖ అధికారి మోహన్ వివరించారు.

పైముడత: తామర పురుగులు ఆకుల అడుగు భాగంలో చేరి రసం పీల్చడం వల్ల ఆకులు పైకి ముడుచు కొని ఉంటాయి. దీని నివారణకు లీటరు నీటికి ట్రైజోఫాస్ 1.25 మి.లీ. లేదా పిప్రోనిల్ 2 మి.లీ. వేపనూనె 5 మి.లీ. జిగురు 1.5 మి.లీ. (గమ్)తోకలిపి పిచికారి చేయాలి.

కింది ముడత: ఇది నల్లి వల్ల వస్తుంది. నల్లి ఆశించిన ఆకులు కిందికి ముడుచుకొని తిరగబడిన పడవ ఆకారంలో కనిపిస్తాయి. ఇంకా ముదిరితే ఆకు పసుపు రంగులోకి మారి పూత, పిందె రావటం తగ్గిపోయి, వచ్చినవి రాలిపోతాయి. దీని నివారణకు ఫాసలోన్ 3 మి.లీ. డైకోఫాల్ 5 మి.లీ. లీటరు నీటికి చొప్పున పిచికారి చేయాలి. దీనికి వేపనూనె, జిగురు కలపాలి. పైముడత, కింది ముడత రెండూ ఉన్నట్లయితే పెగాసిస్ లీటరు నీటికి 2 గ్రా. చొప్పున పైరుపై చల్లుకుని బొబ్బర తెగులు ఆశించకుండా చూసుకోవచ్చు.



పైముడత తెగులు

పేనుబంక: చిన్న పురుగులు గుంపులు గుంపులుగా చేరి లేత కొమ్మలు, ఆకుల కాండంపై చేరి రసం పీల్చడం వల్ల నల్లగా మారి వైరస్‌ను వ్యాప్తి చెందిస్తాయి. దీని నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. అంతేగాక పేనుబంక, తెల్లదోమను ముందుగానే గుర్తించి సస్యరక్షణ చర్యలు చేపట్టి, బొబ్బర తెగులు రాకుండా అరికట్టవచ్చు.

ఆకుమచ్చ: సర్కోస్పోర తెగులు వల్ల ఆకులపై గోధుమరంగు మచ్చలు ఏర్పడతాయి. నివారణకు బ్లైటాక్స్ 3 గ్రా. గానీ డైథేన్-ఎం-45 2.5 గ్రా./లీటరు నీటికి చొప్పున కలిపి, దానికి + స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రాము 10 లీటర్ల నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

బూడిద తెగులు: బూడిద తెగులు సోకిన ఆకులపై తెలుపురంగులో బూడిదలా కనిపించే మచ్చలు ఏర్పడతాయి. తెగులు మరింత ఉధృతమైనప్పుడు ఆకులు పుసుపు వర్ణంలోకి మారి రాలిపోతాయి. దీని వల్ల పూత, పిందె నిలబడకుండా రాలిపోతాయి. దీని నివారణకు కెరాథేన్ 1 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఎండు తెగులు భూమిలోని శిలీంధ్రం వల్ల వస్తుంది. దీని వల్ల మొక్కలు గుంపులు గుంపులుగా ఎండిపోతాయి. దీని నివారణకు కిలో ట్రైకోడర్మావిరిడీ శిలీంధ్రాన్ని 100 కిలోల పశువుల ఎరువులో కలిపి పైరులో చల్లుకోవాలి. పంటకు నీటి తడులు అందించినప్పుడు ఈ శిలీంధ్రం వ్యాప్తి చెంది తెగులు పెరగకుండా ఆపుతుంది. అంతేగాక బైటాక్స్ 3 గ్రా. లీటరు నీటికి చొప్పున కలిపి మొక్కలపై చల్లాలి.

పూత రావటానికి : పూత బాగా రావటానికి పొటాషియం నైట్రేట్ (13-0-45) 10 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. అంతేగాక వచ్చిన పూత పిందెగా మారి రాలుతుంటే ప్లానోఫిక్స్ 4 మి.లీ., 5 లీటర్ల నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. సూక్ష్మపోషకాల లోపం తలెత్తినప్పుడు ఫార్ములా-4, 5 గ్రా. + బోరాన్ 1 గ్రాము లీటరు నీటికి కలిపి పైరుపై పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, మాచవరం (గుంటూరు జిల్లా)

పాడి పరిశ్రమలో పాకల ప్రాధాన్యం

పాకలను ఒక వరుసలో కానీ, రెండు వరుసల్లో కానీ కట్టేసేలా నిర్మించుకోవచ్చు. ఈ పాకల నిర్మాణానికి ప్రభుత్వం- ఉపాధి హామి పథకం ద్వారా తోడ్పాటునిస్తోంది. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా పాకలను గడ్డితో గానీ, షెడ్ రేకులతో గానీ కప్పి, నిర్మించుకోవచ్చు. పాకల్లో దాణా, పశుగ్రాసం తినేందుకు 'మేంజర్' ఏర్పాటుచేయాలి. పాకల్లో నేల జరుడుగా కాక, కాస్త గరుకుగా ఉండాలి. పాడి పశువులు కూర్చున్నప్పుడు, శరీర బరువులో సగానికిపైగా వాటి మోకాళ్ళపై పడుతుంది కాబట్టి రబ్బర్‌మ్యాట్లను పరచాలి.. తక్కువ ధరలో పాకల నిర్మాణం చేపట్టాలి. పశువుల మల మూత్రాలు నీటితో జారిపోయేలా వాలు ఉండేలా పాకలు నిర్మించాలి. షెడ్‌కు దగ్గరలోనే నీటి సౌకర్యం ఉండాలి. షెడ్‌నుండి వచ్చే పశువుల మూత్రం, పేడ, దగ్గరలోని పశుగ్రాస క్షేత్రాలకు మళ్ళించాలి. పాకల వల్ల చలి, ఎండబారి నుండి పశువులకు రక్షణ లభిస్తుంది. పశువుల ఆరోగ్యం మెరుగ్గా ఉండి, పాల దిగుబడి పెరుగుతుంది.

ఆ మన్ననల వెనుక...



చీపురుపల్లి కేజీబీవీ ప్రత్యేకాధికారిణి **ధనలక్ష్మి** అంతా వినూత్నం. అందుబాటులో ఉన్న వనరులను పూర్తిగా వినియోగించుకోవడం ఆమె నైజం. సహ పాఠ్యేతర కార్యక్రమాలతో విద్యార్థులను ఆకట్టుకోవడంలో అందరికంటే ముందుంటారు. పర్యవేక్షణ విషయంలోనూ పిల్లలపై ప్రేమను ప్రదర్శిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. పదో తరగతి ఫలితాల్లోనూ ఇక్కడి విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు. దీనికి తోడు కేజీబీవీ పరంగా జిల్లా, రాష్ట్ర అధికారులు సూచించిన మార్గంలో పాఠశాలను అన్ని రంగాల్లో సహచర సీఆర్టీల సహకారంతో అభివృద్ధి చేస్తున్నారు. ఇందుకు ఫలితమే ఈ గుర్తింపు.

వారి వెన్నంటి ఉంటూ...



గంట్యాడ మండల విద్యాశాఖ వనరుల కార్యాలయంలో వ్యాయామ చికిత్స నిపుణురాలు (ఫిజియోథెరపిస్టు) **లచ్చిరెడ్డి నారాయణమ్మ** ప్రత్యేక అవసరాల పిల్లలను తన కుటుంబ సభ్యుల్లా చూసుకుంటూ సేవలందిస్తున్నారు. తన సొంత ఖర్చులతో విద్యార్థులకు సదరం ధ్రువీకరణ పత్రాలు అందేలా చూశారు. ఎంతోమందికి వ్యాయామ చికిత్స అందించి వికలాంగులను సకలాంగులుగా మార్చారు. చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తూ మరో పక్క ప్రభుత్వం నుంచి వచ్చే ప్రోత్సాహకాలు అందించడంలో సేవలందించారు.

చదువే కాదు..




గంట్యాడ మండలం రామవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని **సీహెచ్.సుజాత** విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దుతూ అందరి ప్రశంసలు అందుకుంటోంది. పిల్లల్లోని ప్రతిభను వెలికి తీస్తూ వారిని ఎంతో ప్రోత్సహిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలే కాకుండా వైజ్ఞానిక ప్రదర్శనలు, ప్రాజెక్టుల రూపకల్పనలో తన సహకారం అందించారు. గతంలోనూ అధికారుల చేతులమీదుగా పలుమార్లు పురస్కారాలు అందుకున్నారు.

బహుమతులు రావాల్సిందే...



జామి మండలంలోని కుమరాం కస్తూర్బా విద్యాలయంలో తెలుగు ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న **వల్రి యర్రయ్యమ్మ** విద్యార్థులకు గుర్తింపు తీసుకురావడం కోసం కృషి చేస్తూ విజయం సాధిస్తున్నారు. ఇక్కడి విద్యార్థులు పదో తరగతిలో గత ఐదేళ్లలో తెలుగు సబ్జెక్టులో 2012-13 నుంచి (2015-16లో 97 శాతం మినహా) 2016-17 వరకు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. తెలుగు భాషాదినోత్సవం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు ఎక్కడ నిర్వహించినా ఇక్కడి పిల్లలు బహుమతులతో రావాల్సిందే. ఇటీవల జరిగిన గురజాడ పురస్కారాల పోటీల్లో జిల్లా స్థాయిలో బహుమతులు వచ్చాయి. పలువురు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. ఇవన్నీ ఆమెకు పురస్కారం తెచ్చిపెట్టాయి.

అక్కడితో ఆగిపోలేదు..



● ఏదో చేయాలన్న తపనే ప్రత్యేకంగా నిలుపుతోంది ● అదే గుర్తింపుతో వరించిన సావిత్రాబాయి పూలే పురస్కారాలు

వారూ అందరిలా గురువులే.. వచ్చామా... చదువు చెప్పమా అని అక్కడితో ఆగిపోలేదు. చుట్టూ ఉన్న పరిస్థితులను చూశారు.. పిల్లల్లోని ప్రతిభను గుర్తించారు. ఏదో ఒక మార్పు తీసుకురావాలనే తపన వారిని ముందుకు నడిపించింది. వారికంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. ఇదే వారిని భిన్నంగా నిలిపాయి. సావిత్రిబాయి పూలే పురస్కారాలు వరించేలా చేశాయి. వారి తపన, నేపథ్యం, సంగతులివి..

– న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం, నెల్లిమర్ల, కొత్తవలస, జామి, గంట్యాడ/ గ్రామీణం

సరిగమ...పదనిస.. అంటూ



చీపురుపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థునులు సరిగమ..పదనిస.. అంటే ఆ వెనక **విజయలక్ష్మి** ఉన్నట్లే.. భరతనాట్యంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం పాఠశాలకు వచ్చిందంటే ఆమె శిక్షణే. తరంగ కార్యక్రమంలో మూడు జిల్లాల పరిధిలో ఈ పాఠశాల మెరిసిందంటే విజయలక్ష్మి తర్ఫీదున్నట్లే. ఆమె వద్ద శిక్షణ పొందిన విద్యార్థునులు ఎక్కడ నృత్య ప్రదర్శన చేసినా, గానామృతం వినిపించినా బహుమతి రావాల్సిందే. ఇది ఆమె ఘనత. రాష్ట్రస్థాయిలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 7,002 మంది విద్యార్థునులతో కూడిన ప్రదర్శనలో మన జిల్లా నుంచి 500 మంది విద్యార్థునులకు శిక్షణ ఇచ్చారు. ఇందులో చీపురుపల్లి గురుకుల పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయిలోనే భరతనాట్యం విభాగంలో ప్రథమంలో నిలిచింది. ఇలా చెప్పుకుపోతే విజయలక్ష్మి విజయతీరాలెన్నో ఉన్నాయి.. అందుకనే ఆమె చేస్తున్న కృషికి రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే పురస్కారంతో సత్కరించింది.

పాఠాలతో సరిపెట్టలేదు...



కొత్తవలస మండలం దిగువ ఎర్రవానిపాలెం మండల ప్రజా పరిషత్తు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు **దంతులూరి రమాదేవి** నాలుగేళ్ల కిందట బదిలీపై వచ్చారు. ఈమె కేవలం పాఠశాలకే పరిమితం కాలేదు. గ్రామంలో సాంఘిక దురాచారంగా కొనసాగుతున్న సారా తయారీ, మద్యం సేవించడంపై ఆమె ప్రత్యేక దృష్టిసారించి ఈ దురాచారాన్ని పారద్రోలారు. గ్రామస్థులను చైతన్యవంతులను చేసి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించేలా చేశారు. స్వచ్ఛభారత్ స్ఫూర్తితో గ్రామంలో మొక్కలు పెంపకం చేపట్టారు. సొంత నిధులతో పాఠశాల ఆవరణను ఆహ్లాదంగా మార్చారు. చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేయించారు. హుద్‌హుద్ తుపానుకి దెబ్బతిన్న వంటగదిని బాగుచేశారు. విద్యార్థులు ఆడుకోవడానికి జారుడుబల్ల, గ్రామంలో మహాత్మాగాంధీ విగ్రహం, గ్రామప్రవేశం వద్ద స్వాగతం ద్వారం ఏర్పాటు చేశారు. పురస్కారం కింద తనకు ప్రభుత్వం ఇచ్చిన రూ.10 వేలు నగదుతో పాఠశాల ఆవరణలో సరస్వతిదేవి విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు రమాదేవి 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

ఆ పిల్లలకు ఆంగ్లం సరళం



ఆంగ్లమంటే ఎవరికైనా భయమే. అయితే పాఠశాల స్థాయిలోనే దాన్ని పోగొడితే విద్యార్థులు బాగా రాణిస్తారు. తాను నేర్చుకున్నది పదిమందికి సరళంగా చెప్పాలనే ప్రయత్నంతో భాషపై మమకారం పెంచుకున్నారు గంట్యాడ కేజీబీవీ ఇంగ్లీషు సీఆర్టీ పి.సరళ. ఆరేళ్ల తన ఉద్యోగ జీవితంలో ఇప్పటివరకు కేవలం ఒకేఒక విద్యార్థిని పరీక్ష తప్పారంటే అతిశయోక్తి కాదు. గత ఏడాది పదో తరగతిలో నలుగురు విద్యార్థులు ఆంగ్లంలో 9 పాయింట్లు సాధించారు. ఆంగ్ల ఒలింపియాడ్‌లో ఓ విద్యార్థిని లెవెల్ టు స్థాయికి చేరుకుంది. ఇక్కడి పిల్లలు ఆంగ్లంలో నాటికలు ప్రదర్శించగలరు. ఒకరితో ఒకరు ఆంగ్లంలో సంభాషించుకోగలరంటే అదంతా సరళ చలువే. ఆంగ్లభోధనకు అవసరాలకు తగ్గట్టు బోధనోపకరణములు తయారు చేసుకోవడం వలనే తనకు ఉత్తమ ఉపాధ్యాయినిగా అవకాశం దక్కిందన్నారు.

ఎక్కడ పనిచేసినా గుర్తింపు

నెల్లిమర్ల మండలం కొండవెలగాడ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయిని **విక్టోరియా రాణి** పాఠశాల పరిసరాలను పూర్తిగా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. ఆమె పాఠశాలలో బాధ్యతలు తీసుకునే సమయంలో భవనాలు శిథిలావస్థకు చేరి తరగతి గదులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. రక్షణ గోడ లేదు. మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నాయి. వీటన్నింటినీ చూసిన ఆమె ముందుగా బాగు చేయాలని అనుకున్నారు. పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధుల సహకారాన్ని తీసుకున్నారు. జడ్పీటీసీ సభ్యుడు సన్యాసినాయుడు రూ.5 లక్షలు, పూర్వ విద్యార్థులు రూ.3 లక్షలు వితరణగా అందించారు. అంతే పాఠశాల రూపాన్నే మార్చేశారు. 50 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర గల ఈ పాఠశాలకు ప్రభుత్వ సహకారం లేకపోయినా సామాజిక భాగస్వామ్యంతో పూర్తిగా అభివృద్ధి చేశారు. ఫలితాల సాధనలోనూ ఈ పాఠశాల ముందుంది. పాఠశాలలోకి బయటి వ్యక్తులు వచ్చి పరిసరాలు పాడు చేయకుండా రక్షణ గోడకు కంచె ఏర్పాటుతో పాటు మంచి స్ఫూర్తినిచ్చే సూక్తులు రాయించారు. సైన్స్ ప్రయోగశాల, కంప్యూటర్ ల్యాబ్‌ను సుందరంగా తీర్చిదిద్దారు. అందుకే విక్టోరియా రాణిని సావిత్రిబాయి పూలే పురస్కారం వరించింది.

కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె తప్పదు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 12 నుంచి సమ్మె తప్పదని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రీజనల్ కార్యదర్శి బి.కె.మూర్తి హెచ్చరించారు. బుధవారం విజయనగరంలో కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమ్మెకు సంబంధించి 4వ తేదీ నుంచి 11 వరకు సన్నాహక యాత్రలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పొరుగు జిల్లాల నుంచి వచ్చిన వారిని వెనక్కి పంపించి డిస్ ఎంగేజ్ చేసి ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ చోదకులను విధుల్లోకి తీసుకోవాలని తెలిపారు. సెక్షన్ ప్రకారం డీసీలు, టీఐ 3లు, స్క్వాడ్‌ను నియమించాలన్నారు. అన్ని కేటగిరిలలో ఖాళీలు భర్తీ చేయాలని తెలిపారు. అధికారులు, సూపర్‌వైజర్లు, కార్మికులపై, కార్మిక నాయకులపైన కక్షసాధింపు చర్యలు మానుకోవాలని తెలిపారు. యాజమాన్యం దిగి వచ్చి సమస్యలు పరిష్కరించాలన్నారు.



మాట్లాడుతున్న ఈయూ ప్రాంతీయ కార్యదర్శి మూర్తి

ఉపవిద్యాధికారి వ్యాఖ్యలపై చర్యలు!: డీఈవో

పార్వతీపురం,న్యూస్‌టుడే : బొబ్బిలి ఉపజిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ మంగళవారం పార్వతీపురంలో విలేకరులపై చేసిన వ్యాఖ్యల పట్ల జిల్లా విద్యాశాఖాధికారి నాగమణి స్పందించారు. బుధవారం పార్వతీపురం వచ్చిన, డీఈవో సురేష్ పాఠశాల వద్ద విలేకరుల నుంచి వివరాలు తీసుకున్నారు. దీనిపై విచారం వ్యక్తంచేసి, ఇందుకు సంబంధించి రాతపూర్వకంగా ఫిర్యాదు ఇస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అయితే.. పదవీవిరమణకు దగ్గరగా ఉండడం వల్ల ఆయన్ని ఇబ్బందులకు గురిచేయడం ఎందుకని ఫిర్యాదు ఇవ్వలేదు. ఆయనను తిరిగి పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పంపించేలా చర్యలు తీసుకుంటామని డీఈవో నాగమణి హామీ ఇచ్చారు. తనకు జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనే విధులు ఉన్నాయని, అందువల్ల వెళ్లాల్సి ఉందని చెప్పి వెళ్లిపోయారు.

ఐటీడీఏలో మూడో నేత్రం

సీసీ కెమెరాల ఏర్పాటు ప్రతిపాదనలకు కదలిక

పార్వతీపురం, న్యూస్‌టుడే : పార్వతీపురం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో సీసీ కెమెరాలు అమర్చేందుకు ప్రతిపాదనలకు కదలిక వచ్చింది. గత పీవో ప్రసన్నవెంకటేశ సీసీకెమెరాలు ఏర్పాటుచేయాలని భావించారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు కూడా చేశారు. అయితే.. ఆయన ఆకస్మికంగా బదిలీపై వెళ్లిపోవడంతో ఈప్రతిపాదన వెనక్కి వెళ్లింది. మళ్లీ ఈప్రతిపాదనకు కదలిక వచ్చినట్లుంది. కార్యాలయంలో ప్రతీ గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయడానికి వీలుగా చర్యలు ప్రారంభమయ్యాయి. మొత్తం 36 కెమెరాలు కొనుగోలు చేయడానికి యోచన చేస్తున్నారు. దీనిపై ఉద్యోగుల్లో భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. కార్యాలయంలో బయట సీసీ కెమెరాలు అమర్చడం వరకు ఆహ్వానించదగ్గ పరిణామమే అయినా.. ఉద్యోగులపై నిఘానేత్రాలు ఏర్పాటుచేయడం సరికాదనే వాదన వినిపిస్తుంది. ప్రభుత్వ విధానంలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు అంశం ఉండడం వల్ల వెనక్కి తగ్గకపోవచ్చునని భావిస్తున్నారు.

విద్యుత్తు ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరించాలంటూ నిరసన

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ఏళ్ల తరబడి విద్యుత్తు సంస్థలో పని చేస్తున్న ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఐకాస నాయకులు బుధవారం విజయనగరం డివిజన్ డీఈఈ జి.ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. అంతకు ముందు ఐకాస ఛైర్మన్ గోవిందరావు, సంతోష్, అప్పారావు ఆధ్వర్యంలో పట్టణంలోని దాసన్నపేట విద్యుత్తు భవన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలోని బొబ్బిలి, విజయనగరం డివిజన్ల పరిధిలోని అన్ని కేటగిరిల విద్యుత్తు ఉద్యోగులు భోజన అనంతర ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారని అన్నారు. సమస్యలు పరిష్కారంకాకుంటే ఈ నెల 27 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామన్నారు.



డీఈఈ ప్రసాద్‌కు వినతి పత్రం ఇస్తున్న ఐకాస నాయకులు

'మందకృష్ణను విడుదల చేయాలి'

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగను భేషరతుగా విడుదల చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పెంకి సుధాకర్, అధికార ప్రతినిధి బి.అప్పారావు, ప్రధాన కార్యదర్శి సురగాల లక్ష్మణరావు డిమాండ్ చేశారు. అలజంగి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉపవాస దీక్షలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం తమ ఉద్యమంపై నిర్బంధాన్ని ప్రయోగిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ తమ డిమాండ్లకు సానుకూలంగా వ్యవహరించకపోతే మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో బిల్లు పెట్టేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 5న సీఎం చంద్రబాబునాయుడుకు వినతిపత్రం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కె.చిన్నారావు, రమేష్ పాల్గొన్నారు.

మరుగుదొడ్ల వేగవంతానికి చర్యలు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఓడీఎఫ్ గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేస్తున్నామని అందుకు అన్నిశాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయడానికి కృషిచేస్తున్నామని జిల్లాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో 4,26000 మరుగుదొడ్లు నిర్మించాలని లక్ష్యంగా తీసుకున్నామని ఇంతవరకు 3.13 లక్షలు పూర్తిచేశామన్నారు. వాటికి బిల్లులు కూడా చెల్లించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి నాటికి పూర్తిచేసి జిల్లాను ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటామన్నారు. పంచాయతీ ప్రత్యేకాధికారులు గ్రామాల్లోకి వెళ్లి లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీవో పద్మజ ఆయనతో పాటు ఉన్నారు.

రైలుబస్సు పునరుద్ధరణతో ఆనందం

రామభద్రపురం, న్యూస్‌టుడే: సాలూరు నుంచి బొబ్బిలి వెళ్లే రైలుబస్సు గత ఆరు నెలల నుంచి అధికారులు నిలిపివేశారు. దీనిపై 'ఈనాడు'లో పలు కథనాలు వెలువడడంతో ఎట్టకేలకు పునరుద్ధరించారు. గ్రామ సర్పంచి పువ్వల రాధిక, పువ్వల మురళి, పువ్వల వెంకటరమణలు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు, అరకు ఎంపీ కె.గీత, రాష్ట్ర గనులశాఖమంత్రి సుజయ్ కృష్ణరంగారావుల సహకారంతో రైలుబస్సు పునరుద్ధరించడం జరిగిందన్నారు. సాలూరు, బొబ్బిలి, గొల్లపేట, అప్పలరాజుపేట, కర్రిందవలస, జోగిందరవలస, చిన బోరుబంద, పెదబోరబంద, భవానీపురం, పారన్నవలస, నారాయణప్పవలస తదితర గ్రామాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడిందన్నారు. రోజూ హాయిగా ప్రయాణం చేస్తున్నామని ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మంత్రి నుంచి అవార్డు స్వీకరణ

కుమరాం(జామి) న్యూస్‌టుడే: మండలంలోని కుమరాం కస్తూర్బా పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయరాలిగా పని చేస్తున్న వర్రి యర్రయ్యమ్మ సావిత్రబాయి పూలే అవార్డుకు ఎంపికయ్యారు. ఆమెకు బుధవారం విశాఖపట్నంలో జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మహిళా ఉపాధ్యాయరాలిగా జ్ఞాపికను ప్రశంసాపత్రాన్ని మంత్రి అందించారు. ఆమెను ఆ పాఠశాల ప్రత్యేకాధికారి బి.ఉమ, ఉపాధ్యాయులు అభినందించారు.

పట్టు బిగిస్తున్న గుజరాత్ జట్టు

● తొలి ఇన్నింగ్స్‌లో స్కోరు 268/7 ● ఉత్సాహంగా కూచ్‌బీహార్ ట్రోఫీ



మైదానం నుంచి వస్తున్న ఆంధ్రా ఆటగాళ్లు



4 వికెట్లు తీసిన ఆంధ్రా బౌలర్ ఆశిష్



అత్యధికంగా 68 పరుగులు సాధించిన సాహు

క్రీడావని

డెంకాడ, న్యూస్‌టుడే: కూచ్‌బీహార్ ట్రోఫీలో భాగంగా డెంకాడ మండలంలో చింతలవలస వద్ద ఉన్న డాక్టర్ పీవీజీ రాజు-ఏసీఏ స్పోర్ట్సు కాంప్లెక్స్ మైదానంలో ఆంధ్రా-గుజరాత్ జట్ల మధ్య మ్యాచ్ ఉత్సాహభరితంగా సాగుతోంది. అండర్-19 క్రికెట్ మ్యాచ్‌లో గుజరాత్ జట్టు నిలకడగా ఆడుతుంది. తొలి ఇన్నింగ్స్‌లో 71 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండో రోజు బుధవారం బ్యాటింగ్ ప్రారంభించింది. ఆటముగిసే సమయానికి 123 ఓవర్లలో 7 వికెట్లు నష్టానికి 268 పరుగులు సాధించి పట్టు బిగించింది. ఈ జట్టులో వి.డి.సాహు 68, ఉమ్రిగర్ 49 పరుగులు సాధించారు. ఆంధ్రా బౌలర్ ఆశిష్ అత్యధికంగా 4 వికెట్లు తీశాడు. అంతకు ముందు తొలి ఇన్నింగ్స్‌లో ఆంధ్రా జట్టు 55.3 ఓవర్లలో 201 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ జట్టులో వంశీకృష్ణ 141 బంతుల్లో 17 ఫోర్లు కొట్టి అత్యధికంగా 95 పరుగులు సాధించగా, కె.మహీప్



జ్ఞాపికతో రాజు

టెన్నిస్ ర్యాంకింగ్ పోటీల్లో ప్రతిభ

విజయనగరం క్రీడలు, న్యూస్‌టుడే: కాకినాడలో గత నెల 23 నుంచి 30 వరకు జరిగిన జాతీయ స్థాయి టెన్నిస్ ర్యాంకింగ్ పోటీల్లో సింగిల్స్ విభాగంలో ఎంవీఎల్ఎన్ఎం రాజు విజేతగా నిలిచారు. అండర్-45 విభాగంలో జరిగిన ప్రతిభ కనబరిచిన సందర్భంగా బుధవారం సిటీ క్లబ్‌లో ఆయన్ని పలువురు అభినందించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ఎ.రంగారావు దొర, విశ్రాంతి శిక్షకులు పి.సన్నిబాబు, కార్యదర్శి జీవీ సన్యాసిరాజు, కోశాధికారి ఎ.సుదర్శనరాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కుస్తీ పోటీలకు ఎంపిక



ఎంపికైన క్రీడాకారులతో వ్యాయామ అధ్యాపకుడు రామారావు, శిక్షకుడు లక్ష్మణరావు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: దిల్లీలో ఈనెల 4 నుంచి ఐదు రోజుల పాటు జరిగే జాతీయస్థాయి అండర్-19 కుస్తీ పోటీలకు నెల్లిమర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 8 మంది విద్యార్థులు ఎంపికైనట్లు వ్యాయామ అధ్యాపకుడు బొమ్మన రామారావు తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నవంబరు నెలలో చిత్తూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వీరు జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. ఆంధ్రప్రదేశ్ జట్టు తరుపున కుస్తీ పోటీల్లో పాల్గొనేందుకు తమ కళాశాల పాఠశాలతో పాటు శ్రీచక్ర కళాశాలనుంచి చెరో నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను జిల్లా వృత్తివిద్యాశాఖాధికారి టి.గోవిందరావు, ఆర్ఐవో విజయలక్ష్మి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ వెంకటరావు, శ్రీచక్ర కళాశాల ప్రిన్సిపల్ హరికృష్ణ, జిల్లా కుస్తీ సంఘం అధ్యక్షుడు కంటుభుక్త శ్రీనివాసరావు, శిక్షకులు పి.లక్ష్మణరావు, ఎన్. సింహాచలం అభినందించారు.

అలమండ గ్రామసభ పరిశీలన

అలమండ(జామి), న్యూస్‌టుడే: మండలంలోని అలమండ గ్రామంలో గ్రామసభను ఎస్.కోట నియోజకవర్గ ప్రత్యేకాధికారి భార్గవ్ బుధవారం పరిశీలించారు. గ్రామసభ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ నిర్వహించిన సీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పశువైద్య శిబిరం, క్రీడల పోటీలు పరిశీలించారు. అలమండ జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం పరిశీలించారు. అనంతరం పాఠశాలలతో డిజిటల్ తరగతులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఎస్.వి.రమణారావు, తహసిల్దార్ ఆనందరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు సుజాత తదితరులు పాల్గొన్నారు

అలమండ(జామి) న్యూస్‌టుడే: మండలంలో అలమండ గ్రామంలో బుధవారం జన్మభూమి గ్రామసభ పురస్కరించుకుని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జన్మభూమి ఆకారంలో విన్యాసం నిర్వహించి పలువురిని ఆలోచింపచేశారు. ఈ విద్యార్థులు చేసిన ఈ ప్రక్రియను మండల తహసీల్దారు కె.ఆనందరావు ఇతర అధికారులు విద్యార్థులను పాఠశాల ప్రధానోపధ్యాయరాలు సుజాతను అభినందించారు.



ఘనంగా సావిత్రిబాయ్ పూలే జయంతి



ఆతవలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కళాజాత సభ్యులు

ఆతవ(వేపాడ), న్యూస్‌టుడే: మండలంలోని ఆతవ గ్రామంలో భారత దేశ మొదటి ఉపాధ్యాయిని సావిత్రిభాయ్ పూలే జయంతి వేడుకలు ఆతవలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రజాకవి జయరాజు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడిన మహానుభావులు ఎందరో ఉన్నారన్నారు. అలాంటివారిలో సావిత్రిబాయ్ పూలే ప్రథమ భూమిక వహించారని పేర్కొన్నారు. అదే గ్రామానికి చెందిన కళా బృందం సభ్యుల జానపద గేయాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు పాల్తేటి పెంటారావు, జైహింద్ కుమార్, ఆతవ ఉదయ బాస్కర్, కెర్రి దేముడు, డప్పు రాజు, పుట్టా రాజు తదితరులు పాల్గొన్నారు.

అలమండ(జామి) న్యూస్‌టుడే: మండలంలోని అలమండ జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి హాజరయ్యారు. విద్యార్థినులందరూ సావిత్రబాయిపూలేను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. మండల ప్రత్యేకాధికారి రమణారావు, జిల్లాపరిషత్తు మాజీ అధ్యక్షుడు లగుడు సింహాద్రి, ఎంపీపీ పి.అప్పయ్యమ్మ, తహసీల్దార్ కె.ఆనందరావు, మండల విద్యాశాఖాధికారిణి జయశ్రీ ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ఉపాధ్యాయినులకు స్ఫూర్తి ప్రదాత సావిత్రీబాయి పూలే అని ఎంఈఓ చలుమూరి కూర్మారావు అన్నారు. బుధవారం ఎల్.కోట ఎమ్మార్సీలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, పలువురు మహిళా ఉపాధ్యాయిణులు పాల్గొన్నారు. సావిత్రి బాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మొదటి మహిళా ఉపాధ్యాయిణి అని కొనియాడారు. ఆమె స్ఫూర్తి ఎందరో మహిళలకు మార్గం చూపిందన్నారు. ఆమె కృషిని కొనియాడారు.

వెలుగులు నింపిన మహాతల్లి

కొత్తవలస, న్యూస్‌టుడే: కొన్ని సామాజిక వర్గాలకు చదువుకునే అవకాశం లేని రోజుల్లో భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో చదువుకుని ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి ఆయన ఆశయ సాధనలో భాగంగా సామాన్యుల్లో వెలుగులు నింపిన మహాతల్లి సావిత్రిబాయి పూలే అని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బోను కృష్ణ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని కొత్తవలస కూడలిలో బీఎస్పీ పరంగా బుధవారం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి తర్వాత సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనరు బోను అచ్చుతరమణ, ఎం.దాసు, పవన్‌కుమార్, రాయుడు గణేష్, సీహెచ్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ముసిరాం(కొత్తవలస), న్యూస్‌టుడే: వంటింటికే పరిమితం అయిన సావిత్రిబాయి పూలేను చదివించి మొదటి మహిళా ఉపాధ్యాయురాలిని చేసిన జ్యోతిరావు పూలే అందరికీ ఆదర్శ నీయులని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ముసిరాంలో బుధవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులు అర్పించి ఉపాధ్యాయినులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్యోతిరావు పూలేను తెదేపా వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు స్ఫూర్తిగా తీసుకుని మహిళలకు ఆస్తిహక్కు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడం వల్ల వంటింటికే పరిమితమైన తనలాంటి వారు ఎంతోమంది ప్రజాప్రతినిధులుగా ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందని అన్నారు. ఈ సందర్భంగా ముసిరాం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినులు బి.విజయలక్ష్మి, ఎం.దేముడమ్మ, బి.లక్ష్మి, సత్యలక్ష్మి, సీహెచ్.సన్యాసమ్మ, ఆర్.టి.సుందరిని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస తాత్కాలిక ఎంపీపీ పి.రాజన్న, జడ్పీటీసీ సభ్యురాలు కోళ్ల రమణమ్మ, సర్పంచి చింతల రావయమ్మ, నియోజకవర్గ పరిశీలకులు వి.ఎస్.భార్గవ్, హెచ్ఎం శివాజీ, ఎంపీడీవో పి.నారాయణరావు, ఉప తహసీల్దారు అప్పలనాయుడు, తెదేపా మండలశాఖ అధ్యక్షులు కోళ్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి



సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు

కోత మాత్రమే కాదు
... ఇది సంద్రం ఘోష

(మొదటిపేజీ తరువాయి) దగ్గరగా ఇంకా స్పష్టంగా చెప్పాలంటే సాధారణం కంటే 3,000 కి.మీ. దగ్గరగా రావడంతో బ్లూమూన్ ఏర్పడింది. ఒకే నెలలో రెండుసార్లు పౌర్ణమి రావడం అరుదు.. దీన్నే 'ఒన్స్ ఇన్ ఎ బ్లూ మూన్' అంటారు. ఈ ప్రభావంతోనే జనవరి 1వ తేదీ అర్ధరాత్రి నుంచి గురుత్వాకర్షణ శక్తి కారణంగా సంద్రం నుంచి అలలు ఎక్కువగా వచ్చాయి. భోగాపురం మండలం ముక్కాంలో సముద్రం ఏకంగా 50 మీటర్ల ముందుకు వచ్చి 2002లో నిర్మించిన తీర ప్రాంత రక్షణ గోడను సైతం ఛిద్రం చేసింది. అంతేనా అక్కడ వీధులకు ఆనుకుని సీసీ రహదారి కోతకు గురి కావడంతో పాటు విద్యుత్ స్తంభాలు కుప్పకూలిపోయాయి. ఈ ఘటనతో ముక్కాం ఉలిక్కిపడింది. అసలు హుద్‌హుద్ తుపాను సమయంలో సైతం ఇంత విలయం చోటుచేసుకోలేదు. మరో విచిత్రమేమిటంటే మంగళవారం అదే ముక్కాంలో సముద్రం 50 మీటర్లకు పైగా వెనక్కి వెళ్లిపోయి రాళ్లు సైతం దర్శనమిచ్చాయి. ఒక్కసారిగా జరుగుతున్న ఈ మార్పులకు మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. మరి ఇప్పుడు ఇంతగా సంద్రం విరుచుకుపడడానికి కారణం కేవలం బ్లూమూన్ మాత్రమే కారణం కాదని తీర ప్రాంతంలో ఇసుక నిల్వలు తగ్గిపోవడం వల్లే కోత భారీగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

నిల్వలు పెంచడమే పరిష్కారమా

ఇసుక నిల్వలు తరిగిపోయాయన్న మాట మన జిల్లాలో కొత్తగా కనిపించొచ్చు కాని ఇప్పటికే విశాఖపట్టణం, ఉప్పాడ లాంటి ప్రాంతాల్లో అధ్యయనాలు సైతం జరిగాయి. దాదాపు రెండున్నరేళ్ల క్రితమే నెదర్లాండ్‌కి చెందిన డెల్టారిస్ సంస్థ విశాఖపట్టణం బీచ్ కోత నివారణ అంశంపై సమగ్ర అధ్యయనం చేసి తీరంలో ఇసుక మేటలు తగ్గిపోవడం, ఉన్న కొద్దిపాటి నిల్వలు క్రమేణా అలల తాకిడికి సముద్రంలో కలిసిపోవడం వల్లే ఒడ్డు కోత బాగా ఎక్కువగా ఉంటుందని నిర్ధారించింది. దీన్ని నివారించడానికి అక్కడ కట్టడాలు నిర్మించినా ఉపయోగం ఉండదని నిపుణులంటున్నారు. ఇసుక మేటలను భారీగా పెంచడం ద్వారానే తీరంలో కోత నివారణ సాధ్యమని చెబుతున్నారు. గతంలో విశాఖపట్టణం పోర్టు ట్రస్టు బీచ్ కోత నివారణకు ఇదే తరహాలో సుమారు 4.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను తీరంలో నింపేందుకు డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుని పనులు సాగించారు. ప్రస్తుతం భోగాపురం, పూసపాటిరేగ తీరాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తుంది. అందుకే అక్కడ ఇసుక నిల్వలు పెంచడమే సరైన మార్గమని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు అక్కడ రక్షణ కోసం ఏలాంటి తాటి, సరుగుడు లాంటి తోటలు సైతం లేకపోవడం ఆందోళనకరమైన అంశమని హెచ్చరిస్తున్నారు.

ఇసుక నిల్వలు లేకే కోత




జనవరి నెలలో రెండుసార్లు బ్లూమూన్ వస్తుంది. ఆ సమయంలో చంద్రుడు భూమికి బాగా దగ్గరగా వస్తాడు. బ్లూమూన్ కారణంగానే సముద్రం ముందుకు రావడం, వెనక్కి వెళ్లడం లాంటి అలజడి చోటుచేసుకుంటుంది. మరో వారం రోజుల్లో అంతా యథాస్థితికి వస్తుంది. అయితే విశాఖపట్టణం తీరంతో పాటు విజయనగరంలోని ముక్కాం లాంటి ప్రాంతాల్లో కోత ఎక్కువగా ఉండడానికి మాత్రం ఇసుక నిల్వలు తరిగిపోవడమే ప్రధాన కారణం.. గతంతో పోల్చుకుంటే నదుల నుంచి సముద్రంలో ఇసుక చేరిక బాగా తగ్గిపోతుంది. ఇది మంచి పరిణామం కాదు.

- కె.వి.ఎస్.ఆర్.ప్రసాద్, విభాగాధిపతి, సముద్ర అధ్యయన శాస్త్రం, ఆంధ్రా విశ్వవిద్యాలయం

ముందుకొస్తూ.. వెనక్కి వెళ్తూ..
ముక్కాం తీరంలో సముద్రంలో మార్పులు

భోగాపురం, న్యూస్‌టుడే: ముక్కాం తీరంలో సముద్రంలో వస్తున్న మార్పులతో మత్స్యకారులు భయభ్రాంతులు చెందుతున్నారు. మంగళవారం 50మీటర్ల మేర ముందుకొచ్చిన సముద్రం.. బుధవారం నాటికి అదే ప్రాంతంలో సుమారు 70మీటర్ల వెనక్కి వెళ్లిన పరిస్థితులు కనిపించాయి. సముద్రంలో ఇలాంటి ఆటుపోట్లను ఇంతవరకు ఎప్పుడే చూడలేదని స్థానిక మత్స్యకారులు చెబుతున్నారు. వాతావరణంలో మార్పులను బట్టి ఇలా జరిగే అవకాశాలున్నాయని, ఒక్కో సమయంలో విపత్తులకు దారితీస్తాయని వాతావరణశాఖ స్పష్టం చేసిన సందర్భాలు ఉన్నాయి. బుధవారం ఉదయం 5గంటల సమయంలో కెరటాల ఉద్ధృతికి ముక్కాం గ్రామంవద్ద ఒడ్డున ఉన్న చేపల ఆరబోత ప్లాట్‌ఫాం సగం మేర కోతకు గురైంది. దీనితోపాటు విద్యుత్తు స్తంభాలు పూర్తిగా నేలకొరిగిపోయాయి. అక్కడ సముద్రం దూసుకొచ్చి ముంచేస్తుందోనని మత్స్యకారుల్లో ఆందోళన వ్యక్తమైంది. మధ్యాహ్నం తర్వాత అలజడి తగ్గింది. సాయంత్రం 4గంటల సమయంలో 70 మీటర్లకు పైగానే సముద్రం వెనక్కి వెళ్లింది.



బుధవారం సాయంత్రం 70మీటర్ల వరకు వెనక్కి వెళ్లిన సముద్రం

నిరసనలు.. నిలదీతలు



లోగీశ గ్రామంలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు, మహిళలు

● రెండో రోజు జన్మభూమిలో పలుచోట్ల అధికారులకు అనుభవం



మెంటాడ మండలం పిట్టాడలో అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్థులు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా రెండోరోజు బుధవారం ప్రాధాన్యాతాంశమైన ఆరోగ్యం-ఆనందంపై సభలు నిర్వహించారు. వీటిపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. చీపురుపల్లి నియోజకవర్గంలో మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. రాయితీలను పంపిణీ చేశారు. మరోవైపు జన్మభూమి సభల్లో బుధవారం కూడా పలుచోట్ల నిరసనలు వ్యక్తమయ్యాయి. గ్రామసభల్లో ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇతర సంక్షేమ పథకాలను పంపిణీ చేస్తున్నారు. గత జన్మభూమిలో, ఇతర సందర్భాల్లోనూ దరఖాస్తు చేసుకున్నప్పటికీ ప్రభుత్వ పథకాలు మంజూరు కాలేదని ప్రజలు నిలదీస్తున్నారు. బుధవారం కూడా జిల్లాలోని పలుచోట్ల అధికారులకు, ప్రజలకు మధ్య వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి.

చీపురుపల్లి నియోజకవర్గంలో పాల్గొన్న మంత్రి: చీపురుపల్లి మండలంలోని కాపుశంభాం గ్రామంలో జరిగిన జన్మభూమి సభలో మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు పాల్గొన్నారు. ప్రజలకు లబ్ధి, గ్రామాలకు ప్రయోజనం కల్పించడానికే రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి నిర్వహిస్తోందని ఆయన చెప్పారు. దీన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పథకాలు పొందాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని మంత్రి వివరించారు. ముందుగా కాపుశంభాం గ్రామంలో రూ.30 లక్షలు ఎన్‌డీపీ నిధులతో పూర్తి చేసిన 20వేల లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకును, ప్రతి ఇంటికీ కుళాయి పథకాన్ని ప్రారంభించారు. గ్రామంలో పశు వైద్యశిబిరాలు, వ్యవసాయ స్టాల్‌లను పరిశీలించారు. రాయితీపై వ్యవసాయ యంత్రాలను, సూక్ష్మపోషకాలు, జిప్సంను పంపిణీ చేశారు. చంద్రన్న సంక్రాంతి కానుక, ఉపకార వేతనాలు, వడ్డీ రాయితీలను అందజేశారు.

నిరసనలు

● గజపతినగరం మండలం లోగీశ గ్రామంలో పింఛన్ల కోసం అధికారులను గ్రామస్థులు నిలదీశారు. దీంతో సభ నిర్వహణకు ఆటంకం కలిగింది. ● బలిజిపేట మండలం నారాయణపురంలో సమస్యలపై అధికారులను ప్రజలు నిలదీశారు. ● పార్వతీపురం మండలం డోకిశీలలో రేషన్‌కార్డులు, పింఛన్లు లేవని అధికారులు, నాయకులను స్థానికులు నిలదీయడంతో రభస చోటుచేసుకుంది. ● పార్వతీపురంలోని 19వ వార్డులో జన్మభూమి కార్యక్రమానికి సమస్యలు చెప్పేందుకు వచ్చిన వైకాపా నాయకులు.. కాసేపు ఆందోళన చేపట్టారు. దీంతో సభకు అంతరాయం ఏర్పడింది.● మెంటాడ మండలంలోని పిట్టాడ గ్రామంలో ఉపాధి వేతనాలు అందలేదని అధికారులను గ్రామస్థులు నిలదీశారు.

పంచాయితీ రాజ్‌కుంది

(మొదటిపేజీ తరువాయి) అధికారుల విషయంలో కీలక నిర్ణయాలను తీసుకోవాలని అనుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో వ్యవహారం ఏ స్థాయికి వెళ్తుందోనని అంతా అనుకుంటున్నారు. అక్కడే పంచాయితీ నిర్వహించేందుకు అధికార పార్టీ నేతలు సన్నద్ధమవుతున్నట్లు సమాచారం.

ఇంజినీరింగ్ అధికారుల వ్యవహార శైలిపై ఇప్పటికే అధికారపార్టీ పెద్ద నేతలు మంగళవారం రాత్రి సమావేశమై మంత్రి గంటా దృష్టికి తీసుకెళ్లినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆయన ద్వారా ముఖ్యమంత్రికి వివరిస్తారని ప్రచారం సాగుతుంది. జడ్పీటీసీ సభ్యులు నేతలకు మద్దతుగా బుధవారం రహస్య సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కె.ఎ.నాయుడికి మద్దతుగా 16 మంది ఈ సమావేశానికి హాజరయ్యారు. మరో పదిమంది ఏ నిర్ణయానికైనా కట్టుబడి ఉంటామని చరవాణిల ద్వారా భరోసా ఇచ్చారు. ఈ విషయంలో తొందరపాటు నిర్ణయం కాకుండా ఆలోచించి ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. అంతా ఏకమై అధికారుల లంచావతారాన్ని బయట పెట్టేందుకు గురువారం మళ్లీ సమావేశం కావాలని అనుకున్నారు.

పనులు ఆపేద్దాం..!

జిల్లా గుత్తేదారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సమావేశంలో వివిధ ప్రభుత్వ విభాగాల గుత్తేదారులు హాజరయ్యారు. గతంలోనే పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారుల వల్ల పడుతున్న ఇబ్బందులను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, తమ సమస్యలపై ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు అధికారులను నిలదీయడంలో తప్పులేదన్న వాదనను వెలిబుచ్చినట్లు ఆయా వర్గాలు ధ్రువీకరిస్తున్నాయి. బిల్లుల కోసం అధికారులు గురిచేస్తున్న ఇబ్బందులపై చర్చించారు. ఇప్పటికే పురపాలక సంఘంలో గుత్తేదారులు పనులను బహిష్కరించిన విషయాన్ని పంచాయితీరాజ్ విషయంలోనూ ఇదే తరహాలో నిర్ణయం తీసుకోవాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తుంది. ఈ విషయమై మరోమారు సమావేశం కావాలని నిర్ణయించినట్లు సంఘం అధ్యక్షులు గోపి 'న్యూస్‌టుడే'కు వెల్లడించారు.

నేడు మంత్రి గంటా రాక

కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు గురువారం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నెల 5న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బొబ్బిలి జన్మభూమి సభలో పాల్గొనున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి పరిశీలించనున్నారు. గురువారం మధ్యాహ్నం మంత్రి గంటా బొబ్బిలి చేరుకుని సీఎం సభాస్థలి, ఇతర ఏర్పాట్లను పరిశీలించనున్నట్లు తెలిసింది.

పంచాయతీరాజ్ ఎస్ఈగా మోహన్‌మురళికి ఇన్‌ఛార్జి బాధ్యతలు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ ఎస్ఈగా మోహన్‌మురళికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. మురళీ ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా ఎస్ఈగా పని చేస్తున్నారు. ఇక్కడ పనిచేసిన సుబ్రహ్మణ్యం డిసెంబరు 31తో ఉద్యోగ విరమణ చేయడంతో ఆయనకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. గతంలో ఆయన జిల్లాకు ఎస్ఈ ఇన్‌ఛార్జిగా పనిచేశారు.

పేదరికాన్ని ఆసరాగా చేసుకొని..

● అమ్మకానికి గర్భసంచి అంటూ మోసం ● రెండో పట్టణ స్టేషన్‌లో కేసు నమోదు ● వేలాది రూపాయలు వసూలు చేసి పరారైన మాయలేడి

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: అసలే పేదరికం.. తినడానికి, పిల్లలను పెంచడానికే నానా పాట్లు పడాల్సిన పరిస్థితి. పిల్లలను బాగా చదివించాలన్నా, కాసింత మంచి ఆహారం తీసుకోవాలన్నా డబ్బులు ఉంటేనే సాధ్యమని నమ్మారు ఆ మహిళలు. ప్రాణాలకు ముప్పు అని తెలిసినా గర్భసంచిని ఏకంగా అమ్మకానికి పెట్టేశారు. భవిష్యత్తులో లక్షలు రావాలంటే.. ఆరోగ్యంగా ఉండాలని వేలాది రూపాయలు అప్పు చేసి మరి ఆరోగ్యం కోసం ఖర్చు పెట్టిన మహిళల బాధాకరమైన ఘటన ఇది. జిల్లా కేంద్రంలోని కమ్మవీధిలో మంగళవారం రాత్రి వెలుగులోకి వచ్చిన ఈ ఘటనపై వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టి కేసు నమోదు చేశారు. ఈ మేరకు వివరాలు రెండో పట్టణ పోలీసుల కథనం ప్రకారం..

కమ్మవీధికి చెందిన కె.రాజేశ్వరికి విశాఖపట్నం జిల్లా భీమిలి మండలానికి చెందిన ఆదిలక్ష్మి ఉరఫ్ జ్యోతి ఏడు నెలల కిందట నర్సుగా పరిచయమైంది. పేదరికంలో ఉన్న మహిళల కోసం పనిచేస్తున్నానని నమ్మించింది. వారి పేదరికాన్ని ఆసరాగా చేసుకొని వారిని మచ్చిక చేసుకుంది. గర్భసంచిని మరొకరికి ఇస్తే వాళ్లు పిల్లలు కంటారని, ఇందుకోసం రూ.7లక్షలు వస్తాయని నమ్మించింది. జ్యోతి మాటలు నమ్మి అందుకు ఒప్పుకున్నారు. తొలి విడతగా రూ.750, బ్యాంకు, ఆధార్‌కార్డు జెరాక్స్ ప్రతులు పట్టుకొని వెళ్లిన జ్యోతి రెండు నెలల వరకు కనిపించలేదు. మళ్లీ కొద్ది రోజుల తర్వాత కనిపించి అవతలి వ్యక్తులు రాలేదు, అందుకే రాలేకపోయాయనని చెప్పుకొచ్చింది. కొంచెం ఆరోగ్యంగా ఉండాలంటూ కొన్ని పరీక్షలు చేయించింది. అందులో కొన్ని వ్యాధులు బయటపడ్డాయని, చికిత్స నిమిత్తం రూ.80 వేలు తీసుకుంది. ఇంతలో అదే కాలనీకి చెందిన బుజ్జి పరిచయమైంది. ఆమె కూడా రూ.80వేలు ఇచ్చింది. అలా కాలనీలో మరికొందరు మహిళలకు విషయం తెలిసింది. వారిలో ఒక్కొక్కరు రూ.50వేలు, రూ.60వేలు చొప్పున ఇచ్చారు. ఇలా మొత్తం ఏడుగురు మహిళలు అయ్యారు. ఈ నెల 2న మంగళవారం అందరూ సిద్ధంగా ఉండండి.. కారు తీసుకువచ్చి మీ అందరిని భీమిలి తీసుకు వెళ్తానని సమాచారం ఇచ్చింది. అన్నట్లుగానే వారందరూ ఒక ఇంట్లో సమావేశమవుతుండగా, పోలీసులకు విషయం తెలిసింది. వారిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై అశోక్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రపంచ వాణిజ్య సంస్థ అంతర్జాతీయ వాణిజ్యాన్ని నియంత్రించడానికి ఏర్పాటైంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ ఆర్థిక సంస్థ. భాగస్వామ్య దేశాల మధ్య జరిగే వస్తువులు, సేవలు, మేధోసంపత్తి హక్కుల వాణిజ్యాన్ని నియంత్రించడం, వాణిజ్య సంబంధాలను సమర్థంగా నిర్వహించేందుకు అనువైన కార్యాచరణను రూపొందించడం, వివాదాలను పరిష్కరించడం దీని ప్రధాన బాధ్యతలు. తాజాగా జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) 11వ మంత్రుల స్థాయి సదస్సు ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు ఏ పరిష్కారం చూపకుండానే ముగిసింది.

ప్రతిభ

ఆహారానికి ఏదీ భద్రత...?

జనరల్ స్టడీస్

డబ్ల్యూటీవో మంత్రుల స్థాయి సదస్సు - 2017

ప్రపంచ వాణిజ్య సంస్థ 11 వ మంత్రులు స్థాయి సదస్సు అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో డిసెంబరు 10 నుంచి 13 వరకు నాలుగురోజుల పాటు జరిగింది. ఈ సదస్సులో 164 సభ్య దేశాలు పాల్గొన్నాయి. సేవా వాణిజ్యాన్ని సులభతరం చేయడం, ఈ-కామర్స్ సేవలు, మార్కెట్ సౌలభ్యం, దేశీయ నియంత్రణలు, ఆహారభద్రత, వాణిజ్యం - మహిళా సాధికారిత తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశాల్లో ఆహారధాన్యాల నిల్వ, రాయితీల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశించినా ఎలాంటి పరిష్కారం చూపకుండానే చర్చలు ముగిశాయి. బహుళైచ్ఛిక వాణిజ్య విధానాల విషయంలోనూ ఎలాంటి పురోగతి లేదు. అయితే మత్స్య సంపదపై రాయితీల నిషేధం విషయంలో సభ్యదేశాలకు ఉన్న నిబద్ధతపై 2019 కల్లా పరిష్కారాన్ని చూపుతామనే భరోసా ఇచ్చేందుకు మంత్రుల స్థాయి సమావేశం ప్రయత్నించింది.

✦ భారత్, చైనా సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎలాంటి కఠినతర నిబంధనలు లేకుండా తమ తమ దేశాల్లో ఆహారభద్రతా కార్యక్రమాలను అమలు చేసేందుకు అమెరికా మోకాలడ్డింది. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ప్రధాన విషయాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో ప్రపంచ వాణిజ్య సంస్థలోని భాగస్వామ్య దేశాలన్నీ మూకుమ్మడిగా ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంటుంది. కాబట్టి ఏ ఒక్క దేశమైనా కావాలనుకుంటే ప్రక్రియను ముందుకు సాగనీయకుండా చేయొచ్చు.

✦ 2001 లో ప్రపంచ వాణిజ్య సంస్థ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఎన్నో అపరిష్కృత సమస్యలకు పరిష్కారాలను ప్రతిపాదించకుండానే 'కొత్త అజెండా'ను తెరమీదకు తెచ్చేందుకు యూరోపియన్ సమాఖ్య (ఈయూ) దేశాలు పావులు కదుపుతున్నాయి. ఆహారభద్రత సాధనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులపై 2001 లో దోహాలో జరిగిన చర్చలు ఎటూ తేలకుండా ముగిశాయి. నాటి నుంచి నేటి వరకు ఆహారభద్రత హక్కుల విషయమై ఇతమిద్ధంగా తేలిందేమీ లేదు. సమావేశం అనంతరం వెలువరించాల్సిన మంత్రుల ప్రకటన కూడా రద్దయ్యింది. దీంతో భారత్ సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు తీవ్ర నిరాశకు గురయ్యాయి.

✦ సభ్య దేశాలు నిరాశకు గురవడం కొంత కటువైందైనప్పటికీ అవి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డబ్ల్యూటీఓ డైరెక్టర్ జనరల్ రాబెర్టో అజ్వేడో వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ సమావేశాలకు భారత్ తరపున కేంద్రమంత్రి సురేశ్ ప్రభు హాజరయ్యారు. ఒక సభ్య దేశం వైఖరి కారణంగా ఎలాంటి నిర్ణయాలు లేకుండానే సమావేశాలు ముగిశాయని భారత్ ప్రకటించింది.

భద్రతలేని ఆహార హక్కు

ప్రపంచ వాణిజ్య సంస్థ మంత్రులు స్థాయి సమావేశంలో అమెరికా వ్యతిరేకత చూపినా భారత్ మాత్రం ఆహార భద్రత హక్కు విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాల పక్షాన గట్టిగానే వాదించింది. గత దశాబ్ద కాలంగా తమ దేశాల్లోని వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరలను చెల్లిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు ఇదే విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మాత్రం మోకాలడ్డుతున్నాయి.

✦ సంపన్న దేశాలకు అనుకూలంగా రూపొందించుకున్న డబ్ల్యూటీఓ నిబంధనలను సవరించాలని భారత్, చైనా ప్రతిఘటించినా అడుగు ముందుకు పడలేదు. ఆది నుంచి భారత్ ఈ దిశగా పట్టిన పట్టు విడవకుండా కృషి చేస్తోంది. సన్న, చిన్నకారు, అల్పాదాయవర్గ రైతుల నుంచి సరైన మద్దతు ధరకు ధాన్యాన్ని సేకరించి, తిరిగి దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే యంత్రాంగాన్ని మెరుగుపరిచి, పటిష్టవంతం చేసే దిశగా భారత్ సుదీర్ఘ కసరత్తు చేస్తోంది.

✦ డబ్ల్యూటీఓ నిబంధనల ప్రకారం రైతుల నుంచి సేకరించే వ్యవసాయ ఉత్పత్తులకు, ఆహార రాయితీల కింద ఇచ్చే మొత్తం సొమ్ము, ఆ దేశ మొత్తం ఆహార ఉత్పత్తుల విలువలో (1986-88 నాటి ధరల ప్రకారం) 10 శాతానికి మించకూడదు. ఒకవేళ అభివృద్ధి చెందుతున్న దేశాలు రైతులకు అంతకు మించి చెల్లించినట్లయితే దాన్ని వాణిజ్య నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తారు. ఇలాంటి పరిమితులు తాము అమలు చేస్తున్న 'ఆహారభద్రత' కార్యక్రమానికి విఘాతం కలిగిస్తాయంటూ భారత్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. 2013 లో బాలిలో జరిగిన సమావేశంలో కూడా దీనిపై చర్చించారు. అప్పట్లో ఈ విషయమై ఒక అంగీకారానికి వచ్చి 'శాంతి నిబంధన' ప్రతిపాదించారు. ఇది ఒకరకంగా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు రక్షణ కవచం లాంటిది. దీని ప్రకారం ఏ దేశమైనా ఈ 10 శాతానికి మించి చెల్లించరాదనే నిబంధనను ఉల్లంఘిస్తే దాన్ని డబ్ల్యూటీఓలో సవాలు/ ఫిర్యాదు చేయకూడదనేది ప్రధాన సారాంశం. ఈ శాంతి నిబంధన ఉన్నా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల సార్వభౌమ హక్కులను కాలరాసి, రైతులకు ఆహార రాయితీలు ఇవ్వకుండా, కనీస మద్దతు ధర చెల్లించకుండా సంపన్న రాజ్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. కాబట్టే భారత్ ఈ బ్యూనస్ ఎయిర్స్ సమావేశంలో 'శాంతి నిబంధన' లోని అంశాలను మరింత మెరుగుపరచి, ఆహార భద్రత సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుక్కునేలా దీన్ని తీర్చిదిద్దాలని డిమాండ్ చేసింది. తృతీయ ప్రపంచ దేశాలు సైతం ఈ విషయంలో భారత్‌లో గొంతు కలిపాయి.

✦ నిజానికి అమెరికా, యూరోపియన్ దేశాలు ఉమ్మడిగా తమ రైతులకు ఏటా 16 వేల కోట్ల డాలర్లకు పైగా భారీ రాయితీలు ఇస్తున్నాయి. స్థూలదేశీయోత్పత్తిలో వ్యవసాయరంగం నుంచి సమకూరుతున్న వాటాలో అమెరికా తిరిగి సగభాగాన్ని రైతుల సబ్సిడీల కోసమే కేటాయిస్తోంది. అమెరికాతో పోలిస్తే భారత్ రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తున్నది అత్తెసరు మాత్రమే.

> *అమెరికా సేంద్రియ సాగు, పర్యావరణ పరిరక్షణ పేరు చెప్పుకుని వ్యవసాయ స్థూలదేశీయోత్పత్తి వాటాలో 40 శాతం నిధులను 'గ్రీన్ బాక్స్' పేరిట రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తోంది. అయినా ప్రపంచవాణిజ్య సంస్థ వీటిని మార్కెట్ విచ్ఛిన్నకర రాయితీలుగా పరిగణించకపోవడం దారుణం. అమెరికా లాంటి సంపన్న దేశాలు 'గ్రీన్ బాక్స్' పేరుతో డబ్ల్యూటీఓ నిబంధనలకు చిక్కకుండా తప్పించుకుంటున్నాయి.*

✦ సగానికిపైగా జనాభాకు వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న, మూడోవంతు జనం అర్ధాకలితో అలమటిస్తున్న భారత్ లాంటి దేశంలోని పరిస్థితులు అమెరికాకు పూర్తి భిన్నం. రైతులకు మద్దతు ధరలు చెల్లించడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకాలపై రాయితీలు ఇవ్వక తప్పదు. ఈ తరహా చర్యలు ప్రపంచ వాణిజ్య సంస్థ నిర్దేశించిన 'మార్కెట్ విచ్ఛిన్నకర' రాయితీల పరిధిలోకి వస్తాయని ఐరోపా, అమెరికా దేశాలు గొంతు చించుకుంటున్నాయి. ఈ రకమైన సంపన్న దేశాల దాష్టీకాన్ని భారత్ మొదటి నుంచీ అనేక వేదికలపై ఎప్పటికప్పుడు ఎండగడుతూనే వస్తోంది.

✦ 2013 లో బాలిలో, 2015 లో నైరోబీ సదస్సుల్లో వర్ధమాన దేశాలను కూడగట్టుకుని, న్యాయమైన తమ హక్కులు, బడుగు బలహీన వర్గాల ఆహార భద్రత కోసం, రైతులను ఆదుకోవడానికి భారత్ తన వాదనను గట్టిగానే వినిపించింది. ఆహార భద్రత హక్కుల కోసం కృషి చేస్తున్న అభివృద్ధి చెందుతున్న దేశాలపై 10 శాతం పరిమితి నిబంధనను ఎత్తేయాలని గతంలోనే 45 దేశాలను కూడగట్టుకుని డబ్ల్యూటీఓలో వాదించింది. కానీ అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు భారత్ వాదనను తోసిపుచ్చాయి. ఈసారి మాత్రం వర్ధమాన దేశాల గళం మరింత పదునెక్కింది. చైనాతో సహా 100 కు పైగా దేశాలు మద్దతు ఇచ్చాయి. ఎలాంటి నిర్ణయం లేకుండా సమావేశాలు ముగిసినా అమెరికా తీరుపై ధిక్కార స్వరం మరింత పెరగడం ఆ దేశ వైఖరిలో మార్పు తెస్తుందేమో చూడాలి.

ప్రపంచ వాణిజ్యం - మహిళా సాధికారత

ఆహారభద్రత విషయంలో ఎటూ నిర్ణయం తీసుకోలేకపోయిన డబ్ల్యూటీఓ - 17 సమావేశం 'మహిళా సాధికారత' పట్ల మాత్రం చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రకటించింది. ప్రపంచంలో నాలుగింట మూడోవంతు దేశాలు సభ్యులుగా ఉన్న డబ్ల్యూటీఓ వర్తక, వాణిజ్యాల్లో మహిళల భాగస్వామ్యంపై ఎదురవుతున్న అవరోధాలను తొలగించడానికి సత్వర చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించింది. లింగ సమానత, మహిళా సాధికారత కోసం విశేషంగా మద్దతు ఇస్తున్న భారత్ డబ్ల్యూటీఓలో మైనార్టీ వర్గంలో ఉన్నా, బాగా ప్రభావితం చేసేదిగా ఉండి కూడా ఈ విషయంపై సానుకూలంగా వ్యవహరించలేదు. లింగ భేదం వాణిజ్య సంబంధమైన విషయం కాదని, వాణిజ్య సంబంధిత అంశాలకు - మహిళా సాధికారకతకు లంకె పెట్టడం సమంజసం కాదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

✦ అభివృద్ధి చెందిన దేశాలు అవలంబిస్తున్న లింగపరమైన విధానాల్లో ఉన్నత ప్రమాణాలుగా పేర్కొంటున్నవి అభివృద్ధి చెందుతున్న దేశాల ఎగుమతులకు అడ్డుకట్ట వేయడమేకాక అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ మహిళలకు ప్రోత్సాహం కల్పించడాన్ని పరోక్షంగా నియంత్రిస్తున్నాయి. అలాగే లింగసంబంధమైన అంశాలపై చర్యలు చేపట్టడానికి డబ్ల్యూటీఓ వేదికగా, ఒక సరైన వేదిక అవసరమని భారత్ అభిప్రాయపడింది. ఎందుకంటే ప్రపంచ వాణిజ్య సంస్థ అనేది కేవలం వాణిజ్య సంబంధ సంస్థ. వాణిజ్యేతర అంశాలైన కార్మికులు, పర్యావరణం- ప్రమాణాలు మొదలైనవి చర్చించడానికి డబ్ల్యూటీఓలో మరొక విభాగాన్ని ఏర్పాటు చేయడం సమంజసమని భారత్ అభిప్రాయం.

✦ ప్రపంచ వాణిజ్య సంస్థ చరిత్రలోనే తొలిసారిగా 119 సభ్య దేశాలు 'మహిళలు - వాణిజ్యం' అనే బ్యూనస్ ఎయిర్స్ డిక్లరేషన్‌కు మద్దతు ఇచ్చేందుకు అంగీకరించాయి. మహిళల వాణిజ్య భాగస్వామ్యంలోని ప్రతిబంధకాలను తొలగించేందుకు, ఆర్థిక - వాణిజ్య రంగంలో మహిళా సాధికారతను వేగవంతం చేసేందుకు ఇది దోహదం చేస్తుంది. డిక్లరేషన్‌లో పొందుపర్చిన కార్యాచరణ మహిళలకు మరిన్ని మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని డబ్ల్యూటీఓ పేర్కొంది. లింగ సమానత ద్వారా సాధికారత సాధ్యమవుతుందని, తద్వారా ఐక్య రాజ్య సమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఇవి దోహదం చేస్తాయని పేర్కొంది.

✦ వాణిజ్యంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా మహిళలకు సమానావకాశాలను కల్పించడం సాధ్యమవుతుందని, తద్వారా ప్రపంచ స్థూల దేశీయోత్పత్తికి 2025 నాటికి 28 ట్రిలియన్ డాలర్లు జతకూడతాయని ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్చనా గోంజాలెజ్ అభిప్రాయపడ్డారు.

✦ ఈ డిక్లరేషన్ మహిళల అభ్యున్నతికి ప్రతిబంధకంగా నిలుస్తున్న డబ్ల్యూటీఓ నిబంధనలను గురించి వెల్లడించడంలో విఫలమైందని, దీనికి బదులు అసమానతలు, అణిచివేతలకు దోహదం చేస్తున్న డబ్ల్యూటీఓ విధానాలకు ముసుగువేసి చూపించినట్లు ఉందని 160 దేశాలకు చెందిన మహిళా హక్కుల సంస్థలు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించాయి. ప్రపంచంలోని అన్ని మహిళా హక్కుల సంఘాలు ఈ డిక్లరేషన్‌ను తిరస్కరించాయని, డబ్ల్యూటీఓ అనుసరిస్తున్న హానికారక విధానాల నుంచి దృష్టి మళ్లించడానికి చేపపిల్లలకు వేసిన ఎరగా దీన్ని ప్రకటించారని మహిళల న్యాయం, సంక్షేమ విభాగం, ఆసియా ఎకనామిక్ ఫోరం, గ్లోబల్ కో-ఆర్డినేటర్ కేట్‌లాపిన్ అభిప్రాయపడ్డారు.

> *ప్రపంచ వ్యవసాయ వాణిజ్య నిబంధనలను ప్రజాస్వామికంగా సంస్కరించాలన్నదే భారత్ ప్రధాన ఆశయం. ఆకలి, దారిద్ర్యం నుంచి ప్రపంచానికి విముక్తి కల్పించాలనేది ఐక్య రాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకమైంది. ఆహారభద్రత కల్పనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులను గౌరవించాల్సిన ఆవశ్యకత సుస్పష్టం.*

✦ డబ్ల్యూటీఓ సభ్య దేశాలు, మద్దతుదారులు మాత్రం వాణిజ్య, ఆర్థిక లావాదేవీల్లో మహిళల వెనుకబాటుతనాన్ని సరిదిద్ది, వారిని ప్రోత్సహించేదిగా ఉందని, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇది దోహదం చేస్తుందని చెబుతున్నాయి. లింగ సమానత్వాన్ని దృష్టిలో ఉంచుకుని సభ్య దేశాలు విధానాలను రూపొందించి, మదింపు చేస్తాయని, దీని ప్రగతి నివేదిక 2019 లో విడుదల చేసే అవకాశం ఉందని ప్రపంచ వాణిజ్య సంస్థ పేర్కొనడం గమనార్హం. భారత్ మాత్రం ఈ చర్యను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది.

ఈ-కామర్స్

ఈ-కామర్స్ సేవలపై ప్రపంచవ్యాప్త నిబంధనలు ఉండకూడదని భారత్ వాదిస్తోంది. ఇలాంటి నిబంధనలకు తాము వ్యతిరేకం కాకపోయినా ఇవి తమకు ఇబ్బందికరంగా ఉంటాయని భారత్ అభిప్రాయం. ఈ-ట్రాన్స్‌మిషన్‌పై సభ్యదేశాలు కస్టమ్ డ్యూటీ విధించడాన్ని నిషేధించేందుకు ఉద్దేశించిన మారటోరియాన్ని విస్తరించడంపై అంగీకారం తెలిపేందుకు భారత్ ముందస్తు షరతులు విధించింది.

✦ 1998 లో జరిగిన రెండో మంత్రుల స్థాయీ సమావేశంలో 'గ్లోబల్ ఈ-కామర్స్ డిక్లరేషన్'లో ఈ మారటోరియాన్ని అమల్లోకి తెచ్చారు. దీని ప్రకారం సభ్య దేశాలు తమ ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించడాన్ని కొనసాగించవచ్చని నిర్ణయించారు. ఇది తాత్కాలికమే అయినా ప్రతి రెండేళ్లకోసారి జరిగే మంత్రుల స్థాయీ సమావేశంలో దీన్ని పొడిగించుకుంటూ వస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాలు మాత్రం ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించేందుకు 'శాశ్వత మారటోరియం' విధించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ చర్య అభివృద్ధి చెందుతున్న దేశాలు చూపుతున్న చొరవను ప్రభావితం చేసేదిగా ఉందని భారత్ అభిప్రాయపడింది. ఇలాంటి చర్యలు భారత్ సహా పలు దేశాల్లోని దేశీయ ఔషధ తయారీ పారిశ్రామిక రంగానికి హాని కలిగించవచ్చనేది అభివృద్ధి చెందుతున్న దేశాల వాదన. ప్రపంచ వాణిజ్య సంస్థకు చెందిన విభాగాల్లో రూపొందించిన వర్క్ ప్రోగ్రామ్ మార్గదర్శకాలు, ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాన్ని అనుసరించి ఈ-కామర్స్‌పై చర్చలు కొనసాగించడానికి ఇతర సభ్యదేశాల అంగీకారాన్ని, మద్దతును బట్టి మారటోరియంపై భారత్ తన నిర్ణయాన్ని వెల్లడిస్తుందని పేర్కొంది.

✦ మొత్తానికి ఈ-కామర్స్‌పై ప్రతిబంధకంగా పరిణమిస్తున్న నిబంధనలను ఎత్తివేయాలని భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు అభిప్రాయపడుతున్నాయి. అలాగే తమ దేశ సాఫ్ట్‌వేర్, అకౌంటింగ్ నిపుణులు, నర్సులకు ఇతర దేశాల్లో అవకాశాలు కల్పించాలని భారత్ కోరుతోంది.



రచయిత:
డాక్టర్ జి.వి.ఎల్. విజయ్‌కుమార్

ఏపీ టెట్

చరిత్ర

ప్రతిభ

భారత్‌లో ఆవిర్భవించిన తొలి సామ్రాజ్యం..?

ఆహార సేకరణ నుంచి ఆహార ఉత్పత్తి వరకు ఆదిమానవుడు

- భారతదేశంలో నివసించిన ఆదిమానవుడిని రామా పిథికస్ అంటారు.
- ఐరోపాలో నివసించిన ఆదిమానవుడిని నియాండెర్తల్ నరుడు అంటారు.
- మొదటి మేధావి మానవుడిగా హోమో ఎరక్టస్‌ను పేర్కొంటారు.
- ఆధునిక మానవుడి శాస్త్రీయ నామం హోమో సెపియన్.
- మానవుడి అభివృద్ధి మొత్తం 5 దశల్లో జరిగింది.
- ఆదిమానవుడి కాలాన్ని మూడు యుగాలుగా విభజించారు. అవి: 1. ప్రాచీన శిలాయుగం, 2. మధ్య శిలాయుగం, 3. నవీన శిలాయుగం
- ప్రాచీన, మధ్య శిలాయుగాల్లో మానవుడు వేటను ప్రధాన వృత్తిగా చేసుకుని సంచార జీవితాన్ని గడిపేవాడు. ఈ యుగాల్లో మానవుడు ఆహార సేకరణ/ ఆహార అన్వేషణ దశలో ఉండేవాడు.
- ప్రాచీన శిలాయుగంలో మానవుడు పెద్ద పెద్ద బండరాళ్లను పెచ్చులుగా కొట్టి ఆయుధాలుగా ఉపయోగించేవాడు. వాటినే ఛేదకాలు, దరకాలు, చేతి గొడ్డళ్లు అనేవారు.
- మానవుడు చేతి గొడ్డలిని వాడిన కాలం ప్రాచీన శిలాయుగం.
- మధ్య శిలాయుగంలో అతిచిన్న రాళ్లను ఆయుధాలుగా ఉపయోగించాడు. కాబట్టి ఈ యుగాన్ని సూక్ష్మ శిలాయుగం అంటారు.
- సూక్ష్మ శిలాయుగంలో మానవుడు నిప్పును కనుక్కున్నాడు. జంతువులను మచ్చిక చేసుకున్నాడు.
- నవీన శిలాయుగంలో మానవుడు వ్యవసాయాన్ని ప్రధాన వృత్తిగా మార్చుకుని, స్థిర నివాసాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఈ యుగంలో రాతి గొడ్డలి, రాతి కొడవలి, రాతి పారలను ఆయుధాలుగా ఉపయోగించాడు.
- మధ్యప్రదేశ్‌లోని నంద్రా గ్రామంలో రాతి పనిముట్లు లభించాయి.
- జమ్మూ కశ్మీర్‌లో రాతితో చెక్కిన పరికరాలు లభించాయి.
- ఝార్ఖండ్‌లో పురాతన రాతి పనిముట్లు లభించాయి.
- తమిళనాడులోని గుడియం గుహల నుంచి సూక్ష్మరాతి పరికరాలను వెలికితీశారు.
- మహారాష్ట్రలోని నెవాస ప్రాంతంలో నవీన శిలాయుగపు పనిముట్లు లభించాయి.
- ఆదిమానవుడు ఉపయోగించిన రాతి గొడ్డలి ఆంధ్రప్రదేశ్‌లోని పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కామకూర్‌లో లభించింది.
- కర్నూలు జిల్లాలోని బెలూమ్ గుహలు, బేతంచెర్ల, బనగానపల్లి ప్రాంతాల్లో ఆదిమానవుడి ఆనవాళ్లను కనుక్కున్నారు.
- ఎముకలతో చేసిన పనిముట్లు కర్నూలు జిల్లాలోని ముచ్చట్ల చింతమానులో లభించాయి (ఇవి భారత ఉపఖండంలో ఇంకెక్కడా దొరకలేదు).
- ఆదిమానవుడు గుహల్లో చిత్రాలను గీసేవాడు.
- వై.ఎస్.ఆర్. కడప జిల్లా, ముద్దనూరు మండలంలోని చింతకుంట గ్రామంలో ఆదిమానవుడి పది రాతి చిత్రకళా స్థావరాలు లభించాయి.
- చింతకుంట రాతి చిత్రకళా స్థావరాల్లో మొత్తం 200 చిత్రాలున్నాయి. వీటిలో 10 తెలుపు రంగులో ఉండగా మిగిలినవి ఎరుపు రంగులో ఉన్నాయి.
- ఎరుపు రంగు చిత్రాల్లో ఒకే గుహలోని మూపురం ఉన్న ఎద్దు చిత్రం ప్రసిద్ధి చెందింది. ఈ గుహను స్థానికంగా ఎద్దుల, ఆవుల గుండు అని పిలుస్తారు.

ఆంధ్రదేశంలో ఉన్న ఇతర రాతి చిత్ర కళా స్థావరాలు

- బొల్లారం, కాలువబుగ్గ, కేతవరం, ఆథోని - కర్నూలు జిల్లా.
- శ్రీకాళహస్తి, రేణిగుంట, వెంబ ఖండ్రిగ - చిత్తూరు
- నాయుడుపల్లె, సింగరాయకొండ - ప్రకాశం
- వేల్పుమడుగు, భోగదవి తెనగల్ - అనంతపురం
- చింతకుంట, దాపల్లి - కడప
- కావలి, నందిపాడు - నెల్లూరు
- వినుకొండ - గుంటూరు
- 12000 సంవత్సరాల నుంచి మానవులు వ్యవసాయం చేసి, పంటలు పండించడం ద్వారా ఆహారాన్ని పొందుతున్నారు.

- సుమారు 100 కోట్ల సంవత్సరాల కిందట భూమి ఏర్పడింది.
- భూమిపై ఆవిర్భవించిన తొలి జీవ పదార్థం లార్వా.
- ప్లాజిల్లేటాను ప్రాథమిక జీవరాశిగా పేర్కొంటారు.
- ఏప్స్ అనే తోకలేని కోతి నుంచి మానవుడు ఆవిర్భవించాడు.
- మానవుడు నివసించిన తొలి ఖండం ఆఫ్రికా. ఆఫ్రికాలోని ఆదిమానవుడిని ఆస్ట్రలో పిథికస్ అంటారు.



రచయిత
బొత్స నాగరాజు
విషయ నిపుణులు

- **భారతదేశంలో ఆదిమానవుల ప్రారంభ వ్యవసాయ ఆనవాళ్లు లభించిన ప్రాంతాలు**
  బెలూచిస్తాన్ - 9000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
  కశ్మీర్ - 5000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
  బిహార్ - 4000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
- ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల్లో 5000 సంవత్సరాల కిందటి బూడిద దిబ్బలు బయటపడ్డాయి.
- అనంతపురం జిల్లాలోని పొళ్వాయిలో బూడిద దిబ్బలు/ మసి దిబ్బలు వెలుగు చూశాయి.
- ఆదిమానవులు అటవీ ప్రాంతంలో పోడు వ్యవసాయం చేసేవారు.
- మన రాష్ట్రంలో నేటికీ యానాదులు, చెంచులు సంచార జీవితాన్ని గడుపుతున్నారు.
- ఆదిమానవులు పురుషులు, స్త్రీలు, పిల్లలు అంతా కలిసి గుంపులు, గుంపులుగా వేటకు వెళ్లేవారు.
- వేట బాగా జరగాలని జంతువులు, వృక్షాలు, నదులు, పర్వతాలను పూజించేవారు.
- ఆదిమానవుడు తన ఆహార పదార్థాలను మట్టి పాత్రలు/ కుండల్లో దాచుకునేవాడు.
- చనిపోయిన వారికి రాక్షసగుళ్ల పేరుతో సమాధులు నిర్మించేవారు.

సామ్రాజ్యాలు, గణతంత్రాల ఆవిర్భావం

- 2700 సంవత్సరాల కిందట ప్రజలు గంగా, యమునా పరీవాహక ప్రాంతాల్లో స్థిరపడ్డారు.
- సంస్కృత భాషలో జన అంటే తెగ, పదం అంటే స్థిరపడిన ప్రాంతం.
- మహా జనపదాల కాలంలో ఢిల్లీ, ఆత్రంజిఖేర, కౌశాంబి, పట్నా, అయోధ్య, రాజగిర్ లాంటి నగరాలు అభివృద్ధి చెందాయి. (రెండో నగరీకరణ).
- గమనిక: సింధు నాగరికత కాలాన్ని తొలి నగరీకరణగా పేర్కొంటారు.
- 16 మహాజనపదాల్లో 14 జనపదాలు రాచరిక వ్యవస్థను, 2 జనపదాలు గణతంత్రాలను కలిగి ఉండేవి.
- వజ్జి, మల్ల నాటి రెండు గణతంత్రాలు.
- ఎన్నికైన రాజ్యాధినేత ఉన్న రాజ్యాలను గణతంత్రాలుగా పేర్కొంటారు.
- భారతదేశంలో ఆవిర్భవించిన తొలి సామ్రాజ్యం మగధ సామ్రాజ్యం.
- వజ్జి గణరాజ్యం మగధకు ఉత్తర దిక్కులో ఉండేది.
- మహిళలు, బానిసలు, సేవకులకు గణరాజ్య సభల్లో పాల్గొనే హక్కు లేదు.
- బుద్ధుడు, మహావీరుడు గణ రాజ్యాలకు చెందినవారే.
- **మగధ తొలి సామ్రాజ్యంగా ఆవిర్భవించడానికి దోహదపడిన అంశాలు:**
  - శక్తిమంతమైన రాజులు, వంశాల పాలన
  - ఇనుప గనులు విస్తారంగా ఉండటం
  - సారవంతమైన నదీ తీరప్రాంతాలు ఉండటం.
- మగధ రాజ్యం గంగానదికి రెండు వైపులా విస్తరించి ఉంది.
- మగధ దక్షిణ భాగంలో ఇనుప గనులు విస్తారంగా ఉన్నాయి.
- హర్యంక వంశానికి చెందిన బింబిసారుడు, అజాతశత్రువు మగధను బలమైన రాజ్యంగా తీర్చిదిద్దారు.
- మహాపద్మనందుడి కాలంలో మగధ వాయవ్యం నుంచి ఒడిశా వరకూ విస్తరించింది.
- మహాజనపదాల కాలంలో భూయజమానులను గృహపతి/ గాహపతి అనేవారు.
- వ్యవసాయ కూలీలను భర్తుకా అని, బానిసలను దాసులు అని పిలిచేవారు.
- యుద్ధంలో ఓడిపోయిన సైనికులను దాసులుగా మార్చేవారు.
- రాజులు సిరిసంపదలతో ఉండటానికి పన్నులు అధికంగా వసూలు చేయడంతోపాటు నిత్యం ఇతర రాజ్యాలపై దండయాత్రలు చేసేవారు.
- పట్టణాల్లో ఉండే వృత్తిపనివారు ఒకరోజు రాజు పొలంలో ఉచితంగా పని చేయడం ద్వారా వృత్తి పన్ను చెల్లించేవారు.
- రైతులు రాజుకు చెల్లించే భూమి శిస్తును 'భాగ' అనేవారు. ఇది పంటలో 1/6 వంతు.
- గోండుల గ్రామపెద్ద పట్లాను పోలి ఉండేవాడు.
- గ్రామంలో అధిక ధనవంతుడైన వ్యక్తిని గ్రామపెద్దగా నియమించేవారు.
- గ్రామపెద్ద పాలనా, న్యాయ, పోలీస్ విధులు నిర్వహించేవాడు.
- నాణేల ముద్రణ, ఉపయోగం మహాజనపదాల కాలంలోనే ప్రారంభమైంది.

మొదటి సామ్రాజ్యాలు

- మౌర్య వంశ, మౌర్య రాజ్య స్థాపకుడు చంద్రగుప్త మౌర్యుడు. గొప్పవాడు అశోకుడు.
- మౌర్యుల పాలనకు ఆధారాలు: అశోకుడి శాసనాలు, అర్థశాస్త్రం, ఇండికా.
- కౌటిల్యుడు సంస్కృత భాషలో రచించిన అర్థశాస్త్రం ఒక పాలనాశాస్త్రం.
- గ్రీకు రాయబారి మెగస్తనీస్ చంద్రగుప్త మౌర్యుడి ఆస్థానంలో ఇండికా గ్రంథాన్ని గ్రీకుభాషలో రాశాడు.
- మౌర్యుల కాలంలో రాజ్యం నేటి అఫ్గనిస్థాన్ నుంచి దక్షిణాన కర్ణాటక వరకు, తూర్పున బెంగాల్ వరకు విస్తరించింది.
- మౌర్యుల రాజధాని పాటలీపుత్రం.
- పాటలీపుత్రం, దాని చుట్టూ ఉన్న ప్రాంతం చక్రవర్తి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉండేది.
- అధికారుల పనితీరును వేగుల ద్వారా రాజులు తెలుసుకునేవారు. దూతల ద్వారా రాజు తన సందేశాలను అధికారులకు పంపేవాడు.
- తక్షశిల, ఉజ్జయిని, సువర్ణగిరి, తోశాలి లాంటి ప్రాదేశిక రాజధానులను రాజకుమారులు పరిపాలించేవారు. వారిని గవర్నర్లు/ కుమారామాత్యులుగా పిలిచేవారు.
- మౌర్యుల కాలంలో సువర్ణగిరి బంగారు గనులకు ఎంతో ప్రసిద్ధి చెందింది.
- తక్షశిలలో విదేశీ వస్తువులు విరివిగా దొరికేవి.
- భారతదేశంలో తొలి శాసనాలు వేయించింది అశోకుడు. అతడి శాసనాలు ఎక్కువగా ప్రాకృత భాషలో, బ్రాహ్మీలిపిలో ఉన్నాయి.
- 'నేను చక్రవర్తి అయిన 8 సంవత్సరాలకు కళింగయుద్ధం (క్రీ.పూ. 261) చేశాను' అని అశోకుడు తన 13 వ శిలాశాసనంలో (దౌళి/ జౌగాడ శాసనం) పేర్కొన్నాడు.
- కళింగ యుద్ధంలో లక్షమందికి పైగా మరణించడంతో అశోకుడు హృదయ పరివర్తన చెంది, యుద్ధాన్ని త్యజించాడు.
- ఉపగుప్తుడి సలహాతో అశోకుడు బౌద్ధ మతాన్ని స్వీకరించాడు.
- ధమ్మ/ ధర్మ సిద్ధాంతాన్ని ప్రచారం చేయడానికి ధర్మ మహామాత్రులు అనే ఉద్యోగులను నియమించాడు.
- ధమ్మ ప్రాకృత పదం కాగా ధర్మ అనేది సంస్కృత పదం.
- సిరియా, ఈజిప్ట్, గ్రీస్, శ్రీలంక దేశాల్లో ధర్మాన్ని ప్రచారం చేయడానికి రాయబారులను పంపాడు.
- మనుషులకే కాకుండా జంతువులకు కూడా వైద్య సదుపాయాలు కల్పించిన తొలి భారతీయ చక్రవర్తిగా అశోకుడు పేరొందాడు.
- మౌర్యులకు సామంతులుగా ఉన్న శాతవాహనులు దక్కన్‌లో స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నారు.
- శాతవాహనుల రాజధాని ధాన్యకటకం (అమరావతి).
- గౌతమీపుత్ర శాతకర్ణి, వాశిష్ఠీ పుత్ర పులోమావి, యజ్ఞశ్రీ శాతకర్ణి లాంటి రాజులు గొప్పవారు.
- అమరావతి, భట్టిప్రోలు, వడ్డమానుకొండ లాంటి ప్రాంతాల్లో బౌద్ధ ఆలయాలు, స్తూపాలను నిర్మించారు.
- రోమ్, బెంగాల్‌తో సముద్ర వ్యాపారం చేశారు.
- రోమన్ నాణేలు, రోమ్ శైలి కుండలు వీరి రాజ్య భాగాల్లో లభించాయి.
- పులోమావి పాలనాకాలం నాటి మ్యాకదోని శాసనం కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి జిల్లాలో దొరికింది.
- పులోమావి 8 వ పాలనా సంవత్సరంలో మ్యాకదోని శాసనం వేశారు.
- పులోమావి మహాసేనాపతి స్కందనాగుని శాతవాహన ఆహారంలో కుమారదత్త అధిపతిగా ఉన్న వేపుర గ్రామంలో కాంత తెగ నాయకుడు సమ్మ ఒక చెరువును తవ్వించినట్లు మ్యాకదోని శాసనం పేర్కొంటోంది.
- వేపుర గ్రామాధిపతి - కుమారదత్త. కాంత తెగ నాయకుడు - సమ్మ
- శాతవాహనులను ఓడించి క్షాంతమూలుడు ఇక్ష్వాక రాజ్యాన్ని స్థాపించాడు.
- ఇక్ష్వాకుల రాజధాని విజయపురి (కృష్ణానది తీరం, నాగార్జున కొండ ప్రాంతం)
- వీరు రాముడి వంశానికి చెందినవారుగా చెప్పుకున్నారు.
- క్షాంతమూలుడు, వీరపురుషదత్తుడు లాంటి రాజులు అశ్వమేధ, రాజసూయ యాగాలు చేశారు.
- నాగార్జున కొండవద్ద అతిపెద్ద ఆరామం, స్తూపం నిర్మించారు. (స్తూపం, చైత్యం, విహారం ఈ మూడూ ఉన్న ప్రాంతాన్ని ఆరామం అంటారు.)

భారత ఉపఖండంలో కొన్ని ముఖ్యమైన సామ్రాజ్యాలు

కుషాణులు

- కుషాణులు రెండువేల సంవత్సరాలకు పూర్వమే చైనా ప్రాంతం నుంచి వలస వచ్చి అఫ్గనిస్థాన్ కేంద్రంగా తమ సామ్రాజ్యాన్ని స్థాపించారు.
- కుషాణుల్లో గొప్పవాడు కనిష్కుడు.
- కనిష్కుడు క్రీ.శ. 78 లో సింహాసనాన్ని అధిష్ఠించి, శక యుగాన్ని ప్రారంభించాడు.
- శక యుగాన్నే శాలివాహన శకం లేదా శతాబ్దంగా పేర్కొంటున్నారు.
- భారతదేశం శక క్యాలెండర్‌ను అనుసరిస్తోంది. శక యుగం సాధారణ యుగానికి 78 సంవత్సరాల తర్వాత ఉంటుంది.
- భారత్‌లో కుషాణుల కాలంలో ఇరాన్, చైనా, రోమ్ దేశాలతో వ్యాపారం బాగా జరిగేది.

గుప్తులు

- గుప్తులు బిహార్‌లోని పాటలీపుత్రాన్ని రాజధానిగా చేసుకుని సామ్రాజ్యాన్ని స్థాపించారు.
- గుప్త వంశ మూలపురుషుడు శ్రీగుప్తుడు. (క్రీ.శ. 320 లో శ్రీగుప్తుడు గుప్త సామ్రాజ్యాన్ని స్థాపించినట్లు చెబుతారు)
- గుప్త రాజ్య స్థాపకుడు మొదటి చంద్రగుప్తుడు.
- గుప్త రాజుల్లో గొప్పవాడు రెండో చంద్రగుప్తుడు. ఇతడి బిరుదు విక్రమార్కుడు.
- రెండో చంద్రగుప్తుడి కాలాన్ని స్వర్ణయుగంగా పేర్కొంటారు.
- రెండో చంద్రగుప్తుడి ఆస్థానంలో నవరత్నాలు అనే కవులు ఉండేవారు. నవరత్నాల్లో కాళిదాసు గొప్పకవి.
- **ముఖ్యమైన గుప్తరాజులు:** మొదటి చంద్రగుప్తుడు, సముద్రగుప్తుడు, రెండో చంద్రగుప్తుడు, కుమారగుప్తుడు, స్కందగుప్తుడు.



విజయనగరంలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు



కిల్తంపాలెంలో ప్రధానాచార్యులుతో విజేతలు

పోటీతత్వం పెంచేందుకు వేదిక

SMART TEST

ఈనాడు ఈతరం క్లబ్

SRM Institute of Science and Technology



ధ్రువపత్రాలు, పతకాలతో విజయనగరం విద్యార్థులు

విజయనగరం గంటస్తంభం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో పోటీతత్వం పెంచడం, ప్రతిభను సమీక్షించుకునేందుకు 'ఈనాడు' సంస్థలు నిర్వహిస్తున్న స్మార్ట్ పోటీ దోహదపడుతుందని శ్రీ చైతన్య విద్యాసంస్థల జోనల్ ఇన్‌ఛార్జి శ్రీనివాసనాయుడు అన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో 'ఈనాడు-ఈతరం', ఎస్ఆర్ఎం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ ఆధ్వర్యంలో బుధవారం స్మార్ట్ పరీక్ష నిర్వహించారు. గణితం, ఆంగ్లం, భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం పాఠ్యాంశాల నుంచి 25 మార్కుల చొప్పున పరీక్ష సాగింది. అనంతరం విజేతలను ప్రకటించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య విద్యాసంస్థల జోనల్ ఇన్‌ఛార్జి శ్రీనివాసనాయుడు మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీల్లో రాణించేందుకు స్మార్ట్ పరీక్ష ఉపయోగపడుతుందని చెప్పారు. పరీక్షకు హాజరైన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు.

విద్యార్థుల నుంచి విశేష స్పందన

స్మార్ట్ పరీక్షకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. సీబీఎస్ఈ పాఠశాలల్లో 12వ తరగతి విద్యార్థులకు (ఎంబైపీసీ), సీనియర్ ఇంటర్ విద్యార్థులకు (ఎంపీసీ) ఆయా పాఠశాల/కళాశాలల స్థాయిలో ఈ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఆప్టిట్యూడ్ టెస్ట్‌తో పాటు(గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం) ఎంపిక చేసిన అంశంపై వంద పదాలకు మించని వ్యాసాన్ని ఆంగ్లంలో రాసేలా ప్రశ్నపత్రాలను రూపొందించి అందజేశారు. పరీక్ష అనంతరం అక్కడికక్కడే జవాబు పత్రాలను అధ్యాపకులతో మూల్యాంకనం చేయించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి పతకాలతో పాటు ధ్రువపత్రాలను ప్రదానం చేశారు. తొలిదశలో ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లో 125 పాఠశాలలు/కళాశాలల్లో 125 మంది విద్యార్థులను విజేతలుగా ఎంపిక చేస్తారు. రెండోదశలో ఇరు రాష్ట్రాల్లో వేర్వేరుగా ముగ్గురిని విజేతలుగా ఎంపిక చేస్తారు. వీరికి ఎస్ఆర్ఎం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుంచి బహుమతులు అందజేస్తారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థికి ల్యాప్‌టాప్, ద్వితీయస్థానం పొందినవారికి ట్యాబ్, తృతీయ స్థానంలో నిలిచే విద్యార్థికి స్మార్ట్‌ఫోన్‌ను బహుమతులుగా అందజేయనున్నారు.

నవోదయ విద్యాలయంలో...

కిల్తంపాలెం(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: ఎస్.కోట మండలంలోని కిల్తంపాలెం నవోదయ విద్యాలయంలో మంగళవారం 'ఎస్ఆర్ఎం-ఈనాడు' ఆధ్వర్యంలో పోటీ పరీక్ష నిర్వహించారు. ఎంపీసీ, ఎంబైపీసీకి చెందిన విద్యార్థులు హాజరయ్యారు. జీవశాస్త్ర అధ్యాపకులు ఆర్.వి.రాఘవేంద్రరావు పర్యవేక్షించారు. విద్యార్థులకు గణితం, రసాయన, భౌతిక శాస్త్రానికి సంబంధించిన సబ్జెక్టులపై 45 నిముషాలు 75 బిట్‌లపై పరీక్ష నిర్వహించారు. ఒక్కొక్క సబ్జెక్టుకు 25 చొప్పున మార్కులు కేటాయించారు. ఇందులో 51 మార్కులతో రామగణేష్ ప్రథమ, వనజాక్షి 46 మార్కులతో ద్వితీయ, శశిన్‌కుమార్, కిరణ్‌సాయి ఇద్దరు సమానంగా 42 చొప్పున మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు అంజయ్య, రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు-ఈటీవీ
ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ
జనవరి 2, 2018 విజేతలు

1. సి.హెచ్ జ్యోతి నిఖిల, జగ్గయ్యపేట; 2. వి. రమ్య, మధిర; 3. కె.పద్మ భారతి, యలమంచిలి; 4. ఎస్. శైలజ, జగ్గయ్యపేట; 5. కె. పూజిత, చిలకలూరిపేట; 6. డి. నాగయశస్వి, వైజాగ్; 7. దుర్గా స్రవంతి, కనుమోలు, కృష్ణా; 8. కె.వి. లావణ్య, బుచ్చిరెడ్డి పాలెం; 9. సి.హెచ్. సంధ్యారాణి, చీరాల; 10. శైలజ, రామదుర్గం, బళ్ళారి. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.

నర్సిపురంలో చిత్రీకరణ సందడి



పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని నర్సిపురంలో సినిమా షూటింగు బుధవారం స్థానిక యువత, ప్రజలను ఆకట్టుకుంది. సకళకళా వల్లభుడు పేరుతో మొదలెట్టిన చిత్రాన్ని తొలుత స్థానిక సాయిమందిరలో తొలి సన్నివేశాన్ని దర్శకుడు శివగణేష్ చిత్రీకరించారు. అనంతరం హీరో తనిష్క్‌రెడ్డి స్నేహితుడు జబర్దస్తు మురళితో టాటాయేస్ వాహనం దిగే సన్నివేశం తీశారు. తొలిసారి గ్రామంలో సినిమా సందడి నెలకొనడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి సైతం జనం వచ్చి తిలకించారు. హీరోయిన్ మేఘనాముక్తాతో ఆరో తేదీ నుంచి కొన్ని సన్నివేశాలు తీస్తామని చిత్రవర్గాలు తెలిపాయి. చిత్ర దర్శకుడు శివగణేష్ స్వగ్రామం నర్సిపురం. ఇల్లు చిన్నవీధిలో ఉంది. నాన్న అప్పలస్వామి ఉద్యోగరీత్యా విజయనగరంలో స్థిరపడ్డారు.

స్వగ్రామంపై మక్కువతోనే.. పుట్టి పెరిగిన వాతావరణం, ఇక్కడే చదువుకున్న గ్రామం కావడంతో... ఈ ప్రాంతంలో షూటింగుకి ఎంచుకున్నాను. తొలి చిత్రంగా 33 ప్రేమకథలు విడుదలై మంచి ఉత్సాహాన్ని ఇచ్చింది. ఇప్పుడు సకళకళా వల్లభుడు పేరుతో ఈ చిత్రాన్ని చేస్తున్నాం. జిల్లాలోని ప్రధానంగా పార్వతీపురం డిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో చిత్రీకరణకు అనుకూలమైన ప్రాంతాలను చూశాం. ఈనెల 11 వరకు తొలిషెడ్యూలు ఉంటుంది' అని దర్శకుడు శివగణేష్ తెలిపారు.



మాట్లాడుతున్న అనులేఖ తదితరులు

'విద్య, ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వాలు విఫలం'

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: ఉపాధి, విద్య, ఉద్యోగాల కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఎన్ఎస్‌యుఐ జాతీయ కార్యవర్గ సభ్యులు బూస అనులేఖ విమర్శించారు. బుధవారం డీసీసీ జిల్లా కార్యాలయంలో విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అభిషేక్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో తెదేపా అధికారంలోకి వచ్చి నాలుగేళ్లకు దగ్గరవుతున్నా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఉపాధి కల్పన కోసం పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో రక్తనిధి ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి అధ్యక్షులు దాశిరెడ్డి విమల్‌కుమార్, పట్టణ అధ్యక్షులు రమేష్, బి.భానుమూర్తి, డీల శ్రీనివాసరావు, నమిత తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయుల భవనం తనిఖీ

న్యాయవార్తా విభాగం, న్యూస్‌టుడే: విజయనగరంలోని నైట్‌షెల్టర్ హోంను జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఎం.శ్రీహరి బుధవారం తనిఖీ చేశారు. ఆ సమయంలో నిర్వాహకులు ఎవరూ లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. నిరాశ్రయులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కొద్ది రోజుల్లో మరోసారి తనిఖీకి వస్తానని, పరిస్థితులు చక్కబడకపోతే చర్యలకు ఉన్నతాధికారులకు ఉత్తర్వులు జారీ చేస్తామని హెచ్చరించారు.

మరో 1,909 రేషన్‌కార్డులు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో పంపిణీ చేసేందుకు జిల్లాకు మరో 1,909 కార్డులు సిద్ధమయ్యాయి. మొదటి విడతలో భాగంగా 5,245 కార్డులకు ఆమోదం లభించిన విషయం విధితమే రెండో విడతలో మరో 1,909 కార్డులు పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

5న ముఖ్యమంత్రి బొబ్బిలి రాక

- 'జన్మభూమి' కార్యక్రమంలో భాగంగా హాజరు
- రాజా కళాశాల మైదానంలో బహిరంగ సభ
- పారిశ్రామిక వాడలోనే హెలిప్యాడ్



హెలిప్యాడ్‌ను సిద్ధం చేస్తున్న సిబ్బంది

బొబ్బిలి, కలెక్టరేట్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన ఖరారైంది. ఈ నెల 5వ తేదీన బొబ్బిలిలో జరగనున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన నేరుగా పాల్గొంటారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్ర 5 గంటల వరకు ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటారు. మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు, కలెక్టర్ వివేక్‌యాదవ్, ఎస్పీ పాలరాజులు బుధవారం ఉదయం ఈ మేరకు ఏర్పాట్లను పర్యవేక్షించారు. పారిశ్రామికవాడలో గతంలో నిర్మించిన హెలిప్యాడ్‌ను పరిశీలించారు. దీనికి మరమ్మతు చేపడుతున్నారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. హెలిప్యాడ్ వద్దకు వాహనం వెళ్లేవిధంగా అప్రోచ్‌రోడ్డు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. హెలిప్యాడ్ చుట్టూ ఉన్నా చెత్తాచెదారం వరి నూర్పులకు సంబంధించిన కుప్పలు ఉండడంతో వాటిని వెంటనే తొలగించాలన్నారు. అక్కడినుంచి రాజా కళాశాల మైదానానికి చేరుకున్నారు. ఇక్కడ బహిరంగ సభ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. అనువైనది కావడంతో ఇక్కడే సభ ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేపడుతున్నారు. సుమారు 25 వేల మంది జనం పట్టేందుకు ఈ మైదానం సరిపోతుందని భావిస్తున్నారు. సభ ప్రదేశం వద్ద పలు విభాగాలకు చెందిన స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రామభద్రపురం, బాడంగి నుంచి వాహనాలు ఆంజనేయస్వామి గుడికి ఎదురుగా ఉన్న ఖాళీస్థలంలో ఉంచేందుకు నిర్ణయం తీసుకున్నారు. బలిజిపేట, తెర్లాం నుంచి వచ్చే వాహనాలను బైపాస్ రోడ్డును అనుసరించి ఉన్న ఖాళీస్థలంలో పార్కింగు చేయాలని ఆలోచిస్తున్నారు. సీతానగరం, మక్కువ, పార్వతీపురం వైపు నుంచి వచ్చే వాహనాలు పాతబొబ్బిలి వద్ద పార్కింగు చేసేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. హెలిప్యాడ్, వేదిక త్వరితగతిన సిద్ధం చేయాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. పార్వతీపురం ఆర్డీఓ సుదర్శనదొర, ఆర్అండ్‌బీ ఎస్ఈ కాంతిమతితో పాటు పలు విభాగాలకు చెందిన అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

పర్యటన విజయవంతానికి కృషి: మంత్రి

బొబ్బిలిలో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతానికి కృషి చేయనున్నట్లు మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు తెలిపారు. ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం విలేకర్లతో కొద్దిసేపు మాట్లాడారు. ముఖ్యమంత్రి స్వచ్ఛందంగా జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులకు సూచనలు ఇచ్చామన్నారు. ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడతారని చెప్పారు. స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేయాలని కోరామన్నారు. అధికారులంతా ఆయా పనుల్లో ఉన్నట్లు చెప్పారు. ఈ ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి బొబ్బిలి సభకు వస్తున్నట్లు చెప్పారు. పురపాలక అధ్యక్షురాలు తూముల అచ్యుతవల్లి, ఏఎస్పీ దీపికతో పాటు పలువురు అధికారులు హాజరయ్యారు.

నేటి గ్రామసభల వివరాలు

తెర్లాం, న్యూస్‌టుడే: జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఎ.భానుమూర్తి కోరారు. బుధవారం మధ్యాహ్నం ఆయన తన కార్యాలయంలో కలిసిన విలేకరులతో మాట్లాడారు. గురువారం మండలంలో గోపాలవలస, డి.గదబవలస, చీకటిపేట, అరసబలగ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తామని చెప్పారు. అన్నిశాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బొబ్బిలి

రేపు సేవా శిబిరం

బాడంగి, న్యూస్‌టుడే: శుక్రవారం నుంచి 11వ తేదీ వరకు రామచంద్రపురంలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం నిర్వహిస్తున్నట్లు పీఓ ఊదా శంకరరావు తెలిపారు. బాడంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు ఎం.వెంకటరావు ఈ శిబిరాన్ని ప్రారంభిస్తారన్నారు. కోడూరు సర్పంచి మరిపె సునీత, ఎంపీటీసీ సభ్యులు తెంటు భారతి, మడక నారాయణరావు, మండల ప్రజాపరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.జీవరత్నం, పలువురు అధ్యాపకులు పాల్గొంటారన్నారు.

సమస్యలు పరిష్కరించడానికే జన్మభూమి



పేదలకు చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, ప్రత్యేక అధికారి

గొల్లపేట, దుప్పలపూడి, సీతారాంపురం, కోటశిర్లాం(రామభద్రపురం), న్యూస్‌టుడే: నిరుపేదల సమస్యలు పరిష్కరించడానికే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని తలపెట్టిందని ఎంపీపీ అప్పికొండ శ్రీరాములనాయుడు అన్నారు. రామభద్రపురం మండలంలో గొల్లపేట, దుప్పలపూడి, కోటశిర్లాం, సీతారాంపురం పంచాయతీల్లో బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామసభలో ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదలకు పింఛన్లు, కార్డులు, పక్కాగృహాలు మంజూరు చేసి ఆదుకుంటున్నారని ప్రజలంతా పథకాలను సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. గొల్లపేటలో రోడ్డు పాడైపోయిందని అధికారులకు ఎన్నిసార్లు తెలిపినా నిధులు మంజూరు చేయలేదని అవసరమైతే నిరహార దీక్ష చేస్తామని సర్పంచి హైమావతి, సింహాచలంతో పాటు గ్రామస్థులు అదికారులను నిలదీశారు. దుప్పలపూడిలో పేదలకు పింఛన్లు మంజూరు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మండల ప్రత్యేక అధికారి ఖుష్బు కొఠారి మాట్లాడుతూ అర్హులందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు. సర్పంచులు హైమావతి, రామలక్ష్మి, సీతమ్మ, సత్యవతి, ఎంపీడీవో రామకృష్ణంరాజు, ఉపతహసీల్దారు శంకరరావు, మండల పంచాయతీ అధికారి అల్లు భాస్కరరావు, పంచాయతీరాజ్ ఏఈ రమేష్, ఉపాధి ఏపీఓ విజయలక్ష్మి, వెలుగు ఏపీఎం శ్రీరాములు, ఎంఈఓ తిరుమల ప్రసాద్, గృహనిర్మాణశాఖ ఏఈ అప్పయ్య, ట్రాన్స్‌కో ఏఈ విజయ్‌కుమార్, ఏఓ అనూరాధపండా, రెవెన్యూ అధికారులు శోభారాణి, అక్యేన శ్రీనివాసరావు, తెదేపా నేతలు ఎస్.త్రినాథరావు, మీసాల రాజినాయుడు, కృష్ణ, నూకాలమ్మ, ఎస్.సత్యానారాయణ, కర్రోతు వెంకటేష్, చిన్నంనాయుడు, మీసాల రామారావు, తాడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కోటశిర్లాం(రామభద్రపురం), న్యూస్‌టుడే: జన్మభూమిలో వచ్చిన వినతులను సకాలంలో పరిష్కరిస్తామని పార్వతీపురం డివిజన్ జన్మభూమి పరిశీలకులు బీవీవీ కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని కోటశిర్లాంలో బుధవారం సాయంత్రం జన్మభూమి కార్యక్రమాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామసభలో ఆయన మాట్లాడుతూ అర్హులకు ప్రభుత్వ పథకాలను మంజూరు చేస్తామన్నారు. చంద్రన్న కానుకలు, పింఛన్లు, రేషన్‌కార్డులు, రుణపత్రాలు, ఉపకార వేతనాలను లబ్ధిదారులకు కృష్ణమూర్తి చేతుల మీదుగా పంపిణీ చేశారు. తహసీల్దారు రత్నకుమార్, మండల పంచాయతీ అధికారి అల్లు భాస్కరరావు, ఏఓ అనూరాధ, సర్పంచి సీతమ్మ, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

కాగాం, పాములవలస, నెమలాం, పూనువలస(తెర్లాం), న్యూస్‌టుడే: జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ప్రతినిధి నర్సుపల్లి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఎ.భానుమూర్తి కోరారు. బుధవారం మండలంలో కాగాం, పాములవలస, నెమలాం, పూనువలస గ్రామాల్లో అధికారులు పర్యటించి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యవంతులుగా మారాలన్నారు. ప్రతిఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని తెలిపారు. ప్రత్యేకాధికారి పెద్దిరాజు, తహసీల్దార్ వి.రామస్వామి, తెదేపా మండల శాఖ అధ్యక్షుడు ఎన్.వెంకటినాయుడు, బోను అప్పలనాయుడు, పౌరసరఫరాల విభాగం ఉప తహసీల్దార్ గిరిబాబు, వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, అన్నిశాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు.

పినపెంకి, రేజేరు, వీరసాగరం, కోడూరు(బాడంగి), న్యూస్‌టుడే: ప్రభుత్వ ఫలాలు ప్రతి కుటుంబానికి అందచేయడానికే జన్మభూమి కార్యక్రమం అని కార్యక్రమ పరిశీలకులు బీవీవీ కృష్ణమూర్తి, ప్రత్యేకాధికారి బి.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని పినపెంకి, రేజేరులలో జన్మభూమి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. కృష్ణమూర్తి అంగన్‌వాడీ, వైద్య, పశువైద్య శిబిరాలను పరిశీలించారు. రుణమాఫీ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులతో పాటు ఎంపీడీఓ పి.చంద్రమ్మ, విద్యుత్తుశాఖ ఏఈ ఎండీ ఇస్మాయిల్‌అలీ, ఏఓ కె.గోకులకృష్ణ, డీటీ ఆర్.ధనం పాల్గొన్నారు. వీరసాగరం, కోడూరులలో తహసీల్దారు జి.జనార్దనరావు ఆధ్వర్యంలో గ్రామసభలు జరిగాయి. సర్పంచి ఎల్.శాంతి, ఎంపీటీసీ సభ్యుడు ఎం.శంకరరావు పాల్గొన్నారు. కోడూరులో సర్పంచి మరిపె సునీత, గ్రామపెద్దలు తెంటు నారాయణరావు, రెడ్డి కృష్ణ, మరిపి రమేష్, ఎల్.సత్యం తదితరులు పాల్గొన్నారు.

పిరిడి, కొండదేవుపల్లి, ఎం.బూర్జివలస(బొబ్బిలి గ్రామీణం), న్యూస్‌టుడే: పిరిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి విధులకు సక్రమంగా రావడం లేదని పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేశారు. పిరిడిలో నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో జి.శ్రీనివాసరావు, రామారావులతో పాటు పలువురు మహిళలు ప్రత్యేకాధికారి ఉదయ్‌భాస్కర్‌కు ఈ మేరకు ఫిర్యాదు చేశారు. అనేక గ్రామాల ప్రజలు ఇక్కడకు వైద్యం కోసం వస్తున్నారని వారంతా తిరిగి ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లిపోతున్నారన్నారు. జిల్లా వైద్యశాఖాధికారికి తెలియజేస్తానని ప్రత్యేకాధికారి హామీ ఇచ్చారు. ఉపాధి బిల్లులు అందలేదని పలువురు అన్నారు. కొండదేవుపల్లి, ఎం.బూర్జివలస గ్రామాల్లో ప్రజలు ఉపాధి బిల్లులు, రేషన్‌కార్డులు, పింఛన్లు అందించాలని వినతులు ఇచ్చారు. ఎంపీపీ చింతల నిరజ, ఎంపీడీవో పద్మ, ఐసీడీఎస్ పీవో ఉషారాణి, ఇతర శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు జాగాన సుబ్బలక్ష్మి, ఈశ్వరరావు, పార్వతి పాల్గొన్నారు.



కోటశిర్లాంలో మాట్లాడుతున్న పరిశీలకులు కృష్ణమూర్తి

బొబ్బిలి, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమాలతోనే వార్డులను అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఉందని పురపాలక అధ్యక్షురాలు తూముల అచ్యుతవల్లి అన్నారు. బుధవారం పట్టణంలోని 18, 19, 20, 25వ వార్డుల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టణాలు బాగుపడాలన్న ఉద్దేశంతో ఈ తరహా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పేదప్రజల సంక్షేమమే తెదేపా ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రత్యేకాధికారి గణపతిరావు మాట్లాడుతూ స్థానికంగా ఉన్న సమస్యలతో పాటు మీరు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సభల్లో చర్చించాల్సి ఉందన్నారు. పురపాలక ఉపాధ్యక్షులు రమేష్‌నాయుడు సీఎం ప్రసంగాన్ని సభలో చదివి వినిపించారు. అనంతరం జన్మభూమి ఉద్దేశాలను తెలియజేశారు. పురపాలక కమిషనర్ హనుమంతు శంకరరావు, వార్డు కౌన్సిలర్ బూర్లి ధనలక్ష్మి, పట్టణ తెదేపా అధ్యక్షులు రాంబార్కి శరత్, డీఈ మహేశ్, గృహనిర్మాణం, ఐసీడీఎస్, విద్యుత్తుతో పాటు పలు శాఖలు ప్రతినిధులు హాజరయ్యారు. ఐసీడీఎస్ స్టాల్ కూడా ఆకట్టుకుంది. సభలో చిన్నపిల్లలకు పురపాలక అధ్యక్షురాలు అచ్యుతవల్లి పౌష్టికాహారాన్ని తినిపించారు. మాజీ కౌన్సిలర్ బూర్లి నాగరాజు మాట్లాడుతూ అధికార పార్టీలో ఉన్నా మా వార్డుపై కొంతమంది నేతలు నిర్లక్ష్యం చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



పిరిడి గ్రామసభలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి ఉదయ్‌భాస్కర్



జన్మభూమి సభలో ప్రసంగిస్తున్న అచ్యుతవల్లి

పిల్లలకు దుప్పట్ల వితరణ

బొబ్బిలి, న్యూస్‌టుడే: స్థానిక హ్యాండ్ ఇన్ హ్యాండ్ హోంలో ఆశ్రయం పొందుతున్న చిన్నారులకు ఆంధ్రా ఆశ్రమం నిర్వాహకులు బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. చలికాలంలో పిల్లలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు వీటిని అందజేశారు. ఉజ్జయినిలో ఆశ్రమం నిర్వహిస్తూ నిర్వాహకులు అనంతస్వామి దంపతులు ఎంతోమందికి సాంత్వన చేకూర్చుతున్నారు. ఇపుడు బొబ్బిలిలో కూడా పలు కార్యక్రమాలు చేపట్టి దాతృత్వం చాటుకుంటున్నారు.



పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న అనంతస్వామి దంపతులు

సాంకేతిక పరిజ్ఞానంతో మెరుగైన సేవలు

కోమటిపల్లి(బొబ్బిలి గ్రామీణం), న్యూస్‌టుడే: సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోమటిపల్లి తాండ్రపాపారాయ ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ విభాగాధిపతి రమేష్ అన్నారు. కళాశాలలో గుగూల్ ఆండ్రాయిడ్ యాప్‌పై అవగాహనా సదస్సు బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విజ్ఞానం పెరుగుతుందని దానిని దృష్టిలో ఉంచుకుని కొత్త సాఫ్ట్‌వేర్‌ను నేర్చుకోవాలన్నారు. కళాశాల డైరెక్టర్ వి.మురళీధర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సాంకేతిక అభివృద్ధి సంస్థ అనుసంధానంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ బీవీ రమణ, ఏపీఎస్‌డీసీ సభ్యులు కృష్ణ, రాకేష్, ప్రశాంతలు పాల్గొన్నారు.

నేడు ప్రాంగణ ఎంపికలు: మండలంలోని కోమటిపల్లి తాండ్రపాపారాయ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం విశాఖకు చెందిన పీజీఆర్ సంస్థ ప్రాంగణ ఎంపికలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ సుధీర్‌బాబు తెలిపారు. ఈఈఈ, ఈసీఈ, మెకానికల్ విభాగాలకు చెందిన 2016-17 విద్యాసంవత్సరంలో కోర్సు పూర్తిచేసిన, ప్రస్తుతం చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. ఇతర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా హాజరు కావచ్చునని ఎలక్ట్రికల్ విభాగాధిపతి జి.పృధ్వి తెలిపారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

తెర్లాం, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాలకు చెందిన పాఠశాలల్లో ఆటల పోటీలు వేడుకగా నిర్వహిస్తున్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి అందరూ ఆనందంగా ఉండేలా చూడాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ఎన్.బూర్జివలస, వెలగవలస, కాగాం, నెమలాం, పాములవలస, పూనువలస, డి.గదబవలస తదితర గ్రామాల్లో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ముగింపు సందర్భంగా బహుమతులు అందజేస్తామని ప్రత్యేకాధికారి పెద్దిరాజు, ఎంపీడీవో భానుమూర్తి చెప్పారు.

పేదలకు దుస్తుల పంపిణీ

బొబ్బిలి, న్యూస్‌టుడే: ఏసురత్నం, మీరమ్మాన్‌లు పట్టణంలోని దిబ్బవీధిలో బుధవారం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ప్రజాహిత మండలి విల్సన్‌బాబా పాల్గొని ప్రసంగించారు. ఉన్నంతలో కొంత సాయం చేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు వారు వెల్లడించారు.

ఘనంగా గణిత దినోత్సవం

తెర్లాం, న్యూస్‌టుడే: గణిత దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గత నెలలో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని పోటీ పరీక్షలతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించారు. గణిత పక్షోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు కోట శ్రీధర్, గణితం ఉపాధ్యాయులు చప్ప నాగేశ్వరరావు, ధర్మ శ్రీను తదితరుల ఆధ్వర్యంలో విద్యార్థులు పలు అంశాలపై అవగాహన పెంచుకున్నారు. విద్యార్థులు తయారు చేసిన సూత్రాలు, పరికరాలను పరిశీలించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



గణిత ప్రదర్శనను తిలకిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

బొబ్బిలి

గ్యాస్ సమాచారం

బొబ్బిలిలోని వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీలో గత నెల 26, 27వ తేదీల్లో బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు, 27వ తేదీన బుకింగ్ చేసుకున్న కొంతమందికి సిలిండర్లు సరఫరా చేస్తున్నారు. గ్యాస్ సమాచారం కోసం ఏజెన్సీ ఫోను నెంబరు 08944-234997ను సంప్రదించాలి. అత్యవసరానికి చరవాణి నెంబరు 7893246977కు సమాచారం అందించాలి. డెలివరీ బాయ్ ఇంటికి సిలిండరు తీసుకుని వచ్చేటప్పుడు 14.2 కిలోలు బరువు ఉండేలా చూసుకుని బిల్లుపై ఉన్న మొత్తాన్ని చెల్లించాలి. వినియోగదారులు అన్నివేళలా ఆన్‌లైన్‌లో గ్యాస్ బుకింగుకు ప్రత్యేక నెంబరు 9666023456కు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలి. - న్యూస్‌టుడే,బొబ్బిలి పోర్టు

కూరగాయల ధరలు

బొబ్బిలి కూరగాయల మార్కెట్‌లో బుధవారం సాయంత్రానికి ధరలిలా ఉన్నాయి.(కిలో రూ. లలో) వంగ(తెల్లవి): 30, వంగ(నల్లవి): 35, బెండ: 40, బీర: 40, చిక్కుడు(పొడవు): 40, దొండ: 40, ఉల్లి(పెద్దవి): 45, బీట్‌రూట్: 80, క్యారెట్: 80, క్యాబేజీ: 30, టమాటా: 15. - న్యూస్‌టుడే,బొబ్బిలి

తెరపై ఈనాడు, శ్రీవాసవి: ప్రాజెక్టు సాయిగణపతి: 2 కంట్రీస్ , వెంకటకృష్ణ: ఎంసీఏ వెంకటేష్(రామా): లచ్చి శ్రీలక్ష్మి: ఒక్క క్షణం టీబీఆర్ సినిమాస్ స్క్రీన్1: హలో! - బొబ్బిలి పోర్టు, న్యూస్‌టుడే



స్వచ్ఛత వైపు అడుగులు

- జాతీయ స్థాయి గుర్తింపులో ఆ గ్రామాలకు చోటు
- మౌలిక సదుపాయాల కల్పనలో ముందుకు


గంగన్నపాడు గ్రామ ప్రధాన వీధి

తెర్లాం, న్యూస్‌టుడే: జీవనోపాధి, మౌలిక సదుపాయాల కల్పనను పరిగణనలోకి తీసుకొని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఎంపిక చేసిన పంచాయతీల్లో పలు పంచాయతీలకు స్థానం దక్కింది. జిల్లాలో 921 పంచాయతీలుండగా ఇందులో 129 పంచాయతీలకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. అందులో తెర్లాం మండలంలో ఆరు, బాడంగి, రామభద్రపురం మండలాల్లో మూడు చొప్పున 50 లోపు ర్యాంకులు లభించాయి. తాగునీరు, వీధి రహదారులు, ఉపాధిహామీ, వెలుగు, జీవన ప్రమాణాల మెరుగు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని వీటిని గుర్తించి, రాబోయే ఏడాదిన్నరలో అభివృద్ధి దిశగా ఈ పంచాయతీలు నడిచేందుకు దోహదపడింది.

గంగన్నపాడు

తెర్లాం మండలం గంగన్నపాడు పంచాయతీకి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఇచ్చిన మార్కులు 65. ర్యాంకింగ్‌లో 27వ స్థానంలో నిలిచింది. గ్రామంలో విశాలమైన వీధి రహదారులతో పాటు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. ఉపాధి హామీ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల జీవన ప్రమాణాల మెరుగునకు చర్యలు చేపట్టారు. పంచాయతీకి మంజూరైన నిధులతో పాటు ఉపాధిహామీ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. తాగునీటి కోసం ప్రజలు పడే ఇబ్బందులు తొలగిపోయాయి. స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రతిఇంటా మరుగుదొడ్డి నిర్మాణం చురుగ్గా సాగుతుంది. రైతులకు ఉపయోగపడే లింకు చెరువుల పనులు చేపట్టి వాటి అభివృద్ధికి ప్రభుత్వం సహకరించింది.

వి.చిన్నయ్యపేట

ఈ పంచాయతీ పరిధిలో చుక్కవలస, వెంకటాపురం గ్రామాలున్నాయి. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను సక్రమంగా వినియోగించి పలు అభివృద్ధి పనులు చేపట్టారు. చంద్రన్నబాటలో నిర్మించిన పక్కా రహదారులతో వీధులు పరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. ప్రజలకు ఎంతో అవసరమైన తాగునీటి సమస్య తీరింది. మరికొన్ని చోట్ల కుళాయిలు నిర్మించాల్సి ఉంది. ఉపాధిహామీ పథకం, వెలుగు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహాయ సహకారాలతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం లభించింది. ఈ పంచాయతీకి 59 మార్కులు లభించి 33వ ర్యాంకింగ్‌లో నిలిచింది. ఇదే స్ఫూర్తితో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టగలమని సర్పంచి చింత అనురాధ చెప్పారు.


గ్రామంలో రక్షిత మంచినీటి పథకం

పూనువలస

ఈ పంచాయతీకి జిల్లాలో కేటాయించిన మార్కుల్లో 57 వచ్చి 35వ ర్యాంకులో నిలిచింది. ఈ పంచాయతీ పరిధిలో చినపాలవలస, పెదపాలవలస, కాలంరాజు పేట, జె. కొత్తవలస గ్రామాలున్నాయి. ఈ గ్రామాల్లో గతంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉండేది. ప్రాజెక్టు పనుల్లో భాగంగా కాలంరాజు పేట, పెదపాలవలస గ్రామాల్లో మంచినీటి పథకాలు నిర్మించి తాగునీటి సమస్య తీర్చారు. చినపాలవలస, జె.కొత్తవలస గ్రామాల్లో కూడా దాహార్తి తీర్చేందుకు చర్యలు చేపట్టారు. గ్రామాల పరిశుభ్రతలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణం కొనసాగుతున్నాయి. ఉపాధిహామీ పథకం వినియోగం, వెలుగు, బ్యాంకింగ్‌ల్లో మెరుగైన సేవలు పొందుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం పట్ల సర్పంచి రెడ్డి చంద్రావతి ఆనందం వ్యక్తం చేశారు.

డి.గదబవలస

ఈ పంచాయతీకి కేటాయించిన మార్కులు 54, ర్యాంకింగ్‌లో 38వ స్థానం దక్కింది. గ్రామంలో ఇటీవల పలు అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారు. చంద్రన్న బాటలో భాగంగా పలు వీధుల్లో పక్కా రహదారులు నిర్మించారు. మరికొన్ని వీధుల్లో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గ్రామం చుట్టూ మాంగనీస్ గనులున్నాయి. ఈ ప్రభావంతో తాగునీటి సమస్య ఎక్కువగా ఉంటుంది. పలుచోట్ల వీధి కుళాయిలు ఏర్పాటు చేసి తాగునీటి ఇబ్బందులు తీరుస్తున్నారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా సేద్యపు నీటికుంటలు, నాడెపులు నిర్మించారు. పథకాన్ని చక్కగా వినియోగించుకుని ప్రజల జీవన ప్రమాణాల మెరుగునకు కృషి చేస్తున్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం పట్ల సర్పంచి వావిలపల్లి యశోద ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



కవిరాయునివలస పంచాయతీ కార్యాలయం


వెలగవలస గ్రామం

కవిరాయునివలస

ఈ పంచాయతీకి 53 మార్కులు దక్కి, 39 ర్యాంక్‌లో నిలిచింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన పలు పథకాలను సద్వినియోగం చేస్తూ పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల్లో అభివృద్ధి పనులు సాగిస్తున్నారు. తాగునీటి సమస్య లేకుండా ఉండేందుకు చర్యలు చేపట్టారు. మంచినీటి పథకం ద్వారా ప్రజలకు తాగునీరు అందిస్తున్నారు. నాడెపులు, మరుగుదొడ్ల నిర్మాణంలో ప్రజలు తమవంతు కృషి చేశారు. మారుమూల పంచాయతీ అయినప్పటికీ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు వెళ్తుంది. ఇదే అవకాశంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని సర్పంచి పెదిరెడ్ల సత్యనారాయుడు చెప్పారు

వెలగవలస

ఈ పంచాయతీకి 49 మార్కులు లభించి, 43వ ర్యాంక్ దక్కింది. గతంలో పలు వీధుల్లో పక్కా రహదారులు నిర్మించినప్పటికీ మరికొన్ని వీధుల్లో రహదారుల నిర్మాణానికి ఉపాధిహామీ పథకంలో నిధులు మంజూరయ్యాయి. రైతులకు అవసరమైన సాగునీరు అందించేందుకు ఉపాధిహామీ నిధులతో పలు చెరువుల్లో పూడికతీత పనులు నిర్వహించారు. ప్రజలు ఎప్పటినుంచో ఇబ్బందులు పడుతున్న తాగునీటి సమస్య కొంతమేర తీరింది. రక్షిత మంచినీటి పథకం నిర్మిస్తే అన్ని వీధుల్లో ప్రజలకు తాగునీరు సరఫరా చేసే అవకాశాలున్నాయి. నాడెపు, మరుగుదొడ్ల నిర్మాణం, వెలుగు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల్లో మహిళలు పాల్గొంటూ పథకాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. మౌలిక సదుపాయాలను కొన్నింటిని కల్పించారు. మరికొన్ని కల్పించాల్సి ఉంది. జాతీయ స్థాయి గుర్తింపుతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం లభించిందని సర్పంచి చేపేన శశిభూషణరావు చెప్పారు. మండలంలో ఈ ఆరు పంచాయతీలకు చోటు దక్కడంతో అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గుర్తింపు లభించడం పట్ల ఎంపీడీవో ఎ.భానుమూర్తి, పంచాయతీల విస్తరణాధికారి గణేష్, అన్ని శాఖల అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

విద్యా సామగ్రి వితరణ

రొంపల్లి(రామభద్రపురం), న్యూస్‌టుడే: పదోతరగతిలో విద్యార్థులంతా నూరుశాతం ఫలితాలు సాధించాలని ఎస్‌ఐ డీడీ నాయుడు అన్నారు. రొంపల్లి పంచాయతీని ఆయన దత్తత తీసుకోవడంతో స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న 26 మంది విద్యార్థులకు పుస్తక సామగ్రిని తన సొంత డబ్బులతో కొని బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ విద్యార్థులంతా చక్కగా చదువుకుని విద్యావంతులుగా ఎదగాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు నిడగంటి ప్రసాదరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి 104 వైద్యసేవలు

బాడంగి, న్యూస్‌టుడే: నేడు భీమవరం, మల్లంపేటలో 104 వైద్యసేవలు అందించనున్నట్లు సమన్వయకర్త కిల్లాడ రవి తెలిపారు.

పూలే జీవితం ఆదర్శప్రాయం

బొబ్బిలి, న్యూస్‌టుడే: తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శమని యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె. విజయగౌరి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్సీ బాలికల ఆశ్రమ, ప్రభుత్వ బాలికల పాఠశాలల్లో పూలే జయంతి సభలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా, రచయితగా పూలే తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఆమె జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. పలువురు మహిళా ఉపాధ్యాయులు, యూటీఎఫ్ నేతలు వెంకటనాయుడు, రత్నం, జ్యోతి, శారద, భగవాన్, జగన్నాథంనాయుడు పాల్గొని మాట్లాడారు.


పూలే చిత్రపటానికి పూలమాల వేసి బహుమతులు అందజేస్తున్న విజయగౌరి

కుసుమూరు(తెర్లాం), న్యూస్‌టుడే: సావిత్రీబాయ్ పూలే జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. బుధవారం మండలం కుసుమూరు ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. సావిత్రీబాయ్ చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను ప్రధానోపాధ్యాయుడితో పాటు ఉపాధ్యాయుడు తాన్న వెంకటరమణ తెలియజేశారు. విద్యార్థులు పాల్గొన్నారు.


కుసుమూరులో పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు

అలజంగి(బొబ్బిలి గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని అలజంగి ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయ్ పూలే జయంతి వేడుకలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ధనుంజయరాజు మాట్లాడుతూ సావిత్రిబాయి ఆడపిల్లల చదువు ప్రాముఖ్యతను తెలియజేసి వారి విద్యావ్యాప్తికి ఎంతగానో కృషిచేశారన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలి

బొబ్బిలి, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖలో ఒప్పంద పద్ధతిన పనిచేస్తున్న ఉద్యోగులు తమ నిరసనను కొనసాగిస్తున్నారు. బుధవారం విద్యుత్తుశాఖ డీఈ మాసిలామణికి వినతిపత్రం అందజేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సంస్థ ఉద్యోగులుగా గుర్తించాలని, దశలవారీగా క్రమబద్ధీకరించాలని, పీసురేటు విధానం రద్దు చేయాలని డిమాండు చేశారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు చిన్న, జిల్లా కోశాధికారి త్రినాథ పాల్గొన్నారు.



డీఈకి వినతిపత్రం అందజేస్తున్న ఒప్పంద ఉద్యోగులు

చీపురుపల్లి

నేడు రెండు గ్రామాల్లో జన్మభూమి- మా ఊరు

పీకే పాలవలస/ పేరిపి(చీపురుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: చీపురుపల్లి మండలంలోని పీకే పాలవలస, పేరిపి పంచాయతీ ప్రధాన కేంద్రాల్లో గురువారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో పి.రామకృష్ణ తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు వారి నుంచి సమస్యలపై వినతులను స్వీకరిస్తామని చెప్పారు.

అడుగులు ముందుకు..

● చెత్త నుంచి సంపదే ధ్యేయంగా ● 18 పంచాయతీల్లో చురుగ్గా కేంద్రాల పనులు



దేవరపాదిలాంలో ప్రగతిలో ఉన్న చెత్త సంపద తయారీ కేంద్ర పనులను పరిశీలన చేస్తున్న ఏపీడీ మురళిబాబు

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలు స్వయం ఆర్థిక పురోభివృద్ధి దిశలో పయనించాలని తలపోస్తోంది. కళ్ల ముందు కనిపించే వ్యర్థాలతోనే అదనపు ఆదాయాన్ని తీసుకోచ్చేలాఆ ఘన, వ్యర్థ నిర్వహణ కేంద్రాలను తెర మీదకు తీసుకొచ్చింది. గత నెల 27న జిల్లా కలెక్టరు ఆదేశాలను అనుసరించి చీపురుపల్లి నియోజకవర్గంలో ఉపాధిహామీ అధికారులు చెత్త సంపద సృష్టి కేంద్రాల పనులను సామూహికంగా ప్రారంభించారు. ఈనియోజకవర్గం పరిధిలోని 106 గ్రామ పంచాయతీల్లోనూ వీటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం 18 పంచాయతీల్లో చెత్త శుద్ధి కేంద్రాల నిర్మాణాలతో అడుగులు ముందుకు పడుతున్నాయి.

- న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం

ఉపాధిహామీ పథకంలో ఘన, వ్యర్థ నిర్వహణ కేంద్రాల ఏర్పాటు చేయాలని గతేడాది ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మొటల్లో కొన్ని పంచాయతీల నుంచే స్పందన లభించింది. మిగిలిన చోట్ల స్థలాల లేమి, ఇతరత్రా సమస్యలతో ముందుకు రాని పరిస్థితి ఏర్పడింది. చీపురుపల్లి నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల్లో ఉపాధిహామీ, మండల అధికారులు చెత్తశుద్ధ కేంద్రాల ఏర్పాటుకు చొరవ చూపించారు. ఫలితంగా చీపురుపల్లి మండలం కర్లాం గ్రామంలో చెత్త సంపద తయారీ కేంద్రం అందుబాటులోకి రావడంతో పంచాయతీ పరిశుభ్రంగా మారింది. ఈ కేంద్రంలో చెత్త నుంచి సేంద్రీయ ఎరువు తయారీతో ఆదాయం సమకూరుతోంది.

స్థలాల కొరత సాకుతో..

గతేడాదే ప్రతిపాదించిన చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల ఏర్పాటుకు చాలా గ్రామ పంచాయతీల్లో స్థలాల కొరత సాకుతో పాలకవర్గాలు ముందుకు రాలేదు. దీనిపై స్థలాలను చూపించాలంటూ రెవెన్యూ శాఖ దృష్టికి ఉపాధి హామీ అధికారులు తీసుకెళ్లారు. పని ఒత్తిడి వల్ల రెవెన్యూ అధికారులు సైతం ఆ దిశగా దృష్టి సారించలేకపోయారు. జిల్లా కలెక్టరు వివేక్‌యాదవ్ ఆదేశాలను అనుసరించి ముందుగా స్థలాలు సమస్య లేని పంచాయతీల్లో కేంద్రాల ఏర్పాటుకు ఉపాధి హామీ అధికారులు చర్యలు చేపట్టారు. అలా గత నెల 27న పలు పంచాయతీల్లో ఘన, వ్యర్థాల నిర్వహణ దిశగా ముందుకు సాగుతున్నారు. ఇది వరకు స్థలాలు గుర్తించిన పంచాయతీలతో పాటు స్థల సమస్యలకు రెవెన్యూ అధికారులు పరిష్కారం చూపించిన చోట నిర్మాణ పనులు జరుగుతున్నాయి. చీపురుపల్లి మండలంలో రావివలస, పెదనడిపల్లి, పేరిపి, గొల్లలపాలెం పంచాయతీల్లోనూ, గరివిడి మండలంలో తాటిగూడ, కోడూరు, మందిరవలసల్లోనూ, మెరకముడిదాం మండలంలో చినబంటుపల్లి, గరుగుబిల్లి, మెరకముడిదాంల్లోనూ, గుర్ల మండలంలో చోడవరం, కెల్ల, గరికివలస, తాతావారి కిత్తలి, కోట గండ్రేడు పంచాయతీల్లో చెత్త శుద్ధి కేంద్రాలు రూపుదాల్చుతున్నాయి.

నియోజకవర్గంలో చెత్త శుద్ధి కేంద్రాల నిర్మాణ పనుల ప్రగతి

మండలం -	మంజూరై కేంద్రాలు	నిధుల కేటాయింపు (రూ.లక్షల్లో)	ప్రగతిలో ఉన్నవి	చేసిన వ్యయం (రూ.లక్షల్లో)
చీపురుపల్లి	16	64.7	10	5.4
గరివిడి	28	104.06	23	3.3
గుర్ల	39	164.72	13	4.3
మెరకముడిదాం	21	91.37	10	2.27

త్వరితగతిన పూర్తి చేస్తాం

గ్రామ పంచాయతీల్లో ఘన, వ్యర్థ నిర్వహణ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటివరకు మంజూరు చేసిన పనులన్నింటిని ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా పూర్తి చేయడానికి కార్యచరణ అమలు చేస్తున్నాం. గత నెల 27న నియోజకవర్గం పరిధిలో ఇంత వరకు మొదలు కాని చెత్త సంపద తయరీ కేంద్రాల పనులను అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేస్తాం.

-కె.మురళిబాబు, ఉపాధి హామీ ఏపీడీ

అవీ...ఇవీ...అన్నీ...

కోటగండ్రేడు: గుర్ల మండలంలోని కోటగండ్రేడు గ్రామానికి చెందిన ప్రభుత్వోద్యోగికి తెల్లరేషన్‌కార్డు మంజూరైన సంఘటన ఇది. ఇదే గ్రామానికి చెందిన తాతబాబు కుమారుడైన ఎన్.శరత్ విజయనగరంలో పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. ఈయన గులాబీరంగు కార్డుకు దరఖాస్తు చేయగా అధికారులు తెల్లరేషన్‌కార్డుని ఇచ్చారు. తదుపరి ఈ కార్డుకు సరకుల పంపిణీని నిలుపుదల చేశారు.

గోషాడ: మండలంలోని గోషాడ గ్రామానికి చెందిన దాసరి దేవదాసు మృతి చెందడంతో నామినీ అయిన తండ్రి సీతయ్యకి చంద్రన్నబీమా కింద తక్షణ సాయాన్ని అందించారు. బుధవారం రూ. 5వేలు నగదును సర్పంచి సూరినాయుడు, జన్మభూమి కమిటీ సభ్యులు పండు, అప్పలనాయుడుల చేతుల మీదుగా అందజేశారు.

కెల్ల: మండలంలోని కెల్ల గ్రామంలో నిర్మించిన రక్షిత నీటి పథకాన్ని గురువారం జిల్లా పరిషత్ అధ్యక్షురాలు స్వాతిరాణి, ఎమ్మెల్యే మృణాళిని ప్రారంభిస్తారని మాజీ ఎంపీపీ వి.సన్యాసినాయుడు తెలిపారు. గరికివలసలో నిర్మించిన రక్షిత నీటి పథకానికి కూడా ప్రారంభోత్సవం చేస్తారని ఆయన చెప్పారు.

-న్యూస్‌టుడే, గుర్ల

గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయాలి



ప్రత్యేక పరిశీలకునికి వినతిపత్రమిస్తున్న ఉత్తరాంధ్ర విద్యార్థిసేన అధ్యక్షుడు రమణమూర్తి

పాలవలస(గుర్ల), న్యూస్‌టుడే : గుర్ల మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయాలని ఉత్తరాంధ్ర విద్యార్థిసేన వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సుంకరి రమణమూర్తి కోరారు. బుధవారం పాలవలసలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి వచ్చిన ప్రత్యేక పరిశీలకులు శ్రీనివాసరావుకు ఈమేరకు వినతిపత్రం అందజేశారు. మండలంలో పదివేల మంది నిరుద్యోగులు ఉన్నారని, వివిధ పోటీపరీక్షలకు అవసరమైన స్టడీ మెటీరియల్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా గ్రంథాలయానికి అంతర్జాల సదుపాయం కల్పించాలన్నారు. పాలవలసలో గ్రామీణ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. గుర్లలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారని, దీన్ని అమలు చేయాలని ఆయన కోరారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

గూడేం(గుర్ల), న్యూస్‌టుడే : యాజమాన్య పద్ధతులు పాటిస్తే వేరుసెనగలో అధిక దిగుబడులు సాధించవచ్చునని ఏరువాక శాస్త్రవేత్తలు కె.లక్ష్మణ్, వై.సంధ్యారాణి అన్నారు. బుధవారం గూడేం గ్రామంలో రైతు రమణ వేసిన వేరుసెనగ పంటను వారు పరిశీలించారు. చీపురుపల్లి సబ్‌డివిజన్ పరిధిలో 492 హెక్టార్లలో వేరుసెనగ సాగుచేశారు. ప్రస్తుతం వేరుశనగ పంట చివరి దశలో ఉందన్నారు. పంటకు రెండో గొప్పులో జిప్సం వేస్తే అధిక దిగుబడితో పాటు కాయ గట్టి పడి బరువు పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ఏడీఏ వేణుగోపాల్, రైతులు పాల్గొన్నారు.

వేరుసెనగ, మొక్కజొన్న పంటల పరిశీలన

గరివిడి, న్యూస్‌టుడే: మండలంలోని బాగువలస, వెదుళ్లవలస గ్రామాల్లో రైతులు సాగుచేస్తున్న వేరుసెనగ, మొక్కజొన్న పంట క్షేత్రాలను ఏరువాక శాస్త్రవేత్తలు కె. లక్ష్మణ్, సంధ్యారాణి బుధవారం పరిశీలించారు. పంటల సాగులో ఆచరించాల్సిన యాజమాన్య పద్ధతులు, అధిక దిగుబడుల సాధనకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ఏడీఏ ఎన్.వి.వేణుగోపాల్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



గూడేంలో వేరుసెనగ పంటని పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు లక్ష్మణ్, సంధ్యారాణి

అనాథలకు అపన్నహస్తం అందిస్తాం

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఏ దిక్కూ లేని అనాథ పిల్లలను దత్తత తీసుకొని ఆపన్నహస్తం అందిస్తామని మనజనం సేవా కేంద్రం సభ్యులు తెలిపారు. చీపురుపల్లి బాలురోన్నత పాఠశాలలో బుధవారం తల్లిదండ్రులు లేని ఎనిమిది మంది పిల్లలను గుర్తించారు. వీరిని మనజనం సేవా కేంద్రం తరపున చదువుకోవడానికి అవసరమైన అన్ని వసతులను కల్పిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వి.అప్పారావు, సభ్యులు జనపాల ప్రసాదరావు, ఇడదాసు సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే విగ్రహానికి శంకుస్థాపన



మండల విద్యావనరుల కేంద్రంలో సావిత్రిబాయిపూలే విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ కాంతమ్మ

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చీపురుపల్లి మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో సావిత్రిబాయి పూలే విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపనను. మండల పరిషత్తు అధ్యక్షురాలు రౌతు కాంతమ్మ బుధవారం ఉదయం నిర్వహించారు. ఇక్కడ విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయినులతో పాటు మహిళా చైతన్య వేదిక సభ్యులు ముందుకొచ్చారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఇక్కడ సావిత్రిబాయి విగ్రహం ఏర్పాటవుతోందంటూ వారిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు రౌతు కామునాయుడు, మండల విద్యాశాఖాధికారి జె.మహలక్ష్మంనాయుడు, మండల ఉపాధ్యాయ సంఘ నాయకులు, మహిళా చైతన్య వేదిక సభ్యులు ఎ.వెంకటమ్మ, ఎం.సుశీల, ఎం.భారతి, ఎంవీ భారతి, పద్మలత, లావణ్యలతో పాటు పలు పాఠశాలల నుంచి ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చీపురుపల్లి పట్టణంలోని శ్రీనివాస, సత్యరామ డిగ్రీ కళాశాలల్లో జాతీయ సేవా పథకం యూనిట్ల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించిన బుధవారం రెండు కళాశాలల్లో జరిగిన వేడుకల్లో మహిళా అధ్యాపకులు, విద్యార్థునులు పాల్గొన్నారు. కళాశాలల ప్రధానాచార్యులు ప్రసాద్, మూర్తి, జీపీ జగదీష్, ఎన్ఎస్ఎస్ పీవోలు టి.ముకుందరావు, పి.రామకృష్ణ, ఎం.వెంకటరమణ హాజరయ్యారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకుని మహిళా చైతన్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం చీపురుపల్లిలో విద్యార్థునులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. చీపురుపల్లి బాలురోన్నత, బాలికోన్నత, కేజీబీవీ, మెట్టపల్లి, పేరిపి, పెదనడిపల్లి, కర్లాం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థునులు పాల్గొన్నారు. 'సావిత్రి బాయిపూలే ఆశయ సాధనలో నా పాత్ర' అనే అంశంపై జరిగిన ఈ పోటీల్లో విద్యార్థునులు తమ మాటలు, హావభావాలతో న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్నారు. వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో మహిళా చైతన్య వేదిక సభ్యులు ఎం. సుశీల, కె.గీత, వి.జయలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నేటి మహిళలకు ఆదర్శం

పేరిపి(చీపురుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: సావిత్రిబాయిపూలే నేటి మహిళలకు ఆదర్శప్రాయమని పేరిపి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మీసాల అప్పలనాయుడు అన్నారు. బుధవారం సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా ఆ పాఠశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు, విద్యార్థునులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వై.శాంతమ్మ, పెద్ద చెరువు ఆయుకట్టు సంఘం అధ్యక్షుడు వై.అప్పారావునాయుడు, ఎంపీటీసీ సభ్యుడు మోపాడ తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కుమరాం(గరివిడి): మహిళా ఉపాధ్యాయులంతా సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని కుమరాం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని గొర్లె పద్మావతి అన్నారు. తొలి ఉపాధ్యాయిని, సంఘ సంస్కకర్త పూలే జయంతిని బుధవారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యాభివృద్ధికి పూలే అందించిన సేవలు దేశచరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం శేరీపేట ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ప్రధానోపాధ్యాయుడు వి.నారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పిళ్ల కృష్ణవేణి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పిళ్ల అప్పారావు పాల్గొన్నారు. సావిత్రిబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకుని ఉపాధ్యాయినులంతా విద్యాభివృద్ధికి సేవలందించాలని వారు కోరారు.



శ్రీనివాస జూనియర్ కళాశాలలో సావిత్రిబాయిపూలే జయంతి నిర్వహణలో విద్యార్థునులు, మహిళా అధ్యాపకులు

చీపురుపల్లి

క్రీడా మైదానం అభివృద్ధి చేయాలి

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి పట్టణంలోని జీవీఆర్ ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల ప్రాంగణంలో ఉన్న క్రీడా మైదానం అభివృద్ధికి దూరంగా ఉంది. యువత సాధన చేసేందుకు అవకాశం లేకుండా పోతోంది. మూడు కళాశాలలు ఒకే ప్రాంగణంలో ఉన్నాయి. వీటిలో 1,500 విద్యార్థులు చదువుతున్నారు. నాలుగు ఎకరాల స్థలంలో ఉన్న క్రీడా మైదానంలో కనీస సౌకర్యాలు లేవు. పరుగు తీసేందుకు, ట్రాకులు, ఆటలు ఆడేందుకు కోర్టులు లేవు. దీంతో విద్యార్థులు క్రీడాసాధన, శిక్షణ పొందేందుకు అవకాశం లేకుండా పోతోంది. చీపురుపల్లి పరిసర ప్రాంతాల నుంచి పోలీసు, ఆర్మీ, ఉద్యోగాల పోటీ పరీక్షలకు హాజరయ్యే గ్రామీణ యువత చీపురుపల్లి వచ్చి ఉండి శిక్షణ పొందుతోంది. వీరంతా ఇక్కడ మైదానంలో సాధన చేస్తుంటారు. వీరికి ఉపయోగపడేలామైదానాన్ని అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టి సారించాలని యువత కోరుతోంది.

పల్లెల్లో పారిశుద్ధ్య పనులు

గుర్ల, న్యూస్‌టుడే: మండలంలోని పల్లిగండ్రేడు, గుజ్జంగివలస గ్రామాల్లో బుధవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ పనులను సర్పంచుల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు చేయించారు.

పట్టణంలో సినిమాలు

విష్ణు: 2 కంట్రీస్
వంశీ: ఒక్క క్షణం
అనురాగ్: ఎంసీఏ
అమోగ్: హలో
-న్యూస్‌టుడే, చీపురుపల్లి

పట్టణస్థాయిలో గ్రామాల అభివృద్ధే లక్ష్యం

జన్మభూమి గ్రామసభలో మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు



కాపుశంభాం సభలో బాలికల నృత్యాలు

కాపుశంభాం(గరివిడి), న్యూస్‌టుడే: అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించి ప్రతి గ్రామాన్ని పట్టణస్థాయిలో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో తెదేపా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర గనులశాఖ మంత్రి సుజయ్ కృష్ణరంగారావు అన్నారు. గరివిడి మండలంలోని కాపుశంభాం గ్రామంలో బుధవారం జరిగిన ఐదో విడత జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆ గ్రామంలో ఎస్‌డీపీ నిధులు రూ. 30లక్షలతో నిర్మించిన అదనపు రక్షిత మంచినీటి పథకాన్ని, వీధి కుళాయిలను ప్రారంభించారు. అనంతరం జరిగిన జన్మభూమి గ్రామసభలో రెండోరోజు ప్రాధాన్యతాంశమైన ఆరోగ్యం.. ఆనందంపై వైద్యఆరోగ్యశాఖ అధికారులతో చర్చను నిర్వహించారు. గ్రామాల రూపురేఖలను సమూలంగా మార్చే కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధితో పాటు ప్రజల్లో ఆనందం నింపడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి రంగారావు చెప్పారు. గత ప్రభుత్వాలు ఏనాడూ పట్టించుకోని శ్మశాన వాటికలను ఆహ్లాదకరంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. స్వచ్ఛ గ్రామాల నిర్మాణానికి చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు శతశాతం వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించి అన్ని గ్రామాలను ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. అర్హులందరికీ పింఛన్లు, రేషను కార్డులను అందిస్తున్నామని వివరించారు. గత మూడున్నరేళ్లలో ప్రజల జీవన ప్రమాణాలు బాగా పెరిగాయని ఆయన పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేసి ప్రజలను భాగస్వాములు చేయాలనే ఉద్దేశంతోనే జన్మభూమి-మాఊరు కార్యక్రమం ద్వారా మొత్తం పాలనా వ్యవస్థను ప్రజల ముందుకు తీసుకువస్తున్నట్లు చెప్పారు. చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి మృణాళిని మాట్లాడుతూ నీతివంతమైన పాలన, నాణ్యతతో కూడిన అభివృద్ధి సాధనే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా అర్హులకు నేరుగా పథకాల లబ్ధిని చేకూరుస్తున్నట్లు చెప్పారు. తోటపల్లి సాగునీటి ప్రాజెక్టు పూర్తి, గరివిడికి ప్రభుత్వ పశువైద్య కళాశాల మంజూరు చీపురుపల్లి నియోజకవర్గానికి లభించిన గొప్ప వరాలుగా ఆమె అభివర్ణించారు. మాజీ ఎమ్మెల్యే గద్దే బాబూరావు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజలంతా ఓటును కానుకగా ఇచ్చి ఆయన రుణం తీర్చుకోవాలన్నారు. తోటపల్లి పిల్ల కాలువల పూర్తి, చీపురుపల్లి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాల భవనాల మరమ్మతులకు మంత్రి, ఎమ్మెల్యే దృష్టిసారించాలని ఆయన కోరారు. ఈ సభలో జడ్పీ ఉపాధ్యక్షుడు బలగం కృష్ణమూర్తి, మండలాధ్యక్షురాలు పైల సింహాచలం, ఆర్‌ఈసీఎస్ అధ్యక్షుడు దన్నాన రామచంద్రుడు, ఏఎంసీ అధ్యక్షుడు పి.సీతారామరాజు, మండల తెదేపా అధ్యక్షుడు పైల బలరాం, నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి కె.త్రిమూర్తులరాజు, పార్టీ నేతలు కె.నాగార్జున, ఎస్.సురేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి పద్మజ, ఆర్డీవో వెంకట మురళితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

కోటగండ్రేడు/పాలవలస(గుర్ల), న్యూస్‌టుడే: ప్రజల సమస్యల పరిష్కారమే జన్మభూమి కార్యక్రమం లక్ష్యమని గుర్ల జెడ్పీటీసీ సభ్యురాలు టి.పద్మిని అన్నారు. బుధవారం కోటగండ్రేడు, పాలవలస గ్రామాల్లో జరిగిన జన్మభూమి- మాఊరు కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. కోటగండ్రేడులో గర్భిణులు 12 మంది అని ఏఎన్ఎం చెబుతుండగా 9 మంది అని ఐసీడీఎస్ సిబ్బంది పేర్కొనడంపై ఆమె అభ్యంతరం తెలిపారు. పక్కా, ఇళ్ల నిర్మించినా బిల్లుల చెల్లింపులు జరగ లేదని పలువురు లబ్ధిదారులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. పాలవలసలో సైన్సు ఉపాధ్యాయుడు నరసింహం పాఠశాల ఆవరణలోనే సిగరెట్టు కాలుస్తున్నారని, విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన్ని జడ్పీటీసీ సభ్యురాలు పద్మిని సున్నితంగా మందలించారు. బాధ్యతగల వృత్తిలో ఉండి ఇలా చేయడం తగదని హితవు పలికారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలను టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు టి.కిరణ్‌కుమార్, మాజీ ఎంపీపీ వి.సన్యాసినాయుడు, ఎంపీడీవో రవిచంద్ర, తహసీల్దారు ఆదిలక్ష్మి, ఉపతహసీల్దారు సత్యంలతో కలిసి పంపిణీ చేశారు. ఇక్కడ ప్రత్యేక పరిశీలకులకు గ్రామంలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదని, పారిశుద్ధ్య పనులు సరిగ్గా చేయడం లేదని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. ఎన్టీఆర్ జలసిరి బోర్లకి సోలార్ విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వలేదని పలువురు రైతులు పరిశీలకుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఉప్పిశెట్టి అప్పలస్వామి, తాడ్డి సత్యవతి ఎంపీటీసీ సభ్యుడు కె.కేశవరావు, పాలవలస మాజీ సర్పంచి పొట్నూరు సన్యాసినాయుడు తెదేపా నేతలు అప్పలనాయుడు, పైడినాయుడు, రాజారావు తదితరులు పాల్గొన్నారు. కోటగండ్రేడు, పాలవలసల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. పాలవలసలో వారికి గ్రామ సర్పంచి కుమారుడు తాడ్డి శ్రీను చీరలు బహూకరించారు.



కోటగండ్రేడులో రేషన్‌కార్డులు అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు పద్మిని తదితరులు

జన్మభూమిలో సాంస్కృతిక సందడి



పత్తికాయవలసలో లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

గరివిడి, న్యూస్‌టుడే: కోలాటాలు, నృత్యాలు, కళాకారుల ప్రదర్శనలతో జన్మభూమి-మాఊరు కార్యక్రమం సాంస్కృతిక సందడిని సంతరించుకుంటుంది. బుధవారం కాపుశంభాం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి మంత్రి సుజయ్ కృష్ణరంగారావు, జడ్పీ ఛైర్మన్ శోభా స్వాతిరాణి, ఎమ్మెల్యే కిమిడి మృణాళినిలు హాజరుకావడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. గ్రామ పొలిమేర్లలో ప్రజాప్రతినిధులకు ఘన స్వాగతం పలుకుతూ కోలాట ప్రదర్శనలతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. గ్రామ సభ వేదికపై కాపుశంభాం పాఠశాల, గరివిడి కేజీబీవీ బాలికలు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. సభలో పాల్గొన్న ప్రముఖులంతా ఆసక్తిగా కళాప్రదర్శనలను తిలకించారు. పల్లె సంప్రదాయ కళలతో జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలంతా పండగలా ఆనందంగా జరుపుకోవాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి రంగారావు ఈ సందర్భంగా పేర్కొన్నారు...

రూ.9కోట్లతో అదనపు రక్షిత నీటి పథకాలు: ఎమ్మెల్యే

గొట్నిండ(గరివిడి), న్యూస్‌టుడే: చీపురుపల్లి నియోజకవర్గంలో ఏ గ్రామంలోను ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు పడకూడదనే రూ.9 కోట్లు వెచ్చించి 35 అదనపు రక్షిత నీటిపథకాలను ఏర్పాటుచేసినట్లు ఎమ్మెల్యే కిమిడి మృణాళిని అన్నారు. బుధవారం మండలంలోని జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గొట్నిండ, బీజేపాలెం గ్రామాల్లో అదనపు మంచినీటి ట్యాంకులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామసభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాగు, సాగునీరు, విద్య, రహదారుల వంటి సదుపాయాల కల్పనకు తన హయాంలో పెద్దపీటను వేసినట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడం, వారి అవసరాలను తెలుసుకుని తీర్చడమే లక్ష్యంగా జన్మభూమి పేరిట పాలనావ్యవస్థలన్నీ పల్లెల ముంగిటకు ముఖ్యమంత్రి పంపుతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయన్నారు. నాడు దగా పడ్డ పేదలు కొత్తగా ఇళ్లు కోరితే. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయగానే వారిపేరిట గృహ నిర్మాణ బిల్లులు ఇచ్చినట్టు వస్తోందన్నారు. ఇలాంటి అక్రమాలకు తావులేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే బిల్లులు జమచేసి గృహనిర్మాణ కార్యక్రమాన్ని తెదేపా ప్రభుత్వం చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు పైల సింహాచలం, నియోజకవర్గ తెదేపా నేత కె.త్రిమూర్తులరాజు, మండల నాయకులు ఎస్.సురేష్, బి.శ్రీనివాసరావు, గొట్నిండ సర్పంచి ఎస్.శంకరరావు, మండల ప్రత్యేకాధికారి పి.రమేష్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వెంకటరావు, ఎంపీడీవో అన్నపూర్ణాదేవి తదితరులు పాల్గొన్నారు



గొట్నిండలో అదనపు రక్షిత నీటి పథకం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మృణాళిని

సుపరిపాలన ఘనత తెదేపాదే

పత్తికాయవలస/ పెదనడిపల్లి(చీపురుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: రాష్ట్ర విభజన అనంతరం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సుపరిపాలన అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ప్రజాప్రతినిధులు అన్నారు. బుధవారం చీపురుపల్లి మండలం పెదనడిపల్లిలో ఎంపీడీవో పి.రామకృష్ణ, పత్తికాయవలసలో తహసీల్దారు ముక్తేశ్వరరావు ఆధ్వర్యంలో జన్మభూమి-మా ఊరు గ్రామసభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు రౌతు కామునాయుడు, ఆర్‌ఈసీఎస్ అధ్యక్షుడు దన్నాన రామచంద్రుడు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అధికారంలోకి వచ్చాక ఎన్నికల్లో హామీలివ్వని పథకాలను సైతం బలహీన వర్గాల వారికిచ అందిస్తున్న ఘనత తెదేపాకు దక్కుతుందన్నారు. పత్తికాయవలసలో వెలుగు ఏపీఎం వై.ఎర్రినాయుడు ఆధ్వర్యంలో రూ.2 లక్షల విలువైన చంద్రన్నబీమా పత్రాన్ని నామినీ గోవిందరావుకు ప్రజాప్రతినిధులు అందజేశారు. రెండు పంచాయతీల్లోనూ చంద్రన్నకానుకలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖలకు చెందిన అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



కాపుశంభాం గ్రామసభలో మాట్లాడుతున్న మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు

అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు

రామాయవలస, పులిగుమ్మి, గాదెలమర్రివలస, యాడిక(మెరకముడిదాం), న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పార్టీలకు అతీతంగా అందేలా చూస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యుడు పెందుర్తి సింహాచలం అన్నారు. బుధవారం మండలంలోని రామాయవలసలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. గత కొంత కాలంగా గ్రామంలో వీధి దీపాలు వేయలేదని, పరిశుభ్రత పనులు నిర్వహించడం లేదని స్థానికులు అధికారులు, నాయకులు దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే వీధి దీపాలు వేయించి, పారిశుద్ధ్య పనులు చేయించాలని అధికారులకు జడ్పీటీసీ సభ్యుడు సింహాచలం సూచించారు. ఎస్సీ వీధిలో సుజలధార పథకం ద్వారా తాగునీరు సరఫరా కావడం లేదని స్థానికులు సభలో ప్రస్తావించారు. గాదెలమర్రివలస గ్రామ సభలో పలు సమస్యలపై నాయకులు, అధికారులు చర్చించారు. పులిగుమ్మి గ్రామసభలో సిమెంటు రహదారులు, కాలువలు నిర్మించాలని స్థానికులు విన్నవించారు. యాడిక గ్రామసభలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమాల గురించి మండలాధ్యక్షుడు తాడ్డి సన్యాసినాయుడు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆరవెల్లి త్రినాదరావు, తహసీల్దారు ఎం.వి.రమణమూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజేష్, గృహనిర్మాణ శాఖ ఏఈ ప్రభాకరరావు , సర్పంచులు సన్యాసమ్మ, పార్వతి, గొర్లె రామారావు, బొత్స సావిత్రమ్మ, తెదేపా నాయకులు సత్యారావు, చల్ల శ్రీరామ్, రామకృష్ణ, బొత్స సాంబమూర్తి తదతరులు పాల్గొన్నారు.

సంక్రాంతి కానుకల పంపిణీ

గర్భాం(మెరకముడిదాం), న్యూస్‌టుడే: మండలంలోని గర్భాం గ్రామంలో బుధవారం పేదలకు చంద్రన్న కానుకలను టాస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు తాడ్డి శ్రీధర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలంతా ఆనందంగా సంక్రాంతి పండగ జరుపుకోవాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవసరమైన సరకులను అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సావిత్రమ్మ, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



రామాయవలసగ్రామ సభలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు సింహాచలం

గజపతినగరం

6న సంక్రాంతి పోటీలు

బొండపల్లి, న్యూస్‌టుడే: ఈ నెల 6న స్థానిక సాయికృష్ణా పాలిటెక్నిక్ కళాశాలలో సంక్రాంతి సంబరాల పోటీలు నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ సీహెచ్ మహందాతనాయుడు తెలిపారు. ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమం సందర్భంగా యువతను ప్రోత్సహించడానికి ఈ సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు.

నేటి చంద్రన్న వైద్యసేవలు

గజపతినగరం సామాజిక ఆసుపత్రి పరిధిలో గల పి.లింగాలవలస, లోతుగెడ్డ గ్రామాల్లో గురువారం ఉదయం, విజయరాంపురం, గుర్ల గ్రామాల్లో మధ్యాహ్నం చంద్రన్న సంచార వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని నిర్వాహక సంస్థ ప్రతినిధి సూరజ్ తెలిపారు.

– గజపతినగరం, న్యూస్‌టుడే

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జన్మభూమిలో ఎమ్మెల్యే పిలుపు



జిన్నాం గ్రామసభలో పాల్గొన్న మాజీ మంత్రి అరుణ

గత పరిష్కారాలు చూపండి

లోగీశ(గజపతినగరం), న్యూస్‌టుడే: గత జన్మభూమిలో ఇచ్చిన అర్హులైన దరఖాస్తుదారులకు పింఛన్లు ఇవ్వలేదని, వాటికి సమాధానాలు చెప్పి గ్రామసభ నిర్వహించాలని ప్రజలు, మహిళలు అధికారులను నిలదీశారు. బుధవారం గజపతినగరం మండలం లోగీశలో జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన నాలుగు జన్మభూముల్లో అందించిన దరఖాస్తులు పూర్తిగా బుట్టదాఖలు చేశారని మండిపడ్డారు. వాటికి పరిష్కారాలు చెప్పనిదే గ్రామసభ జరపనీయమని భీష్మించారు. మండల ప్రత్యేక అధికారి ఎం. ఆశాదేవి మాట్లాడుతూ పింఛన్లు జన్మభూమి కమిటీ నిర్ణయిస్తుందని అనగా సర్పంచి అమ్మన్నమ్మ మాట్లాడుతూ జన్మభూమి కమిటీ సభ్యులు సభకు వచ్చి ప్రజలకు సమాధానం చెప్పాలని, లేకుంటే కమిటీ సభ్యులను రద్దుచేసి అధికారులు అర్హులకు న్యాయం చేయాలన్నారు. గ్రామానికి చెందిన వ్యక్తులు తప్పుడు ఆధార్‌కార్డులు, రేషన్ కార్డులు తయారు చేసి అనర్హులకు పింఛన్లు అందిస్తున్నారన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, సాగు ధ్రువపత్రాలు, కొత్త జాబ్‌కార్డులు పంపిణీ కార్యక్రమాలను తహసీల్దార్ బి.శేషగిరిరావు చేపట్టారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం: ప్రజలకు సంక్షేమాన్ని అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని జిన్నాం గ్రామసభలో మాజీ మంత్రి పడాల అరుణ అన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు జన్మభూమి కార్యక్రమాలు ఏర్పాటు చేశారన్నారు. గ్రామసభకు ఆమె హాజరు కావడంతో అప్పటికే సభలో ఉన్న ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, జిల్లా తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి రావి శ్రీధర్, గజపతినగరం ఆసుపత్రి కమిటీ అధ్యక్షుడు మిత్తిరెడ్డి వెంకటరమణ ఇతరులంతా సభనుంచి వెళ్లిపోయారు. వారంతా ముందుగా సభలో పాల్గొని ప్రతిజ్ఞ చేసి సమస్యలు తెలుసుకున్నారు. రామన్నపేటలో జడ్పీటీసీ సభ్యుడు మక్కువ శ్రీధర్ పాల్గొని జన్మభూమి కార్యక్రమ ప్రాధాన్యతను తెలియజేశారు. ఎంపీడీవో బి.ఈశ్వరరావు, ఇతర మండల స్థాయి అధికారులు పాలొన్నారు.



రాజులరామచంద్రపురంలో చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అప్పలనాయుడు

ఎస్.బూర్జవలస(దత్తిరాజేరు), న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక శాసన సభ్యులు డా.కొండపల్లి అప్పలనాయుడు తెలిపారు. బుధవారం ఎస్.బూర్జవలస, రాజులరామచంద్రపురంలో జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రజల నుంచి స్పందన వచ్చినప్పుడే లోటుపాట్లు తెలుస్తాయన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల అమలుపై అవగాహనకు నాటికల రూపంలో ప్రదర్శన జరిగింది. ఎంపీపీ రాజేశ్వరి, ఉప ఎంపీపీ మోహన్, మండల ప్రత్యేకాధికారి వెంకటరావు, మండల కన్వీనర్ సత్తిబాబు, నాయకులు చంద్రశేఖర్, సన్యాసినాయుడు, నారాయణమూర్తిరాజు, సింహాచలం, జగన్నాథం, కృష్ణ, కొండబాబు, సర్పంచులు వెంకటలక్ష్మి, వెంకటరమణ, రాము, నారాయణమ్మ, పలు శాఖల అధికారులు, సిబ్బంది, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీవో ఆధ్వర్యంలో పాచలవలసలోనూ, తహసీల్దారు ఆధ్వర్యంలో కె.కొత్తవలసలోనూ గ్రామసభలు జరిగాయి.

గొట్లాం, గరుడుబిల్లి(బొండపల్లి), న్యూస్‌టుడే: మండలంలో ఐదో విడత జన్మభూమి కార్యక్రమం బుధవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. జడ్పీటీసీ సభ్యుడు బండారు బాలాజీ గొట్లాం, గరుడుబిల్లి గ్రామాల్లో జరిగిన సభల్లో పాల్గొన్నారు. మండల ప్రత్యేకాధికారిణి బాలత్రిపురసుందరి, ఎమ్పీడీవో ఎం.ప్రకాశరావుతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొని ప్రభుత్వ పథకాలపై వివరించారు. తొలుత గరుడుబిల్లిలో బాలాజీ పాల్గొని శాఖల వారీగా అందిస్తున్న సేవలను చదివి వినిపించారు. వ్యవసాయాధికారి కె.రవీంద్ర, మండల విద్యాశాఖాధికారి సింహాచలంతో పాటు ఇతర శాఖలు అధికారులు పాల్గొని ఉపాధి హామీ పథకం హెల్ప్‌డెస్క్‌ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. సర్పంచి టి.బాలవెంకటలక్ష్మి, మాజీ సర్పంచి టి.అప్పలనాయుడు, ఎమ్పీటీసీ సభ్యురాలు బి.కృష్ణవేణి, వైకాపా నాయకులు బి.చిన్నంనాయుడు, మండల పార్టీ కార్యదర్శి ఎస్.శ్రీను, ఉప సర్పంచి కె.సురేష్ పాల్గొన్నారు. గొట్లాంలో ఆ గ్రామ సర్పంచి ఎం.సరోజిని ఆధ్వర్యంలో తహసీల్దార్ డి.బాపిరాజు గ్రామసభ నిర్వహించారు. ఈవోపీఆర్‌డీ రవికుమార్, మండల తెదేపా అధ్యక్షులు కోరాడ కృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు పీవీఆర్ వర్మ, సహకార సంఘం అధ్యక్షులు ఎస్.శ్రీనివాసరావు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు టి.రమణ, వైకాపా నాయకులు ఎం.తులసితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సిరిపురం, మురపాక(గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జన్మభూమి కార్యక్రమంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని జడ్పీటీసీ సభ్యులు కొరుపోలు రమేష్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని సిరిపురం, మురపాక గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాభివృద్ధే ధ్యేయంగా తెదేపా పని చేస్తుందన్నారు. అనంతరం పింఛన్లు, కూలీలకు మస్తర్ పుస్తకాలను అందజేశారు. అంతకు ముందు గ్రామంలో సంక్షేమ పథకాలు అర్హులకు అందడం లేదంటూ గ్రామ సర్పంచి గుండపు సత్యరావు, ఎంపీటీసీ సభ్యులు పీరుబండి జైహింద్ కుమార్ అధికారులను నిలదీశారు. తహసీల్దార్ జోక్యం చేసుకొని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని మాట ఇవ్వడంతో వారంతా శాంతించారు. తహసీల్దార్ నీలకంఠరావు, వైఎస్ ఎంపీపీ రంది రామునాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సిరిపురం సభలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు రమేష్‌కుమార్



గరుడుబిల్లిలో రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రత్యేకాధికారిణి బాల త్రిపురసుందరి

వసాది, కొటారుబిల్లి(గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి కార్యక్రమంలో సంక్షేమ పథకాలకు అర్హులంతా దరఖాస్తు చేసుకోవాలని గంట్యాడ మండల అధ్యక్షురాలు భీమపల్లి దేముడమ్మ అన్నారు. బుధవారం కొటారుబిల్లి, వసాది గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో సంక్షేమ పథకాలకు అర్హులైన వారందరినీ గుర్తించి అందేలా చూస్తామన్నారు. ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టి బహిరంగ మలవిసర్జన నిర్మూలనకు అంతా సహకరించాలని పిలుపునిచ్చారు. ఎంపీడీవో రమణమూర్తి, తెదేపా మండల పార్టీ అధ్యక్షు లు కొండపల్లి భాస్కరరావు, తాటిపూడి ఆయకట్టు సంఘం అధ్యక్షులు కొరుపోలు కృష్ణ, గ్రామ సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



వసాదిలో కూలీలకు మస్తరులను అందజేస్తున్న దేముడమ్మ, అధికారులు



పైకప్పు తొలగించారు

గజపతినగరం, న్యూస్‌టుడే: మధుపాడ గ్రామ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న పాడుపడిన పాఠశాల భవనం పైకప్పును ఎట్టకేలకు తొలగించారు. డిసెంబరు 20వ తేదీన బడి బతుకు.. బితుకు బితుకు అనే శీర్షికతో 'ఈనాడు'లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ఇక్కడి పైకప్పు పెంకులు రాలిపోవడంతో ఏక్షణాన ఏమవుతుందోనని విద్యార్థులు, ఉపాధ్యాయులు అందోళన చెందారు. దీంతో సర్పంచి కడగల బంగారునాయుడు స్పందించి పైకప్పు తొలగించారు. విద్యార్థులకు ఎటువంటి భయం లేకుండా చేశారు.

ఇంటింటికీ మరుగుదొడ్డి అవసరం

సిరిపురం, వసాది(గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మించుకుని వినియోగించడంతో ఆరోగ్యకరమైన పల్లెలు రూపొందుతాయని మండల విద్యాశాఖాధికారి విజయలక్ష్మి అన్నారు. బుధవారం సిరిపురం, వసాది గ్రామాల్లో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంలో మరుగుదొడ్డి ఆవశ్యకతపై విద్యార్థులు ప్రదర్శించిన నాటికల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా నాటికలు ప్రదర్శించి ఇంటింటికీ మరుగుదొడ్డి వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బహిరంగ మల విసర్జన చేయడంతో వ్యాధులు విస్తరిస్తున్నాయని, వాటిని నిర్మూలించాలంటే ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. తహసీల్దార్ నీలకంఠరావు, ఎంపీడీవో రమణమూర్తి, ఇంఛార్జి ఈవోపీఆర్‌డీ శివాజీ, కార్యదర్శులు పాల్గొన్నారు.



సిరిపురంలో నాటిక ద్వారా అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

క్రీడలతో మానసిక ఉల్లాసం

వసాది(గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు పేరు ప్రఖ్యాతులు వస్తాయని వసాది జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బంగారునాయుడు అన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోటీలతో విద్యార్థుల్లో నైపుణ్యాలు మెరుగుపర్చడమే కాకుండా మానసిక ఉల్లాసం లభిస్తూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ మేరకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మొక్కల సంరక్షణ

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో గల కేజీబీవీ విద్యార్థినులు ప్రతిరోజూ పాఠశాల ఆవరణలో గల మొక్కలను సంరక్షణ చేస్తున్నారు. చేతిపంపు ద్వారా నీటిని వీటికి పంపిస్తున్నారు. చుట్టూ శుభ్రం చేస్తున్నారు. నీడనిచ్చే మొక్కలతో పాటు కూరగాయల మొక్కలను పెంచి పాఠశాలకు కావాల్సిన కూరగాయలు లభించేలా కృషి చేస్తున్నారు.

పాఠశాల ఆవరణలో మొక్కలను సంరక్షిస్తున్న విద్యార్థినులు



కేరమ్స్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

గజపతినగరం


కూరగాయల ధరలు

గజపతినగరం మార్కెట్లో బుధవారం నాటి కూరగాయల ధరలిలా ఉన్నాయి.(కిలో రూ.లలో) వంగ: 40, బెండ: 50, దొండ: 40, కాకర: 40, బీర: 40, టమాటా: 20, ఉల్లి: 40, బంగాళాదుంప: 20, చిక్కుడు: 50, బీట్‌రూట్: 40, క్యారెట్: 60, ఆనప: 12, మునగ: 3, అరటి: 3.

– గజపతినగరం, న్యూస్‌టుడే

అవే సమస్యలు.. అవస్థలు

- జన్మభూమి సభల్లో ప్రజల ఏకరవు
- వ్యక్తిగతానికే ప్రజల ప్రాధాన్యం



లోగీశలో తనకు పింఛను మంజూరు కాలేదంటూ కన్నీరు పెట్టుకుంటున్న సూరమ్మ

ప్రభుత్వం ప్రజల సమస్యలు తీర్చేందుకు జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టింది. గడిచిన నాలుగు విడతల్లో వచ్చిన సమస్యలే తిరిగి పునరావృతం అవుతున్నాయి. అవే సమస్యలతో అర్జీదారులు అధికారుల వద్దకు రావడం జరుగుతుంది. మంగళ, బుధవారాల్లో నియోజకవర్గంలోని 16 గ్రామాల్లో ఈ కార్యక్రమం జరిగింది.

– గజపతినగరం, న్యూస్‌టుడే

ప్రస్తుతం జరిగిన జన్మభూమి గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల్లో సగం పింఛన్లు కావాలంటూ వచ్చినవే. గతంలో అర్హులు కానివారికి అందించారని, అర్హులైన వారు ఉన్నా అధికార పార్టీ నేతలు అడ్డుకుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృద్ధాప్య, వింతంతు పింఛన్లకు దరఖాస్తులు అధికంగా ఉంటున్నాయి. పదేళ్లుగా పింఛన్లకు నోచుకోలేదని లోగీశ గ్రామంలో వృద్ధులు వాపోయారు. అనర్హులకు సైతం అందించారని, అర్హులు అయిన వారికి ఇవ్వడం లేదన్నారు. గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, గంట్యాడ మండలాల్లో పింఛన్లకు దరఖాస్తులు చేసే వారే గ్రామసభకు ఎక్కువగా వస్తున్నారు.

రేషన్‌కార్డుల పంపిణీ ఏదీ?

గ్రామాల్లో కొత్త రేషన్‌కార్డుల పంపిణీ కానరావడం లేదు. కొద్ది మందికే మంజూరు చేయడంతో కొత్తగా చాలా మంది దరఖాస్తులు అందిస్తున్నారు. రేషన్‌కార్డు ఉంటే ఇతర పథకాల్లో లబ్ధి చేకూరుతుందని గమనించిన ప్రజలు ప్రతి ఇంటిలో రెండు, మూడు ఉండేలా దరఖాస్తు చేస్తున్నారు. లోగీశ, ముచ్చర్ల, కెంగువ ఇతర గ్రామాల్లో ఇలా అందించారు. ఇంట్లో రేషన్‌కార్డులో ఉన్న వ్యక్తులు తమకు వేరేగా కార్డు ఇవ్వాలని దరఖాస్తు చేస్తున్నారు. నాలుగు మండలాల్లోనూ ఈ పరిస్థితి నెలకొంది.

ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల వివరాలిలా ఉన్నాం

మండలం	సభలు జరిగిన గ్రామాలు	వచ్చిన దరఖాస్తులు	వ్యకిగతం	సామాజికం
గజపతినగరం	8	143	137	6
బొండపల్లి	8	127	118	9
దత్తిరాజేరు	8	154	138	16
గంట్యాడ	8	124	113	11

సామాజికంగా..

గంట్యాడ మండలం రావివలస గ్రామ కూడలిలో ఉన్న మద్యం దుకాణం తరలించాలని జన్మభూమి సభలో ప్రజలు అర్జీ పెట్టుకున్నారు. కూడలిలో దుకాణం ఉన్నందున ఆ ప్రభావం బాలికలు, విద్యార్థులపై పడుతుందని అధికారులకు తెలిపారు. గజపతినగరం మండలం ఎం.కొత్తవలసలో సాగునీటికి ఉపయోగపడే గెడ్డకు నిర్మాణాలు ఏర్పాటు చేయాలని కోరారు. మిగిలిన గ్రామాల్లో వ్యక్తిగత సమస్యలు అధికంగా వచ్చాయి.

"జన్మభూమి-మా ఊరులో వచ్చిన వ్యక్తిగత సమస్యలకు పూర్తిగా పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. సామాజిక పరంగా అనేక సమస్యలు తీర్చడంతో ప్రజలు వ్యక్తిగత సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చారు. వీటిని తీర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది."

- కె.అప్పలనాయుడు, ఎమ్మెల్యే

పక్కా గృహాలకు

గ్రామాల్లో గృహాలు మంజూరు చేయాలని, గతంలో నిర్మించి సగంలో ఉన్న వాటికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తులు చేస్తున్నారు. గతంలో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో దరఖాస్తు చేశామని, ఇప్పటికీ మంజూరు కాలేదని, ఈ సారైనా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తులు చేస్తున్నారు. గతంలో ఇచ్చిన సమస్యలను తిరిగి అందిస్తున్నారు. దీంతో దరఖాస్తుల సంఖ్యమాత్రం తగ్గడం లేదు.

పింఛన్ల పంపిణీ పరిశీలన

టి.బూర్జవలస(దత్తిరాజేరు), న్యూస్‌టుడే: మండలంలోని టి.బూర్జవలసలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని డీఆర్‌డీఏ ఏపీడీ ప్రసాదరావు బుధవారం పరిశీలించారు. సంకేతాలు అందక పింఛనుదారులు ఇబ్బందులపై ఆ గ్రామస్థులు చేసిన ఫిర్యాదుకు స్పందించి ఏపీడీ ఇక్కడికి వచ్చినట్లు సర్పంచి మంత్రి అప్పలనాయుడు తెలిపారు. ఈ గ్రామంలో ట్యాబ్‌కు సంకేతాలు అందక డాబాలు, పొలిమేరల్లో ఉన్న మామిడి తోటలకు వెళ్లాల్సి వస్తుందని ఆ గ్రామస్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పింఛన్ల పంపిణీకి తగిన పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

నేటి జన్మభూమి గ్రామసభలు

గంట్యాడ, న్యూస్‌టుడే: మండలంలో గురువారం నాలుగు గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పీవీ రమణమూర్తి తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన గంట్యాడలో విలేకర్లతో మాట్లాడారు. గురువారం తన ఆధ్వర్యంలో రామభద్రపురం, మోకాలపాడు గ్రామాల్లో, తహసీల్దారు బి.నీలకంఠరావు ఆధ్వర్యంలో బుడతనాపల్లి, చినమానాపురం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: మండలంలోని తాడెందొరవలస, కోమటిపల్లి, కె.కృష్ణాపురం, చౌదంతివలస గ్రామాల్లో గురువారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కృష్ణవేణి, తహసీల్దారు కల్పవల్లి తెలిపారు. ఈ గ్రామసభలను విజయవంతం చేయాలని కోరారు.

గ్రామానికి దూరంగా..



కోవెల వద్ద పింఛన్లు తీసుకుంటున్న వృద్ధులు

తుమ్మికాపల్లి(గజపతినగరం), న్యూస్‌టుడే: పింఛన్ల పంపిణీకి గ్రామంలో సిగ్నల్ అందకపోవడంతో వృద్ధులు ఆ గ్రామానికి దూరంగా వెళ్లి తీసుకోవాల్సిన అవస్థ ఏర్పడింది. తుమ్మికాపల్లి గ్రామంలో బుధవారం గ్రామానికి దూరంగా ఉన్న కోవెలలో సిగ్నల్ రావడంతో అక్కడ పింఛన్లు పంపిణీ చేశారు. ఎక్కువ సార్లు ఇలాగే జరుగుతుందని, గ్రామం బయటకు వచ్చేందుకు ఇబ్బందులు పడుతున్నామని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు.



గొట్లాంలో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న ఐసీడీఎస్ అధికారులు

గర్భిణులకు సీమంతాలు

గొట్లాం(బొండపల్లి), న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ పర్యవేక్షణాధికారిణి వై.జె.గాయత్రి తెలిపారు. ఆమె బుధవారం గొట్లాం గ్రామంలో జరిగిన జన్మభూమిలో పాల్గొన్నారు. తొలుత ఆ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గర్భిణులకు సీమంతాలను మండల ప్రత్యేకాధికారిణి చేతుల మీదుగా చేశారు. దేవుపల్లి సక్టార్ ఐసీడీఎస్ పర్యవేక్షణాధికారిణి మేరీ వనితాదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

ఆర్.వసంత(గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: చదవులోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించినప్పుడే పేరు ప్రఖ్యాతులు వస్తాయని శాసనసభ్యులు అప్పలనాయుడు అన్నారు. ఆర్.వసంత గ్రామానికి చెందిన గణేష్ రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో సత్తాచాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వడంతో ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుతూ పాటు క్రీడల్లో కూడా ఎంతోమంది రాణించి పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తున్నారని, అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. జడ్పీటీసీ సభ్యుడు కొరుపోలు రమేష్‌కుమార్, కళాశాల ప్రిన్సిపల్ వెంకటరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పాత పింఛను విధానం అమలు చేయాలి

కొటారుబిల్లి(గంట్యాడ), న్యూస్‌టుడే: కంట్రిబ్యూటరీ పింఛను విధానాన్ని తక్షణమే రద్దుచేసి పాత విధానం అమలు చేయాలని సీపీఎస్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలనే లక్ష్యంతో జన్మభూమి గ్రామసభల్లో వినతి పత్రాలు సమర్పించాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా బుధవారం కొటారుబిల్లిలో జరిగిన జన్మభూమి గ్రామసభలో సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు, మండల శాఖ ఉపాధ్యక్షులు వై.రమణల ఆధ్వర్యంలో సీపీఎస్ ఉద్యోగులు ఎంపీడీవో రమణమూర్తికి వినతిపత్రం సమర్పించారు. ఉన్నతాధికారులకు ఈ డిమాండ్‌ను తెలియజేస్తామని ఎంపీడీవో వారికి హామీ ఇచ్చారు.



ఎంపీడీవో రమణమూర్తికి వినతిపత్రం సమర్పిస్తున్న నేతలు

మరుపల్లి డీలరుపై కేసు నమోదు

మరుపల్లి(గజపతినగరం), న్యూస్‌టుడే: మరుపల్లి గ్రామంలో ఉన్న రేషన్ దుకాణదారుడిపై విజిలెన్సు అధికారులు బుధవారం నిర్వహించిన దాడుల్లో సరకులు వ్యత్యాసం ఉండడంతో 6ఏ కేసు నమోదు చేశారు. జి.శేఖర్‌కు చెందిన దుకాణంపై శ్రీకాకుళం విజిలెన్సు ఎస్పీ హరికృష్ణ, డీఎస్పీ ప్రసాద్ ఆదేశాల మేరకు నిర్వహించిన దాడుల్లో సీఐ ఆర్.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు. సీఎస్‌డీటీ సత్యనారాయణమూర్తి సమక్షంలో నిర్వహించిన తనిఖీల్లో 1438 కిలోల బియ్యం, 6 కిలోల పంచదార తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు ఆయనపై కేసు నమోదు చేశారు. మిగిలిన సరకులను మరుపల్లికి చెందిన రెండో డీలరు సన్యాసినాయుడుకు అప్పగించారు.

స్వచ్ఛభారత్ మన లక్ష్యం కావాలి



పాఠశాలలో పరిశుభ్రత పనులు చేస్తున్న విద్యార్థులు

గంట్యాడ, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్ మన లక్ష్యం కావాలని, ప్రతిఒక్కరూ శక్తిమేర కృషి చేయాలని ఎస్ఐ పి.నారాయణరావు పిలుపునిచ్చారు. బుధవారం తన దత్తత పాఠశాల అయిన స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణను విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి బాగుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే మంచి వాతావరణం వస్తుందని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం ఆవిర్భవిస్తుందన్నారు. పాఠశాల చదువుల దేవాలయమని, మరింత పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధానోపాధ్యాయుడు బీఏ జగన్నాథం మాట్లాడుతూ స్వచ్ఛ పాఠశాల సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లోగీశ(గజపతినగరం), న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో విద్యార్థులకు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా బుధవారం లోగీశ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు శ్రమదానం చేశారు. పాఠశాల పరిసరాలను బాగు చేశారు. పరిశుభ్రతకు చర్యలు తీసుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు తిరుపతిరావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పూలే మహిళా లోకానికి మార్గదర్శి

బొండపల్లి, న్యూస్‌టుడే: సావిత్రీబాయి పూలే మహిళా లోకానికి మార్గదర్శి అని కస్తూర్బా గాంధీ పాఠశాల ఇన్‌ఛార్జి ప్రత్యేకాధికారిణి ఎ.శారద అన్నారు. బుధవారం ఆ పాఠశాలలో సావిత్రీబాయి జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూలే కుల వ్యవస్థ నిర్మూలనకు, సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దత్తి(దత్తిరాజేరు), న్యూస్‌టుడే: మండలంలోని దత్తి ఉన్నత పాఠశాలలో గురువారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే చిత్రపటానికి ఆ పాఠశాల ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయులు ఎం.ఎ.గుప్తా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దేవుపల్లిలో పూలే జయంతి వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

కురుపాం

అగ్నిప్రమాద బాధితులకు వితరణ

కురుపాం, న్యూస్‌టుడే: మండలంలోని గుజ్జువాయి పంచాయతీ బారామణిగూడలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు కురుపాం సరస్వతి విజ్ఞానికేతన్ 100 కిలోల బియ్యం, రూ.వెయ్యి నగదు అందజేసింది. బుధవారం ఆ పాఠశాల యాజమాని శ్రీనివాసరావు బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల తరఫున బియ్యం, నగదు అందిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన

కురుపాం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఆరోగ్యం పెంచుకునేందుకు అవగాహన కలిగి ఉండాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.ఆదినారాయణ అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యంపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై మరింత దృష్టిసారించాలన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రణాళికలే.. పనులేవి?



దంగభద్ర వద్ద 1ఆర్ కాలువ దుస్థితి

కొమరాడ, న్యూస్‌టుడే: జంఝావతిపై ఆస్ట్రియా సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన రబ్బరు డ్యాం నుంచి 24 వేల ఎకరాలకు సాగునీరు అందేవిధంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. కాని కాలువల నిర్వహణలో లోపాల వల్ల కేవలం 7 ఎకరాలకే నీరందించే పరిస్థితి కనిపిస్తోంది. ఈ కాలువలు సక్రమంగా ఉంటే కొమరాడ, పార్వతీపురం, మక్కువ, సీతానగరం, గరుగుబిల్లి మండలాలకు సాగునీరు సక్రమంగా అందుతుంది. ప్రస్తుతం వీటి నిర్వహణకు రూ.33 కోట్లు విడుదల చేశారు. పన్నులు మినహా రూ.28 కోట్లతో పనులు చేపట్టాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం గరుగుబిల్లి, సీతానగరం మండలాల వద్ద పనులను ప్రారంభించారు. ఇదిలా ఉంటే ఎగువ కాలువకు సంబంధించి 27 కిలోమీటర్ల దూరం మక్కువ మండలం లోవరఖండి వరకు చేరుతుంది. దిగువ కాలువ సీతానగరం మండలం వరకు వస్తుంది. రెండు కాలువల్లో పిల్ల కాలువలు, మదుములకు సంబంధించి 606 పనులు చేపట్టాలి. గతంలో 23 పనులు పూర్తిచేశారు. ఇంకా 213 చోట్ల ప్రారంభించి వదిలేశారు. 322 చోట్ల కొత్తగా గుర్తించాలి. 48 కొత్త పనులు చేపట్టాల్సి ఉంది. 2018 నవంబరు వరకు గడువు ఉంది. ఈ లోగా ఈ పనులు చేపట్టాలి. దీంతో ఈ ఏడాది ఖరీఫ్‌కు నీరందించే పరిస్థితి కనిపించడం లేదు.

రాళ్లు కాదు.. పూడిక తీయండి

రబ్బరు డ్యాం నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా ఎగువ కాలువ(1ఆర్ ఛానల్) నుంచి మక్కువ మండలానికి కాలువ తవ్వకాలు జరిపారు. 2ఎల్ నుంచి 4ఎల్ మధ్యలో దంగభద్ర వద్ద పెద్దపెద్ద రాళ్లు, పూడిక పెరిగింది. 2015లో ఇక్కడ పూడిక తీయడానికి రూ.6 కోట్లు అవసరమని జంఝావతి ఇంజినీరింగ్‌శాఖ ప్రతిపాదనలు పంపించింది. అది వెనక్కి వచ్చింది. దీంతో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయి. ఇప్పుడు కూడా రాళ్లను తొలగించే కన్నా పూడికను తీయాలని ఉన్నతాధికారులు సిబ్బందికి సూచించారు. అలాగైతే నీరు ఎగువకి వెళ్లే పరిస్థితులు తక్కువగా ఉండవచ్చని విక్రాంపురం, సివిని, కృష్ణపల్లి రైతులు భావిస్తున్నారు. రాళ్లను తొలగించి పూర్తిస్థాయిలో పూడికలను తొలగిస్తే 27 కిలోమీటర్ల వరకు సాగునీరు చేరుతుందని రైతులు చెబుతున్నారు.



విక్రాంపురం దిగువ కాలువ వద్ద పనిచేయని షట్టర్లు

ప్రతిపాదనలు పంపించాం

కాలువల్లో పూడికతీత పనులను చేపట్టే విధంగా అన్నిచర్యలు తీసుకుంటున్నాం. గతంలో పూడికతీత పనులకు ప్రతిపాదించిన దస్త్రాలు వెనక్కి వచ్చాయి. వాటిని సవరించి మళ్లీ పంపిస్తున్నాం. దంగభద్ర వద్ద రాళ్లు తొలగించకుండా పూడికను తొలగించే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రస్తుతం కేటాయించిన నిధులతో గుత్తేదారులు పనులు చేపడుతున్నారు. ఖరీఫ్‌లో కొంతవరకు సాగు నీరందించే విధంగా కాలువ నిర్వహణ పనులను వేగవంతం చేస్తున్నాం.

- భాస్కరరావు, ఈఈ

సాంకేతిక విద్య అవసరం

కురుపాం, న్యూస్‌టుడే: సాంకేతిక విద్యపై విద్యార్థులు దృష్టిసారించాలని జడ్పీటీసీ సభ్యురాలు శెట్టి పద్మావతి అన్నారు. బుధవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థులకు వృత్తివిద్యా కోర్సులు ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ కంప్యూటర్ విద్యపై ప్రతిఒక్కరు అవగాహన పెంచుకొని ఉద్యోగావకాశాలను మెరుగుపరుచుకోవాలన్నారు. ప్రిన్సిపల్ డీవీఎస్ అరుణ మాట్లాడుతూ పాఠశాలకు 42 ల్యాప్‌టాప్‌లను ప్రభుత్వం అందజేసిందన్నారు. విద్యార్థులకు వృత్తివిద్యా కోర్సులను నేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



వృత్తివిద్యా కోర్సును ప్రారంభిస్తున్న పద్మావతి

చురుగ్గా విద్యుత్తు ఉపకేంద్రం పనులు

కుదమ(జియ్యమ్మవలస), న్యూస్‌టుడే: మండలంలోని కుదమలో నూతన విద్యుత్తు ఉపకేంద్రం పనులు శరవేగంతో జరుగుతున్నాయి. ఇప్పటికే భవనం, స్తంభాలు అమర్చడం, చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టారు. ఎంత త్వరగా పనులు పూర్తయితే అంతే త్వరగా ప్రారంభించనున్నామని జడ్పీటీసీ సభ్యురాలు దొంకాడ మంగమ్మ తెలిపారు.

వణికిస్తున్న చలి

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: చలిగాలులు విజృంభిస్తుండటంతో పగటి ఉష్ణోగ్రతలు పూర్తిగా పడిపోతున్నాయి. మండలంలోని గత కొద్దిరోజులుగా చలి విపరీతంగా వేస్తుంది. రాత్రి సమయాల్లో ప్రజలు బయటకు రావడానికి భయపడుతున్నారు. తెల్లవారుజామున మంచు కురవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. చలికాలంలో జాగ్రత్తలపై వైద్యులు పలు సూచనలు అందిస్తున్నారు.

అర్హులకే సంక్షేమ పథకాలు

నాగూరు, చిలకాం(గరుగుబిల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: తెదేపా హయాంలో అర్హులకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని మాజీ ఎమ్మెల్యే వీటీ జనార్దన థాట్రాజు అన్నారు. బుధవారం నాగూరులో సర్పంచి అక్కేన మధుసూదనరావు అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా, జలసిరి, చంద్రన్న బీమా, రైతులకు రుణమాఫీ, చంద్రన్న బాట వంటి పథకాలు ప్రవేశపెట్టి సక్రమంగా అందేలా కృషి చేస్తున్నారన్నారు. ప్రతిఒక్కరు ప్రభుత్వ పథకాలు అర్థం చేసుకొని అవగాహన పెంచుకోవాలన్నారు. ఎంపీపీ ఉషాసరస్వతి, ఉప ఎంపీపీ ధనుంజయరావు, జడ్పీటీసీ సభ్యురాలు జగదీశ్వరి, ఎంపీడీవో పార్వతి, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే థాట్రాజు

క్రీడలతో ఆరోగ్యం

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండో రోజు జన్మభూమి కార్యక్రమం సందర్భంగా ఆరోగ్యం-ఆనందంలో భాగంగా క్రీడా పోటీలు జరిగాయి. బుధవారం గరుగుబిల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, చదరంగం, క్యారమ్స్ వంటి ఆటలను నిర్వహించారు. కబడ్డీలో సీనియర్, జూనియర్ విభాగాల్లో గరుగుబిల్లి ఉన్నత పాఠశాల, ఖోఖోలో హిక్కింవలస విద్యార్థులు విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆరోగ్యం మానసిక వికాసంపై జీవశాస్త్ర ఉపాధ్యాయులు మరడాన గణపతినాయుడు, ఆర్‌యూవీకే మహంత్ విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయులు జయప్రకాష్ పాల్గొన్నారు.



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు


రేపు క్రికెట్ పోటీలు

గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: రావివలస మండల ప్రజాపరిషత్తు ప్రాథమిక పాఠశాల వందేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ నెల 5 నుంచి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు గురువారం లోగా 8886235143, 7013090195 చరవాణి నెంబర్లలో సంప్రదించాలన్నారు.

రహదారి నాణ్యత పరిశీలన

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: ప్రధాన రహదారి నుంచి పెదఖర్జ వరకు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 2.8 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న రహదారి నాణ్యతను డీఈ సంజీవరావు బుధవారం పరిశీలించారు. పలు ప్రాంతాల్లోని రహదారి మధ్యలో గోతులు తవ్వి రాళ్లు, మట్టి, ఇసుక సేకరించారు. తనిఖీల నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. జేఈ రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్రదర్శన కాదు.. పడిగాపులు



తూనిక యంత్రాలకు ఛార్జింగు పెట్టేందుకు పడుతున్న ఇబ్బందులు



వేలిముద్రలు వేసేందుకు ఇబ్బందులు పడుతున్న మూడు డిపోల సిబ్బంది, నిరీక్షిస్తున్న గిరిజనులు

ఇక్కడ ఏదో ప్రదర్శన జరుగుతుందనుకుంటే పొరపాటు పడినట్లే.. ప్రతినెలా నిత్యావసర సరకులకు గిరిజనులు పడుతున్న పాట్లు ఇవి. గుమ్మలక్ష్మీపురం మండలం కేదారిపురం, రెల్ల, కె.శివడ గ్రామాల్లో జీసీసీ డిపోల్లో ఈ-పాస్ విధానం ద్వారా నిత్యావసర సరకులు అందిస్తున్నారు. సాంకేతిక సమస్య కారణంగా ఆయా డిపోల్లో వేలిముద్రలు పడటం లేదు. చేసేది లేక మూడు డిపోల పరిధిలోని సుమారు 26 గ్రామాలకు చెందిన గిరిజనులు దుమ్మంగి సమీపంలోని సెల్‌టవర్ దగ్గరకు కొండలపై నుంచి కాలినడకన వచ్చి ముద్రలు వేస్తున్నారు. అక్కడ కూడా సిగ్నల్ సక్రమంగా పనిచేయకపోవడంతో ఇదిగో ఇలా నిరీక్షించాల్సి వస్తుంది. తూనిక యంత్రాలకు విద్యుత్తు ఛార్జింగు పెట్టేందుకు ప్రధాన వీధులనుంచే వైర్లు అమర్చేందుకు ఇబ్బందులు తప్పటంలేదు.

- న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

అడ్డాపుశిలకు అదనంగా దోమతెరలు

పీవో ఆదేశాలతో పంపిస్తున్నాం: డీఎంవో

పార్వతీపురం, న్యూస్‌టుడే: పార్వతీపురం మండలం అడ్డాపుశిల పంచాయతీలో 300 కుటుంబాలకు దోమతెరలు పంపిణీచేయలేదని సర్పంచి బంటు దాసు ఐటీడీఏ పీవో లక్ష్మీశకు మంగళవారం నాటి జన్మభూమి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈఫిర్యాదుకు స్పందించిన పీవో జిల్లా మలేరియా నివారణాధికారి ఎం.ఎం.వి.రవికుమార్ రెడ్డిని పిలిపించి దోమతెరల పంపిణీకి సంబంధించి వివరణ కోరారు. వెంటనే ఈగ్రామానికి అవసరమైన దోమతెరలను కేటాయించి పంపిణీ చేయాల్సిందిగా ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు డీఎంవో రవికుమార్‌రెడ్డి చెప్పారు.

లెక్క తప్పిందెక్కడ

అడ్డాపుశిల పంచాయతీ పరిధిలో నిర్వాసిత గ్రామాలైన కోటవానివలస, బంటువానివలస చేరాయి. ముంపుగ్రామాలైన ఇవి గరుగుబిల్లి మండలం రావివలస ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో ఉండేవి. ఇవి అడ్డాపుశిల పంచాయతీ పరిధిలోనికి వచ్చినప్పటికీ కొన్ని ప్రభుత్వ సేవలు మాత్రం పూర్వ మండలమైన గరుగుబిల్లి నుంచే అందుతున్నాయి. వైద్యసేవలు విషయంలో రావివలస పరిధిలోకే వస్తుంది. దోమతెరల పంపిణీ లెక్కల్లో అడ్డాపుశిల జనాభాలో వీరు చేరలేదు. నిర్వాసితకాలనీ వాసులకు దోమతెరలు అందలేదు. ఈవిషయాన్ని సర్పంచి బంటు దాసు పీవోకు ఫిర్యాదు చేశారు.

కురుపాం

నేటి జన్మభూమి వివరాలు

కొమరాడ, న్యూస్‌టుడే: ఐదోవిడత జన్మభూమి కార్యక్రమం గురువారం ఎంపీడీవో ఆధ్వర్యంలో గుణదతీలేసు, కెమిశిల, తహసీల్దారు బృందం మాదలింగి, వన్నాంలో గ్రామ సభలను నిర్వహిస్తారు.

గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఉద్దవోలు, గిజబ, మరుపెంట, కొత్తూరులలో గురువారం జన్మభూమి మా ఊరు గ్రామసభలు జరుగుతాయని మండల ప్రత్యేకాధికారి పాండురంగ తెలిపారు.

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మండలంలోని గురువారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో బృందం ఉదయం కుందరతిరువాడ, మధ్యాహ్నం ఇటిక గ్రామ పంచాయతీల్లో, తహసీల్దారు బృందం ఉదయం గెడ్డతిరువాడ, మధ్యాహ్నం నుంచి అంకవరంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎస్.డి.శ్యామ్‌సుందర్ తెలిపారు.

ముగ్గుల పోటీలు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థినులకు బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని పలు రకాల ముగ్గులను వేసి రంగులతో ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

'జన్మభూమి' సభలో నేతల పిలుపు



కుమ్మరిగుంటలో మాట్లాడుతున్న తెదేపా మండల కన్వీనరు సుదర్శనరావు

కొమరాడ, న్యూస్‌టుడే: అధికారులు ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తే ప్రభుత్వ పథకాలు సద్వినియోగం అవుతాయని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనరు గులిపల్లి సుదర్శనరావు అన్నారు. బుధవారం కుమ్మరిగుంట పంచాయతీలో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో ప్రజలకు పథకాలు చేరేలా ప్రభుత్వం అన్నిచర్యలు చేపట్టిందన్నారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మూడు పంచాయతీల సర్పంచులు సంధ్యారాణి, పోలీసు, మురళి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు మధు, కొమరాడ సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ పాల్గొన్నారు.

ఒబ్బంగి(కురుపాం), న్యూస్‌టుడే: ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు అన్నారు. బుధవారం ఒబ్బంగిలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు. ఉపాధి కూలీల వలసలు నివారణకు పని దినాలను పెంచాలని, నిరుద్యోగ భృతి కల్పించాలని మాజీ ఎంపీటీసీ సభ్యుడు అడ్డమేశ్వరరావు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఉపాధిహామీ వేతనాలు స్థానిక పోస్టుమాస్టరు పూర్తిగా చెల్లించడంలేదని కూలీలు ఆరోపించారు. కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ పత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్సీ అందజేశారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. సర్పంచి పద్మజ, ఏఎంసీ ఛైర్మన్ కోలా రంజిత్‌కుమార్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు అందవరపు కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ జీవీ రమణమూర్తి, ప్రత్యేకాధికారి రమణమూర్తి, ఎంపీడీవో పైడితల్లి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: ఏజెన్సీలో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని, హామీలు ఇచ్చి వెనుదిరుగుతున్న సమావేశాలెందుకని అధికారులను గిరిజనులు ప్రశ్నిస్తున్నారు. బుధవారం ఎంపీడీవో ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో వంగర, కేదారిపురం, తహసీల్దారు వెంకటరమణ ఆధ్వర్యంలో దుమ్మంగి, రెల్ల పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. దుమ్మంగిలో కార్యక్రమం ప్రారంభంలోనే యువత అధికారులను అడ్డుకున్నారు. సమస్యలు పరిష్కరించని సమావేశాలెందుకని ఫ్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. ప్రధానంగా రహదారులు, తాగు, సాగునీటి సమస్యలు వెంటాడుతున్నప్పటికీ పట్టించుకోకపోవడమేమిటని ప్రశ్నించారు. సరైన హామీ ఇచ్చిన తరువాతే సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఐటీడీఏ ఇంజినీరింగు అధికారులు హాజరుకాకపోవడంతో సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లనున్నట్లు తహసీల్దారు చెప్పడంతో సమావేశం కొనసాగించారు. వంగరలో బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చొద్దంటూ గిరిజనులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు భాస్కరరావు, సర్పంచులు కుసుమమ్మ, తేజావతి, ఎరకయ్య, ఎంఈవో శంకరరావు, సీడీపీవో విజయలక్ష్మి, ఏడీఏ శంకరరావు, ఈవోఆర్డీ జగదీశ్వరరావు పాల్గొన్నారు.



దుమ్మంగిలో అధికారులను నిలదీస్తున్న యువత, గిరిజనులు

సుంకి, సంతోషపురం(గరుగుబిల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రజల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి నిర్వహిస్తున్నారని తెదేపా మండల అధ్యక్షుడు, ఉప ఎంపీపీ ద్వారపురెడ్డి ధనుంజయరావు అన్నారు. బుధవారం తహసీల్దారు రాధాకృష్ణ ఆధ్వర్యంలో సుంకి, సంతోషపురంలో జరిగిన గ్రామసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ పథకాలపై వివరించారు. అనంతరం చంద్రన్న కానుకలు అందజేశారు. సర్పంచి కరణం సునీత, గ్రామ పెద్దలు రవీంద్ర, గౌరునాయుడు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



సుంకిలో చంద్రన్న కానుకలు అందిస్తున్న ఉప ఎంపీపీ ధనుంజయరావు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: ప్రజాసమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకోవడానికే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ, మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు అన్నారు. జన్మభూమి కార్యక్రమం చినమేరంగి, పెదమేరంగి, కుదమ, తురకనాయుడువలస గ్రామాల్లో నిర్వహించారు. తాళ్లడుమ్మలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ థాట్రాజు, చినమేరంగి సర్పంచి శత్రుచర్ల పరీక్షిత్‌రాజు పాల్గొన్నారు.



తాళ్లడుమ్మలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ విజయరామరాజు, చిత్రంలో థాట్రాజు

కుదమలో... మండలంలోని కుదమలో గత జన్మభూమి కార్యక్రమం నుంచీ చెబుతున్న విద్యుత్తు సమస్యను నేటికీ పరిష్కరించకపోవడంతో గ్రామస్థులు ఆగ్రహించి ఆ శాఖాధికారులను అడ్డుకున్నారు. గతంలో తమ గ్రామంలో ఏబీస్విచ్, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరినా కనీసం పట్టించుకోవడం లేదని ఆగ్రహించి వారిని మాట్లాడకుండా నిలువరించారు.

తురకనాయుడువలసలో... మండలంలోని తురకనాయుడువలసలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా జరిగిన గ్రామసభలో తెదేపా, భాజపా మధ్య గృహాల మంజూరు విషయమై తోపులాటలు జరిగాయి. మండల ప్రత్యేకాధికారి సాల్మన్‌రాజు, తహసీల్దారు కేవీఎస్ భాస్కరరావు, ఎంపీడీవో ఎస్.డి.శ్యామ్‌సుందర్, ఏఎంసీ మాజీ అధ్యక్షులు డొంకాడ రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు దత్తి లక్ష్మణరావు, సర్పంచులు, పలు శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

తోటపల్లి దేవస్థానంలో నేటి పూజలు

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ప్రధాన ఆలయంలో ఉదయం 4.30 గంటలకు కవాట ఉద్ఘాటన, ఆరాధన, 6 గంటలకు శాత్తుమోరై, మంగళాశాసనం, బాలభోగం, 6.15 గంటలకు సర్వదర్శనం, నిత్యపూజలు, నిత్యకల్యాణం, మధ్యాహ్నం 12 గంటలకు మహారాజభోగం, 12.30 గంటలకు తలుపులు మూయుట, 3 గంటలకు తలుపులు తీయుట, సర్వదర్శనం, 6 గంటలకు ఆరాధన, 7.30 గంటలకు కవాట బంధనం నిర్వహిస్తారు.

విజేతలు వీరే..

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: జన్మభూమి, స్వచ్ఛభారత్‌పై నిర్వహించిన పోటీల్లో చినమేరంగి జడ్పీ పాఠశాల నుంచి పలువురు విద్యార్థులు బహుమతులు గెల్చుకున్నారని ప్రధానోపాధ్యాయులు జగన్మోహనరావు తెలిపారు. ముగ్గుల పోటీలో ఆర్.సౌమ్య, ప్రీతి, పి.సాయిలక్ష్మి, వ్యాసరచనలో పాండ్రంకి ప్రవల్లిక, జి.యమున, ఉపన్యాస పోటీలో మజ్జి శ్రావ్య, చింతాడ భాగ్యలక్ష్మి, వినోద పోటీల్లో కార్తీక్, సాయి గెలుపొందినట్లు ఆయన తెలిపారు.

విద్యుత్తు బిల్లుల స్వీకరణ

గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జియ్యమ్మవలస మండలం శిఖబడి, గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర, ఉద్దవోలు, బురదవెంకటాపురం, కొమరాడ మండలం కూనేరు, రామభద్రపురంలలో గురువారం విద్యుత్తు బిల్లుల స్వీకరణకు తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆ శాఖ సహాయ అకౌంటెంట్ బి.సీతబాబు తెలిపారు.

స్వచ్ఛతను అందరూ పాటించాలి



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న పీవో లక్ష్మీశ

చినమేరంగి(జియ్యమ్మవలస), న్యూస్‌టుడే: స్వచ్ఛతను అందరూ పాటించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి జి.లక్ష్మీశ అన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని చినమేరంగి జడ్పీ పాఠశాలలో ప్రత్యేకంగా పలు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పీవో మాట్లాడారు. విద్యార్థులు చిన్నతనం నుంచే బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషిచేయాలని, గ్రామాల్లో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలన్నారు. అనంతరం వక్తృత్వం, చిత్రలేఖనం, ముగ్గులు, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే జనార్దన్ థాట్రాజు, తహసీల్దారు కేవీఎస్ భాస్కరరావు, ఎంపీడీవో శ్యామ్‌సుందర్, ప్రధానోపాధ్యాయులు జగన్మోహనరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జన్మభూమిపై కళాజాత

కొమరాడ, న్యూస్‌టుడే: ఐదో విడత జన్మభూమిలో ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజలకు అవగాహన కల్పించడానికి బుర్రకథ దళం ముందుకొచ్చింది. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేసిన పలు రకాల పథకాలను దుగ్గిలో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో బుర్రకథ ద్వారా కళాకారులు వినిపించి అవగాహన కల్పించారు.



దుగ్గిలో బుర్రకథ సభ్యుల పాటలు

ఉత్సాహంగా క్రీడా పోటీలు

కొత్తగూడ, తాడికొండ(గుమ్మలక్ష్మీపురం), న్యూస్‌టుడే: పార్వతీపురం ఆర్డీవో సుదర్శనదొర సూచన మేరకు బుధవారం మండలంలోని కొత్తగూడ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఆవరణలో క్రీడా పోటీలు నిర్వహించారు. పలు గ్రామాలకు చెందిన యువత వచ్చి వాలీబాల్, కబడ్డీ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. నిర్వాహకులు నాగభూషణరావు, వ్యాయామ ఉపాధ్యాయులు వైకుంఠరావు, చంద్రమోహన్, మాధవరావు పాల్గొన్నారు.



హోరాహోరీగా తలపడుతున్న క్రీడాకారులు

విద్యార్థి ప్రతిభ

మండలంలోని తాడికొండ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న ఎ.ప్రసాద్ జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచాడు. ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన అండర్-14 విభాగం రాష్ట్రస్థాయి పోటీల్లో హైజంప్‌లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్న ప్రసాద్ మహారాష్ట్రలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని సత్తాచాటాడు. ఇతనికి శిక్షకుడు మాధవరావు, సంరక్షకుడు సూర్యప్రకాష్, సర్పంచి కుసుమమ్మ అభినందనలు తెలిపారు.

రామతీర్థంలో పూజలు

రామతీర్థం(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: ఉదయం 5.00 గంటలకు సుప్రభాత సేవ, 6.30 నుంచి 7.00 బాలభోగం, 7.00 నుంచి 11.30 సుందరకాండ హవనం, సర్వదర్శనాలు, నిత్యకల్యాణం, 11.30 నుంచి 12.15 మహానివేదన, రాజభోగం, మధ్యాహ్నం 12.15 నుంచి రాత్రి 7.00 గంటల వరకు సర్వదర్శనాలు, రాత్రి 7.00 గంటల నుంచి 8.00 గంటల వరకు బాలభోగం, 8.00 తర్వాత స్వామివారికి పవళింపు సేవ.

నెల్లిమర్ల

కూరగాయల ధరలు

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: పూసపాటిరేగ మార్కెట్‌లో బుధవారం కూరగాయల ధరలిలా ఉన్నాయి. (కిలో రూ.ల్లో): వంగ 25, టమోట 28, పొడవు చిక్కుడు 22, పొట్టిచిక్కుడు 25, దొండ 22, బీర 25, ముల్లంగి 30, క్యాబేజి 15, కాకర 40, క్యారెట్ 62, ఉల్లి 35, బంగాళాదుంపలు 14, పచ్చిమిర్చి 70, బెండ 30, క్యాప్సికం 32.



జొన్నాడ గ్రామసభలో చంద్రన్న సంక్రాంతి కానుకను లబ్ధిదారునికి అందజేస్తున్న ఎమ్మెల్యే పతివాడ తదితరులు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఎమ్మెల్యే పతివాడ

జొన్నాడ/ఆకులపేట(డెంకాడ), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఆదిశగా పనిచేస్తుందని ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు అన్నారు. అయిదో విడత ‘ జన్మభూమి-మాఊరు’ కార్యక్రమంలో భాగంగా బుధవారం జొన్నాడ, ఆకులపేట, డి.తాళ్లవలస,బొడ్డవలసల్లో గ్రామసభలు నిర్వహించారు. జొన్నాడ గ్రామసభలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పతివాడ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతీఒక్కరికీ పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నారని చెప్పారు. ఎంపీపీ కంది చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు పతివాడ అప్పలనారాయణ, ఏఎంసీ ఛైర్మన్ కర్రోతు సత్యనారాయణ, ఎంపీడీవో నిర్మలాదేవి, తహసీల్దారు పి.రామకృష్ణ, ఉప తహసీల్దారు సుభాష్, వ్యవసాయాధికారి హరికృష్ణ, జొన్నాడ, బొడ్డవలస సర్పంచులు కోరాడ రమాదేవి, మోపాడ లక్ష్మి, నాయకులు పతివాడ అప్పలనాయుడు , కోరాడ రమేష్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాగు, సాగునీటికి అధిక ప్రాధాన్యం

తొత్తడాం(పూసపాటిరేగ), న్యూస్‌టుడే: రాష్ట్రంలో తాగు, సాగునీటి వనరులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు అన్నారు. మండలంలోని తొత్తడాం గ్రామంలో బుధవారం రూ.20లక్షల వ్యయంతో నిర్మించనున్న రక్షితమంచినీటి పథకానికి భూమి పూజ ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లెలకు తాగునీటి సదుపాయంతో పాటు మెట్ట, పల్లపు భూములకు సాగునీరు అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఇప్పటికే తోటపల్లి కాలువ ద్వారా శివారు గ్రామాలకు సైతం సాగునీరు అందిస్తోందన్నారు. రామతీర్థసాగర్ జలాశయం ద్వారా కూడా ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహంతి చిన్నంనాయుడు, ఎంపీడీవో నారాయణరావు, తెదేపా నాయకులు వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యురాలు కొత్తకోట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి తెదేపా ప్రభుత్వానికే సాధ్యం

వెంపడాం(పూసపాటిరేగ), న్యూస్‌టుడే: గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు తెదేపా ప్రభుత్వానికే సాధ్యమని ఎంపీపీ చిన్నంనాయుడు అన్నారు. మండలంలోని గుంపాం, వెంపడాం, పేరాపురం, పతివాడ పంచాయతీల్లో బుధవారం జన్మభూమి.. మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా గ్రామసభలకు హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. అనంతరం లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను ఆయన చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ప్రసాదరావు, ఎంపీడీవో నారాయణరావు, సీహెచ్‌సీ ఛైర్మన్ తమ్మినాయుడు, సర్పంచులు పిన్నింటి శ్రీనివాసరావు, ఉమ, పైడిరాము, ఎంపీటీసీ సభ్యులు కొత్తకోట లక్ష్మి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సతివాడ, టెక్కలి(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసోందని ఎంపీపీ, జన్మభూమి కమిటీ అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, మండల ప్రత్యేకాధికారి కె. జీవన్‌బాబు అన్నారు. బుధవారం సతివాడ, టెక్కలి, అలుగోలు, చంద్రంపేట గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభల్లో వారు మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను సక్రమంగా వినియోగించాలని కోరారు. పేదలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాయితీ రుణాలను, పక్కా గృహాలను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. వృద్ధులకు, వితంతువులకు సామాజిక భరోసా పింఛన్లు అందజేస్తోందన్నారు. ఆయా గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అర్హులైన వారికి రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.రాజ్‌కుమార్, తహసీల్దార్ కె.చిన్నారావు, జన్మభూమి కమిటీ సభ్యులు సువ్వాడ రవిశేఖర్, గేదెల రాజారావు, ఆల్తి కాంతమ్మ, బలరామూర్తి, కర్రోతు రాజినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నగర పంచాయతీలో ఉన్న అర్హులైన పేదలందరికీ పక్కా గృహాలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని కమిషనర్ టి. జయరాం అన్నారు. బుధవారం నగర పంచాయతీ పరిధిలోని థామస్‌పేట ప్రాంతంలో జన్మభూమి వార్డుసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహకల్ప పథకం కింద అర్హులైనవారికి జీ+ 3 ద్వారా 2,252 గృహాలు మంజూరు చేస్తామనిచెప్పారు. లబ్ధిదారులంతా గృహనిర్మాణాల కోసం ఒప్పంద పత్రాలను అందజేయాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు లెంక అప్పలనాయుడు, బైరెడ్డి నాగేశ్వరరావు, చిక్కాల సాంబశివరావు, అవనాపు సత్యనారాయణ, నల్లి చంద్రశేఖర్, కింతాడ కళావతి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వెంపడాంలో సంక్షేమ పథకాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ చిన్నంనాయుడు



సతివాడలో గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న ఎంపీపీ వనజాక్షి తదితరులు



తొత్తడాంలో రక్షిత మంచినీటి పథకానికి ప్రారంభోత్సవం చేస్తున్న ఎమ్మెల్యే పతివాడ



థామస్‌పేట వద్ద వార్డుసభలో లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు అందజేస్తున్న కమిషనర్ జయరాం తదితరులు

గ్రామసభ రసాభాస

గుంపాం(పూసపాటిరేగ), న్యూస్‌టుడే: మండలంలోని గుంపాం పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన జన్మభూమి గ్రామసభ రసాభాసగా మారింది. ముఖ్యమంత్రి సందేశం వినిపించిన తర్వాత అధికారులు ప్రగతి నివేదికలు చదువుతుండగా వైకాపా వర్గీయులు గుంపుగా వచ్చి సభ జరుగకుండా అడ్డుకున్నారు. గ్రామ సర్పంచి ఆదిలక్ష్మిని ప్రొటోకాల్ ప్రకారం ఆహ్వానం అందలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ పథకాలన్నీ తెదేపా మద్దతుదారులకే వస్తున్నాయని, వైకాపా వర్గీయులను పక్కనపెట్టడంలో పక్షపాతమేమిటంటూ ఆందోళనకు దిగారు. ఎంపీపీ చిన్నంనాయుడు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వైకాపా వర్గీయులు వేదిక మీదకు చేరుకున్నారు. అర్హులైన వృద్ధులు పింఛన్లు రాలేదని, గృహాల మంజూరులోనూ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారంటూ నిరసన తెలిపారు. ఒకానొక దశలో అక్కడ ఏమి జరుగుతుందో తెలియన పరిస్థితి ఏర్పడింది. దీంతో కానిస్టేబుల్ వచ్చి వేదక వద్ద గొడవ చేస్తున్న వారిని బయటకు పంపించేందుకు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. దాదాపు 20నిమిషాల పాటు గందరగోళం సాగింది. అతర్వాత పరిస్థితి సద్దుమణగడంతో ఎంపీపీ చిన్నంనాయుడు గ్రామసభను కొనసాగించారు. అనంతరం లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను పంపిణీ చేశారు.



గ్రామ సభ జరుగకుండా ఎంపీపీని అడ్డుకుంటున్న వైకాపా వర్గీయులు

సమస్యల పరిష్కారానికే జన్మభూమి..

రాజాపులోవ(భోగాపురం, న్యూస్‌టుడే): గ్రామస్థాయిలో నెలకొన్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడానికే జన్మభూమి.. మా ఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు ఎంపీపీ కర్రోతుబంగార్రాజు అన్నారు. బుధవారం రాజాపులోవ, లింగాలవలస, గూడెపువలస, ఎ.రావివలసల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజాపులోవ సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. గ్రామాల్లో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అర్హులకు అందజేస్తున్నామన్నారు. గ్రామంలో పారిశుధ్య వ్యవస్థ బాగాలేదని, కొన్ని ప్రాంతాల్లో కాలువల్లేక మురుగు రహదారుల మీదకు వచ్చేస్తోందని స్థానికులు ప్రస్తావించారు. అభివృద్ధి చేద్దామని ఉద్దేశ్యంతో ఏ పనిచేస్తే..దానికే అడ్డుతగులుతున్నారంటూ సర్పంచి కిలారి ఆదమ్మ సభలో ప్రశ్నించారు. ఎంపీటీసీ సభ్యురాలి ప్రతినిధి కిలారి రమణ మాట్లాడుతూ ప్రస్తుతం ఇందిరమ్మ గృహాల విషయంలో సర్వే చేపడుతున్నారని, ఇందులో లబ్ధిదారులకు సంబంధించిన వివరాలు స్పష్టంగా లేవని గృహనిర్మాణశాఖ అధికారులు వారి ఇష్టానుసరంగా ప్రవర్తించడం సరికాదన్నారు. అనంతరం ఎంపీపీ బంగార్రాజు జోక్యం చేసుకుని ఎన్ని ఇబ్బందులు వచ్చినా అభివృద్ధిని ఆటంక పరచడం సరికాదని, సమ్మతిగా వెళ్తూ పనిచేసుకోవడం ద్వారా భావి తరాల వారికి ఉపయోగం ఉంటుందని చెప్పారు. మరుగుదొడ్లు లేని వారుంటే వెంటనే నిర్మాణాలను చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కిలారి స్వప్న, ఎంపీడీవో పద్మజ, ఉప తహసీల్దారు సత్యనారాయణ, ఆర్ డబ్ల్యూఎస్ జేఈ సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.



గ్రామ సమస్యలను ఎంపీపీ బంగార్రాజుకు తెలియజేస్తున్న రాజాపులోవ మహిళలు

రైళ్ల రాకపోకల సమాచారం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్ల రైల్వేస్టేషన్ నుంచి ఇటు విశాఖపట్నం, అటు పలాస వైపు వెళ్లే ప్యాసింజరు రైళ్ల రాకపోకల వేళలు ఇలా ఉన్నాయి. పలాస నుంచి విశాఖపట్నం వైపు ఉదయం 07.31 గంటలకు, 11.41 గంటలకు, మధ్యాహ్నం 03.19 గంటలకు, విశాఖపట్నం నుంచి పలాస వైపు ఉదయం 09.32 గంటలకు, మధ్యాహ్నం 01.32 గంటలకు, రాత్రి 08.13 గంటలకు స్టేషన్లో రైళ్లు బయలుదేరుతాయని రైల్వే అధికారులు తెలిపారు.

తెరపై ఈనాడు

నెల్లిమర్ల- సాయిసుభద్ర: ఎంసీఏ... మిడిల్ క్లాస్ అబ్బాయ్, శ్రీనివాస: 2 కంట్రీస్, **పూసపాటిరేగ-** సాయికృష్ణ: 2 కంట్రీస్, **భోగాపురం-** గోపాలకృష్ణ: ఎంసీఏ

ఎమ్మెల్యే డైరీ

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: నెల్లిమర్ల ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు గురువారం నియోజకవర్గంలో జరుగనున్న జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటారు.

నెల్లిమర్ల

6న విద్యార్థులకు వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు

భోగాపురం, న్యూస్‌టుడే: మండలంలోని కవులవాడ అవంతి పాలిటెక్నికల్ కళాశాలలో ఈనెల 6న జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలల విద్యార్థులకు వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు నిర్వహించనున్నట్లు కళాశాల నిర్వాహణాధికారి అశోక్ తెలిపారు. ఈ పోటీలకు భోగాపురం, డెంకాడ, పూసపాటిరేగ మండలాలకు చెందిన విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. ఇప్పటికే అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సమాచారాన్ని అందించామన్నారు. శాస్త్ర సాంకేతిక అభివృద్ధి, పరిశ్రమలు, కాలుష్యం, నీటివనరులు తదితర ప్రధాన అంశాలకు చెందిన నమూనాలను ప్రదర్శిస్తామన్నారు. కళాశాల ఆవరణలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4 వరకు ప్రదర్శనను సందర్శకుల కోసం ఏర్పాటు చేస్తామన్నారు. ఈపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతయ బహుమతులు ప్రకటిస్తామని ఆయన చెప్పారు.

గ్యాస్ సమాచారం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్లలోని గాయిత్రి గ్యాస్ ఏజెన్సీలో ముందురోజు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వినియోగదారులకు మరుసటి రోజు సిలిండర్లు సరఫరా చేస్తున్నారు. గృహ వినియోగ సిలిండర్ ధర రూ. 746, వాణిజ్యపరమైన సిలెండర్ ధర రూ. 1316 మాత్రమే వినియోగదారులు చెల్లించాలని ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు.

అక్షరాలా రూ.6 లక్షలు వృథా!

- పాఠశాల భవనానికి పగుళ్లే అందం..
- నిర్మాణ పనులపై పర్యవేక్షణ లోపం

భోగాపురం మండలంలోని రాజాపులోవ ఆదర్శపాఠశాలలో అదనపు భవనాన్ని పరిశీలిస్తే అవాక్కవ్వాల్సిందే! దీన్ని నిర్మించిన ఏడాది కూడా కాలేదు. అప్పుడే శిథిలావస్థకు చేరుకుంది. భవనంలో పగుళ్లు నాసిరకమైన పనులకు అనవాళ్లుగా నిలుస్తున్నాయి. సర్వశిక్షాభియాన్ నిధులు రూ.6.50లక్షల వెచ్చించి చేపట్టిన భవనం పనుల్లో నాణ్యత పూర్తిగా లోపించింది. గుత్తేదారుని స్వార్థం, అధికారుల పర్యవేక్షణ లోపం ఇక్కడ కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. గదిలోకి వెళ్లేముందు వరండాలో గోడలు పగుళ్లు ఇచ్చాయి. మెట్లు పూర్తిగా పాడై, పెచ్చులూడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు పక్కాకట్టడాలపై దృష్టిసారించి పనుల్లో నాణ్యత పాటించేలా చూడాల్సిన అవసరం ఉంది. ఈ విషయాన్ని సర్వశిక్షాభియాన్ పీడీ లక్ష్మణ్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించి వివరణ కోరగా ఆ పాఠశాలలో అదనపు భవనాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

–న్యూస్‌టుడే, భోగాపురం



రాజాపులోవ ఆదర్శ పాఠశాలలో అదనపు భవనం



భవనంలోకి వెళ్లేందుకు నిర్మించిన ర్యాంపు సగం మేర పోయిన దృశ్యం



శిథిలావస్థకు చేరిన మెట్లు



సతివాడలో మహిళలకు నగదు అందజేస్తున్న ఎయిమ్స్ విద్యాసంస్థల అధినేత ఆనంద్‌కుమార్ తదితరులు

స్వయం ఉపాధితో మహిళల ఆర్థికపట్టు

సతివాడ(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: ప్రస్తుత సమాజంలో మహిళలంతా స్వయం ఉపాధి కల్పనతో ముందుకు సాగి ఆర్థిక స్వావలంబన సాధించాలని ఆనంద్ ఫౌండేషన్ అధినేత కడగల ఆనంద్‌కుమార్ అన్నారు. బుధవారం సతివాడ గ్రామంలో మహిళలకు స్వయం ఉపాధి కోసం ఆనంద్ ఫౌండేషన్ ద్వారా రూ. 1.50 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా దన్నాన గోవిందరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద మహిళలకు అండగా ఉండేందుకు ఆర్థికసాయం అందిస్తున్నామని చెప్పారు. ఈ మొత్తాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారాలు వంటివి అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళా సంఘాలను ఏర్పాటు చేసి ఆర్థికంగా ఆదుకుంటామన్నారు. మహిళలంతా జీవనోపాధి అవకాశాలు మెరుగుపర్చుకుంటే మళ్లీ రాయితీ రుణాలను అందజేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు చందక రమణ, తెదేపా నాయకులు ఆల్తి బలరామూర్తి, కెల్ల సత్యంనాయుడు, చింతపల్లి రమణ, ఆల్తి నల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



సారిపల్లి పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు తదితరులు

కొండవెలగాడ, సారిపల్లి(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: మండలంలోని కొండవెలగాడలోని ఎస్సీకాలనీ ప్రాథమిక పాఠశాల, సారిపల్లిలోని ఉన్నత పాఠశాలల్లో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లిమర్ల ఐఎంఎల్ డిపో ఎస్ఐ పి. చిన్నంనాయుడు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితాన్ని మహిళలంతా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహిళల పట్ల విచక్షణ కొనసాగుతున్న పరిస్థితుల్లో 180 సంవత్సరాల క్రితం వారికోసం పాఠశాలను స్థాపించారని, విద్యాభివృద్ధికి కృషి చేశారని వివరించారు. అనంతరం అంబేడ్కర్, పూలే భావజాలంపై జరుగుతున్న శిక్షణ తరగతుల్లో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సారిపల్లి ఉన్నత పాఠశాలలో జరిగిన జయంత్రి వేడుకల్లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పతివాడ త్రినాధ్, ఆనందమూర్తి, సామాజిక కార్యకర్త బీవీ. రమణ, ఎస్ఎంసీ ఛైర్మన్ బి. వెంకటరాజు, విద్యావికాస్ వేదిక కన్వీనర్ టి. భాస్కరరావు, కోకన్వీనర్ ఎన్. అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

రఘుమండ (డెంకాడ), న్యూస్‌టుడే: భారతదేశంలో ప్రథమ మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) జిల్లాశాఖ ఆధ్వర్యంలో రఘుమండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. అనంతరం సమావేశంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎ. సదాశివరావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయారాలే కాకుండా స్త్రీల విద్యాభ్యాసానికి కృషిచేసిన తొలి ఉద్యమకారిణి అని కొనియాడారు. స్త్రీల విముక్తి కోసం అహరిశ్నలు శ్రమించిన నాయకురాలని, గొప్ప రచయిత్రి, వక్తగా పేరుపొందారని వివరించారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు డి. ఈశ్వరరావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే శూద్రులకు, దళితులకు పాఠశాలలు నడిపిన గొప్ప మానవతావాది అని చెప్పారు. అందరూ సమానంగా బతకాలని నిత్యం తపించిన విప్లవ మూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీహెచ్. నారాయణమూర్తి, ఐ. చినసత్యన్నారాయణ, చంద్రశేఖర్, శర్మ, సూర్యారావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



సత్కరించిన ఉపాధ్యాయినులతో ఏపీటీఎఫ్ నాయకులు



పరిశ్రమ ఆవరణలో కార్మికులకు రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తున్న సీఐ రఘువీర్ విష్ణు

కార్మికులు భద్రత పాటించాలి: సీఐ

నడిపల్లి(పూసపాటిరేగ), న్యూస్‌టుడే: రహదారి నిబంధనలతో పాటు కర్మాగారాల్లో భద్రత పాటించేందుకు కార్మికులు ప్రత్యేక చొరవ తీసుకోవడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని భోగాపురం సీఐ రఘువీర్ విష్ణు అన్నారు. మండలంలోని నడిపల్లి సమీపంలో ఉన్న వేదా బయోఫ్యూయల్ పరిశ్రమ ఆవరణలో బుధవారం కార్మికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ విష్ణు మాట్లాడుతూ కర్మాకారాల్లో పనిచేసే కార్మికులు భద్రత చర్యలును పాటించాలన్నారు. విధులను నిర్వర్తించే సమయంలో రక్షణ కవచాలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. వాహనాలను నడిపేవారు రహదారి నియమాలను పాటించాలన్నారు. ద్విచక్రవాహనాలపై వెళ్లేవారు శిరస్త్రాణాన్ని తప్పనిసరిగా ధరించాలన్నారు. నిద్రలేమి వంటి వాటిని దృష్టిలో ఉంచుకుని ఏకాగ్రతతో వాహనాలను నడిపితే క్షేమంగా ఇంటికి చేరుకుంటారన్నారు. ప్రతి వాహనచోదకుడు లైసెను కలిగి ఉండాలన్నారు. మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కళాధర్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులకు క్రీడా పోటీలు

చోడమ్మఅగ్రహారం(పూసపాటిరేగ), న్యూస్‌టుడే: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని పలు పాఠశాలల్లో క్రీడా పోటీలు జరిగాయి. చోడమ్మఅగ్రహారం పాఠశాలలో రంగోలీ పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగాపాల్గొని రకరకాల ముగ్గులు ఆకర్షణీయంగా మారాయి. చింతపల్లి పాఠశాలలో మ్యూజికల్‌ఛైర్, కబడ్డీ పోటీలను నిర్వహించగా, పసుపాం జడ్పీ పాఠశాలలో తొక్కుడుబిల్ల, క్యారమ్స్ పోటీలు జరిగాయి. గొల్లపేట పాఠశాలలో జరిగిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కనిమెల్ల పాఠశాలలో పలు పోటీలను నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందించారు.



ముగ్గులు తీర్చిదిద్దుతున్న విద్యార్థిని


జన్మభూమి తీరుపై కలెక్టరుకు ఫిర్యాదుచేస్తా: వైకాపా

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: మండలంలో జన్మభూమి.. మా ఊరు కార్యక్రమం ఏకపక్షంగా జరుగుతోందని, వైకాపా ప్రజాప్రతినిధులను పక్కన పెట్టడం బాధాకరమని మండల పార్టీ అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు అన్నారు. అధికారుల తీరుపై వైకాపా ప్రజాప్రతినిధులతో కలిసి బుధవారం ఇక్కడ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొత్తడాం గ్రామంలో రక్షితమంచినీటి పథకాన్ని ప్రారంభించినా ఎంపీడీవో నారాయణరావు ఎటువంటి సమాచారాన్ని ఇవ్వలేదని విమర్శించారు. పభుత్వ పథకాలు కూడా జన్మభూమి కమిటీ పేరుతో వారికి నచ్చినవారికే ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ కార్యక్రమాలు ఏకపక్షంగా జరుగుతున్నందునజన్మభూమి కార్యక్రమాన్ని వైకాపా బహిష్కరిస్తోందన్నారు. జన్మభూమి కార్యక్రమం అమలుతీరుపై మండలానికి చెందిన వైకాపా ప్రజాప్రతినిధులు, నాయకులంతా కలిసి సోమవారం కలెక్టరు వ్యథవిభాగంలో ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంపాం సర్పంచి యడ్ల ఆదిలక్ష్మి, చోడమ్మఅగ్రహారం ఎంపీటీసీ సభ్యుడు సత్యనారాయణరాజు, పూసపాటిరేగ ఉపసర్పంచి రామారావు, పార్టీ నాయకులు జనార్ధన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అప్పలనాయుడు, తదితరులు

మధ్యాహ్న భోజనానికి పాడైన గుడ్లు!



కనిమెల్ల(పూసపాటిరేగ), న్యూస్‌టుడే: మండలంలోని కనిమెల్ల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నభోజన పథకానికి వినియోగించే గుడ్లు కలిగిపోవడంతో ఉపాధ్యాయులు, వంట నిర్వాహకులకు ఇబ్బందికరంగా మారింది. బుధవారం పాఠశాలలో 85మంది విద్యారులకు గుడ్లను ఉపాధ్యాయులు అందించారు. వంటనిర్వాహకులు వాటిని ఉడికించి ఒలిచి చూడగా చాలవరకు కరిగిపోయి ఉన్నాయి. మరో ఏడు గుడ్లు పూర్తిగా పాడయ్యాయి. ఈ విషయాన్ని ఉపాధ్యాయుల దృష్టికి వారు తీసుకువెళ్లగా కరిగిపోయిన గుడ్లను తొలగించడంతో వాటి స్థానంలో మరికొన్ని గుడ్లనుఅందించారు. వాటిని ఉడికించి విద్యార్థులకు ఇవ్వడంతో పరిస్థితి సద్దుమణిగింది. ఈ విషయమై మండల విద్యాధికారి ప్రకాశరావును 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా.. 21రోజులు దాటితే గుడ్డు పాడవుతుందన్నారు. ఎక్కువరోజులు నిల్వ ఉండడం వలన ఈ సమస్య వచ్చి ఉండొచ్చని, వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

పార్వతీపురం

నేటి నుంచి ప్రత్యేక సేవా శిబిరం

బలిజిపేట గ్రామీణం: జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా మండలంలో పదమాయవలస, పి.చాకరాపల్లి గ్రామాలలో 4వ తేదీ నుంచి 10 వరకు ప్రత్యేక సేవా శిబిరాలు నిర్వహిస్తామని బలిజిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి.మురళీధరరావు తెలిపారు. ఎన్ఎస్ఎస్ యూనిట్1, యూనిట్11 శిబిరాల ద్వారా పై రెండు గ్రామాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

రైతు బజారు సమాచారం

పార్వతీపురం రైతు బజారులో బుధవారం సాయంత్రానికి కూరగాయల ధరలు(కిలో రూ.ల్లో) టమోటా-12, వంకాయలు-24, బెండకాయలు-34 దొండకాయలు-26, బీరకాయలు-25, చిక్కుడు కాయలు-30, అల్లం-36, పచ్చిమిర్చి-30, బంగాళదుంపలు-12, ఉల్లి-36, కాకర-25, వెల్లుల్లి-36, క్యారెట్-36, బీట్‌రూట్-34, అరటికాయ-5(ఒక్కటి), బుట్ట-22, ఆనపకాయ-12

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యం



పార్వతీపురంలో రేషన్ కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్సీ, ఛైర్‌పర్సన్

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పేదరికం లేని సమాజ నిర్మాణమే తెదేపా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ డి.జగదీశ్వరరావు అన్నారు. బుధవారం పురపాలక సంఘంలోని 16,17,19వార్డుల్లో జన్మభూమి... మాఊరు కార్యక్రమంలో పుర ఛైర్‌పర్సన్ డి.శ్రీదేవి తదితరులతో కలిసి పాల్గొన్నారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్ల మంజూరు పత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. అన్నిశాఖల అధికారులు పథకాలు, మంజూరులు తదితర విషయాలు సభకు వివరించారు. రాష్ట్ర పరిశీలకులు సాంబశివరావు, కమిషనర్ శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్లు ఎం.సత్యనారాయణ, లక్ష్మీపార్వతి, బార్నాల సీతారాం, చొక్కాపు వెంకటరావు, కందుకూరి వాసు, పట్టణ పార్టీ అధ్యక్షుడు కోలావెంకటరావు, నాయకులు బి.గౌరునాయుడు, పైడిన అప్పారావు, జగన్నాథం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మహిళలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

స్వల్పఘర్షణ: పురపాలక సంఘంలోని 19వార్డులో జన్మభూమి కార్యక్రమం జరుగుతున్న సమయంలో వైకాపా నాయకులు జోగారావు, కె.బాలకృష్ణ, ఎం.రవికుమార్, సూర్యప్రకాష్, బంగార్రాజు, కె.రాఘవకుమార్ సభకు వచ్చారు. గత జన్మభూమిలో ఇచ్చిన విన్నపాలు ఎంతవరకు నెరవేరాయో చెప్పాలని ప్రశ్నించారు. మూకుమ్మడిగా వచ్చి కేకలు వేయవద్దని, పట్టణంలో అన్ని సమస్యలు దశలవారీగా పరిష్కారం అవుతున్నాయని ఛైర్‌పర్సన్ డి.శ్రీదేవి వివరించారు. అధికారులు, నాయకులు చెప్పేమాట వినకుండా అంతా ఒకేసారి మాటలాడటంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ప్రజలకు ఎంతో ప్రయోజన కరమైన సభను కలుషితం చేయవద్దని, ఎవరికైనా సమస్యలు ఉంటే సభ దృష్టిలో పెట్టాలని సూచించారు. సభకు వచ్చిన కాలనీ మహిళలు పలువురు కల్పించుకొని తెదేపా హయాంలో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, కాలనీలో అనేక సమస్యలు పరిష్కారం అయ్యాయని అనడంతో వైకాపా నాయకులు జై జగన్ అంటూ వెనుదిరిగారు. ఈవిషయమై ఎమ్మెల్సీ జగదీష్ తీవ్రంగా స్పందించారు.



తాళ్లబురిడి సదస్సులో మాట్లాడుతున్న జగదీష్

వైకాపా నాయకులకు చిత్తశుద్ధి లేదని, అభివృద్ధికి అడ్డుపడటం వారి నైజమని అన్నారు.

చిలకలపల్లి, పలగర(బలిజిపేట), న్యూస్‌టుడే: గ్రామాల్లో ఎంతో మంది అర్హులైన లబ్ధిదారులు పింఛన్లు, రేషన్ కార్డుల కోసం ప్రతి సారి జన్మభూమి గ్రామసభల్లో దరఖాస్తు చేసుకొంటున్నా ఈ పథకాలు తమకు రావడంలేదని చిలకలపల్లి గ్రామసభలో ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీడీవో కె.ఎస్తేరురాణి ఆధ్వర్యంలో చిలకలపల్లి, బలిజిపేట గ్రామాల్లోను, తహసీల్దారు బీవీ లక్ష్మి ఆధ్వర్యంలో పలగర గ్రామంలో బుధవారం అయిదో విడత 'జన్మభూమి మాఊరు' గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు తమకు ప్రభుత్వ పథకాలు అందడంలేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పలగర గ్రామసభలో వైకాపా నాయకుడు అలజంగి జోగారావు పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందజేయాలని కోరారు. బలిజిపేట గ్రామసభలో ఎంపీపీ పెంకి పార్వతి, ఏపీఎం సత్యనారాయణ, ఏపీవో ఈశ్వరమ్మ, సర్పంచులు రెల్లు శాలాక్షి, వెలిది తాయారమ్మ, యామల జోజమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు తప్పిట భారతలక్ష్మి పాల్గొన్నారు.

జవాబుదారీగా ప్రభుత్వం: ఎమ్మెల్సీ

తాళ్లబురిడి(పార్వతీపురం గ్రామీణం), న్యూస్‌టుడే: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అవసరాలకు తెదేపా ప్రభుత్వం జవాబుదారీగా పనిచేస్తోందని ఎమ్మెల్సీ డి.జగదీష్ అన్నారు. బుధవారం సాయంత్రం తాళ్లబురిడిలో జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, వితంతువులు, రైతులు, పారిశ్రామిక వేత్తలు, సాంకేతిక రంగం తదితర అన్నింటా ముందడుగు వేసేలా సీఎం చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎంపీపీ హరిప్రియ, జడ్పీటీసీ సభ్యురాలు గౌరీశ్వరి, సర్పంచి బేత జయలక్ష్మి, తెదేపా నాయకులు వెంకటనాయుడు, మోహనరావు, రామ్మూర్తి, అధికారులు పాల్గొన్నారు.

బూర్జ/గుచ్చిమి(సీతానగరం) : మండల ప్రత్యేకాధికారి రామచంద్రరావు ఆధ్వర్యంలో బూర్జ, గుచ్చిమి గ్రామాల్లో జన్మభూమి మాఊరు గ్రామ సభలను నిర్వహించారు. బూర్జలో శంకరరావు ఇంటి ముందర మురుగు కాలువ నిర్మించాలని రెండేళ్లుగా అధికారులకు విన్నవిస్తున్నా స్పందన లేదని గ్రామస్థులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సామాజిక పింఛన్లు మంజూరు చేయాలని పలువురు దరఖాస్తు చేసుకున్నారు. గుచ్చిమిలో రేషన్‌కార్డులు, సామాజిక పింఛన్లు మంజూరు చేయాలని పలువురు దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పార్వతీశ్వరరావు, తహసీల్దారు అప్పలరాజు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

నేడు ఈ గ్రామాల్లో..

సీతానగరం, న్యూస్‌టుడే: జన్మభూమి మాఊరు గ్రామసభలు గురువారం నాలుగు గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పార్వతీశ్వరరావు తెలిపారు. ఎంపీడీవో ఆధ్వర్యంలో వెంకటాపురం, ఇప్పలవలస గ్రామాల్లో, తహసీల్దారు అప్పలరాజు ఆధ్వర్యంలో లక్ష్మీపురం, చెల్లంనాయుడువలస గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు.

బలిజిపేట : మండలంలోని అరసాడ, పణుకువలస గ్రామాల్లో గురువారం గ్రామసభలు జరుగనున్నాయని ఎంపీడీవో కె.ఎస్తేరురాణి తెలిపారు. ప్రజలిచ్చిన వినతులను స్వీకరించి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ సభల్లో రెండు గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

ఊరూరా ప్రచారం

గోచెక్క(పార్వతీపురం గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలో జన్మభూమి కార్యక్రమాల్లో భాగంగా ముందుగా బుర్రకథలతో ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రచారం చేపడుతోంది. దీనిలో భాగంగా నర్సిపురం కళాకారులు బుధవారం గోచెక్కలో తమ హావభావాలు, నృత్యగానాలతో పథకాలను పాటల రూపంలో ప్రదర్శించి ప్రజలను ఆకట్టుకుంటున్నారు.



కృష్ణరాయపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరంజీవులు

సంక్షేమ పథకాల అమలే లక్ష్యం

కృష్ణరాయపురం(సీతానగరం), న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బి.చిరంజీవులు అన్నారు. బుధవారం కృష్ణరాయపురంలో నిర్వహించిన జన్మభూమి మాఊరు గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో మండల స్థాయి అధికారులంతా పర్యటించి స్థానిక సమస్యలను గుర్తించడమే కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. గుర్తించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు బి.సత్యనారాయణ, తహసీల్దారు అప్పలరాజు, ఏవో ఉమామహేశ్వరనాయుడు, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, మండల ఆయకట్టు సంఘాల అధ్యక్షుడు అన్నంనాయుడు, తెదేపా నాయకులు వెంకటప్పలనాయుడు, కొమ్మినేని కిషోర్, కొల్లి తిరుపతిరావు, వేణుగోపాలనాయుడు, పలువురు అధికారులు పాల్గొన్నారు.



దోకిశీలలో అధికారులను నిలదీసిన ప్రజలు

అయినవాళ్లకేనా..?

దోకిశీల(పార్వతీపురం గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని దోకిశీలలో బుధవారం నిర్వహించిన జన్మభూమి సదస్సులో ప్రజలు ప్రభుత్వ పథకాల్లో అనర్హులకు అందలమెక్కిస్తున్నారని ఆరోపించారు. ఒక దశలో రేషన్ కార్డులు, పింఛన్లు, డ్వాక్రా సంఘాలకు పసుపు, కుంకుమ ప్రోత్సాహాలు రాలేదని పలువురు అధికారులపై మండిపడ్డారు. తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు గొట్టాపు వెంకటనాయుడు, సర్పంచి రమేష్ సర్ది చెప్పినా వినకపోవడంతో సభ రభసగా మారింది. ఈ దశలో పరిస్థితిని సంబంధిత అధికారులకు చెప్పి పరిష్కరిస్తామని ఈవోపీఆర్డీ రాధాక్రిష్ణ చెప్పడంతో శాంతించారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీ సభ్యురాలు మడక క్రిష్ణవేణి, తెదేపా కన్వీనర్ జి.రామ్మూర్తి, ఏరియా ఆసుపత్రి, దోకిశీల ఆసుపత్రుల ఛైర్మన్లు మోహన్, చిన్నంనాయుడు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించని సమావేశాలెందుకు



నారాయణపురం గ్రామ సభలో జడ్పీటీసీ సభ్యురాలు రాధతో పకీరునాయుడు వాగ్వాదం

నారాయణపురం(బలిజిపేట గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు పరిష్కరించలేని సమావేశాలు ఎందుకు నిర్వహిస్తారంటూ నారాయణపురం గ్రామ ప్రజలు ఆరోపించారు. బుధవారం జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా తహసీల్దారు బీవీ లక్ష్మి ఆధ్వర్యంలో నారాయణపురంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గేదెల జగ్గారావు, మాడి సింహాద్రినాయుడు, కొట్ల పకీరునాయుడు, ప్రకాష్ తదితరులు సమస్యలపై అధికారులను ప్రజాప్రతినిధులను నిలదీశారు. గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల చుట్టూ ఉన్న ప్రహరీని అదనపు భవన నిర్మాణం కోసం కొంత మేర తొలగించారని, దీన్ని నిర్మాణం చేపట్టలేదంటూ జడ్పీటీసీ సభ్యురాలు మండల రాధతో పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ కొట్ల పకీరునాయుడు వాగ్వాదం చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీలు, మరుగుదొడ్లు, తాగునీరు మొదలగు మౌలిక సౌకర్యాలు లేవని, గ్రామానికి చెందిన పూర్వ ద్యార్థుల సాయంతో భవనాలకు మరమ్మతులు, వంటగది నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గత ఏడాది సమస్యలపై దరఖాస్తులు ఇచ్చినప్పటికీ నేటికీ పరిష్కారం కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెంకి పార్వతి, జడ్పీటీసీ సభ్యురాలు మండల రాధ, సర్పంచి మండల ప్రసాదరావు, ఎంపీటీసీ సభ్యుడు మజ్జి శ్రీరామమూర్తి, పెదంకలాం ప్రాజెక్టు ఛైర్మన్ మండల పెదపాపినాయుడు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



చిలకలపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



మాట్లాడుతున్న నీటిసరఫరా భాగం డీఈఈ జయరాజు(కుడివైపు ఉన్న వ్యక్తి)

నివారణకు ముందస్తు చర్యలు

బలిజిపేట, న్యూస్‌టుడే: పార్వతీపురం నియోజకవర్గం పరిధిలోని బలిజిపేట, సీతానగరం, పార్వతీపురం మండలాల్లో ఈ ఏడాది వేసవిలో నీటిఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని నీటి సరఫరా భాగం డీఈఈ పి.జయరాజు అన్నారు. చిలకలపల్లిలో బుధవారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. ఈ మూడు మండలాల్లో గొట్టపు బావులు, పైపులైన్ల మరమ్మతులకు ఒక్కొక్క మండలానికి రూ.లక్ష చొప్పున మూడు మండలాలకు రూ.మూడు లక్షలు తాగునీటి నిర్వహణకు నిధులు మంజూరు చేస్తోందన్నారు. గ్రామాల్లోని తాగునీటి కుళాయిల ఏర్పాటు, పైపులైన్ల మరమ్మతులకు గ్రామపంచాయతీ నిధులు వెచ్చించాల్సి ఉందన్నారు. ఆయా పంచాయతీల్లో నిధులు అందుబాటులో లేకపోతే నీటిసరఫరా భాగం నుంచి సుమారు రూ.అయిదు లక్షల వరకు నిధులు తెప్పించి తాగునీటి అవసరాల కోసం ఖర్చు చేస్తామన్నారు. ఈ నియోజకవర్గంలో 1,399 గొట్టపు బావులు, అయిదు సీపీడబ్ల్యూ పథకాలు, 90 పీడబ్ల్యూడీ పథకాలు, 36 ఎన్టీ వాటర్ స్కీంలు ప్రజలకు తాగునీటి అవసరాలు తీరుస్తున్నాయన్నారు. ఈయన వెంట వెంగళరాయపురం పథకం నిర్వహణ గుత్తేదారుడు తప్పిట ప్రసాదరావు ఉన్నారు.

నేడు వంటగ్యాస్ సరఫరా చేసే ప్రాంతాలు

బలిజిపేట: పెదపెంకి, బలిజిపేట, సీతానగరం: తామరకండి, బళ్లకృష్ణాపురం, బగ్గందొరవలస, గెడ్డలుప్పి, కొత్తవలస, పార్వతీపురం గ్రామీణం: వైకేఎంనగర్, ఎమ్మానగర్, జమదాల, ఎల్ఎన్‌పురం, బెలగాం: పార్వతీపురం పట్టణంలోని కొత్తవలస, గంటబడి, నిర్మలాకాలనీల్లో 447 సిలిండర్లను గురువారం పంపిణీ చేస్తారు. - న్యూస్‌టుడే, బలిజిపేట

నేడు విద్యుత్తు బిల్లుల వసూలు చేసే గ్రామాలివే

బలిజిపేట: నారాయణపురం, బలిజిపేట, సీతానగరం: అప్పయ్యపేట సబ్‌స్టేషన్, పార్వతీపురం గ్రామీణం: కృష్ణపల్లి, ఎల్ఎన్‌పురం. - న్యూస్‌టుడే, బలిజిపేట

పార్వతీపురం

రహదారులు అభివృద్ధి

బెలగాం, న్యూస్‌టుడే: పట్టణంలో అన్ని వార్డుల్లో రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు పురపాలక అధ్యక్షురాలు డి.శ్రీదేవి అన్నారు. బుధవారం 1,2 వార్డుల్లో రహదారి నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. పురపాలక ప్రత్యేక అధికారి బీఆర్ఎం రాజు, కౌన్సిలర్లు బి.సీతారాం, ఎం.ఉష, పట్టణ తెదేపా అధ్యక్షుడు కె.వెంకటరావు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



జగన్నాథపురంలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఛైర్‌పర్సన్ శ్రీదేవి

మహిళల రక్షణకు చర్యలు

చెల్లంనాయుడువలస(సీతానగరం), న్యూస్‌టుడే: మహిళల రక్షణకు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని సీతానగరం ఎస్ఐ డి.సాయికృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని చెల్లంనాయుడువలస శ్రీనివాస పాలిటెక్నిక్ కళాశాలలో మహిళా రక్షక్ సమావేశాన్ని నిర్వహించారు. కళాశాల నిర్వహకుడు కృష్ణకిషోర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పోలీసు శాఖ తరపున మహిళలకు కల్పిస్తున్న రక్షణ చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం మహిళా రక్షక్ కమిటీని ఏర్పాటు చేశారు. ఏఎస్ఐ శారద, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా అందజేత

డీకేపట్నం(పార్వతీపురం గ్రామీణం), న్యూస్‌టుడే: రాష్ట్రంలో తెదేపా ప్రభుత్వ పథకాలతో ప్రజలకు ఆసరాగా నిలుస్తోందని ఎమ్మెల్యే బి.చిరంజీవులు అన్నారు. వ బుధరువాడలో సర్పంచి గౌరజాన కల్పన అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ పింఛన్లు ఐదు రెట్లు పెంచి వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ప్రోత్సాహం అందిస్తున్నామని, పేద, బడుగువర్గాల ప్రజలకు చంద్రన్న బీమాలో 5 లక్షలు వరకు సహాయం ఇస్తున్నామన్నారు. సదస్సులో ఆ గ్రామంలో మరణించిన అన్నపూర్ణ భర్త అప్పలస్వామికి రూ. 2 లక్షల ప్రోత్సాహాన్ని అందించారు. మరో ఆరు కుటుంబాలకు 1.5 లక్షలు అందించారు. ఎంపీపీ హరిప్రియా థాట్రాజ్, జడ్పీటీసీ సభ్యురాలు గౌరీశ్వరి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటనాయుడు, ఏరియా ఆసుపత్రి ఛైర్మన్ మోహనరావు, మండల కన్వీనర్ జి.రామూర్తి, మండల ప్రత్యేకాధికారిణి గాయత్రిదేవి, ఎంపీడీవో కృష్ణారావు. వివిధ శాఖల అధికారులు, స్థానిక తెదేపా నేతలు పాల్గొన్నారు

సూరంపేట(సీతానగరం), న్యూస్‌టుడే: మండలంలోని సూరంపేట గ్రామంలో ఎంపీడీవో పార్వతీశ్వర రావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో లబ్ధిదారులకు చంద్రన్న బీమా పరిహారం అందజేశారు. రామమందిరం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో శాఖ వారీగా ప్రగతిని ఆయా శాఖల అధికారులు వివరించారు. అనంతరం ఉపకార వేతనాల ధ్రువీకరణ పత్రాలను 53 మంది విద్యార్థులకు అందించారు. సర్పంచి నిర్మలాకుమారి, డీసీసీబీ డైరెక్టరు బొంగు చిట్టిరాజు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వృద్ధులు ఆరోగ్యంగా ఉండాలి

కృష్ణపల్లి(పార్వతీపురం గ్రామీణం), న్యూస్‌టుడే: పార్వతీపురం పరిసరాల్లో చలి తీవ్రంగా ఉందని, వృద్ధులు ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే బి.చిరంజీవులు అన్నారు. బుధవారం మండలంలోని కృష్ణపల్లిలో 60 మంది వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ ప్రసాదరావు, గ్రామ తెదేపా అధ్యక్షుడు బలరామనాయుడు, ఉప సర్పంచి బి.లక్ష్మి పాల్గొన్నారు.



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

సుందరీకరణ పనులతో కొత్త అందాలు

బెలగాం, న్యూస్‌టుడే: పార్వతీపురం పట్టణంలో జరుగుతున్న సుందరీకరణ పనులతో పట్టణం కొత్త అందాలతో కనువిందు చేయబోతోంది. పట్టణానికి మూడు కిలోమీటర్లు పొడవునా ఎటువంటి అడ్డంకుల లేకుండా నేరుగా ఈ రహదారి ఉండడం మరింత ప్రత్యేకత. ఇదే అంతరాష్ట్ర రహదారి కావడంతో వాహనాల రద్దీ ఎక్కువగానే ఉంటుంది. ప్రధాన రహదారితో పాటు బైపాసు రహదారి సౌకర్యం ఉన్నందున సుందరీకరణ పనులతో ఆకట్టుకుంటుంది. పట్టణంలో రెండున్నర కిలోమీటర్లు పొడవున రూ. 1.36కోట్లతో సుందరీకరణ పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నారు. బెలగాం అగ్రహారం వీధి నుంచి రాయగడ రోడ్డు శివారు వరకు ప్రధాన రహదారి సెంటర్ డివైడర్లును నిర్మించి వాటిపైన బోగన్‌విల్లా పూలను పెంచుతారు. పొడవైన ప్రధాన రహదారి ఉన్నందున సుందరీకరణతో మరింత ప్రత్యేకంగా కనిపించడానికి పనులు నిర్వహిస్తున్నారు. బైపాసు రహదారిలోని రోడ్డుకు ఇరువైపుల పూలమొక్కలను పెంచుతూ అందంగా తీర్చిదిద్దుతున్నారు. బైపాసు రహదారిలో సుందరీకరణ పనులకు రూ. 16.39 లక్షలు వ్యయం చేశారు. మొక్కలు, పూల చెట్లు పెంపకానికి ప్రత్యేకంగా నీటి సౌకర్యం కల్పించి, బిందు సేద్యం విధానాన్ని ఏర్పాటు చేస్తున్నారు. సుందరీకరణలో భాగంగానే కాకుండా బైపాసు రహదారిని ప్రత్యేకంగా కనిపించే విధంగా ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్ ప్రత్యేక ఆకర్షణగా కనిపిస్తోంది. మరో నెలరోజుల్లో సుందరీకరణ పూర్తిచేసి ప్రారంభించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.



బైపాసు రహదారిలో నిర్మించిన డివైడరు



దీక్ష చేస్తున్న కార్మికులు

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె తప్పదు : ఎన్ఎంయూ

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెతప్పదని నేషనల్ మజ్దూర్ యూనియన్ జోనల్ కార్యదర్శి శ్రీనివాస రాజు హెచ్చరించారు. బుధవారం కాంప్లెక్సు ఎదురుగా ఆ సంఘం తలపెట్టిన రిలే దీక్షలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ రీజియన్‌లో ఉన్న సమస్యలపై ఆర్ఎంకు ఎన్ఎంయూతో జరిగిన చర్చల్లో అంగీకరించిన వాటిని తక్షణం అమలు చేయాలని డిమాండు చేశారు. ఇచ్చిన మాట నేటికీ నెరవేరని కారణంగా దశల వారీగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా సమస్యల పరిష్కారానికి చొరవ చూపని పక్షంలో సమ్మె తప్పదన్నారు. నాయకులు ఎస్వీరావు, పీబీరావు, ఎస్వీరమణ, పీపీరావు, కార్మికులు పాల్గొన్నారు.

ఆమె జీవితం ఆదర్శం

పార్వతీపురం, న్యూస్‌టుడే: మహిళల కోసం పాఠశాలను నిర్వహించి, స్త్రీవిద్యకు బీజాలు వేసిన చదువులు తల్లి సావిత్రిభాయిపూలే జీవితాన్ని మహిళలోకం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయసంఘం అధ్యక్షుడు సామల సింహాచలం అన్నారు. బుధవారం సావిత్రిభాయిపూలే జయంతిని పురస్కరించుకొని పార్వతీపురంలోని సాంఘికసంక్షేమ వసతిగృహంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు.

జోగింపేట(సీతానగరం), న్యూస్‌టుడే: జోగింపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం సావిత్రి భాయిపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యాలయం ప్రత్యేకాధికారిణి హరిణి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు. యూటీఎఫ్ నాయకులు జి.గంగులు, వరప్రసాద్, ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



పార్వతీపురంలో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

అడ్డాపుశిలకు అదనంగా దోమతెరలు

పీవో ఆదేశాలతో పంపిస్తున్నాం: డీఎంవో

పార్వతీపురం, న్యూస్‌టుడే: పార్వతీపురం మండలం అడ్డాపుశిల పంచాయతీలో 300 కుటుంబాలకు దోమతెరలు పంపిణీచేయలేదని సర్పంచి బంటు దాసు ఐటీడీఏ పీవో లక్ష్మీశకు మంగళవారం నాటి జన్మభూమి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈఫిర్యాదుకు స్పందించిన పీవో జిల్లా మలేరియా నివారణాధికారి ఎం.ఎం.వి.రవికుమార్ రెడ్డిని పిలిపించి దోమతెరల పంపిణీకి సంబంధించి వివరణ కోరారు. వెంటనే ఈగ్రామానికి అవసరమైన దోమతెరలను కేటాయించి పంపిణీ చేయాల్సిందిగా ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు డీఎంవో రవికుమార్‌రెడ్డి చెప్పారు.

లెక్క తప్పిందెక్కడ: అడ్డాపుశిల పంచాయతీ పరిధిలో నిర్వాసిత గ్రామాలైన కోటవానివలస, బంటువానివలస చేరాయి. ముంపుగ్రామాలైన ఇవి గరుగుబిల్లి మండలం రావివలస ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో ఉండేవి. ఇవి అడ్డాపుశిల పంచాయతీ పరిధిలోనికి వచ్చినప్పటికీ కొన్ని ప్రభుత్వ సేవలు మాత్రం పూర్వ మండలమైన గరుగుబిల్లి నుంచే అందుతున్నాయి. వైద్య సేవలు విషయంలో రావివలస పరిధిలోకే వస్తుంది. దోమతెరల పంపిణీ లెక్కలో అడ్డాపుశిల జనాభాలో వీరు చేరలేదు. నిర్వాసితకాలనీ వాసులకు దోమతెరలు అందలేదు. ఈవిషయాన్ని సర్పంచి బంటు దాసు పీవోకు ఫిర్యాదు చేశారు.

వేడుకగా సామూహిక సీమంతాలు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. డోకిశీలలో స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు మడక క్రిష్ణవేణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ డి.విజయగౌరి, గర్భిణులకు వాయినాలు ఇచ్చి దీవించారు. సదస్సులో సర్పంచి రమేష్, మండల ప్రత్యేకాధికారిణి గాయత్రిదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


బలిజిపేట, న్యూస్‌టుడే: బలిజిపేట, పలగర, చిలకలపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు అధికారులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు బుధవారం సీమంతాలు చేశారు. పసుపు, కుంకుమలతో గర్భిణులను అలంకరించి వారిని దీవించారు. అనంతరం అంగన్‌వాడీలు తయారుచేసిన పౌష్టికాహారాన్ని వారికి అందించారు.



గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు

ఘనంగా పుష్పాలంకరణ

బలిజిపేట, న్యూస్‌టుడే: బలిజిపేట వెంకటేశ్వరస్వామి, యాదవ వీధి రామాలయంలో గోదాదే అమ్మవారికి ఆలయ అర్చకులు దీపపాసురం, సహస్ర పుష్పార్చన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పరంజ్యోతి స్వరూపుడైన పరమాత్ముడిని, గోదాదేని దీపాలంకరణ మధ్య దర్శించుకొనేందుకు భక్తులు బుధవారం ఉదయం పోటీ పడ్డారు. బలిజిపేట వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి, గోదాదే అమ్మవారికి ఎదురుగా దీపపాసుర కార్యక్రమాన్ని అర్చకులు కృష్ణమాచార్యులు, రామానుజాచార్యులు నిర్వహించారు. యాదవ వీధి రామాలయంలో గోదాదేకి, సీతారామలక్ష్మణుల విగ్రహాలకు అర్చకుడు ఆమంచి శ్రీనివాసరావు చామంతి పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు బీవీ రమణ, శ్రీధర్ నాగరాజు, అంగజాల లక్ష్మణరావు, రాజా గణేష్ పాల్గొన్నారు.



సహస్ర పుష్పార్చన నిర్వహిస్తున్న అర్చకుడు

సాలూరు

అగ్నిప్రమాద బాధితులకు వితరణ

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరు పట్టణంలోని దండిగాం రోడ్డులో అగ్నిప్రమాదంలో ఇళ్లు కాలిపోయి రోడ్డున పడ్డ బాధితులకు సాలూరు పట్టణానికి చెందిన స్ఫార్టెన్ బ్యాచ్ యువకులు ఆర్థికసాయం, వంటపాత్రలు వితరణగా బుధవారం అందజేశారు. సింహాద్రి గోవిందమ్మ, లక్ష్మోజి లక్ష్మీకాంతంలు ఇళ్లు కాలిపోవడంతో తలదాచుకునేందుకు స్థలం లేకుండా పోయింది. స్పార్టెన్ బ్యాచ్ తరఫున ప్రస్తుతం కాలిన ఇంటి పైకప్పు రేకులు వేయిస్తామని యువకులు తెలిపారు.

చంద్రన్న సంచార చికిత్స

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: చంద్రన్న సంచార చికిత్స వాహనం గురువారం మండలంలోని కరాసువలస, జి.బొడ్డవలస గ్రామాల్లోని వారికి అందుబాటులో ఉండి వైద్యసేవలందిస్తోంది.

విద్యుత్తు బిల్లుల స్వీకరణ

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు బిల్లులు స్వీకరించే బిల్లు కలెక్టర్ గురువారం మండలంలోని మెట్టవలస తోణాం గ్రామాలలోవిద్యుత్తు వినియోగదారులకుఅందుబాటులో ఉంటారు.

అందరి ప్రగతే లక్ష్యం



మాట్లాడుతున్న భంజ్‌దేవ్

తెదేపాతోనే ప్రగతిబాట

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: అన్నివర్గాల ప్రగతిని కోరుకునేది తెదేపా ప్రభుత్వమని సాలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆర్.పి.భంజ్‌దేవ్ అన్నారు. బుధవారం మండలంలోని జీగిరాం గ్రామంలో జరిగిన జన్మభూమి-మావూరు గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంక్షేమపథకాల అమల్లో కానీ, ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవడంలో కానీ ప్రభుత్వం ముందంజలో ఉందని అన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యం

సాలూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం మూడున్నరేళ్లలో పలు సంక్షేమ పథకాలు అమలు చేసిందని, వాటిని ప్రజలకు సక్రమంగా అందేలా చేసేందుకు, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు జన్మభూమి మా ఊరు కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని సాలూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి ఆర్.పి.భంజ్‌దేవ్ అన్నారు. సాలూరు పట్టణంలో 4,5,6వ వార్డులలో జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన ఈవిధంగా మాట్లాడారు. రేషన్ కార్డులు లేనివారికి వాటిని మంజూరు చేస్తారన్నారు. పింఛన్లు, ఇళ్లు అర్హులైన వారందరికీ మంజూరు చేస్తారన్నారు. పురపాలక సంఘ కమిషనర్ ఎం.ఎం.నాయుడు, జన్మభూమి కమిటీ ప్రతినిధులు గొర్లె మాధవరావు, నిమ్మాది తిరుపతిరావు, అర్బన్‌బ్యాంకు ఉపాధ్యక్షుడు పప్పల మోహన్ తదితరులు పాల్గొన్నారు. సాలూరు పురపాలక సంఘంలో 4, 5 వార్డుల జన్మభూమి కార్యక్రమం రెండు వార్డులకు అందుబాటులో ఉన్న మెంటాడవీధి కల్యాణ మండపం వద్ద నిర్వహించారు. నాలుగో వార్డులో నిర్వహించకుండా ఐదో వార్డుకు చెందిన స్థలంలో నిర్వహించడంపై పలువురు వార్డు వాసులు ప్రశ్నిస్తున్నారు.


నూతన రేషన్‌కార్డులు లబ్ధిదారులకు అందజేస్తున్న పురపాకసంఘు అధ్యక్షురాలు విజయకుమారి, భంజ్‌దేవ్

వేతనాల చెల్లింపుల్లో జాప్యంపై నిలదీత

పిట్టాడ/జగన్నాథపురం/పెదమేడపల్లి/పోరాం(మెంటాడ), న్యూస్‌టుడే: సామాజిక భద్రత పింఛన్ల మంజూరు విషయంలో అధికారులు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని, ఉపాధి పనులు చేసి నెలలు గడుస్తున్నా వేతనాలు అందడం లేదని మండలంలోని పిట్టాడ గ్రామంలో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో పలువురు గ్రామస్థులు అధికారులతో వాదనలకు దిగారు. బుధవారం మండలంలోని జగన్నాథపురం, పిట్టాడ, పెదమేడపల్లి, పోరాం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలను నిర్వహించారు. పిట్టాడలో జరిగిన గ్రామసభలో ఎంపీడీవో మాట్లాడటాన్ని ఆ గ్రామానికి చెందిన ఒక యువకుడు వీడియో రికార్డింగ్ చేస్తుండగా, సభ నిర్వాహకులు అనుమతి లేకుండా రికార్డింగ్ చేయవద్దని అభ్యంతరం చెప్పారు. వెంటనే వేదిక మీద ఉన్న కాంగ్రెస్, వైకాపాలకు చెందిన నాయకులు రెడ్డి రాజుఅప్పలనాయుడు, రెడ్డి సన్యాసినాయుడులతోపాటు పలువురు ఎందుకు వీడియో రికార్డింగ్ చేయరాదో చెప్పాలని, సభకు గ్రామ సర్పంచి అధ్యక్షులని, ఆదేదో అధ్యక్షులు చెప్పాలని వారన్నారు. పింఛను పొందేందుకు తగిన అర్హతలున్నప్పటికీ పింఛన్లు మంజూరు చేయాలేదని, రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేస్తున్నామని చెప్పుకొస్తున్న నేతలు వీటి మంజూరులో రాజకీయ వివక్ష చూపుతున్నారని అన్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో వరిలో దిగుబడులు గణనీయంగా తగ్గిపోవడంతో రైతు నష్టపోయారని, రబీవరికి ఆంధ్ర కుడికాలువ నుంచి నీటిని అందించాలని కోరుతూ ముందుగా ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. అర్హులైన వారికి రేషనుకార్డులు, పట్టాదారు పాసుపుస్తకాలు, సామూహిక సీమంతాలు, ఉచిత వైద్యశిబిరం, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహించారు.



సమావేశంలో మాట్లాడుతున్న మనోరమ

వెంకటభైరిపురం, చప్పబుచ్చింపేట,(మక్కువ), న్యూస్‌టుడే: సమస్యలు తెలుసుకునేందుకు అన్ని శాఖల అధికారులు ప్రజల వద్దకే వస్తున్నారని నోడల్ మనోరమ అన్నారు. మండలంలోని వెంకటభైరిపురం, చప్పబుచ్చింపేట గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచిలు దాకేటి దేవకీపరమహంస, చప్ప సూర్యనారాయణ అధ్యక్షతన ఎంపీడీవో జి.రామారావు, తహసీల్దారు కె.వి.రామారావు ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. వెంకటభైరిపురం గ్రామంలోని ముఖ్యఅతిథిగా హాజరైన మనోరమా మాట్లాడుతూ ప్రజల సమస్యలు నేరుగా అధికారులు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు మంచి మార్గమని అన్నారు.

గందరగోళం మధ్య గ్రామసభ

విశ్వనాథపురం, మిర్తివలస, నందేడవలస(పాచిపెంట), న్యూస్‌టుడే: బుధవారం విశ్వనాథపురం, మిర్తివలస, నందేడవలస గ్రామాల్లో ఐదో విడత జన్మభూమి మాఊరు గ్రామ సభలు జరిగాయి. విశ్వనాథపురంలో జన్మభూమి ప్రత్యేక అధికారిణి కె.సావిత్రి, మిర్తివలస గ్రామసభకు మండల ప్రత్యేక అధికారి పీఎస్సీ లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఆయా గ్రామాల సర్పంచులు కె.కృష్ణవేణి, ఎస్.గౌరమ్మ అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. విశ్వనాథపురం గ్రామ సభ రసాభాసాగా జరిగింది. అధికారులను గ్రామస్థులను పలు సమస్యలపై నిలదీశారు. ఏఎంసీ అధ్యక్షుడు పి.ఈశ్వరరావు యువకులను, లబ్ధిదారులను నచ్చచెప్పడంతో యువకులు శాంతించారు. నందేడవలస వారపు సంతలో తహసీల్దారు ఎంపీకె.ఎస్.రవి ఆధ్వర్యంలో కేరంగి,తుమరావల్లి గ్రామ సర్పంచులు ఎస్.లచ్చయ్య, బి.లచ్చమ్మ అధ్యక్షతన గ్రామ సభలు జరిగాయి. రేషన్‌కార్డులు, ఏజెన్సీప్రాంతాలకు రహదారులు, చెక్‌డ్యాంలు మంజూరు చేయాలని వినతులు అందచేశారు. మిర్తివలస గ్రామ సభలో ఏఎంసీ అధ్యక్షుడు పి.ఈశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు దాలమ్మ, ఎంపీడీవో పిఎస్.శ్రీనువాసరావు, జన్మభూమి కమిటీ సభ్యులు ఎం.పారమ్మ, ముఖిసూర్యనారాయణ పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.


విశ్వనాథపురం గ్రామ సభలో అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్థులు


ఇసుక బస్తాలతో తాత్కాలికంగా పూడ్చిన కాలువ గండి

సాగునీటికి అడ్డంకులు ఎన్నో..!

కూనంబందవలస(పాచిపెంట), న్యూస్‌టుడే

మండలంలోని కర్రివలస గ్రామ సమీప వేగావతి ఆనకట్టుతో ఆయకట్టుకు సాగునీటి ప్రవాహానికి అడుగడుగున అడ్డంకులే. ఆనకట్టు కుడి, ఎడమ కాలువలతో దాదాపు 3,600 ఎకరాలకు సాగునీరు లక్ష్యం. ఎడమకాలువతో సాగునీరు అందడం ఎలా ఉన్నా... 900 ఎకరాలకు సాగునీరు అందించే కుడికాలువ పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఏటా ఖరీఫ్ నీటి విడుదల ముందుకు కాలువ బాగుకు అధికారులకు మొరపెట్టుకున్నా... ఫలితం దక్కలేదని ఆయకట్టు రైతులు ఆరోపించారు. ఇందుకు అద్దం పడుతున్నాయి ఈచిత్రాలు. కూనంబందవలస గ్రామం నుంచి పాంచాలి, మోసూరు గ్రామ రైతులకు ప్రధాన సాగునీటి వనరులు కుడికాలువ. కుడికాలువ నిర్మాణంలో భాగంగా కూనందవలస గ్రామం దగ్గరగా గ్రామస్థుల రాకపోకలకు వీలుగా కల్వర్టు నిర్మించారు. ఐదు దశాబ్దాల కిందట నిర్మించిన కూలేందుకు సిద్ధంగా ఉంది. నేడోరేపో కూలేందుకు సిద్ధంగా ఉంది. కల్వర్టు కూలితే గ్రామానికి రాకపోకలు నిలిచిపోతాయి. కాలువ గట్టు పలుచోట్ల బలహీనతో గండ్లు పడ్డాయి. ఆయకట్టుకు చేరాల్సిన సాగునీరు వృథాగా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చేసేదిలేక ఇసుక బస్తాలతో గండ్లు తాత్కాలింగా పూడ్చామని రైతులు తెలిపారు. పాడైన కల్వర్టు స్థానే కొత్తది నిర్మాణానికి రూ.4లక్షలు మంజూరయ్యాయని నీటి సంఘం అధ్యక్షులకు తెలియచేశామని జేఈ సాయిశశిధర్ తెలిపారు.


కూనంబందవలస గ్రామం దగ్గర కూలేందుకు సిద్ధంగా ఉన్న కల్వర్టు

గిరిజన గ్రామాల్లో సంక్రాంతి వేడుకలు


పూజలు చేస్తున్న గిరిజనం

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఏజెన్సీ శిఖరాగ్ర గ్రామాల్లోని గిరిజనాలలో కొన్ని తెగల వారు ముందుగానే సంక్రాంతి వేడుకలను జరుపుకోవడం ఆనవాయితీ.. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పదిరోజులు ముందే వారికి సంక్రాంతి పండుగ వచ్చింది. మండలంలోని గొట్టిపాడు, గందరగొయ్యి, సుల్లరి, జాలిభద్రి, సింహాగెడ్డ తదితర గిరిజన గ్రామాల్లో గిరిజనులు ఈ వేడుకలను బుధవారం జరుపుకొన్నారు. చిక్కుడు గింజ, అడ్డపిక్కలను అమ్మవార్లకు పెడతారు. కోళ్లను కోసి అమ్మవార్లికు పెడతారు. పెద్దలను ఇంటి మూల పెట్టి అన్నం, కలగాయ కూరలు వండి వారికి నైవేద్యంగా పెట్టారు. గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. సంక్రాంతి వచ్చిందంటే సాధారణ పల్లెల్లో, పట్టణాల్లో ఎలా ఇంటికి సున్నాలు వేసుకుని, కొత్తబట్టలు ధరిస్తారో, వారు కూడా అటువంటి సంప్రదాయల నడుమ సంక్రాంతి వేడుకలను జరుపుకొన్నారు.

పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలు

జి.టి.పేట(మెంటాడ), న్యూస్‌టుడే: మండలంలోని జి.టి.పేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలోని బాలికలకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పలు తరగతులకు చెందిన విద్యార్థులు పాల్గొనగా, వారిలో తొమ్మిదో తరగతికి చెందిన పి.కృష్ణవేణికి ప్రథమ బహుమతి లభించగా, పదో తరగతికి చెందిన కె.శ్రావణికి ద్వితీయ బహుమతి లభించింది. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఈ ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు చెప్పారు.


జి.టి.పేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

సాలూరు

మీరూ స్పందించండి...!

సామాజిక సమస్యలపై మీరూ స్పందించండి. మీ గ్రామంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఉందా. అయితే మీకు అధికారులకు మధ్య వారధిగా 'ఈనాడు' ఉంటుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యకు సంబంధించిన ఫొటోను వాట్సాప్ ద్వారా పంపించడమే. ఫొటోతో పాటు పరిస్థితిని క్లుప్తంగా వివరించాలి, మీ పేరు, గ్రామం వివరాలు పేర్కొనాలి.

న్యూస్‌టుడే-మక్కువ

ప్రమాదకరంగా ఫ్యూజులు



ప్రశ్న: మక్కువ మండలంలోని కోదుపెద్దవలస, సిమిడివలస గ్రామాలకు వెళ్లే మార్గంలో రోడ్డు అంచుల్లో విద్యుత్తు ఫ్యూజ్‌లు ప్రమాదకరంగా ఉన్నాయి. రోడ్డు అంచులో ఉండటంతో భయాందోళనకు గురవుతున్నాం.

-కె.శంకరరావు, స్థానికుడు

సమాధానం: సమస్యను పరిష్కరించి స్థానిక సిబ్బందికి తెలియజేస్తాం. అవసరమైతే రక్షణ ఏర్పాటు జరిగేలాచూస్తాం.

జగన్మోహనరావు, విద్యుత్తు ఏఈ

పూర్తికాని పనులతో అవస్థలు

- మక్కువ మండలం సన్యాశిరాజపురం గ్రామంలోని పంచాయతీ భవనం నిర్మాణం పనులు ప్రారంభించి సుమారు రెండేళ్లు గడుస్తోంది. ఇప్పటివరకు పనులు పూర్తి చేయలేదు. పంచాయతీ భవనం లేకపోవడంతో ప్రజలు, అధికార సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు.

-ఎస్.సన్యాశినాయుడు, మరిపివలస

- **సమాధానం:** శ్లాబు వరకు పనులు జరిగాయి. మిగిలిన పనులు అర్ధంతరంగా గుత్తేదారులు నిలిపివేశారు. గతంలో పూర్తి చేయాలని తెలియజేయడం జరిగింది. సమస్య ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తాం.

-సూర్యనారాయణ, ఈవోపీఆర్‌డీ, మక్కువ



వాట్సాప్
సాలూరు: 8008574362
సాలూరు గ్రామీణ: 99519 99923
మెంటాడ 8008902901
మక్కువ: 8008786820
పాచిపెంట: 99519 99923

గ్రంథాలయం పరిశీలన

మక్కువ, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో ఉన్న శాఖ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.సూర్యనారాయణ పరిశీలించారు. బుధవారం ఉదయం గ్రంథాలయంలో రికార్డులు పరిశీలించి వసతి సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. పాఠకులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.

ఎమ్మెల్సీ/ ఎమ్మెల్యే డైరీ

- శాసనమండలి సభ్యురాలు సంధ్యారాణి జన్మభూమి కార్యక్రమానికి రాజాం నియోజకవర్గంలో పాల్గొంటున్నారు. గురువారం సాలూరులో ప్రజలకు అందుబాటులో ఉండరు..
- ఎమ్మెల్యే రాజన్నదొర గురువారం సాలూరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారు

సమస్యలు పరిష్కరించాలని రిలే దీక్షలు

సాలూరు, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేస్తూ ఎన్ఎంయు ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు బుధవారం రిలేదీక్షలు చేపట్టారు. వీరికి ఎన్ఎంయు జోనల్ సెక్రటరీ శ్రీనివాసరావు, రీజియన్ అధ్యక్షుడు ఎ.టి.నాయుడులు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ అధికారులు బస్సుసర్వీసుల దూరం బట్టి సర్వేచేసి రాకపోకల వేళలు గుర్తించాలన్నారు. కానీ ఆలా కాకుండా కిలోమీటర్ల దూరం బట్టి వేళలు నిర్ణయించడం సరికాదన్నారు. సర్వే చేసి సమయం రాక, పోకలవివరాలను నిర్ధరించాలన్నారు. మహిళా కండక్టర్లకు నెలకు మూడురోజులు సెలవు ఇవ్వాలని, సిక్ లీవులకు వేతనాలు ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్‌లో పనిచేసి, నిలిపివేసిన కండక్టర్లు, డ్రైవర్లను తిరిగి తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ డిమాండ్ల పరిష్కారం కోరుతూ రిలే దీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు డిపో కార్యదర్శి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



రిలే దీక్షలు నిర్వహిస్తున్న ఎన్ఎంయు నాయకులు



విశేష వస్త్రధారణలో అంగన్‌వాడీ కేంద్రంలో బాల, బాలికలు

ఆకట్టుకున్న బాలల వేషధారణ

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరు పట్టణంలో జన్మభూమి కార్యక్రమం సందర్భంగా 5వ వార్డులో అంగన్‌వాడీ కేంద్రం బాల, బాలికలు ప్రత్యేక వస్త్రాల వేషధారణ అలరించింది. బాలల వేషధారణ పలువుర్ని అకట్టుకుంది. మదర్‌థెరెసా, నెహ్రూ వేషధారణలతో పాటు సంప్రదాయ దుస్తులతో బాల, బాలికలు ఆకట్టుకున్నారు. బాలలను ఈవిధంగా తయారు చేసిన అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకులను సాలూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి ఆర్.పి.భంజ్‌దేవ్, పురపాలక సంఘ అధ్యక్షురాలు విజయకుమారి తదితరులు అభినందించారు. అనంతరం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం, పౌష్టికాహార ప్రదర్శనలు నిర్వహించారు.

రహదారుల పనులు ప్రారంభం

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరు పట్టణంలోని 4వ వార్డులో రెండు రహదారుల పనులను పురపాలక సంఘ అధ్యక్షురాలు గొర్లె విజయకుమారి బుధవారం ప్రారంభోత్సవం చేశారు. నాలుగో వార్డు చమారు వీధిలో ఒక్కో రహదారికి రూ.2 లక్షలు చొప్పున నిధులు కేటాయించారు. సిమెంటు రహదారి నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సాలూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి ఆర్.పి. భంజ్‌దేవ్, పురపాలక సంఘ కమిషనర్ ఎం.ఎం.నాయుడు, ఏఈ జాన్సన్, జన్మభూమి కమిటీ ప్రతినిధులు నిమ్మాది తిరుపతిరావు, గొర్లె మాధవరావు, తెదేపా నాయకులు మురళీ, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.



రహదారి పనులు ప్రారంభిస్తున్న పురపాలక సంఘ అధ్యక్షురాలు విజయకుమారి

సామాజిక మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు



కేవీవీఎస్ కుమార్, ఈఈ

పి.కోనవలస(పాచిపెంట), న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో 21 సామాజిక మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ఐటీడీఏ ఈఈ కెవివిఎస్. కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని పి.కోనవలస ఉప కార్యనిర్వహణ కార్యాలయంలో కలిసిన విలేకరులతో మాట్లాడారు. మోసూరు, పాంచాలి, కొటికిపెంట, కర్రివలస, గురివినాయుడుపేట, పాచిపెంట, మాతుమూరు తదితర గ్రామాల్లో తొలివిడతగా సామాజిక మరుగుదొడ్ల నిర్మాణాలు చేపడతామని తెలిపారు. ఒక్కొక్క మరుగుదొడ్డికి రూ.6.60 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. మండలంలోని గిరిశిఖర గ్రామాల 45 రహదారులకు రూ.35.82 కోట్లు మంజూరుతో ప్రాంతాల్లో రహదారుల పనులు జరుగుతున్నట్లు తెలిపారు. వీటిలో దాదాపు 11 రహదారులు పూర్తైనట్లు తెలిపారు. మరో 16 రహదారులు నిర్మాణ దశలో ఉన్నట్లు తెలిపారు. ఈఈ వెంట పి.కోనవలస డీఈ ఏ.మణిరాజు ఉన్నారు.

వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోటీలు

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరు వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా వివిధ రకాలు పోటీలు నిర్వహిస్తున్నట్లుగా సంఘం నాయకులు కిలపర్తి రామూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో వెలమకులానికి చెందిన యువతీ, యువకులు ఈపోటీలలో పాల్గొనాలని కోరారు. ఈనెల 7న ఉదయం 9 గంటలకు వెలమపేట సీతారామ కల్యాణ మండపంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేరోజున ఉదయం 6.30 గంటలకు సాలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద 2 వందలు, 4 వందల మీటర్ల పరుగుపందెం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 6న ఉదయం 6 గంటలకు సాలూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆవరణలో స్లోసైక్లింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వెలమకుల యువతీ, యువకులు వారిపేర్లు ముందుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. కర్రి ప్రసాదరావు ఫోన్ నెంబరు 9440857422, కిలపర్తి రామూర్తి ఫోన్ నెంబరు 9440879328లకు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు.

అందరికీ ఆదర్శం... సావిత్రిబాయి పూలే

సాలూరు, న్యూస్‌టుడే: మహిళలందరికీ సావిత్రిబాయి పూలే ఆదర్శవంతగా నిలిచారని ప్రభుత్వ డిగ్రీకళాశాల మహిళా సమన్వయకర్త విజయభారతి అన్నారు. మహిళా ఉపాధ్యాయినుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీకళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ ఎరుకునాయుడు ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సావిత్రి బాయి పులే భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా పనిచేశారని, ఎందరినో తీర్చిదిద్దారన్నారు. ఇంటికే పరిమితం అయిన కాలంలో ఆమే ఉపాధ్యాయవృత్తిని కొనసాగించడంలో నిరంతరం స్ఫూర్తిని వివరించారు. పలువురు ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే వివరాలు తెలిపారు. విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐకేఎస్ సమన్వయకర్త లక్ష్మి, యశోద తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయిపూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

శంబర,(మక్కువ), న్యూస్‌టుడే: మొట్టమొదటి ఉపాధ్యాయిని సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. మక్కువ మండలంలోని శంబర జిల్లా పరిషత్తు పాఠశాల ఆవరణలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సావిత్రిబాయిపూలే చేసిన కృషి వల్లే అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు పోటీ పడుతున్నారని ప్రధానోపాధ్యాయురాలు ఎస్.దీవెనమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ గౌరవ అధ్యక్షులు వి.అప్పారావు, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విజయభారతి

తెరపై ఈనాడు

శ్రీరామ: **ఎంసీఏ** లక్ష్మి: **ఒక్క క్షణం** శ్రీలక్ష్మి: **2 కంట్రీస్** వెంకటేశ్వర డీలక్స్: **హలో**

గ్యాస్ సమాచారం

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరు శ్రీనివాసగ్యాస్ ఏజెన్సీలో గతనెల 28 వరకు గ్యాస్ నెంబరు నమోదు చేయించుకున్న సాలూరు పట్టణ, మక్కువ, సాలూరు మండలం బాగువలస, పెదబోరబంద, చినబోరబంద, పారన్నవలస, శివరాంపురం తదితర గ్రామాల వినియోగదారులకు గురువారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయనున్నట్లుగా గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు.

☛ ఆన్‌లైన్‌లో గ్యాస్ బుకింగ్‌కోసం 9848824365 నెంబరుకు ఫోన్ చేయాలని, గ్యాస్ సమాచారం కోసం ఏజెన్సీ ఫోను నెంబరు 08964 242280 లో సంప్రదించాలని సూచించారు.

బిల్లులు స్వీకరిస్తారిలా...!

మక్కువ, న్యూస్‌టుడే: మక్కువ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో మక్కువలో గురువారం విద్యుత్తు బిల్లులు వసూలు చేసే సిబ్బంది వినియోగదారులకు అందుబాటులో ఉంటారు.

హాజరు అంతంతే..

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో ఐదో విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమానికి పురపాలక కమిటీ సభ్యుల హాజరు పూర్తి స్థాయిలో ఉండటం లేదు. కొందరు ఆహ్వానం లేదని, మరికొందరు తమ విధులు ఏమిటో తెలియనందున రావడం లేదని పేర్కొంటున్నారు.

తెరపై ఈనాడు

● ఎన్సీఎస్: మెంటల్ మదిలో, ● శ్రీకృష్ణ: జ్యూమంజి వెల్కమ్ టు ద జంగిల్, ● లీలామహల్: మిడిల్ క్లాస్ అబ్బాయి, ● హిమగిరి: ఒక్క క్షణం, ● సప్తగిరి: 2 కంట్రీస్, ● న్యూపూర్ణ: హలో!, ● ఆదిత్య: జవాన్.
– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

రయ్‌మంటూ దూసుకెళ్తూ...

● స్కేటింగ్‌లో రాణిస్తున్న క్రీడాకారిణి ● రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ

విజయనగరం క్రీడలు, న్యూస్‌టుడే: స్కేటింగ్ చక్రాలు కట్టుకొని ఆమె పరిగెడుతుంటే అంతా ఆశ్చర్యపోవాల్సిందే. గిర్రున దూసుకెళ్తుంటే పతకాలు వెంట రావాల్సిందే. పేరుకు తగినట్లుగానే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణిస్తూ ప్రతిభ చాటుతోంది. ఒక వైపు.. మరోవైపు తనకిష్టమైన ఆటలో మెరుగులు దిద్దుకుంటూ అందరి ప్రశంసలు అందుకుంటోంది విజయనగరానికి చెందిన కుందన. స్థానిక ఎంఎస్ఎన్ కాలనీకి చెందిన కేవీఎస్ కుందన ప్రస్తుతం ఏడో తరగతి చదువుతోంది. తండ్రి భగవాన్ కెనరా బ్యాంకులో సీనియర్ ప్రబంధకులుగా పని చేస్తున్నారు. కూతురు ఆసక్తిని తల్లిదండ్రులు భగవాన్, శుభ ప్రోత్సహించారు. అందుకు అనుగుణంగానే రాణిస్తోంది. ఇప్పటివరకు నాలుగుసార్లు రాష్ట్ర స్థాయి, రెండుసార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంది. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో మూడు పతకాలు సొంతం చేసుకొని త్వరలో చెన్నైలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించింది. కేవలం స్కేటింగ్‌లోనే కాకుండా కాళ్లకు స్కేటింగ్ చక్రాలు కట్టుకొని భరతనాట్యం సైతం చేస్తూ అందరి మన్ననలు పొందుతోంది. ఇప్పటివరకు ఇలా చాలా ప్రదర్శనలు ఇచ్చిన ఈ క్రీడాకారిణి స్కేటింగ్‌పై ఆసక్తితో 2001 నుంచే రింగ్‌లోకి అడుగు పెట్టింది.

గుర్తింపు కోసమే..:

ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ ఉంటుంది. నా తల్లిదండ్రులు, గురువులు, విజ్జీ మైదానం నిర్వాహకులు అందిస్తున్న ప్రోత్సాహం మరువలేనిది. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా స్కేటింగ్‌లో నేనంటూ ఏమిటో నిరూపిస్తాను. మంచి భవిష్యత్తు కోసం ఒక వైపు చదువు, మరో వైపు ఇష్టమైన స్కేటింగ్ అండగా నిలుస్తుందన్న నమ్మకంతో సాధన చేస్తున్నాను.
– కుందన, స్కేటింగ్ క్రీడాకారిణి



స్కేటింగ్ చేస్తున్న కుందన

గ్యాస్ సమాచారం

● సాయిగ్యాస్, ఎన్.వి.ఆర్ గ్యాస్, ఎన్.సి.ఎస్ గ్యాస్, సీతారాం గ్యాస్, శ్రీరామ మారుతీ గ్యాస్ ఏజెన్సీల్లో 03వ తేదీలో బుకింగ్ చేసిన వారికి గురువారం సరఫరా చేస్తారు. ● బిల్లుపై ఉన్న ధరకు అధికంగా చెల్లించరాదని గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు వినియోగదారులకు సూచిస్తున్నారు. ● ఇంటికి వినియోగించే గ్యాస్ సిలిండర్ ధర రూ.746, కమర్షియల్ సిలిండర్ ధర రూ.1316లు.
– న్యూస్‌టుడే, విజయనగరం ఉడాకాలనీ

కూరగాయల ధరలు

బుధవారం కూరగాయల వివరాలు ఇలా..(కిలో రూ.లలో).

● వంకాయలు: (రవివంగ): 30, ● వంకాయలు: (తెల్లవి): 26 ● టమోటా: (దేశవాళి): 11 ● బెండ: 37 ● కాకర: 26 ● బీర: 42 ● క్యాబేజీ: 20 ● పొడవుచిక్కుడు: 30 ● క్యారెట్: 40 ● దొండ: 26 ● బీట్‌రూట్: 32, ● ఉల్లి: 39 ● బంగాళదుంపలు: 8 ● అల్లం: 35 ● పచ్చిమిర్చి: 38 ● వెల్లుల్లి: 38 ● గోరుచిక్కుడు: 22 ● క్యాప్సికమ్: 40 ● పొటల్సు: 50లు..
– న్యూస్‌టుడే, విజయనగరం ఉడాకాలనీ

కిచెన్ గార్డెన్ అభివృద్ధి చేయాలి

-పాఠశాల విద్య ఉప సంచాలకులు భార్గవ్

మెసిరాం(కొత్తవలస), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలు అన్నింటిలోనూ కిచెన్‌గార్డెన్ అభివృద్ధిచేసి పండించిన వాటిని మధ్యాహ్న భోజనంలో వినియోగించాలని పాఠశాల విద్యాశాఖ ఉప సంచాలకులు(అమరావతి)వి.ఎస్.భార్గవ్ సూచించారు. 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమానికి ఎస్.కోట నియోజకవర్గ పరిశీలకులుగా నియమితులు అయిన ఆయన బుధవారం మెసిరాంలోని ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించారు. ఈ పాఠశాల ఆదర్శంగా ఉందని కితాబు ఇచ్చారు. మధ్యాహ్న భోజనం తయారీని పరిశీలించారు. పాఠశాల ఆవరణ పచ్చదనంతో నిండి ఉండటంపై సంతోషం వెలిబుచ్చారు. విధిగా గుడ్లు పెట్టాలని, గుడ్లు చిన్నవి వస్తే తమకు తెలియజేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ముగిసిన శ్రీనమ్మాళ్వార్ తిరు అధ్యాయన మహోత్సవాలు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: విజయనగరం సంతపేటలోని పురాతన జగన్నాథస్వామి ఆలయంలో గత నెల 29 వైకుంఠ ఏకాదశి రోజున శ్రీనమ్మాళ్వార్ తిరు అధ్యాయన మహోత్సవాలు బుధవారంతో ముగిశాయి. తిరుమల తిరుపతి దేవస్థాన ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ దివ్య ప్రబంధ అధ్యాపకులు గుడిమెళ్ల అనంతవెంకట జగన్నాథాచార్యస్వామి నిర్వహణలో ప్రధాన అర్చకులు వెంకటరమణాచార్యులు, అప్పలనరసింహాచార్యులు, తితిదే సామవేద పండితులు ప్రసాద్‌శర్మ ఈ అధ్యాయన మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గోదా, రంగనాథుల గురించి భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ సేవా సమితి సభ్యులు, దేవాలయ కార్యనిర్వహణాధికారి బి.ఎల్.నగేష్, తితిదే వేంకటేశ్వరస్వామి అర్చకులు పి.వి.నర్సింహాచార్యులు, శ్యామసుందర్, పట్టణ పురప్రజలు తదితరులు పాల్గొన్నారు.



తిరు అధ్యాయనం పఠిస్తున్న జగన్నాథాచార్యస్వామి

పైడితల్లి దర్శనం

● ఉదయం 5.30 గంటలకు సుప్రభాత సేవ ● 5.45 గంటలకు శాశ్వత నిత్య పూజలు ● ఉదయం 6 గంటలకు విశిష్ట కుంకుమార్చన పూజలు ● 7 గంటల నుంచి అంతరాలయ దర్శనం, గోత్రనామార్చన సేవలు ● ఉదయం 8 గంటల నుంచి శ్రీచక్రపూజలు ● ఉదయం నుంచి రాత్రి వరకు(వనంగుడిలో) అద్దాల మండపం దర్శనం ● ప్రతి రోజూ రాత్రి 7 గంటలకు పంచ హారతులు.
– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

మహిళా లోకానికే తలమానికం



ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయినులకు సత్కారం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే మహిళా లోకానికే తలమానికమని ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కుమరాన జోగారావు, డి.శ్యామ్ తెలిపారు. బుధవారం అమర్‌భవనంలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే జన్మదిన వేడుకల్లో మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు మహిళా ఉపాధ్యాయినిలను సన్మానించారు. పట్టణంలో పలు కళాశాలలు, పాఠశాలలు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాయి. ఆమె చిత్రపటానికి పూలమాలలను ఆవిష్కరించి నివాళులర్పించారు. గాజులరేగ జడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించి కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘ కస్పా ఉన్నత పాఠశాలలో మొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం ఏపీటీఎఫ్ 257 విజయనగరం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 25 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న మహిళలను సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వై.అప్పలనాయుడు, సంఘ నాయకులు కేవీఎస్ వాసన్, వెంకట్, ఆర్‌ఎస్ ప్రసాద్, కె.రవి, యు.విజయ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం గంటస్తంభం, న్యూస్‌టుడే: తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే సేవలు ఎనలేనివని సమాచారహక్కు ప్రచార ఐక్యవేదిక పట్టణ అధ్యక్షుడు సప్ప ప్రసాద్ అన్నారు. సావిత్రిబాయిపూలే జయంతిని బుధవారం వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు భాస్కరరెడ్డి, గీతారెడ్డి, టి.హరనాథ్, జి.రమేష్‌యాదవ్, పి.కోదండరామ్ పాల్గొన్నారు. క్రాంతి జ్యోతి సావిత్రిబాయిపూలే అని మహిళా మోర్చా రాష్ట్రీయ కార్యదర్శి రేజుసింగ్ అన్నారు.

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: సమాజంలో మహిళల ఆత్మగౌరవం విద్యతోనే సాధ్యమని నమ్మి ఆ సిద్ధాంతంలోనే నడిచిన వీర వనిత సావిత్రిబాయి పూలే నేటి యువతకు ఆదర్శమని విజయనగరం అభివృద్ధి వేదిక జిల్లా కన్వీనర్ పి.షణ్ముఖరావు అన్నారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు వోడి ఆదినారాయణ, కె.రామారావు, కె.సోములు, జి.ఈశ్వరరావు, మలిచర్ల దుర్గారావు, ఎం.గోపినాథ్, ఇ.పరదేశి, చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.



కస్పా పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే మహిళలకు ఆదర్శంగా నిలిచారని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ తెలిపారు. బుధవారం గీతాంజలి పాఠశాలలో ఎలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ వైస్ గవర్నర్ గురుప్రసాద్, తెలుగునాడు డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షురాలు విమలరాణి తదితరులు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బాబ్జీని సత్కరించారు. గీతాంజలి విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎ.శ్రీనివాసరావు, ఎలయన్స్‌క్లబ్ అధ్యక్షులు పిన్నింటి సూర్యనారాయణ, మహిళా క్లబ్ అధ్యక్షురాలు ఎం.సుభద్రాదేవి, పులిపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.



పూలేచిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రచార ఐక్యవేదిక నాయకులు



పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నిర్వాహకులు



వి.టి.అగ్రహారం పాఠశాలలో పూలే చిత్రపటానికి పూలమాలలు ఆవిష్కరణ

బస్సుల వేళలు

● హైదరాబాద్ - 16.15, ● విజయవాడ - 6.15, 7.15, 8.30, 9.00, 10.15, 11.15, 17.00, 18.00, 19.15, 19.50, 20.45, 22.00, 24.00. ● రాజమండ్రి - 11.50, ● రామచంద్రాపురం - 12.30 ● జైపూర్ - 6.45, 8.30, 2.30 ● నవరంగపూర్ - 5.00, 6.00 ● ఇంద్రావతి - 10.15, 21.30 ● సునాబెడ - 7.45 ● రాయగడ - 9.00, 16.45 ● బైలడిల్లా - 19.00 ● గుణుపూర్ - ఉదయం 5.30 ● భీమవరం (వయా పాలకొల్లు) - రాత్రి 7.00.
– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

మందకృష్ణ మాదిగను విడుదల చేయాలి

విజయనగరం కోట, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ చేయాలని పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను తెలంగాణ ప్రభుత్వం అన్యాయంగా అరెస్టు చేసిందని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు పెంకి ఇజ్రాయిల్ మాదిగ, కార్యదర్శి అలజంగి రమేష్ తెలిపారు. బుధవారం విజయనగరంలోని కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టి మాదిగలకు న్యాయం చేయాలని కోరారు. ఇందుకు జిల్లాలో మాదిగ ఉద్యోగులందరూ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

యువజనోత్సవాల్లో మెరిసిన విద్యార్థులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించిన అంతర విశ్వవిద్యాలయాల యువజనోత్సవాల పోటీల్లో మహారాజా పీజీ కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం వలంటీర్లు ప్రతిభను కనబర్చారు. క్విజ్, మిమిక్రి, పెయింటింగ్, జానపద నృత్యం, వక్తృత్వం విభాగాల్లో బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా బుధవారం విద్యార్థులను కళాశాలలో సంచాలకులు ఐ.భాస్కరరెడ్డి, అధ్యాపకులు అభినందించారు. జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామింగ్ అధికారి డా.ఎన్.వి.ఎస్.సూర్యనారాయణ, కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి రమణయ్య పాల్గొన్నారు.

విజయనగరం

నేడు ప్రాంగణ ఎంపికలు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కోమటిపల్లి తాండ్రపాపారాయ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం విశాఖకు చెందిన పీజీఆర్ సంస్థ ప్రాంగణ ఎంపికలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ సుధీర్‌బాబు తెలిపారు. ఈఈఈ, ఈసీఈ, మెకానికల్ విభాగాలకు చెందిన 2016-17 విద్యాసంవత్సరంలో కోర్సు పూర్తిచేసిన, ప్రస్తుతం చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు.



ప్రజలకు మేలు చేసే ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలి



33వ వార్డులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రసాదుల రామకృష్ణ

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజలకు మేలు చేసే ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని, ఎవరో వచ్చి చెప్పే మాటలను నమ్మొద్దని పురపాలక అధ్యక్షులు ప్రసాదుల రామకృష్ణ తెలిపారు. బుధవారం ఆయన 3, 12, 33, 4, 13వ వార్డుల్లో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 33వ వార్డు పురపాలక సంఘ పాఠశాలలో జరిగిన సభలో ప్రసాదుల మాట్లాడుతూ తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. రూ.200 కుళాయిలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 12వ వార్డులో జరిగిన కార్యక్రమంలో నోడల్ అధికారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ అభయ హస్తం ఉపకార వేతనాలు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. చంద్రన్న బీమా బాండ్లు అందించారు. కౌన్సిలర్లు వెలిచేటి మణికుమారి, పిలకా దేవి, బలివాడ లలిత, కిలాన పార్వతి పాల్గొన్నారు. చర్చాగోష్ఠిలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఛైర్మన్‌స్థానిక కోట కూడలి వద్ద మధ్యాహ్నం జరిగిన చర్చాగోష్ఠిలో ఎమ్మెల్యే మీసాల గీత, ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ పాల్గొన్నారు. వైద్యం-ఆనందం అనే అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది. కమిషనర్ వి.రవీంద్ర, ప్రజారోగ్య అధికారి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సభలు

పురపాలక సంఘంలో గురువారం ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు 5, 14, 25, 35 వార్డుల్లో, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు 6, 16, 26, 36 వార్డుల్లో సభలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

పథకాలు వినియోగించుకోవాలి

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘ పరిధిలోని 23వ వార్డులో బుధవారం జరిగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే మీసాల గీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలరుతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రభుత్వ పథకాలు మంజూరైన లబ్ధిదారులకు వాటిని అందజేశారు. వార్డు కౌన్సిలరు మేకా అనంతలక్ష్మి, జన్మభూమి కమిటీ సభ్యులు కరణం విజయకుమారి, బృంద నాయకురాలు, సహాయక కమిషనరు కె.కనక మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే గీత

గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే:



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజలు గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని విజయనగరం మండలం ఎంపీపీ కెంగువ ధనలక్ష్మి చెప్పారు. బుధవారం విజయనగరం మండలం పినవేమలి, రాకోడు గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి గ్రామసభల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. తెదేపా పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. ఎంపీడీఓ ఎమ్.శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ గ్రామసభల్లో ప్రజల సమస్యలను తెలుసుకోవడమే కాకుండా అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. సభ అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. మండల తెదేపా అధ్యక్షుడు బొద్దల నర్సింగరావు, మండలపరిషత్తు ఉపాధ్యక్షుడు వేనలపు శ్రీనివాసరావు, సర్పంచ్ సైలాడ రాధికారాణి అన్ని శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన



మాట్లాడుతున్న కళాశాల ప్రధానాచారిణి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: మహారాజా డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ -1,2 ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం పట్టణంలో ఎరుకులపేట, జొన్నగుడ్డి పెద్దవీధిలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యిణి డా.ఎన్.నాగమణి పాల్గొని మాట్లాడారు. ఏడు రోజుల పాటు సేవా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రజలకు వయోజనవిద్య, ఆరోగ్య శిబిరాలు, పరిశుభ్రత, పచ్చదనం, మొక్కలు నాటుట, ఓడీఎఫ్, తాగునీరు పరిశుభ్రత అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా సమీపంలో పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. యూనిట్ల ప్రోగ్రామింగ్ అధికారులు డా.శాంతిప్రియ, పి.ఉదయ్‌కుమారిలు, వార్డు కౌన్సిలరు మీనాకుమారి, అంగన్‌వాడీ ఉపాధ్యాయినిలు, వలంటీర్లు పాల్గొన్నారు.

కేంద్ర ఆసుపత్రి అంతర్గత బృందం సందర్శన

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: విజయనగరం కేంద్ర, ఘోషాసుపత్రులను కాయకల్ప అంతర్గత బృందం ప్రతినిధులు బుధవారం సందర్శించారు. ఆసుపత్రులో అందుతున్న వైద్య సేవలు, వైద్య ప్రమాణాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. గత రెండేళ్లుగా ప్రథమస్థానంలో నిలుస్తూ వస్తున్న ఆసుపత్రి ఈ ఏడాది సైతం పోటీ పడుతున్న దృష్ట్యా ఈ పర్యటన కీలకమైంది. బృందం ప్రతినిధుల్లో అనకాపల్లి ఆర్ఎంవో డాక్టర్ కుమారి, సూపరింటెండెంట్ జగన్మోహన్‌రావు తదితరులు ఉన్నారు. వీరికి కేంద్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.సీతారామరాజు అన్ని విషయలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మానవత్వానికి ప్రతిరూపం

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: రక్తదానం మానవత్వానికి ప్రతిరూపమని, ప్రాణం పోతున్న వ్యక్తికి మరో జన్మనివ్వడమేనని గాంధీ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్ అన్నారు. డాక్టర్ రెడ్డీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రో శిక్షణ కేంద్రంలో బుధవారం రక్తదానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రవూఫ్ రక్తదానం గొప్పతనం, దాని అవసరం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ శిక్షకులు ఎస్‌వీ సంతోషి, బోధకులు టి.నరేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక రంగంలో రాణించడానికి శిక్షణ

నరసాం(కొత్తవలస), న్యూస్‌టుడే: నరపాంలోని కోస్టల్ ఇంజినీరింగ్ కళాశాలలో పాలిటెక్నికల్ మెకానికల్ విభాగంలో 2, 3 సంవత్సరాలు చదువుతున్న విద్యార్థులకు ఆటోకాడ్(ఏయూటీవోసీఏడీ), కేటీయ(సీఏటీఐఏఏ)అంశాల్లో నాలుగు రోజులు ప్రత్యేక శిక్షణ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఆర్.కె.నరసింహరాజు బుధవారం విలేకరులకు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నైపుణ్య శిక్షణ సంస్థ(ఏపీఎస్ఎస్‌డీసీ), కోస్టల్ కళాశాల సంయుక్తంగా ఈ శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. సాంకేతి రంగంలో ఉన్నతంగా రాణించడానికి ఈ శిక్షణ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఏపీఎస్ఎస్‌డీసీ తరపున కృష్ణ, తపన్‌కుమార్, ప్రియదర్శి, సుధీర్, సత్యపవన్, కళాశాల మెకానికల్ విభాగం నుంచి ఎం.మౌళికుమార్, జి.నాయుడు శిక్షణ నిర్వహిస్తున్నారని వివరించారు.

'తొలి గెలుపు' పుస్తకావిష్కరణ

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు కౌన్సెలింగ్ చేయడానికి అవసరమైన మనోవైజ్ఞానిక విషయాలతో రూపొందించిన 'తొలి గెలుపు' పుస్తకాన్ని మంగళవారం డీఈఓ నాగమణి ఆవిష్కరించారు. జన విజ్ఞాన వేదిక జాతీయ విద్యా ఉపవిభాగం సమన్వయకర్త, సైకాలజిస్టు డాక్టర్ ఎ.వి.రాజశేఖర్ ఈ పుస్తకాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ పదో తరగతి సులభంగా పాస్ అవటం ఎలా?, మెరుగైన గ్రేడ్ తెచ్చుకోవటానికి సూచనలు, నిరంతర సమగ్ర మూల్యాంకనం, అధ్యాయన ప్రణాళిక, పదర్శన నైపుణ్యాలు, ప్రేరణ, స్ఫూర్తి వంటి అంశాలు ఈ పుస్తకంలో వివరించారని తెలిపారు. ఈ నెల 12న జేవీవీ కార్యాలయంలో ఈ అంశమే 10 విద్యార్థులు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సైకాలజిస్టులకు శిక్షణ ఇవ్వనున్నట్లు సైకాలజిస్టు రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.వి.ఆర్.కృష్ణాజీ తదితరులు పాల్గొన్నారు.



తొలి గెలుపు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డీఈవో నాగమణి, కృష్ణాజీ తదితరులు

చేనేత కార్మికులకు ఉపాధి కల్పించండి

విజయనగరం వ్యవసాయ విభాగం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు కొనుగోలు చేసి ఆ పని చేసే కార్మికులకు ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు బుధవారం సాయంత్రం తితిదే కల్యాణ మండపంలో కో-ఆప్టెక్స్ చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. నేత బట్టలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూర్చుతాయని తెలిపారు. కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ చెన్నా రూపవాణి, కె.ఆరుశ్‌రాజన్, ప్రొడక్ట్ ప్రబంధకులు డి.రమణ, విశ్రాంతి ప్రబంధకులు ఎస్.జోగినాయుడు, బ్రాంచి ప్రబంధకులు జి.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.



చేనేత చీరలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మీసాల గీత

సీపీఎం మహాసభల జయప్రదానికి పిలుపు

కొత్తవలస, న్యూస్‌టుడే: ఈనెల 8, 9 తేదీల్లో పార్వతీపురంలో నిర్వహిస్తున్న సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కమిటీ సభ్యులు దేగల అప్పలరాజు, కొత్తవలస మండల కన్వీనరు గాడి అప్పారావు పిలుపు ఇచ్చారు. మహాసభల గోడ పత్రికను కొత్తవలసలో బుధవారం వీరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధి, పట్టణ ప్రజల సమస్యలపరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న సీపీఎం మహాసభల్లో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఇందులో భాగంగా 9న ఉదయం 10 గంటలకు బెలగాం రైల్వేస్టేషన్ నుంచి ర్యాలీ, 11 గంటలకు పార్వతీపురం పాతబస్టాండ్ వద్ద బహిరంగ సభ ఉంటాయని తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ అధ్యక్షతన జరిగే సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్.నర్సింగరావు, ఎం.కృష్ణమూర్తి, ఎం.వి.ఎస్.శర్మ పాల్గొంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నమ్మి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా లోక్‌సత్తా



మాట్లాడుతున్న బాబ్జీ

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: రాజకీయమంటే జనహితమని అనుకునే వారి కోసమే లోక్‌సత్తా పార్టీ ఏర్పడిందని, అదే లక్ష్యంతో ప్రజలకు అండగా నిలుస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ అన్నారు. బుధవారం ఉదయం పార్టీ జిల్లా కార్యాలయంలో వద్ద జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో పరిశ్రమలకు అనుకూలంగా, అవినీతికి వ్యతిరేకంగా, భూ కబ్జాలను వెలికి తీసింది లోక్‌సత్తా పార్టీ ఒక్కటేనన్నారు. జిల్లాకు ప్రభుత్వ వైద్య కళాశాల ఎంత అవసరమో తెలియజేస్తూ ఉద్యమించడానికి కార్యాచరణ సిద్ధం చేయనున్నట్లు చెప్పారు. బాబ్జీ జన్మదినం సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఆవల దామోదర్, అనంతలక్ష్మి, రామలక్ష్మి, కోటేశ్వరరావు, బీటీ రమణానందం, కాశీపతి, కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.